తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-2-2018 శుక్రవారం సంపుటి :24 సంచిక : 2 పేజీలు :16 వెల : 5.00





మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సమర్పించిన చివరి పూర్తిస్థాయి బడ్జెట్‌లో ఎటువంటి మెరుపులు లేకపోవడం గమనించవలసిన అంశం. అయితే మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా విదేశాలనుంచి దిగుమతి చేసుకునే పలు వస్తువులపై కస్టమ్స్ సుంకాలు పెంచారు. సామాన్య ప్రజలకు అవసరమైన కొన్ని వస్తువులపై సుంకాలు తగ్గించారు. ఆదాయం పన్ను మినహాయింపులు పెంచకపోవడంతో మధ్యతరగతి ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. రైతులు, పల్లె ప్రజలకు పలు ప్రయోజనాలను కల్పిస్తూ ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ 2018-19 సాధారణ బడ్జెట్‌ను గురువారం పార్లమెంటుకు సమర్పించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్‌ల వేతనాలను భారీగా పెంచారు. జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం కింద కొత్త ఆరోగ్య బీమాను ప్రవేశపెట్టడం తాజా బడ్జెట్‌లోని మరో విశేషం. రైతులకోసం 11 లక్షల కోట్ల రుణ సదుపాయం కల్పించడం, రైల్వే, రక్షణ రంగాలకు అత్యంత ప్రాధాన్యమివ్వడం మరికొన్నివిశేషాలు.


మరిన్ని బడ్జెట్ వార్తలు 3, 9, 10 పేజీల్లో

మేకిన్ ఇండియా బాటలో..

పెరిగేవి








• మొబైల్‌ఫోన్లు • కార్లు • మోటార్‌బైక్‌లు • టివిలు • స్మార్ట్‌వాచీలు • ఎల్‌సిడి ఎల్ఇడి ఉత్పత్తులు • ట్రక్కు • బస్సు రేడియల్ టైర్లు • లైటింగ్ ఫిట్టింగ్స్ • స్టాప్ వాచీలు • ప్యాకెట్ వాచీలు • చేతిగడియారాలు • బంగారం • వెండి

తగ్గేవి







• ముడి జీడిపప్పు • పెట్రోల్ • డీజిల్ • సోలార్ ట్యాంపర్డ్ గ్లాస్ • సోలార్ ప్యానెళ్లలో ఉపయోగించే ట్యాంపర్డ్ గ్లాస్ బాల్‌స్ర్కూలు • సిఎన్‌జి మెషిన్ టైల్స్ వినికిడి పరికరాల తయారీకి అవసరమయ్యే ముడివస్తువులు

2018-19 బడ్జెట్ రూ.24 లక్షలకోట్లు

- ద్రవ్య లోటు జిడిపిలో 3.5శాతం.. వృద్ధిరేటు 7.4%
- వ్యవసాయ రుణాలకు కేటాయింపు 11 లక్షల కోట్లు
- ప్రధాన మంత్రి సౌభాగ్య యోజనకు 1,600 కోట్లు
- విద్యా రంగంలో మౌలిక అభివృద్ధికి లక్ష కోట్లు
- ఆయుష్మాన్‌భవ పథకం కింద ఒక్కో కుటుంబానికి 5 లక్షల దాకా హెల్త్ కవరేజ్
- రైల్వేకు 1.48 లక్షల కోట్లు కేటాయింపు
- **పార్లమెంటుకు బడ్జెట్ సమర్పించిన ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి1: కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆర్థికలోటు 3.3శాతంగా నిర్ణయించారు. కేంద్ర బడ్జెట్ అంచనాలు మొత్తం రూ.24 లక్షలకోట్లుగా అంచనావేస్తే మూలధన వ్యయంగా 7,78,712కోట్లుగా అంచనావేసారు. కేంద్రప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులకు 7,8,934 కోట్లు కేటాయించారు. ఇతర వ్యయాలు వడ్డీచెల్లింపులకు రూ.5,75,975 కోట్లు కేటాయించినట్లు వెల్లడించాచు. పెట్టుబడుల ఉపసంహారణ ≫2



రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి గవర్నర్ల వేతనాలు పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రపతి, ఉపాధ్యక్షుని జీతాలను పెంచారు. అలాగే పార్లమెంటు సభ్యుల జీతాలను సైతం ఐదేళ్లకు ≫2



దేశానికి పట్టుకొమ్మలుగా నిలుస్తున్న గ్రామసీమలను మరింత అభివృద్ధిచేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. గ్రామీణ ప్రజల పంటపొలాలు కళకళలాడాలి, సేద్యంచేసే రైతు ముఖంలో చిరునవ్వులు చిందాలి... అదే మా ప్రభుత్వ లక్ష్యం. సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి కూడా చక్కటి జీవితాన్ని అందిస్తాం.. అందుకోసమే ఈజ్‌ఆఫ్ లివింగ్ నినాదంతో బడ్జెట్ తీసుకువస్తున్నాం.

- ప్రధాని నరేంద్ర మోడీ

గ్రామీణ ఆరోగ్య రంగానికి పెద్దపేట

జాతీయారోగ్యపరిరక్షణ పథకం కింద కేంద్ర మంత్రి జైట్లీ కొత్త ఆరోగ్యబీమానుప్రతిపాదించారు. దీనివల్ల ఒక్కొక్క కుటుంబానికి సాలీనా ఐదులక్షల రూపాయలవరకూ మెడికల్ రీయింబర్స్‌మెంట్ లభిస్తుంది. అంతేకాకుండా దేశంలోని పదికోట్ల కుటుంబాలు లబ్ధిపొందడంతోపాటు 50 కోట్ల మంది పేదలకు లబ్ధిచేకూరుతుందన్నారు.

రైల్వేల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం

రైల్వే ప్రయాణికుల భద్రత కోసం జైట్లీ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించనున్నారు రైల్వేలకు మొత్తంగా రూ. 1.48 లక్షలకోట్లు కేటాయించారు. ఆధునీకరణకు కొత్త రైల్వేలకు 12వేల వ్యాగన్లు, 5160 కోచ్‌లు, 700 లోకోమోటివ్స్ నిర్మిస్తోంది. అన్ని రైల్వేస్టేషన్లలో వైఫై, సిసిటివిలు, 36వేల కి.మీ. రైల్వేలైన్‌ల పునరుద్ధరణ.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి
మొండిచేయి
రూ.40వేల కోట్లు అడిగాం.. ఇచ్చింది సున్నా
ఆర్థిక మంత్రి ఈటల



హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కొత్త నిర్ణయాలతో ముందుకు వెళ్లాలని ఆలోచించే రాష్ట్రాలకు ఈ కేటాయింపులు ఆశాజనకంగా లేవని, తెలంగాణ అడిగిన ఏ రంగానికి నిధులు కేటాయించకపోవడం సరికాదని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ దేశంలో తెలంగాణ ≫2



గురువారం రాత్రి విద్యుత్‌దీపాల వెలుగులో మెరిసిపోతున్న మేడారం.. (ఇన్‌సెట్) జంపన్న వాగువద్ద జనసందోహం 13లో

తల్లి రాకతో పులకించిన మేడారం

జోరుగా మొక్కుల చెల్లింపులు.. మేడారానికి చత్తీస్‌గఢ్ సిఎం రాక సందర్భంగా తోపులాట

హైదరాబాద్‌లో మరిన్ని దారుణాలు

చిన్నారి తల నరికి భవనంపై వేసిన దుండగులు

మూడు నెలల చిన్నారి తలను నరికి గుర్తు తెలియని వ్యక్తులు ఒక ఇంటి భవనంపై పడేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.

3లో

థియేటర్‌లో యువతిపై అత్యాచారం

3లో

ఫీజు కట్టలేదని పరీక్షకు అనుమతించని పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ఆత్మహత్య

15లో

తెలుగు రాష్ట్రాలకు బడ్జెట్‌లో మొండిచేయి



రాజకీయ వైఫల్యం వల్లనే పట్టించుకోలేదనే వాదన
విభజన హామీలన్నీ తుంగలోకి తొక్కిన వైనం
మిత్రపక్షమైన ఏపికి తీవ్ర నిరాశే!
తెలంగాణకు మరింతగా అన్యాయం

కోనేటి రంగయ్య / హైదరాబాద్

కేంద్రబడ్జెట్ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు గగ్గోలు పెడుతున్నాయి. తమ రాష్ట్రాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రం కూడా తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కుతున్నాయి. తాము కోరిన ఏ ఒక్క కోరికను ఎన్డీఏ ప్రభుత్వం పరిశీలించినట్లు కనిపించలేదని తెలంగాణ ప్రభుత్వం మరింతగా తన నిరాశను బయటపెట్టింది. ఇక మిత్రపక్షంగా ఉండి, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ టిడిపి నేతలు ఎప్పటికప్పుడు సంప్రదించినప్పటికీ ఏపికి జరిగిన అదనపు మేలు ఏమీ కనిపించడం లేదు. పైగా విభజన చట్టం హామీలు కూడా అమలు జరుగుతాయని రెండు తెలుగు రాష్ట్రాలకు ఇబ్బందికరంగా మారింది. ఎన్నికల సంవత్సరంలో మరింత వేగంగా ప్రభుత్వ కార్యక్రమాలు అమలు జరిగేందుకు అధిక నిధులు అవసరమని, కనీసం వ్యవసాయం, పరిశ్రమలు ఇచ్చిన ఈ వాగ్దానాలను పరిష్కరించాల్సిన బాధ్యతను కేంద్రం విస్మరిస్తున్నదని కూడా రెండు రాష్ట్రాల కీలక నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్ర బడ్జెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు లేకపోవడానికి రాజకీయాలకు సంబంధం ఉందా? ఈ రెండు రాష్ట్రాలకే తగిన ప్రాధాన్యత లభించలేదా? ఇదంతా ఎందుకు జరుగుతున్నదనే ప్రశ్నలు చర్చనీయాంశమవుతున్నాయి. సాధారణంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమర్పణ అనేది జాతీయావశ్యకత కల్పితంగా ఉండదు, పైగా బడ్జెట్ సమర్పణకు ముందు అన్ని స్థాయిల్లో చర్చలు జరిగిన తర్వాతే జమాఖర్చులు క్రోడీకరించి తుది లెక్కలకు రూపం ఇచ్చి పార్లమెంట్ ముందుకు ఆర్థిక మంత్రి తీసుకువస్తారు. అదేతో ఒక్కసారిగా జరిగిపోయే ప్రక్రియ కాదు. పైగా కేంద్ర మంత్రివర్గం కూడా దీనిని ఆమోదిస్తుంది. అంటే తెలుగుదేశం పార్టీ కూడా కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కలిగి ఉన్నా, పూర్తి వివరాలు అదే పార్టీకి చెందిన క్యాబినెట్ మంత్రులకు కూడా తెలియాల్సి ఉంటుంది. పైగా బడ్జెట్ రూపకల్పన జరుగుతున్న సమయంలో ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా హస్తినకు వెళ్లి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమై, తమ ప్రభుత్వ అవసరాలను కొత్త రాజధాని విషయాన్ని, పోలవరం ప్రాజెక్టును కూడా గుర్తు చేశారు. అయినా ఇవేమీ ఎవరూ పట్టించుకోలేదనే ఆగ్రహం టిడిపికి అధికంగా వస్తున్నది. అందుకే పొత్తు విషయాన్ని కూడా పరిశీలిస్తామనే స్థాయికి టిడిపి వెళ్లింది. తెలంగాణ ప్రభుత్వం కూడా నేరుగా సంప్రదింపులు జరుపకపోయినా తమ రాష్ట్రానికి 40 వేల కోట్ల వరకు అదనంగా కేటాయింపులు ఆయా ప్రాజెక్టులకు అందించాలనే డిమాండ్‌ను కేంద్రం దృష్టికి తెచ్చిన అది నిరుపయోగమే అయింది.

తమిళనాడు తరహాలో ఒత్తిడి అవసరమా?

కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా, తమిళనాడు నేతలు తమ రాష్ట్ర అవసరాలను బడ్జెట్‌లో ప్రతిబింబించేలా ఒత్తిడి తెచ్చి విజయవంతంగా ప్రయత్నించే వారనే అభిప్రాయం గతంలో అధికంగా ఉండేది. రాజకీయంగా తమ పలుకుబడిని అధికంగానే వినియోగించేవారని, కేంద్రం కూడా తప్పనిసరిగా వారి ప్రతిపాదనలను అంగీకరించేది. కానీ తెలుగు రాష్ట్రాలు ఎందుకో ఆ స్థాయిలో కేంద్రంపై తమ ప్రభావాన్ని చూపలేకపోతున్నాయి. రెండు ప్రాంతీయ పార్టీ నేతలు ఎపి ప్రభుత్వం కోసం ఇంతో అంతో ప్రయత్నాలు చేస్తున్నా, తమను పట్టించుకోవడం లేదని, తమ డిమాండ్లు ఖాతరు చేయడం లేదనే ఆవేదన వారిలో ఉంది. పైగా మంత్రివర్గంలో భాగస్వాములుగా ఉన్నప్పటికీ ఎందుకిలా జరుగుతున్నదనే విషయం అర్థం కావడం లేదని, పైగా విభజన చట్టంలో ప్రస్తావించిన విషయాలనే ప్రస్తావించినా ఫలితం ఉండటం లేదని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. విభజన చట్టంపై పార్లమెంట్‌లో చర్చ జరిగిన సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరగాల్సిందేనని, ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా వాటిని నిర్లక్ష్యం చేయడం సంప్రదాయం కాదని వారంటున్నారు. అయితే తెలుగు దేశం పార్టీ నేతలు అవి ఇవి కావాలని వినతి పత్రాలు అందించడం వరకే పరిమితం అవుతున్నారు కాబట్టి కేంద్రం అంత సీరియస్‌గా వారి విజ్ఞప్తులు పట్టించుకోవడం లేదని గతంలోకమీకరమని నేత తరహాలో టిడిపి కూడా తన పంథాను మార్చుకొని ఉంటే ఇప్పటికే బడ్జెట్‌లో ఏపి ప్రతిపాదనలన్నీ పరిపూర్ణమయ్యేనే వాదన కూడా ముందుకు వస్తున్నది. మిత్రపక్షంగా ఉన్నందున తమ డిమాండ్లు సులువుగా పరిష్కారం అవుతాయని భావించిన టిడిపికి ఇది తీవ్ర దెబ్బగా పరిశీలిస్తున్నారు. అందుకే బడ్జెట్ సమర్పణ తర్వాత ఎపిముఖ్యమంత్రితోపాటు ఎంపీలు, ఇతర నేతల స్వరాల్లో మార్పు వచ్చింది. రాజీనామా అంటూ బెదిరింపులకు తోడు మిత్రత్వం వల్ల మేలుజరగదనే హెచ్చరింపులు వెలువ చూస్తున్నాయి. తాడోపేడో తేల్చుకోవాలనే దిశగా కూడా ముందుకు వచ్చింది. ఈ మేరకు రెండు రోజుల్లో అంటే ఆదివారం చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు.

టిడిపి కఠిన నిర్ణయం వాయిదా?

చంద్రబాబు ముందుగా మంత్రివర్గ సహచరులతోనూ సంప్రదింపులు జరిపి, భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోవాలని అవి కూడా వేడిగా ఉంటాయనే ఊహలకు అవకాశం ఇచ్చారు. పొత్తు ఇక ఉండదా? సయోధ్య దెబ్బతిని వచ్చే ఎన్నికల్లో టిడిపి–బిజెపి మధ్య ఎన్నికల అవగాహన ఉండదని, వేర్వేరుగా ఎన్నికల్లో పోటీ పడతారనే వరకు చర్చ జరుగుతున్నది. అయితే పార్లమెంట్ సమావేశాల్లో బడ్జెట్‌పై జరిగే చర్చ సందర్భంగా తిరిగి కేంద్రం ఏపికి కేటాయింపులు పెంచేలా హామీ లభించే అవకాశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అంచనా వేస్తూ కఠిన నిర్ణయాన్ని వాయిదా వేస్తున్నారు. ఎన్నికల సంవత్సరంలో ఈ విధంగా కేంద్రం సహకరించక పోవడం వల్ల కలిసి ఉండటం వల్ల ప్రయోజనం లేదని, ఈ పరిస్థితి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్‌ఆర్‌సీపి వినియోగించుకుంటే అది టిడిపికి నష్టమనే విధంగా ఆ పార్టీ భావిస్తున్నది. కేంద్రంలో భాగస్వామిగా, బిజెపి మిత్రపక్షంగా ఉండి టిడిపి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడలేకపోతున్నదని ఇప్పటికే వైఎస్‌ఆర్‌సి విమర్శలను ప్రారంభించింది. దీంతో టిడిపి మరింత దూకుడుగా వ్యవహరిస్తు తమకు ఏర్పడిన ఇరకాట పరిస్థితిని కూడా బిజెపి నేతలకు వివరించే ప్రయత్నం చేయనుంది. ప్రత్యేక హోదా పై పట్టుబట్టకపోయినప్పటికీ ప్రత్యేక ప్యాకేజీ కానీ రాజధాని నిర్మాణానికి మరిన్ని నిధులు రైల్వే సమస్యలు పోలవరం వంటి అంశాలపై మరింతగా కేంద్రం నుంచి శ్రద్ధ అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

తెలంగాణలో పెరిగిన ఓపిక

ఎపిలో పోలవరంప్రాజెక్టుకు జాతీయ హోదా లభించి పనులు జరుగుతుండగా, ఇప్పటివరకు తెలంగాణకు ఈ విషయంలో కేంద్రం నుంచి కనీస సహాయం కూడా లభించడం లేదు. గతంలో ప్రాణహిత–చేవెళ్ల పథకం విషయంలో కొంత చర్చ జరిగినా తర్వాత కాలంలో దాని పేరు కూడా మారిపోవడం ఈ విషయం మరుగున పడింది. ధనిక రాష్ట్రమైన తెలంగాణకు అధిక సహాయం అవసరం లేదనే స్థాయిలో చర్చజరుగుతుండడం కూడా ఈ రాష్ట్రానికి కేంద్రం నుంచి అదనంగా నిధులు లభించడం లేదని భావిస్తున్నారు. అయితే హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ పాత జిల్లాలను మినహాయిస్తే ఇతర జిల్లాలన్నీ చాలా వెనుకబడి ఉన్నాయని, అందుకే తమ రాష్ట్రాన్ని కూడా పరిగణలోకి తీసుకొని అధిక నిధులివ్వాలని ప్రతిపాదిస్తున్నా దీనిని పట్టించుకునేవారు లేరు. ఇక ఏపికి వస్తున్న అదనపు కేంద్ర సహాయాలను ప్రస్తావిస్తూ తమకు రావాలని మాత్రం తెలంగాణ కోరుతున్నట్లుగా ఉంది. ఎపి మాదిరిగా ఏపి పథకాలకు అదనపు నిధులు కావాలో రికార్డుల వరకూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపేందుకు కూడా అధికారులు మరుకుగా వ్యవహరించడం లేదనే ఆరోపణలున్నాయి.

నీతి ఆయోగ్ వారు తెలంగాణ విషయమై మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కార్యక్రమాలకు అదనంగా నిధులు దాదాపు 24 వేల కోట్ల వరకు అందించాలని సిఫారసు చేసినా... ఇందుకనుగుణంగా ప్రతిపాదనలు సకాలంలో పంపి ఇది సాధించేలా చర్యలు తీసుకోవడం లో తెలంగాణ ప్రభుత్వం విఫలమైంది. పైగా విభజన చట్టంలో ప్రతిపాదించిన ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఇవ్వాల్సిన ఆర్థిక సహాయంలో తెలంగాణకు సకాలంలో నిధులు అందకపోయినా దీనిపై తెలంగాణ ఓపికతోనే వ్యవహరిస్తున్నది. సోదర రాష్ట్రం ఎపికి లభించిన స్థాయిలో తెలంగాణకు ఈ నిధులు అందడం లేదు. పైగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి వరకు మరో మూడు విడతల సహాయం ఈ విషయంలో పెండింగ్‌లో ఉంది. నీతి ఆయోగ్ సిఫారసు చేసిన పథకాల విషయంలో కేంద్రం నుంచి వచ్చిన క్వెరీలకు సరైన సమాధానాలు కూడా ఇప్పటికీ తెలంగాణ అధికారులు పంపలేదని సమాచారం. దీర్ఘకాలిక పథకాలకు అదనపు సహాయం అందించడం తమ సంప్రదాయం కాదని కేంద్రం రాసిన లేఖకు నిర్దిష్ట సమాధానం పంపడంలో పాలనా యంత్రాంగం విఫలమైంది. బెంగుళూరు, ముంబయి మాదిరిగా తెలంగాణలో హైదరాబాద్, ఎపిలో అమరావతి అభివృద్ధికి కేంద్రం నుంచి పెద్దయెత్తున ఆర్థిక సహాయం కావాలనే డిమాండ్ ఉంది.

బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచేయి

≫ అంతర్భాగమే కదా...ప్రగతి శీల నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తున్న రాష్ట్రాలకు సాయం అందించాల్సిన బాధ్యత కేంద్ర మీద ఉందన్నారు. అప్పుడే మిగిత రాష్ట్రాలు వీటిని చూసి స్ఫూర్తి పొందుతాయన్నారు. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల మధ్య పోటీని పెంచే విధంగా కేంద్రం నిర్ణయాలు ఉండాలన్నారు. ప్రపంచ మంతా గ్లోబల్ వార్మింగ్ గురించి, భూగర్భ జలాల గురించి ఆలోచిస్తుంటే తాము మిషన్ కాకతీయతో పరిష్కారం చూపిస్తున్నామన్నారు. దీని వల్ల భూగర్భజలాలు పెరిగాయని, చెట్లు బ్రతికాయని, పక్షులు వలసలు వస్తున్నాయని వీటితో జీవం పోస్తున్నామన్నారు. నాణ్యమైన విద్య కోసం ఏం చేయాలని మిగిలిన వారు ఆలోచిస్తుంటే తాము 500 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటన్నింటి కోసం కేంద్రాన్ని నిధులు అందించమని అడిగామని, కానీ కేంద్రం పెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యంపై దృష్టి పెట్టినట్లు కనిపించినా బడ్జెట్ గొప్పగా ఉందన్న భావన కల్పించలేకపోయిందన్నారు. కొత్తది చిన్నదే అయినా ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్న గొప్ప నిర్ణయాలు తీసుకుంటూ మిగితా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందన్నారు మిషన్ కాకతీయకు రూ. 5000కోట్లు, మిషన్ భగీరథకు రూ.19,205 కోట్లు ఇవ్వమని నీతిఅయోగ్ కేంద్రాన్ని కోరినట్లు, రూ.88 వేల కోట్లతో అతివేగాన్ని నిర్మిస్తున్న మానవ అద్భుత నిర్మాణం కాళేశ్వరం ఇప్పటికే 22వేలకోట్లఖర్చు చేసినం ఈప్రాజెక్టు రూ.10వేలకోట్లుఅడిగినట్లు తెలిపారు. విభజన చట్టంలో పేర్కొన్నట్లు ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, రైల్ కోచ్ ఫ్యాక్టరీ, హార్టికల్చర్, ట్రైబల్ యూనివర్సిటీ కేటాయించాలని కోరినట్లు, ఇవన్ని కలిస్తే రూ.40వేల కోట్ల రూపాయల తెలంగాణాకి ఈ బడ్జెట్‌లో కేటాయించాలని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రీ బడ్జెట్‌కి హాజరై రాష్ట్రం తరుపున విన్నవించాం, కానీ కేటాయింపుల్లో వాటి ప్రస్తావన లెక్కపోవడం బాధకరం అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచి రైతుకు వెన్నుదన్నుగా ఉందని, రూ.17వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని, పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, 18లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మిస్తున్నామని తెలిపారు. మా నిర్ణయాలకు కేంద్ర బడ్జెట్‌లో కొంత ఊతం ఇచ్చేలా ఉన్నా, నిధుల కేటాయించడంలో నిబద్ధత పాటించాలని, అలా అనుకున్నప్పుడే లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. వైద్యం పేదవాడికి భారం కాకుడని ఆరోగ్యశ్రీ, సిఎంఆర్ఎఫ్, కేసిఆర్ కిట్స్ లాంటి వినూత్న పథకాలు తీసుకుని వచ్చినామని, ఇప్పుడు కేంద్రం తెచ్చిన ఇన్సురెన్సు పథకానికి అరకొక నిధులు కాకుండా సంపూర్ణంగా కేటాయించాలన్నారు. ప్రజల మధ్య అంతరాలు తగ్గించేందుకు ఎటువంటి చర్యలు లేవు. కొత్త నిర్ణఆలతో ముందుకు వెళ్లాలి అని ఆలోచించే రాష్ట్రాలకు ఈ కేటాయింపులు ఆశాజనకంగా లేవన్నారు.

వారం - వర్జ్యం

2-2-2018 శుక్రవారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
మాఘమాసం కృష్ణపక్షం
విదియ మ. 12.53
మఘ మ. 12.59
రా. ఉ. 10.30-12.00
యమ. మ. 3.00-4.30
వ. రా. 8.27-9.57

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:138 DrawDate on:01/02/18

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.50000/- 754766	1st Prize Rs.50000/- 723849
2nd Prize Rs.7000/- 81396	2nd Prize Rs.7000/- 18147
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
05557 11135 25082 26960 32611	14679 36034 40362 45202 46806
54228 59713 66791 92843 99371	55828 69158 77986 88507 92703
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1097 1333 1968 3547 5487 6638 6789	0677 1733 1849 3918 4214 5007 7032
7993 9104 9157	7198 8607 9760
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0292 0913 2996 5449 5710 6697 7151	3444 3492 3570 6615 6619 7817 8615
7669 8788 9198	8720 8822 9111
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0019 1608 3516 4670 5871 7144 8935	0024 1532 2779 4409 5732 7875 9240
0087 1678 3600 4729 5954 7159 8937	0102 1605 2855 4412 5884 7947 9424
0429 1804 3668 4736 6103 7422 9075	0107 1744 2872 4503 5922 8006 9463
0501 1920 3733 4886 6166 7453 9184	0255 1952 2884 4546 6097 8009 9523
0533 1924 3804 5030 6473 7526 9490	0354 1977 3106 4668 6171 8052 9614
0565 2109 3880 5097 6593 7567 9647	0369 2024 3392 4765 6347 8069 9636
1029 2141 3920 5123 6750 7762 9657	0459 2102 3471 4848 6625 8154 9719
1085 2280 4066 5219 6812 8183 9757	0614 2236 3472 5063 6760 8263 9833
1189 2412 4143 5252 6908 8396 9830	0725 2305 3508 5273 6772 8439 9845
1209 2563 4174 5368 6923 8553 9971	0887 2379 3656 5353 7161 8588 9934
1337 2844 4348 5411 6933 8717	0949 2380 3657 5407 7212 8970
1418 2907 4422 5424 6958 8805	1076 2434 3741 5478 7252 9023
1534 3051 4462 5507 6973 8815	1220 2571 3808 5482 7563 9085
1542 3260 4543 5599 6990 8835	1285 2702 3837 5523 7716 9106
1583 3336 4666 5696 7051 8840	1365 2755 4171 5590 7823 9217

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:138 DrawDate on:01/02/18

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.50000/- 828158	1st Prize Rs.50000/- 273829
2nd Prize Rs.7000/- 12224	2nd Prize Rs.7000/- 73171
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
00213 00755 11755 13337 25782	25151 29170 37425 46133 49832
26782 32368 62820 63952 66379	50531 56224 76527 91245 92096
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
2693 3781 3852 3978 4182 5775 7937	0150 2240 2335 3415 5970 7559 7915
8025 8280 8762	9026 9360 9369
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0615 2272 3500 3926 6432 8105 8774	1670 3264 5279 5967 6731 8265 8621
9067 9190 9544	8858 9102 9945
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0241 1901 3024 4185 5077 7104 8966	0093 1501 2645 4541 5840 7457 8934
0337 2059 3083 4266 5144 7296 8968	0211 1619 2663 4567 5912 7480 8941
0395 2128 3166 4291 5261 7315 8997	0237 1633 3034 4591 6233 7691 8972
0494 2193 3235 4315 5452 7333 9003	0320 1783 3123 4636 6325 7763 9146
0506 2271 3236 4323 5730 7521 9671	0431 1896 3287 4690 6358 7764 9155
0590 2459 3335 4384 5768 7531 9703	0521 1916 3429 4799 6508 7941 9174
0665 2510 3395 4451 5800 7804 9718	0543 2073 3461 4906 6633 8056 9222
0704 2535 3605 4595 5813 7988 9748	0618 2080 3484 5112 6714 8161 9584
0877 2583 3695 4627 5844 8190 9842	0882 2082 3519 5169 6747 8179 9626
0958 2671 3728 4789 5898 8409 9975	0976 2213 3617 5197 6875 8253 9701
1110 2739 3887 4808 5951 8412	0979 2262 3771 5342 6920 8413
1224 2849 4022 4865 6189 8605	1025 2373 3953 5450 6977 8613
1566 2913 4037 4924 6346 8692	1041 2512 3990 5517 7006 8712
1655 2929 4044 4925 6728 8782	1063 2519 4193 5635 7097 8725
1883 2951 4173 5029 6886 8915	1341 2543 4410 5734 7152 8866

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:138 DrawDate on:01/02/18

THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.50000/- 781402	1st prize Rs.50.000/- 716897
2nd Prize Rs.7000/- 33181	2nd Prize Rs.7000/- 98290
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
05883 24599 28759 35556 41975	07344 13744 25558 49500 58176
45139 48192 61614 80060 91696	61743 62766 68611 72423 91669
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
1283 1956 2015 2079 4568 6142 6887	0350 0888 2556 2890 6458 6811 8162
8126 8939 9178	8567 8688 9826
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0200 0690 2767 3156 6150 6177 6974	0472 1159 1390 4858 5628 5925 6321
7334 8921 9229	7530 9020 9177
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0094 1611 2818 4307 6490 8019 9277	0123 2013 3670 5304 6924 7867 9038
0125 1700 2834 4454 6506 8111 9353	0134 2247 3699 5646 7030 7893 9356
0129 1760 2919 4532 6745 8141 9355	0140 2273 3722 5868 7129 7916 9416
0470 1811 2937 4907 6844 8346 9511	0180 2547 3927 6072 7135 7930 9433
0523 1821 3120 5072 6966 8387 9589	0185 2647 4082 6076 7280 7985 9444
0580 1859 3168 5187 7119 8505 9664	0365 2684 4131 6127 7382 8130 9617
0620 1911 3212 5453 7128 8525 9773	0390 2742 4262 6216 7441 8224 9625
0846 1999 3227 5680 7171 8806 9878	0499 2745 4417 6251 7488 8303 9828
0866 2001 3536 5695 7208 8836 9907	0753 2893 4707 6292 7518 8354 9837
1106 2005 3574 5738 7270 8863 9939	1008 3019 4711 6315 7538 8374 9998
1212 2125 3643 5771 7317 8878	1171 3066 4812 6329 7581 8408
1229 2347 3790 5935 7346 8924	1259 3091 5148 6412 7600 8551
1254 2417 3910 6101 7461 8955	1309 3112 5174 6430 7622 8808
1290 2461 3936 6161 7685 9078	1448 3298 5182 6446 7770 8854

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:138 DrawDate on:01/02/18

KUMARAN SERIES	VISHNU SERIES
1st prize Rs.50.000/- 871800	1st prize Rs.50.000/- 818878
2nd Prize Rs.7000/- 89519	2nd Prize Rs.7000/- 36797
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
11827 21101 28382 35458 40526	07546 08408 37463 41535 48756
41810 44737 62795 66759 71315	67649 80465 89610 94651 97473
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0839 3982 4059 7172 8182 8663 9103	0784 1402 1603 4288 6831 8068 8831
9166 9645 9732	9330 9711 9844
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0662 1592 2629 2685 2991 3708 4163	1372 2232 3877 5215 6184 6419 6456
5092 8323 8843	7064 8799 9957
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0015 1452 2933 4725 6006 7259 8940	0072 1712 3478 4762 6376 7890 9223
0163 1527 3018 4957 6028 7264 9050	0232 1751 3510 4851 6381 8048 9256
0207 1641 3025 4963 6192 7532 9230	0375 1914 3545 4923 6429 8059 9281
0328 1759 3125 5116 6300 7663 9362	0573 2118 3556 5021 6542 8241 9419
0392 1973 3366 5203 6301 7737 9478	0608 2216 3561 5422 6554 8274 9496
0511 1992 3531 5224 6312 7848 9534	0667 2267 3654 5492 6568 8311 9508
0515 2137 3614 5391 6426 8027 9635	0768 2397 3752 5515 6589 8321 9560
0525 2160 3930 5426 6687 8115 9641	0805 2529 3753 5679 6640 8441 9582
0584 2238 3969 5434 6732 8233 9720	0837 2698 3839 5819 6839 8665 9593
0635 2291 3983 5462 7015 8243 9850	0969 2769 4150 5831 6873 8674 9702
0751 2406 4069 5555 7102 8271	1088 3096 4164 5905 7105 8796
0942 2450 4343 5581 7142 8327	1169 3231 4327 5995 7354 8898
1006 2731 4345 5735 7165 8431	1204 3324 4354 6190 7400 9007
1178 2888 4624 5764 7238 8642	1430 3432 4551 6234 7794 9082
1297 2925 4687 5996 7246 8894	1708 3441 4682 6239 7796 9171



మేడారంలో తన బరువు బంగారంతో అమ్మవారి మొక్కు చెల్లిస్తున్న చత్తీస్‌గఢ్ సిఎం రమణ సింగ్

రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి గవర్నర్ల వేతనాలు పెంపు

≫ ఒకసారి ద్రవ్యోల్బణం ఆధారంగా పెంచుతామని వెల్లడించారు. రాష్ట్రపతికి వేతనం రూ.5 లక్షలుగాను, ఉపరాష్ట్రపతికి నాలుగు లక్షల రూపాయలుగా నిర్ణయించారు. అలాగే రాష్ట్రాల్లోని గవర్నర్లకు సైతం నెలసరి వేతనం రూ.3.5లక్షలుగా నిర్ణయించినట్లు ఆర్థికమంత్రిజైట్లీ ప్రకటించారు. మహాత్మాగాంధీ 150వ జయంతిని వచ్చేఏడాది ఘనంగానిర్వహిస్తామని ఇందు కోసం ప్రధానిమోడీ అధ్యక్షతన ప్యానెల్ ఏర్పాటయిందన్నారు. కార్పస్‌ఫండ్‌రూ.150 కోట్లు కేటాయించామన్నారు. ఇక దేశంలో బంగారం ఎక్ఛేంజిని ఏర్పాటుచేసి బంగారం నగదీకరణ, తనఖా విధానఆధార్‌పరంగా ప్రతి వ్యక్తి సంస్థలకు ఆధార్‌ను అమలుచేయాల్సిందేననిఅన్నారు. బాండ్లమార్కెట్‌పరంగా ఆర్థికశాఖనుంచి జారీ అయ్యే ప్రతి బాండ్‌రేటింగ్‌డబుల్ ఏ రేటింగ్‌నుంచి ఏగ్రేడ్ రేటింగ్స్‌కు వస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఆర్థికలావాదేవీలపై స్టాంపుడ్యూటీని మినహాయించింది. ఇక గుజరాత్‌లోని అంతర్జాతీయ ఆర్థిక ఆకర్షనీయ నగర కేంద్రం గిఫ్ట్‌సిటీకి ఇక క్రమబద్ధంచేసిన సంస్థనుప్రకటించింది. బాండ్‌మార్కెట్లను సెబీ పర్యవేక్షిస్తుంది. ఇన్‌ఫ్రా రంగం పెంపొందించేందుకువీలుగాప్రభుత్వం ఎంపికచేసిన ఇన్విట్‌లను వినియోగించుకుంటుందన్నారు. ఆర్థికరంగపరంగా ఎలాంటిక్రిప్టోకరెన్సీలను అనుమతించడంలేదని ఆర్థికమంత్రి జైట్లీ స్పష్టంచేసారు. చట్టపరంగాలేని, ఊహాజనితమైన కరెన్సీ మార్కెట్లను తక్షణమే కట్టడిచేస్తుందని ఇవే బిల్లింగ్ అమలుచేస్తున్నామని,టోల్‌ప్లాజాలవద్ద పే అండ్‌యూజ్ విధానం అమలుచేస్తామన్నారు. దేశంలో మౌలికరంగ వనరుల వృద్ధి, ఆరోగ్యం,విద్యారంగాలకోసం భారత్‌మౌలిక వనరుల కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. పనుల్ల రంగాన్నిక్రమబద్ధీకరిస్తామని మొత్తంప్రక్షాళనచేస్తామన్నారు. కేంద్రమంత్రిత్వశాఖల్లో ఇ-పరిపాలన తెస్తామని, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులుసైతం మార్కెట్లనుంచి నిధులు సమీకరించవచ్చని అన్నారు. ఈ ఏడాది ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణ లక్ష్యం రూలక్షకోట్లుగా ఉంది. 2019 ఆర్థికసంవత్సరంలో రూ.80వేల కోట్లుగా నిర్ణయించింది. ఎంపికచేసిన ప్రభుత్వరంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా ఈ నిధులు సమీకరించాల్సి ఉంటుంది. డెట్‌రంగంలో ఇటిఎఫ్‌లతో పాటు ఇటిఎఫ్ భారత్22ను సైతం ప్రకటించింది. మరిన్ని ఎక్ఛేంజిట్రేడెడ్ ఫండ్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. అలాగే వాణిజ్య మంత్రిత్వ శాఖపరంగా జాతీయ రవాణా పోర్టల్‌ను ఏర్పాటుచేస్తుందని అన్నారు.

వార్తాఫలం

మేషం: బంధుమిత్రులతో వైరానికి అవకాశం. చోరాగ్ని భయాలకు అవకాశం. మీలోని భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం మంచిది.

వృషభం: బంధువుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ వుండడం మంచిది. వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు.

మిథునం: వృథాకాలక్షేపం చేస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: సాహిత్యసభల్లో పాల్గొంటారు. వృత్తియందు ధనలాభాలను పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపడం అవసరం.

సింహం: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. పనుల్లో విజయాన్ని పొందుతారు. మనోల్లాసంతో ఉంటారు.

కన్య: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. ఆనందంగా గడుపుతారు. మానసిక చింత. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

తుల: అధికార ఒత్తిడికి గురవుతారు. రుణాలు తీర్చక సమస్యలకు అవకాశం. సంతానాది సుఖాలను అనుభవిస్తారు. ప్రమోషన్స్ పొందగలరు.

వృశ్చికం: మీ సమస్యలు పరిష్కారం అవుతారు. స్నేహితులను కలిసి, ఆనందంగా గడుపుతారు. బంధువులను దర్శిస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం.

ధనుస్సు: కార్యవిఘ్నం, శారీరకబాధలకు అవకాశం. జాయింటు సమస్యలకు అవకాశం. వృత్తిబాధలకు అవకాశం. రుణబాధలు వెంటాడుతాయి.

మకరం: ఆరోగ్యభంగం, కార్యసాఫల్యతను పొందుతారు. వివాహప్రాప్తి. స్థానచలనం, వ్యతిరేకతలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు.

కుంభం: వాహనయోగం, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. మనోవ్యధలకు అవకాశం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

మీనం: శుభకార్యప్రాప్తి, బంధుమిత్రులను కలిసి, ఆనందంగా గడుపుతారు. వృద్ధులను దర్శిస్తారు. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

మేకిన్ ఇండియా బాటలో..

≫ లక్ష్యం చేరుకోవడం ద్వారా ఆర్థికలోటును కట్టడిచేయగలమని ధీమా వ్యక్తంచేసారు. రెండోత్రైమాసికంలో వృద్ధిరేటు 6.3శాతంగా ఉంటుందని,వచ్చే ఏడాది 7.4శాతం వృద్ధిరేటును సాధించగలమన్న ధీమావ్యక్తంచేస్తూ ఎగుమతుల్లో సైతం 15శాతం వృద్ధిని సాధించగలమని అన్నారు. సాధించిన ప్రగతిని పటిష్టంచేసుకునేందుకు బడ్జెట్‌ను మరింత కట్టుదిట్టంగా రూపకల్పనచేసామన్నారు. బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపు పన్నులనుయధాతధంగా కొనసాగించారు. కార్పొరేట్‌రంగంలో రూ.250 కోట్ల టర్నోవర్‌కుమించిన సంస్థలకుమాత్రమే పన్నురాయితీని కల్పించారు. 25శాతం కార్పొరేట్‌పన్ను విధించారు. ఆపై ఉన్న సంస్థలన్నింటికీ 30శాతం చొప్పున గత బడ్జెట్‌కేటాయింపులప్రకారమే కొనసాగుతాయని అంచనావేసారు. 2017-18లో సవరించిన బడ్జెట్ అంచనాలు 21.54 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2014లో ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటినుంచి భారత్ సగటు వృద్ధి 7.5శాతంగా కొనసాగిందని ప్రస్తుత భారత్ ఆర్థికవ్యవస్థ 2.5 లక్షలకోట్లడాలర్లకు చేరిందని అన్నారు. కొత్త ఆర్థికసంవత్సరం చివరికి 7.2నుంచి 7.5శాతానికి ఆర్థికవృద్ధిని చేరుకోగలమని జైట్లీ వెల్లడించారు. వచ్చే ఏడాదికి 7.4శాతం వృద్ధినిసాధిస్తామని వెల్లడించారు. ఉత్పత్తిరంగం మంచి ప్రగతితో ఉందని, సేవారంగం వృద్ధికి కీలకం అవుతున్నదన్నారు. ఎనిమిదిశాతానికిపైగా పెరిగిందన్నిరు. ఎగుమతులు కూడా వచ్చే ఆర్థికసంవత్సరంలో 15శాతం పెరుగుతాయని, మొత్తం ఆర్థికవృద్ధి 8శాతానికి చేరుకునే లక్ష్యంతో పనిచేస్తున్నట్లుజైట్లీ వివరించారు. ఈ ఏడాది బడ్జెట్ మొత్తం వ్యవసాయరంగం, గ్రామీణ ప్రజల ఆర్థికవృద్ధిని పెంచేందుకు దోహదంచేసిందని అన్నారు. నిరుపేదలు, బలహీనవర్గాల అభ్యున్నతికి అభివృద్ధిలేని ప్రాంతాలకు కేటాయింపులు పెంచామన్నారు. వ్యవసాయరంగాన్ని పటిష్టంచేయడంద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. ఆర్థికంగావెనుకబడిన తరగతులకు మంచి ఆరోగ్యవసతిని కల్పించేందుకు ఐదు లక్షలకోట్లతో ఆరోగ్యబీమాను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు.విద్యారంగం అభివృద్ధికి రాష్ట్రాలు సైతం తగిననిధుల కేటాయింపులు పెంచుకోవాలనిసూచించారు. ఇక వైద్యఆరోగ్యపరంగా అన్ని వర్గాలకు చేరువలో ఉండేటట్లుగా సుమారు 800 కిపైగా మందులను పేదలకు సైతం అందేవిధంగా చేసామన్నారు. మూడు వేలకుపైగా జనౌషధి కేంద్రాలు ఏర్పాటుచేసామన్నారు. ఇక దేశంలో 86శాతం మంది రైతులు సన్నచిన్నకారు రైతులేనని వ్యవసాయ మార్కెట్ కమిటీలతో నేరుగా వీరికి సంబంధాలులేక గిట్టుబాటుధరలు పొందలేకపోతున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న 22వేల గ్రామీణ మార్కెట్లను ఆధునీకరించి గ్రామీణ వ్యవసాయ మార్కెట్లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. వీటిని ఇ-నామ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతుల ఉత్పత్తులకు నేరుగా నిధులు అందుకోగలమని అన్నారు. వ్యవసాయ మార్కెట్ల ఆధునీకరణకు మొత్తంగా రూ.2వేల కోట్లతో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఇక చిన్నతరహా పాదరక్షలు, తోలు ఉత్పత్తుల తయారీ సంస్థల లాభాలపై ఆదాయపు పన్నురాయితీ ఉంటుంది. సహకార సంఘాల్లో వ్యవస్యాయ ఉత్పాదక సంస్థలకు నూరుశాతం పన్నులు రాయితీ ఉంటుందన్నారు.



పార్లమెంటు ఆవరణలో బడ్జెట్ ప్రతుల వద్ద పోలీసు భద్రత దృశ్యం

చిన్నారి తల నరికి భవనంపైన వేసిన గుర్తు తెలియని వ్యక్తులు



సంఘటనా స్థలంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

మూడు నెలల చిన్నారి తలను గుర్తు తెలియని వ్యక్తులు ఒక ఇంటి భవనంపై పడేసిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన రాజశేఖర్ బతుకుదెరువు కోసం వచ్చి ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్‌లో ఇల్లు కొనుగోలు చేసుకుని నివాసం ఉంటున్నాడు. ఇంట్లో ఆయన భార్య, ఇద్దరు కుమారులతోపాటు అత్త ఉంటున్నారు. కాగా గురువారం ఉదయం 11 గంటల ప్రాంతంలో రాజశేఖర్ ఇంటిపై ఉన్న బట్టలు తెచ్చేందుకు అతని అత్త ఇంటిపైకి వెళ్లింది. దీంతో అక్కడ తల నరికి పడి ఉన్న ఒక మూడు నెలల చిన్నారి తలల కనిపించింది. దీంతో ఆమె వెంటనే అల్లుడికి చెప్పగా ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అయితే బుధవారం సాయంత్రం బట్టలు వేసిన సమయంలో తల కనిపించలేదని, బుధవారం రాత్రి వేసి ఉంటారని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. చిన్నారి వయసు సుమారు మూడు నుంచి నాలుగు నెలలు ఉండవచ్చని, బాబు, పాప అనే విషయం నిర్ధారణ కాలేదని మల్కాజిగిరి డిసిపి ఉమామహేశ్వరశర్మ తెలిపారు. చిన్నారి తల ఉబ్బిపోయి ఉందని, కేవలం మొండెం మాత్రమే ఉందని, దీనిపై

క్షుద్ర పూజలకోసం చేశారా!, ఇంటి యజమానిపై కక్షతోనా?

పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని తెలిపారు. చిన్నారి తల నరికి ఇంటిపై వేయడం దారుణమని, దీనిపై అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని ఆయన తెలిపారు. కాగా రాజశేఖర్ ఇంటి సమీపంలో ఉండే వ్యక్తులు, లేదా అతనిపై కక్ష ఉన్న వారు ఈ పని చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే రాచకొండ జాయింట్ సిపి తరుణ్‌జోషీ, డిసిప ఉమామహేశ్వర శర్మ, ఇతర అధికారులు రంగంలోకి దిగి సమీపంలో ఉండే వ్యక్తుల వివరాలు ఆరా తీస్తున్నారు. కాగా ఇంటి ఒక పోర్షన్‌లో ఇంటి యజమాని ఉంటుం డగా, ఇంటి పక్కన మరో పోర్షన్‌లో బీహార్‌కు చెందిన కొందరు యువకులు అద్దెకు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. డాగ్‌స్క్వాడ్ బృందం రంగం లోకి దిగి విచారణ చేయగా సమీపం లోని ఒక ఇంటిలోకి కుక్కలు వెళ్లాయి. దీంతో వారి నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. సమీపంలో ఒక ఆలయం ఉండడంతో క్షుద్ర పూజల కోసమే చంద్ర గ్రహణం సందర్భంగా హత్య చేసి తల వేసి ఉంటా రని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాజశేఖర్‌పై కక్ష ఉన్న వారు ఎవరైనా కావాలనే అతనిని వేధించేందుకు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారా అనే కోణంలో కూడా విచారణ చేస్తున్నారు. ఏది ఏమైనా అభం, శుభం తెలియని మూడేళ్ల చిన్నారి తలనరికి ఒక ఇంటిపైకప్పుపై వేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. విషయం తెలుసుకున్న పలువురు స్థానికులు సంఘటనా స్థలానికి భారీ ఎత్తున తరలివచ్చారు. స్థానికంగా ఉంటున్న కొందరు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్షుద్ర పూజల కోసమా..

ఇంటి యజమానిపై కక్షతోనా..? :

చిలుకానగర్‌లో నివాసం ఉంటున్న రాజశేఖర్ గత కొద్దిరోజుల క్రితమే ఇంటిని కొనుగోలు చేసుకున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఇంట్లో కేవలం భార్య, పిల్లలతోపాటు, అత్త మాత్రమే ఉంటున్నారు. కాగా ఇంటి సమీపంలో ఉండే కొందరు వ్యక్తులకు, ఇతనికి మధ్య ఏమైనా గొడవలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. డాగ్‌స్క్వాడ్ బృందం కూడా సమీపంలో ఒక ఇంటిలోకి వెళ్లడంతో దీనిపై స్థానికులు అనేక రకాలుగా చర్చించుకుంటున్నారు. క్షుద్ర పూజల కోసం చిన్నారి తల నరికి చంపి పడేసి ఉంటారని కొందరు పేర్కొంటుగా, కావాలనే కక్ష పెంచుకుని చేసి ఉంటారని మరి కొందరు పేర్కొంటున్నారు. సంఘటన జరిగిన ఇంటి సమీపంలో సిసి కెమెరాలు ఉండడంతో దీనిపై నిందితుల వివరాలు బయటపడినట్లు సమాచారం. త్వరలోనే చిన్నారి హత్య కేసు మిస్టరీ చేదిస్తామని పోలీసులు తెలిపారు.



గురువారం మేడారం జాతరకు తరలి వచ్చిన అశేష భక్తజనం

కెటిఆర్ మాటలు మేం పట్టించుకోం

గద్వాల జైత్రయాత్ర కాదు

టిఆర్ఎస్ అపజయ యాత్ర: డికె.అరుణ



గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న డికె.అరుణ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: గద్వాల బహిరంగసభలో కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరిన మంత్రి కెటిఆర్‌కు స్థానిక ఎమ్మెల్యే డికె అరుణ ధీటుగా జవాబిచ్చారు. గురువారం అసెంబ్లీ ప్రెస్‌హాల్లో అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్‌వి రాజకీయ అవగాహన రాహిత్యమని, అమెరికా నుంచి ఊడిపడి మంత్రి అయ్యారని విమర్శించారు. కెటిఆర్ కాంగ్రెస్‌ను కించపరుస్తూ మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ ఇచ్చాక కెసిఆర్ కుటుంబ సమేతంగా సమేతంగా సోనియాగాంధీ వద్దకు వెళ్లి అభివాదం చేశారని, కెటిఆర్ కూడా ఉన్నారని గుర్తు చేశారు. టిఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో కలిపేస్తామని మాట మార్చారని విమర్శించారు. కా ంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న కెటిఆర్ మాటలు నమ్మశక్యంగా లేవన్నారు. గతంలో కెసిఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి అధికారంలోకి రాగానే మాట తప్పారని, తండ్రిలాగే కెటిఆర్ మాటతప్పే బాపతేనని ఎద్దేవా చేశారు. కెటిఆర్ మాటలు నమ్మలా, కెసిఆర్ మాటలు నమ్మాలా అని ప్రశ్నించారు. కెటిఆర్ మాటలు తాము పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడితే తాము స్పందిస్తామన్నారు. టిఆర్ఎస్ తలకిందులుగా తపస్సు చేసినా రాబోయే రోజుల్లో అధికారంలోకి రాదన్నారు. గద్వాల జైత్ర యాత్ర అని చెబుతున్నా వారి అపజయ యాత్ర గద్వాల నుంచి ప్రారంభమైందని విమర్శించారు. కెటిఆర్ పాలమూరులోని అన్ని ప్రాజెక్టులు తామే కట్టినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. జూరాల, నెట్టెంపాడు, తుమ్మిళ్ల, కోయిల్ సాగర్, బీమా తదితర ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో చేపట్టినవేనని గుర్తు చేశారు. చివరి దశలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టులపై దృష్టిపెట్టారని విమర్శించారు. ఆర్‌డిఎస్ స్లూయిస్‌ను పూడ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గద్వాల హ్యాండ్లూమ్ పార్కు స్థల సేకరణ చేసింది తమ హయాంలోనేని గుర్తు చేశారు. గద్వాల మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ హయాంలోని 33కోట్లు విడుల చేస్తే గత మూడున్న ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీకి రూపాయికి కూడా విడుదల చేయలేదని విమర్శంచారు. అలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు 119 నియోజకవర్గాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు సన్నద్ధమవుతున్నారని అన్నారు.

రైతులకు మాటలు పెట్టుబడిదారులకు మూటలు

తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం 2018-19 సంవత్సరంలో బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి కేటాయింపులో ప్రాధాన్యత లేకున్నా మాటల్లో ప్రథమ పీటం వేసిందని తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు జంగారెడ్డి, కార్యదర్శి సాగర్‌లు అన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014 నుంచి చెప్తూ వస్తున్నారన్నారు. కానీ రైతుల ఆదాయం పెరగకపోగా, వస్తున్న ఆదాయంలో 68శాతం పడిపోయిందని ప్రభుత్వమే తెలిపిందన్నారు. వ్యయసాయం రంగంలో వృద్ధి రేటు పెరగకపోగా తగ్గుముఖం పట్టిందన్నారు. సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపే కేవలం రూ.200కోట్లు మాత్రమే కేటాయించారు. 11లక్షల కోట్లు వ్యవసాయ రుణాలు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఈ రుణాలు బడ్జెట్ నుంచి ఇచ్చేది లేదని, రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం రూ.18లక్షల బ్యాంకుల నుంచి రుణాలు ఇచ్చినట్లయితే రైతుల వడ్డీ వ్యాపారుల దగ్గరికి పోవలసిన అవసరం ఉండదన్నారు. దీని మీద ప్రభుత్వం నోరు విప్పడం లేదన్నారు. రైతులందరికి క్రెడిట్ కార్డులు ఇస్తామని, గత నాలుగు సంవత్సరాలుగా చెప్తున్న మాటనే చెప్పారు. కొత్తదనం ఏమీలేదని, ఆత్మహత్యల నివారణ గురించి బడ్జెట్ ప్రస్తావనే లేదన్నారు. ప్రపంచంలో అన్ని వస్తువుల ధరలు ఉత్పత్తిదారులే నిర్ణయిస్తారన్నారు. ఉత్పత్తి ఖర్చుకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించి అమలు చేస్తామని చెప్పిన మాటలు నీటి మూటయల్యాయన్నారు. ఎరువుల నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టడానికి పూనుకుంటున్నారని, దీని వల్ల ఎరువల ధరలు రైతులపై అదనపు భారం మోపడానికే ఉపకరిస్తుందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం వల్ల ఒక సంవత్సరంలోనే రైతుల కంటే భీమా కంపెనీలకే వేల కోట్లు లాభాలు అర్జించాయి. పశుగణాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లుగా బడ్జెట్‌లో తెలిపారన్నారు. పాడిరంగానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలందరికి ఆహార దాన్యాలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న వ్యవసాయ రంగానికి కనీసం ఐదు శాతం నిధులు కేటాయించాలని అనే కమిషన్ తెలిపినా ఇప్పటి వరకుమూడు శాతం దాటలేదన్నారు.

అమలులోకి వచ్చిన కొత్త ఇ-వేబిల్ విధానం

జిఎస్‌టి తరువాత మరో మైలురాయి

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సోమేష్‌కుమార్



హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: జిఎస్‌టి తరువాత రెండవ మైలు రాయి ఇ-వేబి ల్ అని, ఈ విధానం ఫిబ్రవరి 1వ తేది నుంచి అమలు లోకి వచ్చిందని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సోమేష్ కుమార్ అన్నారు. గురువారం వాణిజ్యపన్నుల శాఖ అధికారులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిఎస్‌టి వచ్చిన తరువాత రెండవ మైలు రాయి ఈ-వేబిల్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఒకటే బిల్లు ఉంటుందని ఆయన తెలిపారు. ఈవిధానం వల్ల డేటా బేస్ తయారు అవుతుందని, దీని ద్వారా రాష్ట్రంలో సరుకు ఎక్కడ నుంచి ఎక్కడకు రవాణా అవుతుందో తెలిసిపోతుంద న్నారు. ఈ రాష్ట్రం నుంచి ఏ రాష్ట్రానికి రవాణా అవుతుందో తెలుస్తుం దన్నారు. ఈ-వేబిల్ వల్ల సరుకును ఎక్కడా ఎవరూ ఆప రని అన్నారు. సరుకుల విలువ రూ.50000 లకు మంచి ఉంటే ట్రేడర్లు, రవాణాదారులు ఈ-వేబిల్ తప్పని సరిగా తీసుకోవాలని కోరారు. జిఎస్‌టి అమలులోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో జనవరి నెలలో మంచి ఆదాయం వచ్చిందన్నారు. జనవరి నెలలో రూ.1656.14 కోట్లు ఆదాయం రాగా, డిసెంబర్ నెలలో రూ.1493.50కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఆదాయం పెరగానికి మెబైల్ టీంలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం, మహా చెక్‌లు నిర్వహించడం, జిఎస్‌టి టాక్స్ చెల్లించకుంటే సరుకు విలువతో పాటు 100శాతం జరిమానా విధించడం జరుగు తుందని అన్నారు. జిఎస్‌టి ద్వారా రూ.1.19కోట్ల రూపాయల పన్ను వసూలు అయిందని, 14,000 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. వచ్చే కౌన్సిల్ సమావేశాల్ల జిఎస్‌టి రిటర్న్ ఫైలింగ్ సరళతరం చేయడంపై చర్చ జరుగుతుంద న్నారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఇది సింగిల్ వే బి బిల్ అని, సరుకుల రవాణాకు లాభం అన్నారు. ట్రేడర్‌కే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, సరుకుల విలువ రూ.50,000 మంచి ఉన్నవారు ఈ-వేబిల్ తీసుకోవాలని సూచించారు.

దర్శకుడు అజయ్ కౌండిన్యపై కేసు

హైదరాబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసిన భూత్ బంగళా సినిమా దర్శకుడు అజయ్ కౌండిన్యపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మల్కాజ్‌గిరి వసంతపురి కాలనీకి చెందిన శ్రీలలితా మహిళా మండలి అధ్యక్షురాలు జిన్నెల సురేఖ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జనవరి 26న ఫిలించాంబర్‌లో జరిగిన భూత్ బంగళా సినిమా ఫంక్షన్‌లో అజయ్ కౌండిన్య మహిళల మనోబావాలు దెబ్బతినేలా మాట్లాడటమే కాకుండా 30న ఓ ఛానెల్ డిబేట్‌లో కూడా తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ నిరూపిస్తానని సవాల్ విసిరాడన్నారు. అమీర్‌పేట్ విద్యార్థులు కొందరు పోలీస్ బాస్‌లు వ్యభిచారులేనని ఆయన చెప్పడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అతడిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జైలు నుండి విడుదలైన సామ్రాట్‌రెడ్డి

సినిమాల నుండి దూరం చేసేందుకే నాపై ఆరోపణలు

హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: వరకట్న వేధింపులు, ఛీటింగ్ కేసులో అరెస్టయిన నటుడు సామ్రాట్‌రెడ్డి బెయిల్‌పై విడుదలయ్యారు. భార్య హర్షితారెడ్డి తనపై చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. తాను సినిమాలో కొనసాగడం ఇష్టంలేకనే అబద్ధాలు ప్రచారం చేశారని అన్నారు. తనడ్రెస్‌ల కోసమే ఇంటికి వెళ్శానని ఆసమయంలో ఇంటికి తాళం వేసి ఉండటంతో పగలగొట్టానని సామ్రాట్ రెడ్డి వివరించారు. తనపై హరిత తప్పుడు కేసులు పెట్టిందని వ్యాఖ్యానించారు. తన భార్య ఆరోపణలు అన్ని అవాస్తవాలేనని, తనకు డ్రగ్స్ అలవాటు లేదని కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు ఫ్రెండ్స్ సర్కిల్ చాలా ఉందని, అందులో మహిళలందరూ తనకు రాఖీ కట్టినట్లు వెల్లడించారు. అంతేకాదు వాళ్లు తనకు సోదరి లాంటివారని సామ్రాట్‌రెడ్డి అన్నారు. కాగా తన ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డాడని స్వయంగా అతడి భార్య హర్షితారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం పోలీసులు సామ్రాట్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనతరం అతడిని మియాపూర్ కోర్టులో పోలీసులు హాజరు పర్చారు. 14రోజులు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉంచాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. అతనికి బెయిల్ మంజూరు చేయాలని సామ్రాట్‌రెడ్డి తరపున న్యాయవాదులు మంగళవారమే పిటిషన్ దాఖలు చేయగా న్యాయమూర్తి విచారణను బుధవారానికి వాయిదా వేశారు. బుధవారం బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న న్యాయమూర్తి వరూధిని కండిషనల్ బెయిల్ మంజూరు చేశారు. ప్రతిశనివారం సామ్రాట్‌రెడ్డి మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని ఆదేశించారు.

గూగుల్ కోడ్ ఇన్-2017లో అత్యుత్తమ ప్రతిభతో

ఆకట్టుకున్న నారాయణ విద్యార్థి మెహాంత్ !

తెలుగు రాష్ట్రాల నుంచి ఈ ఘనత సాధించిన

ఏకైక విద్యార్థి మెహాంత్ సంచలనం !

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ప్రపంచప్రఖ్యాత సంస్థ గూగుల్ నిర్వహించిన గూగుల్ కోడ్ ఇన్-2017లో నారాయణ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. తెలుగు రాష్ట్రాల నుండి ఈ ఘనత సాధించిన ఒకే ఒక్కడు మెహాంత్ కావటం ఎంతో సంతోషిచదగ్గ విషయమని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి. శరణి నారాయణ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నవంబర్‌లో గూగుల్ కోడ్ ఇన్ (ఓపెన సోర్స్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్)-2017లో ప్రపంచ వ్యాప్తంగా 72 దేశాల నుండి వేలాది విద్యార్థులు పాల్గొనగా, వారిలో కేవలం అత్యంత ప్రతిభావంతులైన 50 మందిని మాత్రమే ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఇక ఇండియా నుండి 16 మంది ఎంపిక కాగా తెలుగు రాష్ట్రాల నుండి ఎంపికైన ఏకైక విదా ్యర్థి మెహాంత్ కమ్మకోమటి అని తెలిపారు. ఈ కాంటెస్ట్‌లో టాలెంట్‌కు గాను మెహాంత్ 2018 జూన్ మాసంలో కాలిఫోర్నియాలోని మౌంటెన్ ఫ్యూలో గల గూగుల్ హెడ్ క్వార్టర్స్‌కు ఆహ్వానించింది. గూగుల్ విశేషాలను తెలుసుకునే అవకాశంతోపాటు సర్టిఫికేట్స్ అందుకోనున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా అరుదైన విజయాన్ని స్వంతం చేసుకున్న నారాయణ విద్యార్థి మెహాంత్ కమ్మకోమటి మాట్లాడుతూ ఇలాంటి ఒక కాంటెస్ట్ ఉందని నాక తెలియజేసి, నన్ను ప్రోత్సహించిన నారాయణ విద్యాసంస్థక ధన్యవాదాలు తెలిపాడు. నారాయణలో చదవకపోతే ఈ అవకాశాన్ని కోల్పోయేవాడని చెప్పారు. సాఫ్ట్‌వేర్ కోడింగ్‌పై ఆసక్తిని గమనించి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, వెన్నుతట్టి ప్రోత్సహించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఘన విజయం సాధించిన మెహాంత్‌ను నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ వివిఎల్. శేఖర్ ప్రత్యేకంగా అభినందించారు.

సినిమాథియేటర్‌లో అత్యాచారయత్నం

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

నిందితుని అరెస్ట్, రిమాండ్

హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఓ యువతిని మాయ మాటలతో నమ్మించి సినిమా హాలుకు తీసుకుని వెళ్లి థియేటర్ లోనే అత్యాచారానికి ఒడిగట్టిన ఓ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జనగాం నర్మెట్ట గ్రామానికి చెందిన కె.భిక్షపతి(23)జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన 19ఏళ్ల వయసున్న ఓ యువతి ఇంటర్ పూర్తి చేసుకుని ఇంట్లోనే ఉంటుంది. భిక్షపతి గత రెండు నెలల క్రితం ఆ యువతితో అంతర్జాలంలో పరిచయం ఏర్పరచుకున్నాడు. జగద్గిరి గుట్టలో ఉండే చెల్లి దగ్గరకు తరచుగా వస్తుంటాడు. ఇలా రెండు సార్లు నగరానికి వచ్చినపుడు ఇద్దరూ కల్సు కున్నారు. గత నెల 28వ తేదీన నగరానికి వచ్చిన భిక్షపతి యువతి కల్సి బయటకు వెళ్లి వచ్చారు. 29వ తేదీన మరోమారు వారు ఇద్దరూ కల్సి ఇందిరాపార్క్‌కు వెళ్లి మధ్యాహ్నం సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ ఆఫీసు పక్కనే ఉన్న ప్రశాంత్ థియేటర్‌లో సినిమా చూసేందుకు వచ్చారు. థియేటర్‌లో మొత్తం 70మంది ప్రేక్షకులు ఉన్నారు. ఇదే అదునుగా భావించిన నిందితుడు ఆ యువతిపై ఆత్యాచారానికి ఒడిగట్టాడు. ఆ యువతికి రక్త స్రావం అయింది. వెంటనే ఆ యువతి ఇంట్లో తల్లి దండ్రులకు సమాచారం అందించింది. కుటుంబసభ్యులతో కల్సి మార్కెట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గురువారం నిందితుడు భిక్షపతిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

పంచాయతీరాజ్‌లో 151 ఉద్యోగాల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఖాళీగా ఉన్న మొత్తం 151 ఉద్యోగాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్ మినహా మిగతా జిల్లాల్లో ఈ ఉద్యోగాల భర్తీ చేపట్టేందుకు అనుమతినిచ్చింది. దీంతో 77 జూనియర్ అసిస్టెంట్, 74 టైపిస్ట్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

వార్త

జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు.అదే జీవితానికి ప్రధాన సూత్రం.

-మార్షల్

తెలుగు రాష్ట్రాలకు మొండిచెయ్యి

ప్రజల ఆశలు ఆకాంక్షలపై ముంచుకొస్తున్న ఎన్నికలు మరోవైపు,దేశఆర్థిక క్రమశిక్షణ కాపాడాలనే ఆరాటం ఇంకోవైపుల మధ్య గురువారం ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ 2018-19కి సంబంధించిన బడ్జెట్‌ప్రవేశ పెట్టారు. ఈ ఏడాదిలో ఎనిమిది రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడాదిలో జరగనున్న సాధారణ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్‌ను రూపకల్పన చేసేందుకు ప్రయత్నం చేశారు.బడ్జెట్ అంచనా రూ.21.57 లక్షల కోట్లుకాగా ద్రవ్యలోటు 3.3శాతం ఉంటుందని అంచనా వేశారు. అయితే అటు నిరుద్యోగులను, ఉద్యోగులను పూర్తిగా నిర్లక్ష్యం చేసారనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. బడ్జెట్ కేటాయింపును పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాలకు మాత్రం ఈసారి మొండిచెయ్యే చూపెట్టారని చెప్పొచ్చు. ఒకపక్క పెరిగిన ధరలతో సామాన్యుని జీవితం అతలాకుతలం అవుతుంటే ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు ఉద్యోగులు అల్లాడుతుంటే ద్రవ్యోల్బణంను దృష్టిలో ఉంచు కొని ఎంపిల వేతనం ఐదేళ్లకోసారి పెంచాలని నిర్ణయించ డం ఎంతవరకూ సమంజసమన్న ప్రశ్న ఉదయిస్తున్నది. రాష్ట్రపతి గౌరవ వేతనం ఐదు లక్షలు, ఉపరాష్ట్రపతి గౌరవవేతనం నాలుగు లక్షలు, గవర్నర్ల గౌరవ వేతనం మూడున్నర లక్షలకు పెంచారు. దీనిపై సాధారణ ఉద్యోగులను పట్టించుకోకుండా పెద్దలకు పెంచడంపట్ల పెద్దఎత్తున విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఈ ఏడాదిలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు కొంత ప్రాధాన్యత ఇచ్చినట్లే కనిపిస్తున్నది. కర్ణాటక రాష్ట్రానికి నిధుల కేటాయింపులో కొంత మేరకు ప్రాధాన్యత ఇచ్చారు.బెంగళూరు మెట్రో అభివృద్ధికి ఏకంగా పదిహేడువేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్‌లో కేటాయించారు.ఆరాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణాకు, ఆంధ్రప్రదేశ్‌కు సవతి తల్లి ప్రేమను చూపించారని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలంగాణాలో హైదరాబాద్ ఐఐటికీ రూ. 75 కోట్లు,నల్గొండ,లింగంపేట విద్యుదీకరణకురూ.129 కోట్లు, పెద్దపల్లి లింగం పేటకు రూ.83 కోట్లు, సింగరేణికి మరో రెండువేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే విశాఖప్లాంట్‌కు రూ. 1400 కోట్లు,పోర్టుకు రూ.108 కోట్లు, గిరిజన కార్పొరేషన్‌కు మరో పది కోట్లు కేటాయింపులు చేశారు. వాస్తవంగా ఈ బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు ఆశించిన మేరకు నిధుల కేటాయింపులు జరగలేదు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం విషయం ప్రస్తావన లేకుండా పోయింది. అలాగే విశాఖ రైల్వేజోన్ కూడా ఈసారి అటకెక్కించారు. ఇకపోతే వ్యవసాయరంగానికి పెద్దపీట వేశామని పాలకులు చెప్పుకుంటున్నా అంకెలపరంగా చూస్తే కేటాయింపులు కొద్దిగా పెరిగిన మాట వాస్తవమేకానీ రైతుల పరిస్థితులను చక్కదిద్దేందుకు అవి ఏమాత్రం సరిపోవనేది వ్యవసాయ రంగ నిపుణులే అభిప్రాయపడుతున్నారు. రైతుల ఆదాయం రెండింతలకు పెంచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని అందుకు తగినట్టుగానే కేటాయింపులు చేస్తు న్నట్లు ప్రకటించారు. కనీస మద్దతుధర ఒకటిన్నర రెట్లు పెంచుతున్నట్లు ప్రకటించారు. కానీ ఈ పెంపుదలతో రైతులకు పెద్దగా గిట్టుబాటు కాకపోవచ్చుననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కేంద్రప్రభుత్వం చెపుతున్నట్లు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు కావాలంటే ప్రతి సంవత్సరం కనీస మద్దతు ధర ఇరవై శాతం పెంచుతూపోతే తప్పఅది జరగదని ఆయా రంగనిపుణులు స్పష్టం చేస్తున్నారు. అలాగే రైతులకు రుణం అందించేందుకు రూ.11 లక్షల కోట్లు కేటాయించినట్లు చెప్తున్నా గత ఏడాది కంటే ఇది కేవలం లక్ష కోట్లు మాత్రమే ఎక్కువ అనేది గమనించ దగ్గ విషయం.సీనియర్ సిటిజన్‌ల వైద్యఖర్చుల విషయంలో కొంత ఊరట కలిగించారు.వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిలో ఎలాంటిమార్పు లేకపోవడంతో కోట్లాది మందికి నిరాశే మిగిలింది. 2020 నాటికి యాభై లక్షల మంది యువతకు ఉద్యోగనైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కానీ కోట్లాదిమంది నిరుద్యోగులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఉద్యోగాలనియమాకాలపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడంతో ఆ వర్గాల్లో నిరాశే మిగిల్చింది. అలాగే దీర్ఘకాలిక మూలధన లబ్ధిపన్నును మళ్లీ పట్టాలెక్కించడంతో ఇన్వెస్టర్లనుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. రైల్వేల విషయంలో కొంత మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. 18వేల కిలోమీటర్ల డబ్లింగ్ పట్టాలు నిర్వహణకు ఈ బడ్జెట్‌లో పొందుపరిచారు. నాలుగు వేలకు పైగా కాపలాదారులు లేని గేట్ల తొలగింపునకు కూడా నిర్ణయం తీసుకోవడం స్వాగతించదగినదే.మొత్తంమీద రైల్వేకు 1.48లక్షలకోట్లు కేటాయించారు. ఇంటింటికి తాగు నీటి పథకానికి రూ.77వేల ఐదువందల కోట్లు కేటాయించగా రోడ్లు,మౌలిక వసతులకు రూ.9.64 లక్షల కోట్లు కేటాయించారు. ఇక దళితుల సంక్షేమానికి రూ.56వేల కోట్లు,ఆదివాసుల సంక్షేమానికి రూ.32,508 కోట్లు కేటాయించగాచిన్న,సూక్ష్మతరహా పరిశ్రమల కోసం రూ.3,790 కోట్లు మహిళా స్వయం సహాయకబృందాలకు రూ.75వేల కోట్లు కేటాయించినట్లు ఆర్థికమంత్రి వెల్లడించారు. విద్యారంగం విషయంలో కూడా కొంత మేరకుశ్రద్ధ పెట్టినా ఆ నిధులు సరిపోవనేఅభిప్రాయం వ్యక్తమవుతోంది.మౌలిక సౌకర్యాల కోసం లక్షకోట్లు ఇచ్చారు. సైనిక సంపత్తి ఆయుధాల తయారీలో స్వావలంబనకు,విదేశీ పెట్టుబడుల కు కూడా ప్రోత్సాహం ఇవ్వనున్నారు.అయితే మొత్తంమీద ఈ బడ్జెట్ అధికశాతం ప్రజలకు నిరాశే మిగిలించిందని చెప్పొచ్చు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి లాంటి విప్లవాత్మక మైన చర్యలు తీసుకున్నట్లు ఇప్పటివరకు పదేపదే చెప్పిన పాలకులు ఆ సంస్కరణల వల్ల ఏం ప్రయోజనాలు వనగూరినాయో స్పష్టంగా వివరించలేకపోయారు. పన్ను చెల్లింపుదారుసంఖ్య పెరిగినట్లు మాత్రమే చెప్పుకున్నారు. ప్రపంచంలో ఏడో ఆర్థిక శక్తిగా ఎదిగినట్లు త్వరలోనే ఐదో ఆర్థిక శక్తిగా అవతరించనున్నట్లు బడ్జెట్ సందర్భంగా అరుణ్‌జైట్లీ వెల్లడించారు.ఏదిఏమైనా ఎన్‌డిఎ ప్రభుత్వంపట్ల మొన్నటి వరకు ప్రశంసించిన అనేక వర్గాలు నేడు పెదవివిరుస్తున్నాయి. ఈబడ్జెట్‌లో కోతలకంటే వాతలే ఎక్కువగా కన్పిస్తున్నాయి.



ప్రపంచవేదికపై భారత్‌బలంగా ఉండటమంటే కేవలం బలమైన సైన్యం, శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థ ఉండటమేకాదు. శాస్త్ర, కళ, క్రీడా రంగాల్లోనూ మనం బలంగా ఉండాలి.

నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి



జమిలి ఎన్నికలు మంచిదే. ఇది మంచి ఆలోచన. దీనివల్ల ప్రభుత్వానికి ఖర్చు,వ్యయం తగ్గి అభివృద్ధికి ఆస్కారం కలుగుతుంది.

నితీష్‌కుమార్
బీహార్ ముఖ్యమంత్రి

ప్రజావాక్కు



రాతపరీక్షల్లో కట్టుదిట్టమైన చర్యలు

తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి చివరి వారంలో ఉపాధ్యాయ నియామకాల రాతపరీక్షలు జరగబోతున్నాయి. అయితే గతంలో ఉద్యోగ నియామకాల రాతపరీక్షల్లో టెక్నాలజీని ఉపయోగించి వక్రమార్గాల్లో మోసాలకు పాల్పడ్డ సంఘటనలు జరిగాయి. ఈసారి అలా జరగకుండా టి.ఎస్.పి.ఎస్.సి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. రాతపరీక్షల్లో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టినా మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్, ఒకరికి బదులు మరొకరు పరీక్షలు రాస్తూ కొన్ని చోట్ల పట్టుబడుతున్నారు. దీంతో వాస్తవంగా కష్టపడి చదివిన విద్యార్థులు నష్టపోతారు.అత్యాధునిక సాంకేతికతను వక్రమార్గంలో ఉపయోగించుకుంటూ పరీక్షా కేంద్రాల్లో చరవాణులు, బ్లూటూత్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా అభ్యర్థులు ఎలాంటి మోసాలకు పాల్పడకుండా అడ్డుకునేందుకుగాను టి.ఎస్.పి.ఎస్.సి పటిష్ట చర్యలు చేపట్టాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ఇ-హుండీ సౌకర్యం తప్పనిసరి

సమ్మక్కసారలమ్మ జాతర వెబ్‌లో ఈ-హుండీ /కానుకలకు బ్యాంకు అకౌంట్ వివరాలు ఇచ్చి ఉంటే అక్కడికి వెళ్లలేని వారికి మొక్కులు తీర్చుకునేసదుపాయం కల్పించిఉంటే అమ్మవార్ల ఆదాయం తప్పక లక్షల్లో పెరిగేది. ఇది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రసారాల మాధ్యమాల ద్వారా వివరాలను ప్రచారం చేస్తే, అలాగే ప్రభుత్వ వెబ్‌లో మేడారం జాతర మెయిల్‌ను జోడిస్తే స్వదేశంలోనే కాదు విదేశాల నుండి కూడా అమ్మవార్ల హుండీకి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

-సి.వి.ఆర్.కృష్ణ, హైదరాబాద్

విలువలు నేర్పే పాఠ్యాంశాలు

పేద పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు తగ్గించాలంటారు గాని ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం స్కూళ్లకు మాత్రం పంపరు. హిందూ మతసంస్థలు కూడా ఇంగ్లీషు మీడియం స్కూళ్లను స్థాపించి పేద హిందువులకు నామమాత్రపు ఫీజులు వసూలు చేయాలి. హిందూ సంప్రదాయాలుకూడా నేర్పాలి. కేవలం పాఠ్యపుస్తకాల వల్ల వచ్చే విద్యతో ప్రయోజనంలేదు.ఆ దేశసంస్కృతి సంప్రదాయాలు నేర్పే విధంగా పాఠ్యాంశాలు ఉండాలి.

-వి.కరుణాకర్, విశాఖపట్నం

ఆత్మ విమర్శ చేసుకోండి

సామ్యవాదులు యధాశక్తి తమ హిందూ జాతీయ వాద వ్యతిరేకతని ప్రదర్శించుకుంటున్నారు. ప్రభుత్వాన్ని ఆర్‌ఎస్‌ఎస్ నేత నియంత్రిస్తున్నారని,న్యాయస్థానంమాటకంటే ఆయన మాటలకే విలువనిస్తున్నారని చేస్తున్న ఆరోపణలు ఆ కోవలోవే. ఒక సంస్థని విమర్శించే ముందు ఆత్మ విమర్శ మేలు.అసలు హిందూ జాతీయ వాదాన్ని ఎందుకు ద్వేషిస్తున్నారు? ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? జాతికి తెలియచెప్పాలి. కులాల ముగుసు కప్పుకున్న దేశ-సమాజ విద్రోహుల వల్ల ప్రజల్ని ఇంకా విభజించే ప్రయత్నం చేస్తున్నారు.

-వీరిబోట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

విద్యాశాఖలో సమర్థులు లేరా?

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు సిట్టింగ్ స్క్వాడ్లుగా రెవెన్యూ అధికారులకు బాధ్యతలను పాఠశాల విద్యాశాఖ నిర్ణయించినట్లు సమాచారం. అయితే విద్యార్థికి పదవ తరగతి పరీక్ష అత్యంత ముఖ్యమైనది. ఏదైనా ఎక్కువ మొత్తంలోఅవినీతి జరుగుతుందన్నశాఖ ఉందంటేఅది రెవెన్యూనే ముందంజలో ఉంటుందని అంటారు. వీరికి పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించడం సమంజసమేనా?

-గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

ప్రతిగ్రామానికీ గ్రంథాలయం

నేడు ప్రతి గ్రామంలోనూ అక్షరాస్యతా శాతం పెరిగింది. వీరికి నిరంతర గ్రంథపఠనం లభిస్తే మరింత విజ్ఞాన, వివేకవంతులు అవుతారు. కావున గ్రంథాలయాలను ప్రతి గ్రామానికీ ఏర్పాటు చేయాలి. నేడు అవి ముఖ్యమైన మండల కేంద్రాలు, పట్టణాలకే పరిమితం అయ్యాయి. ప్రతి గ్రామానికీ ఒక గ్రంథాలయం ఉంటే ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. ప్రజలందరినీ నిత్యం గ్రంథాలయాలకు వచ్చి, వివిధ విజ్ఞాన, నీతి గ్రంథాలను చదివేలా ప్రోత్సహించాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలి

నిరుద్యోగం రక్కసిలా తన పంజా విసురుతోంది. జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. అలాగే నిరుద్యోగం కూడా పెరుగుతోంది. ఇటు ప్రభుత్వాలు నిరుద్యోగాన్ని నిర్మూలించలేకపోతున్నాయి. అలాగే స్వయం ఉపాధి పథకాలూ తక్కువే. ఇకనైనా ప్రభుత్వాలు నిరుద్యోగంపై దృష్టి సారించాలి.

-వి.కిషోర్, కంచరపాలెం, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

స్త్రీ సంక్షేమానికి కంటితుడుపు కేటాయింపులా!

పి.వెంకటేశం

కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో స్త్రీశిశు సంక్షేమా నికి కేటాయింపులు ఎలా ఉంటాయో ఆలోచించా ల్సిందే. ఇప్పటివరకు ప్రభుత్వ బడ్జెట్‌లతీరు పరిశీలి స్తే స్త్రీశిశుసంక్షేమానికి కేటాయింపులు కంటితుడుపులుగా ఉన్నాయి తప్ప చెప్పుకోదగినంతగా లేవు. స్త్రీ శిశుసంక్షేమ పథకాల కేటగిరిలో సాధారణ పథకాలను కూడా చేర్చి కేటాయింపులు జర పడం కూడా కనిపిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం కన్నా గత యుపిఎ ప్రభుత్వం ఈ విషయంలో ఉదారత్వం చూపించింది. 2005-06 లో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం లింగసమానత్వాన్ని పాటిస్తూ బడ్జెట్ కేటాయింపులు చేసింది. దేశజనాభాలో48 శాతం మహిళలు ఉన్నప్పటికీ ఆరోగ్యం, విద్య, ఆర్థిక అవకాశాలకల్పన తదితర కీలక సామాజిక సూచికల్లో పురుషుల కన్నా వెనుకబడే ఉన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనాల ప్రకారం ప్రపంచస్థాయిలో2016 లింగవ్యత్యాస సూచికలో భారతదేశం 87వస్థానంలో ఉంది. మహిళల ఆరోగ్యానికి సంబంధించి భారతదేశం 142వస్థానంలో ఉంది.దేశంలో 27శాతం మహిళలే కార్మికశక్తిలో భాగం పంచుకొంటున్నారు. అంటే దక్షిణాసియాలో పాకిస్థాన్ తరువాత భారతదేశం మహిళాకార్మికశక్తి ప్రాతినిధ్యంలో రెండవ అతి తక్కువ రేటుస్థాయిలో ఉంది. మహిళల సంక్షేమం కోసం 2017-18లో కేంద్ర బడ్జెట్‌లో వెచ్చించింది. 5.26 శాతం మాత్రమే. గత యుపిఎ ప్రభుత్వం 2013-14 బడ్జెట్‌తో పోల్చిచూస్తే మొత్తం బడ్జెట్‌లో లింగ ప్రాధా న్యత బట్టి కేటాయింపు 5.83 శాతం వరకు ఉంది. అయితే ఈ లింగ ప్రాధాన్యత బడ్జెట్ వాటా మోడీ ప్రభుత్వం వచ్చాక క్రమేపీ తగ్గుతూవచ్చింది. 2014-15లో 5.46 శాతం, 2015-16లో 4.46 శాతం, 2016-17లో 4.50 శాతం వెచ్చించడమైంది. గత ఏడాది మోతాదు మాత్రంగా 5.26 శాతం వరకు అభివృద్ధి చూపించినా ఇది గత యుపిఎ ప్రభుత్వ ఆఖరిబడ్జెట్‌తో పోల్చుకుంటే తక్కువే. స్త్రీశిశు సంక్షేమానికి ప్రాధాన్యం కల్పించవలసిన లింగ ప్రాధాన్య బడ్జెట్‌ను రెండు విధాలుగా చూపిస్తుంటారు. పార్టు-ఎ, పార్టు-బి విభాగాలుగా ఈ బడ్జెట్ కేటాయింపులు ఉంటాయి. పార్టు-ఎలో పూర్తిగా మహిళలు, బాలికలకు సంబంధించిన పథకాలే ఉంటాయి. పార్టు-బిలో పథకాలు కనీసం 30 శాతం మేరకైనా నిధుల ప్రయోజనం కలిగి ఉంటాయి. అయితే మోడీ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తరువాత పార్టులో కేటాయింపునిధుల వినియోగం చాలా వరకు సన్నగిల్లింది. 2013-14లో రూ.24,385 కోట్లు ఉండగా, 2014-15లో సవరించిన అంచనాల ప్రకారం రూ.17,426.3 కోట్లకు తగ్గిపోయింది. 2015-16నాటికి ఇదింకా రూ. 11,386.4 కోట్లకు దిగజారింది. 2016-17లో రూ. 21,179.1 కోట్లకు పెరిగినా యుపిఎ బడ్జెట్‌తో పోల్చుకుంటే 3106 కోట్లుతక్కువే. 2017-18లో బడ్జెట్ కేటాయింపులు పార్టుఎలో రూ. 31,390.8 కోట్లు. కానీ ఈ అంకె తప్పుడు అభిప్రాయానికి దారి తీసింది. ఇందులో 23వేల కోట్లు రూరల్ ప్రధానమంత్రి ఆవాస్‌యోజన (పిఎంఎవై) పథకానికి కేటాయించడం గమనార్హం. పిఎంఎవై అంటే కేవలం మహిళలకే కాదు. వివిధ కేటగిరిలకు చెందినపురుష లబ్ధిదారులు కూడా ఈ పథకం పరిధిలోకి వస్తారు. అందువల్ల దీన్ని పార్టుఎలో చేర్చడం పొరపాటు. ఆర్థికమంత్రి కంటితుడుపుగా పార్టు-ఎకు కేటాయింపులు పెంచాలని యోచిస్తున్నారు. అయితే ఇందులో పిఎంఎవైను మినహాయిస్తే పార్టు-ఎ కేటాయింపు కేవలం 8390.8 కోట్లే మిగులుతుంది. పార్టు ఎలోని ఇతర రెండు విభాగాలలో మహిళలు శిశుసంక్షేమ అభివృద్ధి మంత్రిత్వశాఖ,పెట్రోలియం సహజవాయు మంత్రిత్వశాఖ భాగస్వామ్యం వహిస్తున్నాయి.పెట్రోలియం సహజ వాయు మంత్రిత్వశాఖ పేదకుటుంబాలకు ఎల్‌పిజి కనెక్షన్లు అందచేసే బాధ్యత వహిస్తుంది. ఈ విధంగా ఎల్‌పిజి కనెక్షన్లు పేదలకు అందచేయడం ఆహ్వానించదగిందే. ఈ పథకం ప్రత్యేకంగా మహిళలకే అని చెప్పి పార్టు ఎ విభాగంలో చేర్చారు. అంటే మహిళలు వంట చేయడం ప్రధాన బాధ్యతల్లో ఒకటిగా అధికారికంగా స్పష్టం చేయడమే.

అంతకుముందు సంవత్సరం కన్నా 2017-18లో పార్టు బిలో రూ. 8132 కోట్లు వరకు పెరిగింది. ఏదెలాగున్నా తప్పుడు విధానం అవలంబించడంతో వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాల పరిధిలో మహిళా శిశు అభివృద్ధికి అంటూ ప్రయోజనాలు కలిగించేలా స్పష్టంగా గుర్తించడం లేదు. లింగ ప్రాధాన్య బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుని స్పష్టమయిన కేటాయింపులు లేకుండా సాధారణంగా 30 నుంచి 50శాతం వరకు కేటాయింపులు జరుగుతున్నాయి. మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖకు అంతకుముందు సంవత్సరం కన్నా 2017-18లో రూ. 4686 కోట్ల వరకు కేటాయింపు పెంచినా వాస్తవానికి ఖర్చు పెట్టింది 2013-14 నుంచి దిగజారిందని చెప్ప వచ్చు. 2013-14లో మొత్తం యుపిఎ ప్రభుత్వంతో పోల్చిచూస్తే మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ వాస్తవంగా 2015-16లో ఖర్చు రూ.808 కోట్లు కాగా, 2016-17లో సవరించిన అంచనాల ప్రకారం రూ. 397 కోట్లకు దిగజారడం గమనార్హం. 2015-16, 2016-17 బడ్జెట్ అంచనా క్రమంగా రూ. 10,382 కోట్లు. రూ. 17,408 కోట్లుగా ఉంది. 2013-14 నాటి కేటాయింపు 18,037 కోట్లతో పోలిస్తే ఇది చాలా తక్కువే. దీన్నిబట్టి మహిళాశిశుసంక్షేమం సంగతిప్రస్తుత ప్రభుత్వం అంతగా పట్టించుకోవడం లేదని గత మూడేళ్ల బడ్జెట్ కేటాయింపులు,వినియోగం తీరు బట్టి తెలుస్తోంది. రానున్న బడ్జెట్ సవరించిన అంచనాలను పరిశీలిస్తే కాని ఎంత కేటాయించారో, వాస్తవంగాఎంత వినియోగం చేస్తారో తెలుస్తుంది. ప్రధాని ఆకాంక్షల బేటీ బచావో-బేటీ పడావో, 2015లో వంద జిల్లాల్లో ప్రారంభించారు. 2016-17లో అదనంగా 61 జిల్లాలకు విస్తరింపచేశారు. దీనికి కేటాయింపులు 100కోట్లనుంచి200 కోట్లకు 2017-18లో రెట్టింపు చేశారు.అయినా దీనికి ఖర్చు చేసింది 2016-17లో రూ. 43 కోట్లే. కేవలం హంగామా ఒక్కటే పతకం విజయవంతానికి చాలదు. లింగప్రాధాన్య బట్జెట్ కేటా యింపులకు సంబంధించి అన్ని మంత్రిత్వశాఖలను ఒక గొడుకు కిందకు తీసుకు రావడం చాలాముఖ్యం. దేశంలో మెజార్టీ మహిళ లకు పారిశుద్ధ్యం అన్నది ప్రధాన సమస్య. ఇది ఆమె ఆరోగ్యానికి పరిశుభ్రతకు మాత్రమే పరిమితంకాదు. మరుగుదొడ్ల సౌకర్యం లోపించడం కూడా కీలకమయిన ఆరోగ్య భద్రతా అంశం. ఏదెలాగున్నా తాగు నీటి, పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఈ బడ్జెట్‌లో బాధ్యత వహిం చాలి. ఇప్పటికైనా బడ్జెట్‌లో ఎలాంటి తారతమ్యం చూపకుండా మోడీ ప్రభుత్వం కేటాయింపులు జరిపితేనే లక్ష్యం సిద్ధిస్తుంది.

గ్రామీణ వ్యవసాయంలో మహిళల బహుముఖపాత్ర

దొరయ్య

ఉపాధి కోసంగ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు పురుషులు వలసవెళ్లడం క్రమేణా ఎక్కువ కావడంతో గ్రామీణ వ్యవసాయ రంగంలో మహిళలు బహుముఖ పాత్ర వహించవలసి వస్తోంది. సాగుదారులుగా, వ్యాపారులుగా, కూలీలుగా ఇలా అనేక పనులు చేయడం పెరుగుతోందని 2017-18 ఆర్థికసర్వే తన నివేదికలో వెల్లడించింది. వ్యవసాయ అంతర రవాణా విధానాన్ని ఇందులో కలుపుకోవలసిన అవసరం ఉందని, వ్యవసాయ అంతర రవాణా జోక్యం చేసుకొంటున్న వారిలో స్త్రీపురుషుల్లో ఎవరి పాత్ర ఎక్కువగా ఉందో స్పష్టం చేయాల్సి ఉందని సర్వే పేర్కొంది. కూలిపనుల కోసం, ఏదో ఒక ఉపాధి కోసంగ్రామాల నుంచినగరాలకు వలసపోతున్న పురుషుల సంఖ్య పెరుగుతోంది.దాంతో గ్రామీణ వ్యవసాయ రంగం పూర్తిగా మహిళల పాత్రపైనే ఆధారపడుతోంది. ప్రపంచవ్యాప్తంగా వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే సిద్ధాంతాల కన్నా ఆచరణాత్మకంగా ఆహార భద్రత, పంట ఉత్పత్తుల నిల్వ, తదితర విషయాల్లో మహిళలు చెప్పుకోదగిన పాత్ర నిర్వహిస్తున్నారు. దైనందిన గృహ అవసరాల కోసం సమగ్రయాజమాన్యం, ప్రకృతివనరుల వినియోగంలో గ్రామీణ మహిళలు బాధ్యత వహిస్తున్నారు. మహిళా వ్యవసాయదారులు భూమి, నీరు, రుణ విధానం, సాంకేతిక ప్రక్రియలు, తదితరవాటితో అనుసంధానం పెంచుకోవాల్సి ఉంది. అంతేకాదు ఈ మేరకు శిక్షణ పొందడం కూడా అవసరమని నివేదిక పేర్కొంది. వ్యవసాయ అభివృద్ధితోపాటు అనుసంధానం రంగాల్లో సుదీర్ఘకాలంగా మహిళల కీలక పాత్ర మరువలేనిదని నివేదిక వివరించింది. వ్యవసాయంలోనూ, గ్రామీణ ఆర్థిక ఆహారోత్పత్తిలోనూ సుస్థిర అభివృద్ధిలో మహిళలు తమవంతు చేసే ప్రయత్నం ఉపేక్షించరానిదని సర్వే వెల్లడించింది. 2011 జనాభా గణన మొత్తం మహిళా కార్మికుల్లో 55 శాతం వ్యవసాయ కార్మికులు కాగా 24 శాతం సాగు చేసేవారుగా తేలింది. ఏదెలాగున్నా 12.8



శాతం మంది మహిళలు మాత్రమే నిర్వహణ బాధ్యతల్లో ఉంటున్నారు.దీన్ని బట్టి వ్యవసాయ భూముల యాజమాన్యంలో లింగ వివక్షత ఏమాత్రం ఉందో స్పష్టమవుతోంది. ఉత్పత్తి, పంటకోతలకు ముందు వెనుక, సాగే పనులు, ప్యాకేజింగ్, మార్కెటింగ్ లలో మహిళల ఆధిక్యతే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ విధానంలో మార్పును స్వాగతించక తప్పదు. చిన్న చిన్న కమతాల్లో వ్యవసాయ ఉత్పత్తిని పెంపొందించడానికి లింగ వివక్షత లేని ప్రమేయం కల్పించడమే లక్ష్యం అని ప్రభుత్వం భావిస్తోంది. గ్రామీణ జీవనపరిస్థితుల్లో మార్పులు తీసుకురాడానికి మహిళలు చురుకుగా వ్యవహరించేలా చేయడంతోపాటు స్త్రీ పురుషులు ఎలాంటి లింగవివక్షత లేకుండా తమసేవలు విస్తరింపచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా నివేదిక పేర్కొంది. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పాడిపశువుల పెంపకం, కోళ్ల పెంపకం కూరగాయల పెంపకం వంటి వాటిలో మహిళల పాత్ర ఎక్కువగా కనిపిస్తోంది. కుటుంబ యజమాని ఉపాధి కోసం ఏపని చేపట్టినా దానికి తోడుగా మహిళలే అనేక రంగాలలో వివిధ పనులు చేస్తూ కుటుంబాన్ని ఆదుకుంటుండడం తెలిసిందే. పాడి పశువులు ఇంటివద్ద ఒకటో రెండో పెంచి పోషించి వాటి పాల ఉత్పత్తితో ఆదాయం సంపాదించేది మహిళలే. అలాగే కూరగాయల సాగును చేపట్టి కోసిన కూరగాయల గంపలను నెత్తికెత్తుకుని సంతలకు, మార్కెట్లకు తీసుకెళ్లి అమ్మే వారిలో మహిళలే ఎక్కువ మంది ఉంటారు. ఇక కోళ్లపెంపకంలో మహిళలే ఎక్కువ శాతం మంది పాలుపంచుకుంటున్నారు. అందుకనే దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు తక్కువ పెట్టుబడితో ఏర్పాటుకు వీలున్న పౌల్ట్రీ యూనిట్లను ప్రోత్సహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. పశుసంవర్ధక శాఖ గిరిరాజా, వనరాజా, రెయిన్‌బో వంటి కోళ్ల రకాలను ప్రోత్సహిస్తోంది. ఈ రకాలు ఏడాదికి కనీసం 150 నుంచి 170 వరకు గుడ్లను ఉత్పత్తి చేస్తాయి.

ఒక సినిమా వంద వివాదాలు

ఈదర శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్‌కు వెళ్లి పనిముగించుకుని తిరుగుముఖం పట్టేటప్పటికి తొమ్మిదయింది. ఎంతలేదన్నా గుంటూరు వెళ్లే సరికి ఏ ఒంటిగంటో అవుతుంది. మధ్యలో మంగళగిరి వచ్చే సరికి అర్థరాత్రి పన్నెండయ్యింది. ఆ సమయంలో మెయిన్ రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉండాల్సిందిపోయి పట్టపగల్లా జనంతో కళకళలాడుతున్నాయి. రోడ్డు మధ్యలో డివైడర్లపై పది, పదిహేను సంవత్సరాల వయస్సు కుర్రాళ్లు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. మధ్యమధ్యలో కుడుతున్న దోమల్ని విసురుకుంటూ వస్తున్న నిద్రను ఆపుకుంటూ అవస్థలు పడుతున్నారు. ఎవరన్నా పెద్దవాళ్లుపోయారేమో అనే అనుమానమొచ్చి డ్రైవర్ని వాకాబు చేయమన్నా, డ్రైవర్ చెప్పిన సమాధానంతో నాలో ఆవేశం కట్టలు తెంచుకుంది. అవకాశం లేదు కాని వుండివుంటే అప్పటికప్పుడు వాళ్లందరి మీద లాఠీచార్జి చేయాలనిపించింది. ఇంతలోనే నన్ను నేను తమాయించుకుని వాళ్లవైపు జాలిగా చూశా. ప్రభుత్వాలు, కళాశాలలు, ఉపాధ్యాయులు సమాజం, తల్లిదండ్రులు తమ బాధ్యతలు విస్మరించినప్పుడు ఇంతకంటే మనం ఏంచేయలేం అనిపించింది. ఇంతకీ వాళ్లు చెప్పిన సమాధానం ఏమిటంటే 'వాళ్ల అభిమాన హీరో సినిమా ఆ రోజే విడుదలయ్యిందట. రోజుకు ఏడు ఆటలు వేస్తున్నారట.అర్థరాత్రి ఫిలింబాక్సు రావడం లేటయ్యిందట. అందుకనే అక్కడ వేచి ఉన్నారట' కేవలంరెండు గంటల సినిమా కోసం తెల్లవార్లు మేల్కొని అటుడబ్బు, ఇటు ఆరోగ్యం చెడగొట్టుకుంటున్న నా దేశపు యువకుల్ని చూసి నవ్వాలో, ఏడవాలో, లేక జాలిపడాలో అర్థంకావడంలేదు. ప్రభుత్వం కూడా అర్థరాత్రి అపరాత్రి అని లేకుండా రోజుకు ఏడు ఆటలకు అనుమతినిస్తోందంటే యువత పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. కర్ణాటక లాంటి కొన్ని రాష్ట్రాల్లో రెండవ ఆటకూడా తొమ్మిదింటికల్లా ముగించాలనే నియమం వల్ల అర్థరాత్రి వరకూ మేల్కొని ఆరోగ్యాలు పాడు చేసుకోనక్కర్లేదు. ఇప్పుడొచ్చే సినిమాల్లో అన్నీ పెడ ధోరణులు, యువతను వక్రమార్గంలో రెచ్చగొట్టే సన్నివేశాలే. అటువంటి ఆలోచనలతో అర్థరాత్రి నడిరోడ్డు మీద జరగరాని సంఘటనలు జరిగితే ఎవరు బాధ్యులు. ప్రభుత్వాలు కూడా కేవలం తమ రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అనుమతిలివ్వటం దిగజారుడుతనానికి నిదర్శనమనే చెప్పాలి. పోనీ అదేమన్నా దేశభక్తిని నూరిపోసే 'గాంధీ, 'బోస్' వంటి జాతీయ సమైక్యతను చాటిచెప్పే చిత్రమా అంటే అదీ కాదు. ఇటీవల ప్రకటించిన ప్రభుత్వ సినీ అవార్డులు కూడా వివాదాస్పదం కావడం అందరికీ తెలిసిందే. తెలుగువారి చరిత్రను చాటి చెప్పే రాణిరుద్రమాదేవి వంటి గొప్ప చారిత్రాత్మక చిత్రానికి ఒక్క అవార్డు కూడా రాకపోవడం వివక్షకాక మరేమిటి. ఒకప్పుడు రాజకీయాలు,కులాలు, మతాలు మాత్రమే మనుషుల్ని వర్గాలుగా విడగొట్టాయి.ఇప్పుడు సినిమాలు కూడా ఆకోవలోకే వస్తున్నాయి. సినిమా హీరోల్ని కథానాయకులుగా కాకుండా తమ కులాన్ని జాతిని ఉద్ధరించే నాయకులుగా చూస్తూ, వారికి లేని కులపిచ్చిని అంటగడుతూ ఒకరిపై ఒకరు దాడులకు దిగేస్థాయికి దిగజారుతున్నారు. ఇద్దరు తెలుగు నటుల అభిమానులు ఇటీవల కోనసీమ గ్రామాల్లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. సినిమా బాగా లేకపోతే, బాగాలేదు అనేవారి మీద, సినీవిమర్శకుల మీద భౌతిక దాడులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమో అభిమానులు ఆలోచించుకోవాలి. సినీఅభిమానులు వర్గాలుగా విడిపోయినట్లే సినీ విమర్శకులు కూడా విడిపోయినట్లు కనిపిస్తోంది. కొంత మంది పని గట్టుకుని సినిమా విడుదల కాక ముందే ప్రతికూల విమర్శలు చేయడం వివాదాలకు తావిస్తోంది. ఒకప్పుడు పండుగలకు పదిమంది హీరోల, పది సినిమాలు, పది సినిమా హాళ్లలో విడుదలయ్యేవి. బాగున్నా బాగోకపోయినా, పండగ కాబట్టి ఎవరికి ఇష్టమయిన సినిమా వాళ్లు చూసేవాళ్లు. బతుకు బతికించు అనే ఇటువంటి విధానం వల్ల నటీనటుల మధ్య సామరస్య వాతావరణమే కాకుండా సినిమాహాళ్లలో పల్లీలమ్ముకునే వారిదగ్గర నుంచి సినిమాహాళ్ల యజమానుల వరకు లైట్ బాయ్ దగ్గర నుంచి నిర్మాత వరకు అందరూ హాయిగా ఉండేవాళ్లు. కాని ఇప్పుడు పండగ వచ్చినా పబ్బమొచ్చినా ఒక్క హీరో సినిమా మాత్రమే ఊళ్లోని అన్ని సినిమా హాళ్లలో విడుదలవుతోంది.సినిమా బాగుంటే పరవాలేదు.కాని ఫ్లాప్ అయితే మాత్రం ఎంతోమంది జీవితాలు తిరగబడుతున్నాయి. ప్రేక్షకులకు కూడా ఇంకో సినిమా చూసే అవకాశం లేకుండా పోతోంది. చిన్న చిత్రాలు విడుదల చేయడానికి సినిమా హాళ్లు దొరకని పరిస్థితి దాపురించింది. రాష్ట్రంలోని సినిమా హాళ్లన్నీ ఒకరిద్దరు సినీపెద్దల చేతుల్లోకి వెళ్లిపోవడంవల్ల, వారి కుటుంబ సభ్యులచిత్రాల ప్రదర్శనకు మాత్రమే అవకాశం వుంటోంది కానీ ఇతర నిర్మాత హీరోల చిత్రాలు ఎంత బాగున్నా సినిమా హాళ్లు దొరకక విడుదలలో జాప్యం మేర్పడి నష్టాలకు గురవుతున్నాయి. అన్ని రంగాల్లో వచ్చినట్లే అంత ర్జాతీయకరణ ఈ రంగంలో కూడా రావడం వల్ల అవసరమున్నా, లేకపోయినా కోట్లు కుమ్మరిస్తూ సినిమాల స్థాయిని పెంచుకుంటూ పోతున్నారు. కేవలం నటీనటుల పారితోషికాలే సినిమా నిర్మాణపు ఖర్చులో 80 శాతం వుంటోంది. దీనివల్ల వారికి లేని స్థాయి వచ్చి, కథ,కథనం వంటివేవి పట్టించుకోకుండా నాలుగు డాన్సులు, నాలుగు ఫైట్లతో చుట్టేసి అభిమానుల నెత్తిన రుద్దుతున్నారు. ఇటీవల విడుదలయిన ఎక్కువ చిత్రాలు పరభాషా చిత్రాలకు మక్కికి మక్కి అనిచాలా మంది ప్రేక్షకులకు తెలియకపోవచ్చు. సినిమాలోని ఒకటి రెండు సన్నివేశాలను కాపీ కొడితే యాదృచ్ఛికం అనుకో వచ్చు. సినిమా మొత్తం కాపీ కొట్టి, పైగా బుకాయిస్తే వీరిని ఏమనాలి. చివరకు కోర్టు గడపలెక్కితే కాని నిజాలు ఒప్పుకోరు. రాత్రిపూట పరభాషాచిత్రాలు చూసి, పగలు దర్శకత్వం చేసే ప్రబుద్ధులే మన సినీరంగంలో ఎక్కువ. వీరి నుంచి 'శంకరాభరణం' 'మేఘసందేశం' వంటి కళాఖండాలను ఆశించడం అత్యాశే అవుతుంది. సినిమాకు లేనిఆదరణ కలిగించడానికి, ఏదో ఒక వివాదాన్ని సృష్టించడం పరిపాటిగా మారిపోయింది. ఈ వివాదాలకు ఆజ్యంపోసి రోజుల తరబడి పనికిమాలిన చర్చలతో ప్రజల విలువైన సమయాన్ని హరించడానికి టీవీ ఛానళ్లు ఉండనే ఉన్నాయి.

ఇటీవల ఒక సినీ విమర్శకుడు ఒక సినీ హీరోపై చేసిన విమర్శలను చర్చిస్తూ రోజుల తరబడి అభిమానులను నిద్రపోనియ్యకుండా చేసిన ఓ టివి ఛానల్ మెరుగైన సమాజం కోసం ఎంత వరకు పాటుపడుతుందో అర్థం చేసుకోనివాళ్లంకాదు.ఒకవేళ ఏ వివాదం లేకపోతే సినిమా ఆడియోఫంక్షన్లలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి అభిమానులను రెచ్చగొట్టడం పరిపాటిగా మారిపోయింది. ఇటువంటి వేడుకలు నిర్వహించేటప్పుడు కనీస జాగ్రత్తలు కూడా తీసుకోకపోవడంతో అనుకోనిసంఘటనలు సంభవించి ఎంతోమంది అభిమానులు ప్రాణాలు పోగొట్టుకున్న సంగతి మనం చూస్తున్నాం. బందోబస్తు చేయాల్సిన పోలీసులు కూడా సినిమా మాయలోపడి తమ ధర్మాన్ని నిర్వహించకపోవడం వల్ల కూడా ఈపరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సినిమా విడుదలయిన థియేటర్ల దగ్గర తమ హీరో కటౌట్లు, ఫ్లెక్సీలు కట్టడం దగ్గర్నుంచి వాటినెవ్వరూ దించకుండా కాపాలా కాయటం వరకూ తమ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు ఎక్కువమంది అభిమానులు. సినిమా అభిమానుల్లో నూటికి తొంభైమంది మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి యువకులే ఎక్కువ. స్పెషల్ షోలు, బెనిఫిట్‌షోలు అంటూ రకరకాల పేర్లతో ఒక్కో టిక్కెట్ రూ. 500 నుండి రూ. 1000 వరకు పెంచి వీరి జేబులు గుల్లచేస్తున్నారు. సినిమా విడుదలయిన రెండుమూడు రోజులు టిక్కెట్టు అసలుధర ఆదేవుడికి కూడా తెలియదు. ఈ మధ్య తరగతి అభిమానుల్లో ఎంత మంది తమ కాళ్లపై తాము నిలబడి, తమ హీరో కోసం ఖర్చుపెడుతున్నారో తెలియదుకాని, నాకు తెలిసి నూటికి ఎనభై మంది తమ తల్లిదండ్రుల డబ్బులను వృధాచేసే వాళ్లే. అభిమాన హీరోల కటౌట్లకు పాలతో అభిషేకాలు, ఫ్లెక్సీలకు కొబ్బరికాయలతో మొక్కులు వీరి అభిమానానికి అంతు లేకుండా పోతోంది. ఎంత మంది చిన్నపిల్లలు ఈ దేశంలో పాలు దొరక్క అల్లాడుతున్నారో ఒక్కసారిఆలోచిస్తే ఇటువంటి వృధా పనులుచేయరు. తమ తల్లిదండ్రులు కష్టపడి సంపాదిస్తున్న సొమ్మును తమ చదువుల కోసం తమ అభివృద్ధి కోసం వినియోగించుకోవాలి కానీ అభిమానం పేరుతో వృధా ఖర్చు చేసే హక్కు వీరికి లేదని తెలుసుకోవాలి. రేపు తమకి గాని, తమ తల్లిదండ్రులకు కాని ఆరోగ్యం పాడైతే ఏ అభిమాన హీరో ఆదుకోడానికి రాడని తెలుసుకోవాలి. అభిమానుల పేరుతో రౌడీలు,రాజకీయ నాయకుల అనుచరులు సినిమా విడుదల సమయంలో థియేటర్ల దగ్గర చేసే దందాలు అన్నీఇన్నీ కావు. ఒకప్పుడు సినిమాలను, సినిమావాళ్లను రాజకీయ నాయకులు పట్టించుకునేవారుకాదు. ఎందుకంటే ప్రజలలో సినిమా వారి కంటే నిస్వార్థంగా పనిచేసే రాజకీయ నాయకులకే విలువ ఎక్కువ ఉండేది. క్రమేణా రాజకీయాల్లో స్వార్థం, అవినీతి, రౌడీయిజం పెరిగిపోవడంతో వారికి విలువ తగ్గిపోవడంతో, ఇప్పుడు రాజకీయ నాయకులు సైతం సినిమా వారి మద్దతు కోసం పాకులాడుతున్నారు. కొత్తసినిమా విడుదలైతే ఆ హీరోకు మద్దతు తెలుపుతూ రాజకీయ నాయకుల పేరుతోఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. ఇటువంటి పరిణామాల వల్ల సినిమా హీరోలు కూడా ఏదో ఒక కులానికో, రాజకీయపార్టీకో తలొగ్గాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ ప్రభావం అభిమానుల మీద కూడా పడి వారుకూడా వర్గాలుగా విడిపోయి ఒకరి మీదకు ఒకరు కాలుదువ్వుతున్నారు.

ఒకప్పుడు సినిమాని ఒక సాంకేతిక విద్యగా భావించి దానిని అభ్యసించాలని దాదాఫాల్కే లాంటి వాళ్లు పాశ్చాత్యదేశాలకు వెళ్లి నేర్చుకుని మన వారికి దాన్ని పరిచయం చేశారు. తదనంతరం సినిమాను ఒక కళగా భావించి ఎన్నో కళాత్మకమైన చిత్రాలను అందించారు ఎందరో దిగ్గర్శకులు. సినిమా ద్వారా మన సంస్కృతి గొప్పదనాన్ని తెలియచెప్పారు ఇంకొందరు. ఇంకొకడుగు ముందుకేసి సమాజంలోని రుగ్మతలను ఎత్తిచూపారు మరికొంతమంది అభ్యుదయ దర్శకులు. తరువాత, తరువాత సినిమా కేవలం వినోద సాధనంగా మాత్రమే పరిగణింపబడేది. కొంత వరకు ఇది కూడా సంతోషకరమే. సామాన్య జనానికి అందుబాటులోనున్న ఒకే ఒక్క వినోద సాధనం సినిమా. కాని ఈ రోజు విడుదలవుతున్న సినిమాల పరమార్థం ఆ పరమాత్ముడికే తెలియాలి. సమాజానికి మంచి చేయకపోయినా, పర్వాలేదు కాని, చెడు మాత్రం చేయకూడదన్న కనీస ధర్మాన్ని కూడా సినిమా వాళ్లు ఆలోచించకపోవటం దురదృష్టం. సినిమాల కులపిచ్చి ఎంతగా పెరిగిపోయిందంటే విదేశాల్లో సైతం కులాలవారిగా విడిపోయి సినిమా హీరోలకు మద్దతు తెలియచేయడమే దీనికి ఉదాహరణ. దేశవ్యాప్తంగా ఎన్నో వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచిన 'పద్మావతి' సినిమానే దీనికి ఉదాహరణ. ఒకప్పుడు సినిమాహీరోలు తమ అభిమానుల్ని ఎక్కడ వుంచాలో అక్కడ వుంచేవారు. అభిమానాన్ని తమ స్వార్థానికి వాడుకునే సినీరాజకీయ నుండి బయటపడడానికి నేటి యువతరాన్ని మేల్కొల్పాలి.

(రచయిత: ప్రిన్సిపాల్,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం)

అమరావతిపై దాదిజీ ఆశీస్సులు

ప్రజల సంతోషం కోసమే బ్రహ్మకుమారీ సంస్థ ఏర్పాటు

రాజధానిలో 10ఎకరాల కేటాయింపు: సిఎం చంద్రబాబు

విశ్వవ్యాప్తి ెంటర్ సంవత్సరం లోపు పూర్తి

చంద్రబాబు పరమాత్మ కుమారుడు: బ్రహ్మకుమారీ సంస్థల చీఫ్ దాది జానకీజీ



గురువారం నెక్కల్లు గ్రామ సమీపంలో విశ్వవ్యాప్తి కేంద్రంఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త: నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై బ్రహ్మకుమారీ సంస్థల చీఫ్ దాది జానకీజీ ఆశీస్సులు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గురువారం అమరావతిలోని తుళ్లూరు మండలం నెక్కల్లు గ్రామ సమీపంలో బ్రహ్మకుమారీ సంస్థ ఆధ్వర్యంలో విశ్వవ్యాప్తి రిట్రీట్ కేంద్రం నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఒక పవిత్రమైన కార్యక్రమానికి అమరావతి రాజధాని వేదిక కావటం శుభపరిణామన్నారు. ఈ ప్రాంతమంతా బ్రహ్మకుమారీల తో తెలుపురంగుతో ప్రకాశిస్తుందని ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతమన్నారు. బ్రహ్మకుమారీ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా 147దేశాలలో 9వేల సెంటర్ల ద్వారా సేవలు అందిస్తున్నారని తెలిపారు. బ్రహ్మకుమారీలు సత్యాన్ని తీసుకుని వెళ్లుతూ ప్రజల సుఖ సంతోషాల కోసం పనిచేస్తున్నారన్నారు. అందుకే ఐక్యరాజ్యసమితి పీస్ మెసెంజర్ అవార్డును ఈ సంస్థకు ఇచ్చిందన్నారు. రాజస్థాన్‌లోని మౌంట్ అబూ ప్రధాన కేంద్రంగా ఈ సంస్థ పనిచే స్తున్న ప్రాంతానికి వెళ్లడం జరిగిందని, అప్పుడే హైదరాబాద్‌కు రావాలని కోరారని, ఐటీ సంస్థలు ఉన్న ఏరియాలో ఈ సంస్థకు 34ఎకరాలు ఇచ్చి ప్రోత్సహించామన్నారు. నేను ఏ ప్రాంతానికి వెళ్లినా బ్రహ్మకుమారీలు ఆ ప్రాంతానికి వస్తూ నన్ను వారి సంస్థ సభ్యుడిగా భావిస్తున్నారని దానిని మర్చిపోలేనని, ప్రజలకు శాంతి అందించేందుకు అమరావతి రాజధానిలో 10ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. అమరావతి రాజధానిలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సెంటర్‌గా రూపొందించాలని సంవత్సరంలోపు తమ కార్యకలాపాలను ప్రారంభించాలని సూచించారు. ఈ విశ్వశాంతి రిట్రీట్ సెంటర్ ఒక మానసిక సెంటర్‌గా తయారు చేయాలన్నారు. కంప్యూటర్ రంగంలో సీఈవోలకు, జూయడిషియరీ, రాజకీయ నేతలకు బ్రహ్మకుమారీలు తమ ప్రబోధాలు అందిస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఉద్దేశ్యం అన్నారు. 102సంవత్సరంలో రాజయోగిని దాదీ జానకి ప్రపంచ శాంతి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బ్రహ్మకుమారీ సంస్థల చీఫ్ రాజయోగిని దాదీ జానకీ జీ మాట్లాడుతూ అమరావతి రాజధానిలో విశ్వవ్యాప్త రిట్రీట్ సెంటర్ కార్యకలాపాలు బాగా జరుగుతున్నాయన్నారు. అమరావతి సెంటర్ ఒక సంవత్సరంలోపు పూర్తవుతుందని వచ్చే సంవత్సరంలోపు ఇక్కడే కార్యకలాపాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అందుకే ఈ రోజే బండారీ(విరాళాల బాక్స్)ని ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని చెప్పారు. నా జీవితంలో ఎప్పుడూ అబద్ధం ఆడలేదని తనువు, మనస్సు నా దగ్గర ఉండదని ధనం నా దగ్గర లేదు గాని పరమాత్మ నా దగ్గర ఉన్నాడని దానిని మీకు పంచాలనుకుంటున్నానని తెలిపారు. మా అన్నయ్య ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం, శ్వాస నాకు కలిగిస్తున్నారన్నారు. చంద్రబాబు పరమాత్మ పిల్లవాడని అందుకే పరమాత్ముడు పాత్ర పోషించాలని, మనస్సు చాలా శుద్ధంగా ఉందని తెలిపారు. ఈ కలియుగం అంతమై క్రొత్త ప్రపంచం జరగనున్నదని ప్రవచించారు. తొలుత దాదీజీ బండారీని ప్రారంభించి అందులో తన వంతుగా విరాళం వేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, నేతలు బండారీలో తమ విరాళాలను వేయడం జరిగింది. అనంతరం స్పీకర్ కోడెల శివప్రసాదరావు, మంత్రులు సిహెచ్ అయ్యన్న పాత్రుడు, ప్రత్తిపాటి పుల్లారావు, పి. నారాయణ, నక్కా ఆనంద్‌బాబు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీల కేంద్రం మౌంట్‌అబు ఎగ్జిక్యూటివ్ సెక్రటరి రాజయోగి బికె మృత్యుంజయ, రాజయోగిని బికె సంతోష్‌బెహన్, రాజయోగిని బికె కుల్‌దీప్, బికె సవిత, బికె శాంత, ఎమ్మెల్యేలు జివి ఆంజనేయులు, శ్రావణ్ కుమార్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పునర్విభజన హామీలు అమలు కావడంలేదు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో పేర్కొన్న హైకోర్టు విభజన ఇప్పటికీ నత్తనడకన సాగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వం రంగసంస్థల విభజన పూర్తిస్థాయిలో జరగలేదని, ఉద్యోగుల విభజన కూడా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. పలు విభాగాలలోని నిధులు గల్లంతవుతున్నట్లు, రెండు రాష్ట్రాల మధ్య భిన్నాప్రాయాలు వ్యక్తమవుతున్నాయన్నారు. తెలంగాణకు సంబంధించి సాగునీటి ప్రాజెక్టులకు ఏ ఒక్కదానికి కూడా జాతీయ హోదా కల్పించబడలేదన్నారు. ఎమ్మెల్సీ సంఖ్య స్థిరీకరిస్తూ పార్లమెంట్‌లో చట్టం తెచ్చారన్నారు. కానీ శాసనసభ సీట్లు సంఖ్యను పెంచడానికి కేంద్రం ఎందుకు తాత్సారం చేస్తుందని ప్రశ్నించారు. ఇందులో ఎవరి రాజకీయ స్వార్థం ఇమిడిఉందని సిపిఐ ప్రశ్నిస్తుందన్నారు. ప్రతి విషయంలో రాజకీయ లబ్ధికోసం పాలకులు ఆరాటపడుతున్నారన్నారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలను పరిష్కారించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు.

రిటైల్ వ్యాపారంలో గుత్తాధిపత్యాన్ని నిరసిస్తూ

నేడు అఖిల భారత నిరసన దినంగా పాటించండి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రభుత్వం చిన్న, మధ్య తరగతి రిటైల్ వ్యాపార రంగంలో స్వదేశీ, విదేశీ పెట్టుబడులు తెరిస్తే, ప్రస్తుత బిజెపి ప్రభుత్వం స్వదేశీ, విదేశీ గుత్త పెట్టుబడికి 100శాతం తలుపులను తెరిచిందని సోషలిస్టు యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ పేర్కొంది. దీని కారణంగా లక్షలాది మంది దుకాణ యజమానులు, హమాలీ కార్మికుల,ఉద్యోగులు తీవ్రనష్టం జరగనుందన్నారు. కేంద్ర ప్రభు త్వం ఈ ప్రజావ్యతిరేక నిర్ణయాన్ని ఖండిస్తూ నిరసన తెలపాలని నిర్ణ యించామని, చిన్న, మధ్య తరగతి, హమాలీ కార్మికులు, సా మాన్య ప్రజానీకం ఐక్యంగా దీనికి వ్యతిరేకంగా నిరసన గళాన్ని వినిపించాలని, అందులో భాగంగానే నేడు నల్లబ్యాడ్జీలను ధరించి అఖిల భారత నిరసన దినాన్ని తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎస్‌యుసిఐ తెలిపింది.

కర్రలతో కదం తొక్కిన కమ్యూనిస్టులు


అనంతలో రెపరెపడాలిన ఎరుపు జెండాలు



అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: సీపీఐ మహాసభలు పురస్కరించుకుని అనంతపురం నగరంలోని ప్రధాన వీధులు ఎర్రజెండాలతో రెపరెపలాడాయి. సీపీఐ నాయకులు, కార్యకర్తలతో సహా ఎరుపు అంగీలు, కాకిప్యాంట్లు, కర్రలు, జెండాలను చేతబూని కదం తొక్కారు. అదే సమయంలో మహిళా నాయకురాళ్లు, మహిళలు కూడా ఎరుపు రంగు చీరలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి ర్యాలీ నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే సీపీఐ మహాసభల ప్రారంభం రోజు కావడంతో హట్టహాసంగా నగరంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి మునిసిపల్ కార్యాలయం వద్ద జరుగు సభ వద్దకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామ క్రిష్ణ,సీపీఐ జిల్లా కార్యదర్శి డి. జగదీష్, సీపీఐ జిల్లా నేతలు జాఫర్, నారాయణస్వామి, రాజారెడ్డి, లింగమయ్య, మల్లికార్జున, వేమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ రేంజిలో 51మంది సిఐల బదిలీలు



తిరుపతి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమజిల్లాలకు సంబంధించి ఐదుజిల్లాల్లోని వివిధ సర్కిళ్లలో పనిచేస్తున్న పలువురు సిఐలను భారీగా బదిలీ చేస్తూ, కొందరికి పోస్టింగ్‌లిస్తూ రాయలసీమ ఐజి మహమ్మద్‌ఇక్బాల్ ఉత్తర్వులు జారీచేశారు. రాయలసీమ జిల్లాల్లోని కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, తిరుపతి అర్బన్ పోలీసుజిల్లాల్లో ఒక్కసారిగా 51మంది సిఐల బదిలీలపై గురువారం రాత్రి 9.30గంటలకు జారీ అయిన ఉత్తర్వుల్లో బదిలీ అయిన సిఐలు తక్షణం ఆయా స్థానాల్లో రిపోర్టు చేయాల్సివుందని పేర్కొన్నారు. కర్నూలు డిఐజి ఘట్టమనేని శ్రీనివాస్, అనంతపురం రేంజి డిఐజి జొన్నలగడ్డప్రభాకర్‌రావు నివేదిక ఆధారంగా ఈ బదిలీలు జరిగాయి.ఆమేరకు బదిలీ ఉత్తర్వులు ఆయా జిల్లాల ఎస్పీ కార్యాలయాలకు అందాయి.

కర్నూలు జిల్లాలో: ఎస్‌కె ఇస్మాయిల్(విఆర్ కర్నూలు)-కర్నూలు తాలూకా సిఐగా పోస్టింగ్ ఇచ్చారు. ఎం.వాసుకృష్ణ(విఆర్ కర్నూలు)- ఆదోని 2టౌన్. ఎం.మురళి(విఆర్ చిత్తూరు)-కొసిగిసర్కిల్, బి. గుణశేఖరబాబు(విఆర్‌కర్నూలు)- కర్నూలు 1టౌన్, బివి శ్రీనివాసులు(తిరుపతి అలిపిరి)-కర్నూలు 3టౌన్, కెవి సురేంద్ర నాయుడు(విఆర్ తిరుపతి)-డిసిఆర్‌బి కర్నూలు, సి.మహేశ్వరరెడ్డి(విఆర్ కర్నూలు)-కర్నూలు సిసిఎస్-4, ఎ.భాస్కర్‌రెడ్డి (తాడిపత్రిఅర్బన్)-సిసిఎస్ కర్నూలు-5, వై. శ్రీనివాసులు(దోన్)-సిసిఎస్-కర్నూలు-8, బిఆర్ కృష్ణయ్య(విఆర్ కర్నూలు)- డిఆర్ఎస్‌పి-4 కర్నూలు, సి.లక్ష్మీకాంత్‌రెడ్డి(విఆర్ కర్నూలు)- డిటిసి,కర్నూలు, బి.మురళి(రాజంపేటరూరల్)- పిసిఆర్ కర్నూలు, జి.శివభాస్కర్‌రెడ్డి(విఆర్ తిరుపతి)-పిసిఆర్ నంద్యాల, కె,వెంకటప్ప(విఆర్ తిరుపతి)-ఆదోని ట్రాఫిక్, కె.రాజగోపాల్‌నాయుడు (విఆర్ తిరుపతి)-దోన్ సర్కిల్, కె.ఎల్లంరాజు (విఆర్ అనంతపురం)-శ్రీశైలంసర్కిల్, కె.శ్రీనివాస మూర్తి(శ్రీశైలంసర్కిల్) -విఆర్ కర్నూలు, ఎం. రామయ్య నాయుడు(విఆర్ కర్నూలు) -కర్నూలు 4టౌన్,జివి నాగరాజారావు(కర్నూలు4టౌన్)-విఆర్ కర్నూలు, ఎం.రాజశేఖర్(కుప్పం)-ఆలూరు, టి. అబ్దుల్‌గౌస్(ఆలూరు)-విఆర్ కర్నూలు, జె.శంకరయ్య(ఆదోనిట్రాఫిక్)-ఆదోని పిసిఆర్‌కు బదిలీ అయ్యారు. **కడపజిల్లాలో:** కె.ప్రసాద్(పులి వెందుల అర్బన్)-ఎస్‌బి3 కడప, ఎస్.నారాయణస్వామి(విఆర్ కడప)-సిసిఎస్-3కడప,పి.రవిబాబు (విఆర్‌కడప) -లక్కిరెడ్డిపల్లి,కె.పుల్లయ్య(విఆర్ ఆర్బన్)-పులివెందుల అర్బన్‌కు బదిలీ అయ్యారు. **అనంతపురం జిల్లా:** ఎస్వీ భాస్కర్ గౌడ్(విఆర్ అనంతపురం) -అనంతపురం 1టౌన్, జి.రాజేంద్రప్రసాద్(విఆర్ కడప)-సిసిఎస్3 అనంతపురం, బి.మదుసూదన గౌడ్(విఆర్ అనంతపురం)-సిసిఎస్-4 అనంతపురం, ఎ.సురేం ద్రరెడ్డి(విఆర్ చిత్తూరు)-తాడిపత్రి అర్బన్, పి.సాయిప్రసాద్(విఆర్ అనంతపురం)- గుంతకల్లు రూరల్, జి.గురునాధబాబు(గుంతకల్లు రూరల్)- పుట్టపర్తిఏర్‌పోర్టు, ఎం.శ్రీనివాసరావు (పుట్టపర్తిఏర్‌పోర్టు)-డిసిఆర్‌బి అనంతపురం, వి.శ్రీధర్(విఆర్ అనంతపురం)-ఎస్‌బి అనంతపురం, పి.ప్రసాదరావు (డిసి ఆర్‌బి అనంతపు రం)-డిఆర్ అనంతపురం, జి.రాజశేఖర్(విఆర్ కర్నూలు)- విఆర్ అనంతపురంకు బదిలీ చేశారు. **చిత్తూరుజిల్లాలో:** కె.రమేశ్ (విఆర్ కడప)- మదనపల్లిరూరల్, ఎ.విశ్వనాథ చౌదరి (విఆర్, చిత్తూరు) - శ్రీసిటీ-1, జి.ఈదురు భాష (విఆర్ అనంతపు రం)- శ్రీసిటీ-2, పి.జగదీశ్ నాయక్(విఆర్, చిత్తూరు)- శ్రీసిటీ-3, బి.శ్రీనివాసరావు(విఆర్ చిత్తూరు)- సిసిఎస్, చిత్తూరు, ఎ.మురళీధర్ (విఆర్ చిత్తూరు)- సిసిఎస్, చిత్తూరు,ఎం. మహేశ్వర్ (పీలేరు రూరల్)-డిసిఆర్‌బి, చిత్తూరు, టి.నరసింహులు (సత్యవేడు)- విఆర్ చిత్తూరు, కె.నరసింహమూర్తి (విఆర్ కడప), పీలేరురూరల్, కె.రాఘవన్ (ఎస్‌బి అనంతపురం), కుప్పంసర్కిల్‌కు బదిలీ అయ్యారు. **తిరుపతి అర్బన్ జిల్లాలో:** ఎం.చంద్రశేఖర్ (విఆర్ చిత్తూరు)- శ్రీకాళహస్తి2టౌన్ , హెచ్.వెంకటేశ్వర్లు (డిసిఆర్‌బి,చిత్తూరు) డిసిఆర్‌బి తిరుపతి, ఎస్. చంద్రశేఖర్ (చిత్తూరుఈస్టు) -తిరుపతి అలిపిరి,వి. భాస్కర్ (తిరుపతిసిసిఎస్)- తిరుచానూరు, టి. అబ్బ న్న(విఆర్ తిరుపతి)- క్రైమ్ తిరుపతి బదిలీ అయ్యారు.



గురువారం వరల్డ్ బ్యాంక్ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎస్ దినేశ్‌కుమార్

రైతులు, మహిళల ఆదాయం పెంపుదలే లక్ష్యం

వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో సిఎస్ దినేశ్‌కుమార్

అమరావతి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతులు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యుల ఆదాయం పెంపుదలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో అమలవుతున్న గ్రామీణ సమ్మిళిత అభివృద్ధి పథకం(ఏపీఆర్ఐజిపి) అమలు తీరుతెన్నులపై వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం నెలకు రూ.10వేలు ఆర్జించేలా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రైతుల ఆదాయం పెంపుదలకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. సాధారణ వరి కంటే హార్టికల్చర్ సాగులో నీటి వినియోగం తక్కువగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో హార్టికల్చర్ సాగు విస్తీర్ణం మరింత పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా బోర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 160మండలాలల్లో రైతుల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఏర్పాటు చేసినట్లు సీఎస్ తెలిపారు. పట్టణాల మాదిరగా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. సెర్ప్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలలకు స్వయం ఉపాధి కోసం వేల కోట్లు రుణాలు అంద జేస్తు న్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాల అభివృద్ధికి చేపడుతున్న వివరాలను ఆ సంస్థ సీఈవో కృష్ణ మోహన్ వరల్డ్‌బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు రాజ్ గంగూలీ, కీర్తిమిశ్రా, రాఘవ్ పాల్గొన్నారు.

కేంద్రంపై వెల్లువెత్తిన ఆగ్రహం

-తెలుగుదేశం పార్టీ తీవ్ర అసంతృప్తి -మంత్రులతో సిఎం అత్యవసర భేటీ

-ఆదివారం పార్టీ ఎంపీలతో సమావేశం -కీలక నిర్ణయం దిశగా తెలుగుదేశం పార్టీ

అమరావతి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం 2018-19 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునే ప్రయత్నాలు జరగకపోవడం, గతంలో ఇచ్చిన హామీల అమలకు తగిన విధంగా నిధుల కేటాయింపులు లేకపోవడంతో రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులు, విశాఖపట్నం రైల్వేజోన్, ఆర్థికలోటును భర్తీ చేసేందుకు నిధుల కేటాయింపు తదితర ముఖ్య అంశాల ఊసే బడ్జెట్‌లో లేకపోవడంతో పాలకులు, ప్రతిపక్షాలు, ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా రాష్ట్రానికి అన్యాయం చేస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కేంద్రాన్ని పాలిస్తున్న ఎన్‌డిఏ కూటమిలో భాగమైన తెలుగుదేశం పార్టీ ఈ బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకోగా, ఆశలన్నీ అడియాశలవడంతో భవిష్యత్ కార్యచరణపై కీలక నిర్ణయం దిశగా సమాచాలోచన చేస్తోంది. అవసరమైతే కేంద్రంప్రభుత్వంపై పోరాటానికి సిద్ధపడు తోంది. ఎంత ప్రాధేయపడినా, ఎన్నిమార్లు విన్ని వించినా కూడా రాష్ట్రానికి న్యాయం చేయడం లేదంటూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు సైతం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర మంత్రి సుజనాచౌదరి, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రానికి సరైన నిధులు ఇవ్వడంలేదు, హామీలను అమలు చేయడం లేదు, సహనానికికూడా ఒకహద్దు ఉంటుందని కేంద్రాన్ని హెచ్చరిస్తున్నారు. కేంద్రప్రభుత్వం నుంచి, ఎన్‌డిఏకూటమి నుంచి వైదొలుగుదామని,ఎంపీ పదవులకు రాజీనామా చేసినేరుగా కేంద్రంతో పోరాటం చేద్దామని కొందరు ఎంపీలు వ్యాఖ్యానించడం గమనార్హం.విభజన కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా ఆదుకోవాల్సి ఉందని,అన్నిరాష్ట్రాలకు కేటాయిం చినట్లే నిధులు కేటాయిస్తే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు.

రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశపరిచిన బడ్జెట్

-కాంగ్రెస్ బాటలో బిజెపి ప్రభుత్వం

-కేంద్ర పాలనపై సర్వత్రా వ్యతిరేకత

-విభజన చట్టంహామీలు హుళక్కేనా?

-అన్నీ పార్టీల అగ్రనేతలు సమాలోచన

అమరావతి,ఫిబ్రవరి1,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : కేంద్ర ఆర్థికమంత్రి ఆరుణ్‌జైట్లీ గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి చూపడంతో ప్రజలను తీవ్ర నిరాశపరిచింది.నాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర విభజనతో కష్టాలు కొనితెచ్చిపెట్టగా,నేడు బిజేపీ నేతలు రాష్ట్రానికి ఒరగపెట్టే విధంగా ప్రతిపక్షంలో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం కొనసాగించడం చివరికి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి గద్దెనెక్కి నాలుగేళ్ళు గడుస్తున్న విభజన చట్టం హామీలను హామీలుగా వదిలేసింది.విభజన చట్టం అమలు చేయకపోవడం,ప్రత్యేకహోదా అంటూ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం తెదేపా మిత్ర పక్షమైన గత రెండేళ్లుగా సఖ్యత లేకపోవడం కేవలం 2019ఎన్నికలకు పొత్తులో భాగంగా అధికపార్లమెంట్ సీట్ల విషయంలో టిడిపి, బిజేపీల మధ్య కోల్డ్‌వార్‌లో భాగంగానే ఈబడ్జెట్ రాష్ట్రానికి కేటాయింపులు అంతంత మాత్రమే .దీంతో కేంద్ర నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత మొదలైంది.ఇవే చివరి బడ్జెట్ సమావేశాలుకావడంతో ఇక విభజన చట్టం హామీలు హుళక్కేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం తీసుకున్న నిర్ణయాలను, బడ్జెట్‌లో కేటాయింపులపై బిజేపి నేతలు మినహా మిగిలిన అన్ని రాజకీయ పార్టీ నేతలు సమావేశాలను ఏర్పాటుచేసుకొని బిజెపి ప్రభుత్వంపై పోరాటమే శరణ్యమంటూ ఇక కాలుదువ్వే పరిస్థితులు ఏర్పడ్డాయి. టిడిపి ఇంచుమించు మిత్ర పక్షంనుంచి తొలిగే అవకాశాలు కన్పిస్తు న్నాయి. వైసీపీ తమ ఎంపీలను రాజీనామా చేయించడానికి సమాలోచనలో ఉన్నట్లు తెలిసింది. రాజీనామాల విషయంలో టిడిపి ముందస్తులో ఉండగా రాజకీయంగా లబ్దిపొందడానికి ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో టిడిపి, వైసీపీలు రాజీనామాలపై ఆచీ తూచీ అడుగులు వేస్తున్నారు. ఇక బడ్జెట్ కేటాయింపుల విషయానికొస్తే కేంద్రస్థాయి విద్యాసంస్థలకు, సంస్థలకు నాలుగు వేలకోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 400కోట్లు కేటాయించింది. సామాన్యులకు వ్యక్తిగత ఇన్‌కమ్ ట్యాక్స్‌లను తగ్గిస్తారని అందరూ ఎదురు చూడగా నిరాశే మిగిలింది.విభజన చట్టం హామీలు, ప్రత్యేక ప్యాకేజీల మేరకు రైల్వేజోన్, విజయవాడ, విశాఖపట్నాల్లో మెట్రోరైలు మార్గాలు,అమరావతి, పోలవరం ప్రాజెక్టు, దుగ్గిరాజపట్నం పోర్టు నిర్మాణాలకు నిధులు కేటాయింపు జరగలేదు. ఐఐఎంకు రూ.42కోట్లు, ఏపి గిరిజన యూనివర్సి టీకి రూ.10కోట్లు,విశాఖ పోర్టుకు రూ.108కోట్లు,ఏపి ఐఐఎస్‌సీఆర్‌కు రూ.49 కోట్లు, ఏపిలో ట్రిబుల్ ఐటీలకు రూ.30 కోట్లు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్‌కు రూ.5కోట్లు,ఏపీనీట్‌కు రూ.54కోట్లు,డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌కు రూ.19.62కోట్లు,ఏపి సెంట్రల్ యూనివర్సిటీకి రూ.10కోట్లు,ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌పెట్రోలియంకు రూ.32 కోట్లు, వైజాగ్ స్టీల్‌ప్యాక్టరీకి రూ.1400కోట్లు తదితరాలకు కేటాయించారు. ముంబాయి సబర్బన్ రైల్వే లైను,బెంగుళూరుకు మెట్రోరైళ్ల నిర్మాణానికి ఒక్కొక్క స్టేషన్‌కు రూ.17వేలకోట్లు కేటాయించగా విజయవాడ,విశాఖపట్నం మెట్రో రైళ్ళమార్గాల ఊసేలేదు.చివరికి విశాఖపట్నంకు రైల్వేజోన్ ఏర్పాటుపై ఎటువంటి ప్రకటన వెలువడలేదు.పోలవరం నిర్మాణం కేంద్రమే బాధ్యత తీసుకుంటుందని రాష్ట్రానికి కావాల్సిన నిధులను ఇస్తామని ప్రకటించిన ఈ బడ్జెట్ కేటాయింపులు లేకపోవడతో ఆప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేది అను మానమేను.ఏపికి సంబంధించి మెగా ప్రాజెక్టులు రాష్ట్రానికి రాలేదు.కేవలం అరకొర నిధులతో అంకెలగారిడి తప్ప రాష్ట్ర ప్రజలకు శాశ్విత ఉపయోగార్ధం ఒక్క ప్రాజెక్టు రాలేదు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, సచివాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారుల నుంచి బడ్జెట్‌పై ప్రత్యే కసరత్తు చేసి కేంద్రంకు పంపారు.ఈ మధ్య కేంద్ర ఆర్థికమంత్రి ఆరుణ్‌జైట్లీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ఆర్థికమంత్రులచే ముందస్తుగా బడ్జెట్‌పై సమావేశం నిర్వహించారు.ఆ సమావేశంలో యనమల రాష్ట్రానికి కావాల్సిన నిధులపై ఏకరవు పెట్టారు. ఇటీవల ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీవెళ్ళి ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలసి రాష్ట్రాభివృద్ధిపై నివేదిక సమర్పించి పలువురు కేంద్ర మంత్రులతో కలసి నిధులపై గంపెడాశ పెట్టుకొని ఉండగా గురువారం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్య చూపారు.బడ్జెట్ ప్రకటనను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మోదీ పాలనపై నిరసనలు వ్యక్తం చేస్తూ, పలు ప్రాంతాల్లో ఆందోళనలు నిగ్గంటుకు న్నాయి.పార్టీలకు అతీతంగా పలు రాజకీయ పార్టీనేతలు, విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి బాబు శుక్రవారం కేబినేట్ సమావేశమై మంత్రులతో సమావేశమై కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రితో సంప్రదించి బడ్జెట్‌లో కేటాయింపులపై జరిగిన అన్యాయాన్ని వివరించనున్నారు. ముఖ్యమంత్రి చివరిస్థాయిగా కేంద్ర పెద్దలతో సంప్రదింపుల అనంతరం కేంద్రంతో తాడో,పేడో తేల్చుకోనున్నట్లు తెలిసింది.శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మొదలుకానున్నాయి.మొత్తంమీద కేంద్ర బడ్జెట్ రాష్ట్రప్రజల్లో నిరాశ మిగిల్చింది.



గ్రామాలపై గురిపెట్టిన జైట్లీ బడ్జెట్

- పల్లె రాజకీయంతో ఆర్థిక మంత్రి జైట్లీ మేజిక్
- 330 రూపాయలతో 5 లక్షల బీమా
- గ్రామాల మీదుగా కొత్త రైల్వే లైన్లు
- కొత్తగా ఆయుష్మాన్ భారత్‌లోకి 50 కోట్ల మంది
- చిన్న మధ్యతరహా పరిశ్రమలకు 25 శాతం పన్నుకోత



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, ప్రభాసవార్త: జమిలి ఎన్నికలు ముంచుకొస్తున్నాయన్న అంచనాల నడుమ కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ గురువారం 2018-19 ఆర్థిక సంవత్సరానికిగాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సామాన్యుడి సంక్షేమం, మధ్యతరగతికి వరాలజల్లులతో జైట్లీ ఎన్నికల ముందులాంటి బడ్జెట్‌నే పార్లమెంటులో గురువారం ప్రవేశపెట్టారు. రజస్థాన్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో ఈ ఏడాది ఎన్నికలు రానుండటంతో ఓటర్లను దృష్టిలో ఉంచుకొని రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, ప్రజా ఆరోగ్యం, రైల్వే భద్రతవంటి అంశాలను ఎక్కువగా దృష్టిపెట్టినట్లు కనపడుతోంది. ఇందుకు కారణం ఉందని అంటునా రు పరిశీలకులు. కర్ణాటకలోతప్ప మిగతా మూడు రాష్ట్రాలలో బిజెపి కేడర్ గ్రామాలలో బలంగా ఉంది. అక్కడ ప్రస్తుతం బిజెపి అధికారంలో ఉంది.

గ్రామీణ రాజకీయ బడ్జెట్

గ్రామీణ ఓటర్లను ఆరకర్షించేందుకు గ్రామీణాభివద్ధిపై జైట్లీ వరాల జల్లులను కురిపించారని విమర్శలు వస్తున్నాయి. రైల్వేలలో సిసి కెమెరాలు, 330 రూపాయలతో 5లక్షల బీమా, కొత్త రైల్వేలైన్లు వంటివి గ్రామీణులకు, సామాన్యులకు, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉంటాయి. అయితే కార్పొరేటు వర్గానికి భారీ రాయితీలు, అవకాశాలను ఇవ్వకుండ బడ్జెట్ చప్పగా సాగటం, మధ్యతరగతి కుటుంబాలకు కూడా భారీ సంక్షమ పథకాలను కూడా ప్రకటించకపోవటం వంటివి పరోక్షంగా గ్రామీణ భారతానికి అనుకూలమని బిజెపి వర్గాల భోగట్టా. గ్రామీణ భారతానికి భారీ పథకాలే ప్రకటించారు. జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు ప్రపంచంలోనే భారీ పథకాలుగా అభివర్ణిస్తూ... 50కోట్ల మంది కొత్తగా ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి రానున్నారు. గ్రామీణ ప్రాంతీయ అభివృద్ధి సంక్షేమానికి వెన్ను దన్నుగా ప్రకటించిన 5లక్షల బీమా కవరేజ్ ప్రజలను ఆకర్షిస్తోంది. గ్రామీణ ప్రాంతాలలోనూ చిన్న పట్టణాలలోనూ అల్పాదాయ వర్గాలు నడిపిస్తున్న చిన్న మధ్యతరహా పరిశ్రమలకు కొంత ఉరటనిచ్చారు. 250కోట్ల టర్నోవర్‌లోపు ఉన్న చిన్న మధ్య తరహా పరిశ్రమలకే 25శాతం ఆదాయపుపన్నును తగ్గించారు. ఈ తగ్గింపు దేశంలోని దాదాపు 6లక్షల కంపెనీలకు వరం కామోతోంది.

రైతుల రుణ పరపతికోసం రూ.11 లక్షల కోట్లు

- 50 లక్షల మందికి వృత్తి నైపుణ్యంపై శిక్షణ
- 55 లక్షల పక్కాగృహాల నిర్మాణం
- రోడ్లు, మౌలిక వసతులకు రూ. 9.64 లక్షల కోట్లు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఎన్‌డిఎ ప్రభుత్వం కొత్త బడ్జెట్‌లో 2020 నాటికి 50 లక్షల మంది యువతకు ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ ఇస్తామని ప్రకటించింది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తన బడ్జెట్‌లో యువతకు ఉపాధి, నైపుణ్య లక్ష్యాలపై దృష్టిపెట్టారు. ఇక ప్రధానంగా వ్యవసాయరంగంపై కేటాయింపులు పెంచింది. గత ఏడాది ఉన్న 10 లక్షల కోట్లను ఈసారి వ్యవసాయ రంగ రుణపరపతికోసం రూ.11 లక్షల కోట్లు కేటాయించింది. జాతీయ జీవనోపాధి కార్యక్రమం కింద గ్రామీణ కార్మికులకు చేయూతనిచ్చేందుకు రూ. 5750 కోట్లుగా నిర్ణయించింది. గృహ నిర్మాణంకోసం ప్రత్యేకనిధిని ఏర్పాటుచేసింది. దేశ వ్యాప్తంగా 55 లక్షల గృహాలను ఏర్పాటుచేస్తామని జైట్లీ వెల్లడించారు. అంతేకాకుండా రవాణా రంగాన్ని మరింతగా ఆధునీకరించేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. క్రియాశీలకంగా లేని 56 విమానాశ్రయాలను ఉడాన్ పథకం కింద వృద్ధి చేస్తామని వెల్లడించారు. 900కుపైగా కొత్త విమానాలు కొనుగోలుచేసి వందకోట్ల మందికి ప్రయాణాలుచేసే వెసులుబాటు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. టోల్‌ప్లాజాల్లో సులభమైన ప్రయాణానికి వీలుగా ఎలక్ట్రానిక్ చెల్లింపులు అమలుచేస్తామని, రైల్వేలపరంగా 3600 కిలోమీటర్ల రైల్వేలైన్లను పునరుద్ధరించి 600కిపైగా రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తామన్నారు. రవాణారంగ కారిడార్‌పై ప్రత్యేకశ్రద్ధ చూపించనున్నట్లు వెల్లడించారు. అన్ని రైల్వే జోన్‌లు, రైళ్లలో సిసిటివిలు, వైఫై సౌకర్యం, పెరంబదూర్‌లో అధునాతన కోచ్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు జైట్లీ వెల్లడించారు. రోడ్లు మౌలిక వసతులకు రూ.9.64 లక్షలకోట్లు, రైల్వేలకు 1.48 లక్షలకోట్లు కేటాయించారు. ఇక ప్రతి ఇంటికి తాగునీటిపథకం కింద రూ.77,500 కోట్లు కేటాయించామన్నారు. ఆకకర్షణీయ నగరాల పథకం కింద 99 నగరాల అభివృద్ధికి 2.04 లక్షల కోట్లు కేటాయించింది. నమామిగంగ ప్రాజెక్టుల్లో మొత్తం 187 పూర్తిచేస్తామని వెల్లడించారు. కొత్త ఉద్యోగాలను సృష్టించే క్రమంలోప్రభుత్వం చెల్లించే ఇపిఎఫ్ 8.33శాతంనుంచి 12శాతానికి పెంచింది. పెంచిన ఇపిఎఫ్‌మూడేళ్లపాటు అమలవుతుంది. సరిహద్దుల్లో మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. వస్త్రపరిశ్రమకు మరింతగా ప్రోత్సాహకాలుప్రకటించి టెక్స్‌టైల్స్ రంగానికి రూ.7140కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ముద్రయోజన కింద చిన్నపరిశ్రమలకు రుణాలు ఇస్తామని, రుణాల్లో 75శాతం మహిళలకే కేటాయించినట్లు వెల్లడించారు. ఇక పిఎం జీవన్‌బీమాయోజన కింద రెండుకోట్ల కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందని, జన్‌ధన యోజనలో భాగంగా 60వేల కోట్ల బ్యాంకుఖాతాలకు బీమాసౌకర్యంకల్పించామని, దళిత సంక్షేమానికి రూ.56వేలకోట్లు, ఆదివాసీల సంక్షేమానికి రూ.32,508 కోట్లు కేటాయించినట్లు జైట్లీ వెల్లడించారు. సూక్ష్మతరహా చిన్న పరిశ్రమలకు రూ.3790 కోట్లు, గ్రామీణ పారిశుధ్య పథకానికి రూ.16,713 కోట్లు, ఆరోగ్యరంగానికి 1.38 లక్షలకోట్లు కేటాయించారు. ప్రధాని సౌభాగ్యపథకంలోభాగంగా నాలుగుకోట్ల గృహాలకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. సౌభాగ్య పథకానికి రూ.16 వేల కోట్లు కేటాయించారు. దేశంలో ప్రతిపౌరునికి అందుబాటులో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటుకు రూ.1200 కోట్లు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.75వేల కోట్లు కేటాయించారు. ఇక క్షయరోగుల సంక్షేమానికిరూ.600 కోట్లు, మూడు పార్లమెంటు నియోజకవర్గాలకు ఒక వైద్యకళాశాల, 24 ప్రభుత్వ వైద్యకళాశాలలు, ఆస్పత్రుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. రూ.330 ప్రీమియం చెల్లింపుతో పదిక ోట్ల పేద కుటుంబాలకు రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా ఏర్పాటుచేసింది. దీనివల్ల 50 కోట్లమంది వినియోగదారులకు లబ్ధిచేకూరుతుంది. విద్యారంగంలోమౌలిక వనరులకు రూ.లక్ష కోట్లు కేటాయించింది. జాతీయ ఆరోగ్యపథకంలో భాగంగా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య కేంద్రాలకు రూ.1200 కోట్లు కేటాయించింది. ఆదివాసీ పిల్లలకు ఏకలవ్య పాఠశాలలు, వడోదరలో రైల్వే విశ్వవిద్యాలయం, బ్లాక్ బోర్డునుంచి డిజిటల్‌బోర్డు అక్షరాస్యతను మరింతగా పెంచాలని నిర్ణయించింది. ఇందుకోసం డిజిటల్ విద్యాకేంద్రాలు రానున్నాయి. అంతేకాకుండా ఉజ్వల యోజనలో 8 కోట్లమంది గ్రామీణ మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, మత్స్యశాఖ, పశు సంవర్ధకశాఖలకు పదివేలకోట్లు, జాతీయ వెదుర పరిశ్రమలకోసం రూ.1290 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. కిసాన్ క్రెడిట్‌కార్డులు ఇకపై చేపలు, పశులు పెంపకం దారులకుసైతం విస్తరిస్తామని, 42 మెగాఫుడ్ పార్కులను శక్తిమంతంచేసి ఆహారశుద్ధి యూనిట్లకు రూ.1400 కోట్లు కేటాయించామన్నారు. సుగంధ లేపనాలు, నూనెలకోసం రూ.200 క ఓట్లు, ఆపరేషన్ గ్రీన్‌కోసం రూ. 500 కోట్లు కేటాయించింది.

పన్నులు చెల్లించేవారి సంఖ్య పెరిగింది




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పన్నులు చెల్లించేవారి సంఖ్య పెరిగిందన్నారు. బడ్జెట్ ప్రసంగంలో జైట్లీ దేశవ్యాప్తంగా పన్ను రిటర్నులు దాఖలుచేసేవారి సంఖ్య పెరిగిందని అన్నారు. దేశంలో కార్పొరేట్ పన్ను 25 శాతానికి తగ్గించడం వల్ల ఎంఎస్‌ఎంఇ రంగానికి మంచిమేలు జరుగుతుందని, 99 శాతం కంపెనీలు ఈరంగంనుంచే ట్యాక్స్ రిటన్నులు దాఖలు చేస్తున్నాయని, దీనివల్ల ప్రభుత్వానికి రూ.7వేల కోట్ల భారం పడుతున్నదన్నారు. ప్రత్యక్ష పన్నుల్లో 12.6 శాతం వృద్ధి నమోదయింది. గడచిన రెండేళ్లుగా ఆదాయపు పన్ను వసూళ్లలో భారీ పెరుగుదల కనిపిస్తోంది. దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 85.51 కోట్లకు పెరిగిందన్నారు. పన్నురిటర్నుల దాఖలులో కూడా 40 శాతం పెరిగాయన్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్నుల చెల్లింపులకింద అదనంగా రూ.90వేల కోట్లు సేకరించగలిగామని ఆర్థికమంత్రి ప్రకటించారు. అలాగే దీర్ఘకాలిక మూలధన లబ్ధిపై పన్నున ప్రతిపాదించింది. ఈక్విటీ మార్కెట్లలో జాబితా అయిన షేర్లు లక్షరూపాయలకు మించి ఏడాదికిపైగా ఉన్న వాటిపై 10శాతం పన్ను ప్రతిపాదించారు. 31జనవరికి ముందు ఈ పన్నువిధిస్తామన్నారు. వ్యక్తులప్రమేయం లేకుండా ఇ-అసెస్‌మెంట్‌ను ప్రతిపాదించామన్నారు. రైతు ఉత్పత్తుల సొసైటీలకు నూరుశాతం పన్ను తగ్గింపును ఇస్తున్నట్లు వెల్లడించారు. ఐదేళ్లపాటు ఈమినహాయింపు కొనసాగుతుంది. దీనివల్ల గ్రీన్ కార్యకలాపాలకు సాధ్యమవుతుంది. ఇక మూలధన లబ్ధిపై వచ్చే ఆదాయం రియల్‌ఎస్టేట్‌రంగానికిగాను సర్కిల్‌రేటు ఐదుశాతం దాటనిపక్షంలో సర్దుబాటు ఉండదని తేలింది. ఇక 1.25 కోట్ల టర్నోవర్‌దాటని ఎంఎస్‌ఎంఇ రంగానికి పన్నుకేవలం 25శాతం మాత్రమేనన్నారు. ఉద్యోగుల వేతన జీవులపై ఆదాయపు పన్ను శ్లాబ్‌ను యథాతథంగా కొనసాగించారు. రవాణా భత్యం, వైద్యఖర్చుల రీయింబర్స్‌మెంట్‌కు రూ.40వేలుగా నిర్ణయించారు. సీనియర్ సిటిజన్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లు రూ.50వేలవరకూ మినహాయింపునిచ్చారు. హెల్త్ విద్యరంగాలపై ఒకటిశాతం సెస్‌ను పెంచారు. పరోక్షపన్నులపరంగామొట్టమొదటిసారి జిఎస్‌టిని అమలుచేసామని, కస్టమ్స్ సుంకం మొబైల్‌ఫోన్లపై 20శాతానికి పెంచారు. దిగుమతులపై విదద్యాసెస్ స్థానంలో సాంఘిక సంక్షేమసెస్ సర్‌ఛార్జి 10శాతంగా నిర్ణయించారు. ఈ ఏడాది కేవలం 11నెలలకు మాత్రమే జిఎస్‌టి పన్నులు వసూలవుతాయని ఆర్థికమంత్రి ప్రకటించారు. ఇక ఆర్థికలోటు 3.2శాతంగా ఉంటుందని, సవరించిన అంచనాలు జిడిపిలో 3.5శాతంగా ఉంటాయన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆర్థికలోటు జిడిపిలో 3.3 శాతంగా ఉంటుందని, అంతకు ముందు వేసిన 3శాతం లక్ష్యంకంటే పెరుగుతుందనిముందే సూచించామని వెల్లడించారు. ఆర్థిక క్రమబద్ధీకరణబడ్జెట్‌మేనేజ్‌హెంట్ ప్యానెల్ సూచించిన రుణపరపతి సలహాలను ముఖ్య సిఫారసులను ఆమోదించనున్నట్లుజైట్లీ వెల్లడించారు.

ఇక ఆర్థికరంగానికి సంబంధించి బీమారంగంలో పలు మార్పులు తెస్తోంది. అతిపెద్దవిగా ఉన్నమూడు బీమా కంపెనీలను స్టాక్‌మార్కెట్లలో జాబితాచేయడంద్వారా ఐపిఒలకు రానున్నట్లు వెల్లడించారు. ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీలను విలీనం చేయడంద్వారా ఒకే అతిపెద్ద బీమా కంపెనీని ఏర్పాటు చేస్తామన్నారు.

బడ్జెట్ 2018-19

బడ్జెట్ స్వరూపం : కీలక సంఖ్యలు

.రూ కోట్లలో	2016-17 వాస్తవ అంచనాలు	2017-18 బడ్జెట్ అంచనాలు	2017-18 సవరించిన అంచనాలు	2018-19 బడ్జెట్ అంచనాలు
రెవెన్యూ వసూళ్లు	13,74,203	15,15,771	15,05,428	17,25,738
మూలధన వసూళ్లు	6,00,991	6,30,964	7,12,322	7,16,475
మొత్తం వసూళ్లు	19,75,194	21,46,735	22,17,750	24,42,213
మొత్తం వ్యయం	19,75,194	21,46,735	22,17,750	24,42,213
రెవెన్యూ లోటు	3,16,381	3,21,163	4,38,877	4,16,034
మొత్తం రెవెన్యూ లోటు	1,50,648	1,25,813	2,49,632	2,20,689
ద్రవ్య లోటు	5,35,618	5,46,531	5,94,849	6,24,276
ప్రాథమిక లోటు	54,904	23,453	64,006	48,481



మోడీ, జైట్లీల హెల్త్ మేజిక్

- రెండు కొత్త ఆరోగ్య పథకాలు
- 50 కోట్ల మందికి ప్రయోజనం
- 24 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు
- కొత్తగా 1.5 లక్షల ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు
- 1200 కోట్ల రూపాయలు కేటాయింపు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: గురువారం జైట్లీ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో సామాన్యుడి ఆరోగ్య భద్రతకు మౌలిక ప్రాధాన్యత ఇవ్వటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. 1.38లక్షల కోట్ల రూపాయలను సామాన్యుడి ఆరోగ్యం కోసం జైట్లీ ప్రకటించారు. ఇప్పుడున్న పథకాలతో బాటుగా రెండు కొత్త పథకాలను జైట్లీ ప్రకటించారు. జాతీయ అరోగ్య పథకంలో భాగంగా ఆయుష్మాన్ భారత్‌ను ప్రకటించారు. 10కోట్ల మందికి ప్రయోజనం చేకురేలా కొత్త జాతీయ ఆరోగ్య బీమా పథకాన్ని ప్రకటించారు.

జైట్లీ ఆరోగ్య భారతం

10 కోట్ల బీదలకు ప్రత్యక్షంగానూ మొత్తం 50 కోట్ల మందికి పరోక్షంగానూ ప్రయోజనం చేకూరేలా తెచ్చిన జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకం కింద ప్రతి కుటుంబానికి 5లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. పరోక్షంగా కోట్లాది మందికి ప్రయోజనం కల్గుతుందని జైట్లీ తెలిపారు. దేశవ్యాప్తంగా 1.5లక్షల ఆరోగ్య కేంద్రాలను పేదలకోసం ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం 1200 కోట్లు కేటాయించారు. ఈ పథకాలలో పనిచేసేందుకు గ్రామీణ నిరుద్యోగ యువతను ,మహిళలను ఎంపిక చేయనున్నట్లు జైట్లీ తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఎన్‌డిఏ ప్రభుత్వానికి పూర్తి నిబద్ధత ఉందని, దేశ ప్రజలు ఆరోగ్యంతో కళకళలాడాలని మోడీ అభిమతమని బిజెపి వర్గాలు అంటున్నాయి. దేశంలో కొత్తగా 24 ప్రభుత్వ వైద్య కళాశాలలు రానున్నాయి. ప్రతి మూడు పార్లమెంటరీ నియోజక వర్గాలకు ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జైట్లీ తెలిపారు.

విలువలకు దూరమైతే శూన్యమే

ఆకాశంలో సగం నేనన్నారు. నింగినేలా నాదే అనుకున్నాను. రెక్కలు వచ్చిన పక్షిలా నేను నింగిలో విహరిస్తూ, ఆనందపరవశంలో మునిగిపోయాను. ఎందరో మహిళలు, సామాజికవేత్తలు, తత్వవేత్తలు, మానవతా వాదుల పోరాటం, త్యాగం వల్ల మహిళలకు స్వేచ్ఛ లభించింది. అనాధిగా అనుభవిస్తున్న హింస, వేదనలు, వివక్ష నుంచి విముక్తి లభించింది. అన్నిరంగాల్లో సమానత్వాన్ని సాధిస్తున్నారు. సాధకారత దిశగా పరుగులు తీస్తున్నారు. ఆయాల నుంచి అంతరిక్షంలో విహరించే వ్యోమాగామి వరకు, పైలట్ నుంచి సైనికారంగంలో వరకు ద్విచక్రవాహనాల నుంచి ఆటో, లారీల డ్రైవింగ్ వరకు ఇంకా ఇంకా చెప్పాలంటే రైలు నడిపే డ్రైవర్లుగా.. మహిళలు సమానత్వం పేరుతో ఉద్యోగాలను, ఉన్నత పదవులను పొంది, విజయవంతంగా రాణిస్తు న్నారు. ధైర్యసాహసాలతో ముందుకు పయనిస్తున్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో తమ వంతు భాగస్వామ్యంగా అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఇదంతా నాణెనికి ఒకవైపు మాత్రమే అనిపిస్తున్నది. మరోవైపు తెరచి చూస్తే, అందులో బాధలు, అసమానతలు, వ్యధలే మిగిలాయ నిపిస్తున్నది. మొన్న అపర్ణ నిన్న అనూష ప్రేమించినవారి చేతిలో హతమయ్యారు. కల్పన అనే మరో స్త్రీ తనకు ఇద్దరూ ఆడపిల్లలే జన్మించారని, భర్త, అత్త వేధిస్తున్న కారణంగా పిల్లల్ని చంపి, ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఇలా వార్తపత్రికలు తిరగేసినా, టివి చానెళ్లు చూసినా, ఇవే ఉదంతాలు కనిపిస్తున్నాయి. ప్రేమించలేదని, పెళ్లికి అంగీకరించలేదని యాసిడ్‌తో దాడిలు చేయడం, నడిరోడ్డుపై తగలబెట్టడం, కత్తితో దాడిచేసి, హత్య చేయడం ఈమధ్య మామూలు సంఘటనలు మారిపోవడం విచారకరం. మనం ఏ కాలంలో ఉన్నాం, మనం ఎటు వైపు పయనిస్తున్నామో! గ్రహించలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాం. ఉదయం లేచిన దగ్గర నుంచి ఎక్కడో దూరప్రాంతాలలో ఉన్న స్నేహితులకు, బంధువులకు వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో గుడ్ మార్నింగ్, గుడ్‌ఈవింగ్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకునే సంస్కృతికి అలవాటుపడ్డమనం మన సమీపంలో ఉన్నా, మన ఇంట్లోనే మనకెంతో సేవల్ని, ప్రేమల్ని అందించే అమ్మా, నాన్న, అక్క, చెల్లి, తమ్ముడు, అన్నలతో అనుబంధాన్ని పెంపొందించుకోలేకపోవడం మరింత విడ్డూరకం. ఉదయం లేచిన దగ్గర నుంచి భర్తకు ఏం కావాలో ప్రేమతో అందించే భార్యకు ఏనాడూ చిరునవ్వుతో పలకరించని భర్త తన సర్కిల్‌లో ఉన్నప్రతివారికి శుభోదయంతో పలకరిస్తాడు. కాలేజీ చదివే యువత పరిస్థితి కూడా ఇదే. అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడి వద్దకు వెళ్లి, పరామర్శించేందుకు బదులు, స్మార్ట్ ఫోన్ నుంచి చిన్న మెసెజ్‌తో పలకరింపు...వెరసి, మనుషుల మధ్య దూరం పెరిగిపోతున్నది. మనుషుల మధ్య అనుబంధం ఎప్పుడు పెరుగుతుంది? ఒకరినొకరు కలుసుకుని, భావాలను పంచుకున్నపుడు, ఒక స్పర్శ కొండంత అండనివ్వడమే కాదు, గొప్ప అనురాగాన్ని పెంచుతుంది. ఇవన్నీ వాడిపోతున్నపుడు వీటిస్థానంలో ఆవేశాలు, కోపాలు, అనుమానాలు, అసూయలు పెరిగిపోతున్నాయి. ఇవి ఎంతవరకు దారితీస్తున్నాయంటే మనిషి మనసును గాయం చేస్తూ, అంతం చేసుకునేంతవరకు సాగుతున్నాయి. అపర్ణ విషయాన్నే తీసుకుంటే, పెళ్లికి ముందు మధు, అపర్ణ ప్రేమికులు. కొన్ని కారణాల వల్ల వివాహం చేసుకోలేదు. అయితే మధు తన మరదల్ని పెళ్లి చేసుకున్నాడు. ఇంతటితో అపర్ణ తన జీవితాన్ని తాను చూసుకుని వుంటే బాగుండేది. కానీ అతడితో సహజీవనాన్ని సాగించింది. తద్వారా ఒక బిడ్డకు తల్లి అయ్యింది. దీంతో గొడవలు సహజంగానే వస్తాయి. దీని ఫలితం ముగ్గురు ప్రాణాలు బలయ్యాయి. అభంశుభం తెలియని, రెండేళ్ల పసిబిడ్డ కూడా బలయ్యింది. మంచో చెడో ఒకరికి పెళ్లి అయ్యాక రెండోవారు వారికి పూర్తిగా దూరమవ్వాలి. ప్రేమ త్యాగాన్ని కోరుకుం టుంది, క్షేమాన్ని ఆశిస్తుంది. స్వార్థాన్ని కోరుకోదు. అలాకాకుండా సహజీవనం పేరుతో కలిసి జీవించాలను కోవడం సమాజం హర్షించదు. ఈమధ్య కాలంలో అక్రమసంబంధాల వల్ల హతమై పోతున్న వారి సంఖ్య పెరిగిపోతున్నది.



కూతురు, తల్లితో అపర్ణ

ఇక కల్పన విషయానికి వస్తే, ఆమెకు ఇద్దరు ఆడపిల్లలే పుట్టారు. ఇందుకు ఆమె ఏమాత్రం బాధ్యురాలు కాదు. కానీ హైటెక్‌యుగంలో కూడా దానికి ఆమెనే బాధ్యురాలిగా చేసి, హింసిస్తున్న సంఘటలు తక్కువేమీ కాదు. భర్త, అత్త ఇద్దరూ 'నీకు ఇద్దరు ఆడపిల్లలే పుట్టారు, అదనపు కట్నం కింద బంగారం తీసుకుని రాకపోతే, మరొక పెళ్లి చేసుకుంటాను' అని భర్త హింసించడం, దానికి అత్త వంతపలకడంతో విసుగు చెందిన కల్పన తన ఇద్దరు పిల్లలకు ఉరివేసి చంపి, తర్వాత ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఈలోకం సంతానం లేక ఎంతోమంది బాధపడుతున్నారు. కానీ దేవుడు సంతానాన్ని ఇస్తే, ఆడపిల్ల పుట్టింది, అబ్బాయి పుట్టలేదని, అందుకు స్త్రీనే బాధ్యురాలిగా చేసి, హింసిస్తున్నారు. కొన్ని కుటుంబాల్లో భర్తకంటే భార్యలకే జీతం ఎక్కువగా ఉంటున్నది. మరికొన్ని కుటుంబాల్లో భార్యలే భర్తలు ఉన్నా తమ కుటుంబాలను ఆర్థికంగా ముందుకు నడిపించుకుంటున్నారు. కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నారు. అంతేనా! ఈమధ్యకాలంలో పదోతరగతి కానీ, ఇంటర్ పరీక్షల్లో బాలుర కంటే బాలికలే టాపర్లుగా, అధిక సంఖ్యలో పాస్ అవుతున్నారు. విదేశాలకు కూడా ఒంటరిగా వెళ్లి ఉన్నత చదువులతోపాటు ఉన్నత ఉద్యోగాలను, హోదాలను పొందుతున్నారు. కళ్లముందు ఇంత విజయాలను వారు పొందుతున్నా, సంతానం కనే విషయానికి వచ్చేసరికి, బాలిక వివక్షకు గురవుతూనే ఉంది. ఎవరికీ వారు స్వీయరక్షణ కోసం పోరాడిల్సిందేఅమ్మాయిలు చదువులో, ఉపాధిలో విజయాన్ని సాధిస్తున్నది. కానీ తన భద్రతకు సంబంధించిన విషయాల్లో కొన్ని అంశాలను విస్మరిస్తున్నారు. తద్వారా అబ్బాయిల చేతిలో మోసపోవడమో, అన్యాయానికి గురైపోవడమో జరుగుతున్నది. కొన్ని పరిస్థితుల్లో ఊహించని పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. ఈ స్థితిలో అమ్మాయిలు కూడా కొన్ని జాగ్రత్తలు పాటించడం శ్రేయస్కరం. ప్రేమించి, వివాహం చేసుకోవాలనుకున్నపుడు, కొన్ని కారణాల వల్ల అది జరగకపోతే, ఆ సంబంధాన్ని అలాగే కొనసాగించడం శ్రేయస్కరం కాదు. జీవితం ఎంతో విలువైంది. కాలం తిరిగిరానిది. జరిగిపోయిన విషయాలతో కాలం వృధాచేయకుండా, మనపై ఆధారపడ్డ కుటుంబసభ్యుల గురించి ఆలోచించాలి. అబ్బాయిల మనసు ఎరిగి, వారితో వివాహానికి ఇష్టం లేకపోతే, సున్నితంగా ఆ సమస్యను పరిష్కరించుకోవాలి. లేకపోతే, వారు రెచ్చిపోయి, హింసకు పాల్పడే అవకాశం ఉంటుంది.



అందరి చూపు మీమీదే

ఫ్యాషన్ ఫ్యాషన్

పసిడి రేటు రోజురోజుకీ పెరుగుతున్నా మగువల మనసు ఎప్పుడూ బంగారు ఆభరణాల మీదే ఉంటుంది. మార్కెట్లోకి ఏ మోడల్ వచ్చింది, ఎలాంటి ఆభరణాలు కొత్తగా వచ్చాయో తెలుసుకోవడానికి చాలా ఆసక్తి చూపిస్తారు. ఆభరణాలన్నింటిలోకి కంఠాభరణం మీదే అందరి చూపు. పెళ్లిళ్లకు ఈ ఒక్క ఆభరణం వేసుకుని వెళ్తే చాలు అందరి దృష్టి మీమీదే ఉంటుందంటే అతిశయోక్తి కాదేమో.

బి విటమిన్‌తో కేశపుష్టి



నిండైన జుట్టు నిలబడాలంటే జుట్టు కుదుళ్ల కేశపుటాలు బలంగా ఉండటం ఎంతో అవసరం. అవి వృద్ధిని కోల్పోవటానికి కారణం సరైన ఆహారం తీసుకోకపోవడం. తీవ్రమైన ఒత్తిడి. ఇవే బంగారం లాంటి జుట్టును వెలవెలపోయేలా చేస్తాయి. మిమ్మల్ని చిన్నవయసులోనే పెద్దవాళ్లలా కనిపించేలా చేస్తాయి. ఇరవై అయిదేళ్ల వాళ్లు కూడా జుట్టు ఊడితే నలభైయేళ్ల వాళ్లలా కనపడతారు. బి విటమిన్ జుట్టును అనూహ్యంగా బలంగా ఒత్తుగా పెంచుతుందని పరిశోధకులు తెలియచేస్తున్నారు. జుట్టు ఊడే సమస్య ఉన్నవాళ్లు ఆహారంలో బి విటమిన్ ఎక్కువ తీసుకోండి. పాంటోథినిక్ అనబడు బి5 విటమిన్ నల్లజుట్టును తెల్లబడకుండా చేస్తుంది. ఇనోసిటాల్, పాబా అనే పోషకాలు జుట్టును ఆరోగ్యంగా ఉంచటంతో పాటు, మానసిక ప్రశాంతతను ఇస్తాయి. ఆవేశాన్ని తగ్గిస్తాయి. ఆలోచనలని పెంచుతాయి. హిషోవు అనే చైనా మొక్క జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఆక్యుపంచర్ వైద్యుల వద్ద ఈ మొక్క తాలూకు వివరాలు, వాడుక పద్ధతి తెలుస్తుంది. శరీరంలో ప్రతి అవయవముకి పోషణ, జాగ్రత్త అవసరము. అన్నిభాగాలు పూర్తి ఆరోగ్యంగా ఉండటమే పూర్తి అందం. వేళకు తినటం, వేళకు పడుకోవటం, మంచి విషయాలు మాట్లాడుకుంటే మనసు ప్రశాంతత ఉంటుంది. మనపనేదో మనం చూసుకోవటం. అనవసరం విషయాల్లో కలుగచేసుకుని సాల్వ్ చేయలేక అందులో ఇరుక్కునిపోయి కోరికోరి సమస్యలు తెచ్చుకోకండి. అన్ని భాగాలు పూర్తి ఆరోగ్యంగా ఉండటమే పూర్తి అందమైన ఆరోగ్యం

అడిగారని విసుక్కోవద్దు



నిజమే, నిపుణులు చెబుతున్న విషయంపై కాస్త దృష్టి పెట్టాల్సిందే అనిపిస్తోంది. ఎందుకంటే చాలామంది పిల్లలు తమ ముందు ఏం జరుగుతున్నా ప్రశ్నించకుండా ప్రేక్షకపాత్ర వహిస్తారు. అంటే అదేదో సమాజానికి చేటు జరిగిపోతున్న విషయాల్లోనే కాదు, తాము ఎదుర్కొంటున్న పరిస్థితులపై కూడా అందుకు కారణం అయిన వారిని ప్రశ్నించకపోవడం ఇక్కడ ప్రధాన సమస్యగా పరిగణించాలి. తమకు ఇష్టంలేని ప్రవర్తనలను కూడా బలవంతంగా అంగీకరిస్తూ, తమలో తామే మదనపడుతూ ఉంటారు.ప్రశ్నించే పిల్లల్ని అడ్డుకోవడం, విసుక్కో వడం వల్ల ఆ సమస్య అక్కడితే ఆగిపోదు, అనేక సమస్యల్ని సృష్టిస్తుంది.

మొహమాటాన్ని నేర్పుతుంది: ప్రశ్నించకపోవడం అనేది మొహమాటాన్ని తీవ్రస్థాయిలో పెంచుకుంటూపోతుంది. తీరని అన్యాయం జరుగుతున్నా, మోయలేని బరువును నెత్తిన పెడుతున్నా, అకారణంగా నిందిస్తున్నా, అనవసర విషయాలు గంటలకొద్దీ మాట్లాడుతున్నా నోరు మెదపలేని స్థితి నిజంగా మానసిక రుగ్మతలకు దారితీస్తుంది. మనిషి నిత్యం తనలో తాను ఆలోచించుకుంటూ, ఒంటరితనంలో కూరుకుపోయేలా చేస్తుంది. ఇదంతా అవసరమైన చోట ప్రశ్నించకపోవడం వల్ల, అనవసరమైన చోట మొహమాటం ప్రదర్శించడం వల్ల ఏర్పడే పరిస్థితి. అదే ప్రశ్నించే గుణం ఉన్నవాళ్లయితే ఎప్పటికప్పుడు తమ సందేహాల్ని నివృత్తి చేసుకుంటూ, ఇష్టంలేని విషయాల నుంచి, మనుషుల నుంచి తప్పుకుంటూ ప్రతి చిన్న విషయానికి మానసిక ఆందోళనకు గురికాకుండా హాయిగా ఉంటారు.

తగిన వెల

ఆధ్యాత్మికం

ఒకసారి చ్యవనమహర్షి నదీజలాల్లో మునిగి నిశ్చల మనస్సుతో తపస్సు కొనసా గిస్తూ ఉండగా అందులో ఉన్న చిన్నాపెద్ద చేపలు అనేకం అతని చుట్టూ చేరి అతని దేహంతో తమాషాగా ఆడుకోసాగాయి. ఆ చేపల కోలాహలం, స్పర్శచక్కిలిగింతలు పెడుతున్నా చ్యవనుడు ఆగ్రహం చెందకుండా ఆ అమాయక ప్రాణుల ఆనందానికి ఎంతో సంతృప్తిని చెందాడు. వాటికి ఆ మహర్షికి మధ్య జీవకారుణ్య ప్రభాజనితమైన సఖ్యం కుదిరిపోయింది. ఆ నదీజలాల్లో అలాగే చ్యవనమహర్షి దాదాపు పుష్కరకాలం ఘోరతపస్సును కొనసాగించాడు. ఉన్నట్టుండి ఒకనాటి వేకువజామున కొందరు జాల రులు వచ్చి సరిగా ఆచోటనే చేపల్ని పట్టటానికి వలల్ని విసిరివేశారు. చేపలతో పాటు మహర్షి ఆ వలలో చిక్కుకున్నాడు. ఏదో పెద్ద చేపపడి ఉంటుందని అతికష్టంగా వలల్ని ఒడ్డుకులాక్కున్నారు. చీకటిలో సైతం వలలో చిక్కుకున్న మహర్షి వదనంలోని అద్భుత తేజస్సును కాంచిన జాలరులు తమ తప్పిదానికి తబ్బిబ్బుపడి, ఆ మహర్షి చరణాలకు అంటుకుపోయారు మన్నించమని వేడుకున్నారు.

అందుకు మహర్షి వారిపై కినుక వహించకుండా వారి వంక ప్రసన్నవదనంతో చూసి ఈ చేపలు నాకు చిరకాలమిత్రులు. వీటిని విడిచి బ్రతకలేనంత అనుబంధం మామధ్య నెలకొన్నది. మీరు వీటితో పాటు నన్నూ తగిన వెలకు అమ్ముకుని, మీ జీవనోపాధికి మార్గం వెతుక్కోండి అని చెప్పాడు శాంతచిత్తంతో. అయితే అప్పటికే అయోమయంలో పడిపోయిన జాలరులు జాగుచేయకుండా పరుగునపోయి తమ రాజైన నహుషుడితో జరిగిన వృత్తాంతాన్ని నివేదించుకున్నారు. నహుషుడు ఉన్న పళాన బయలుదేరి నదీతీరాన్ని చేరాడు. వెంటనే మహర్షికి సాష్టాంగపడి నమస్కరించి నా ప్రజలైన ఈ జాలర్ల తప్పిదాన్ని మన్నించండి. ప్రాయశ్చితాన్ని ఆదేశించండి అంటూ వేడుకున్నాడు నహుషుడు. దానికి మహర్షి రాజా! ఇందులో వీరి తప్పిద మంటూ ఏదీ లేదు. జాలర్లకు, చేపల్ని పట్టి జీవించటం వారి కులవృత్తి. వారు తమ వృత్తి ధర్మాన్నే నెరవేర్చారు. ప్రాయశ్చితాన్ని ఆదేశించమని కోరుతున్నావు. గనుక నా అభిప్రాయాన్ని చెబుతున్నాను విను. నాకు తగిన వెలయిచ్చి కొనుక్కుని, ఆ ధనాన్ని జాలర్లకు ఇచ్చి పంపు అంటూ కర్తవ్యాన్ని తెలిపాడు మహర్షి. వెంటనే నహుషుడు వేయి వరహాలు ఇమ్మని తమ మంత్రులను ఆజ్ఞాపించగా, మహర్షి నవ్వి, తగిన వెలను ఇస్తే బాగుంటుంది అన్నాడు. బహుశా ఆ మొత్తం తక్కువగా ఉందని అలా అన్నాడేమోనని నహుషుడు వరుసగా ఆ మొత్తాన్ని పెంచుతూ రాసాగాడు. అయినా చ్యవనమహర్షి, తగిన వెలను ఇస్తే బాగుం టుంది. అంటూనే ఉన్నాడు. చివరికి విసిగిపోయిన నహుషుడు తన రాజ్యంలో సగ భాగాన్ని ఇవ్వడానికి సిద్ధపడినా మహర్షి తన పాత పాటే పాడాడు. గత్యంతరం లేని నహుషుడు ఆఖరిమాటగా తన రాజ్యాన్నే మహర్షికి వెలగా ఇవ్వటానికి సిద్ధపడి సంసిద్ధుడయ్యాడు. అయినా ప్రయోజనం శూన్యమైంది. అంతలో కవిజాతుడనే మునిపుంగవుడు అటువైపుగా రావటం జరిగింది. నహుషుడు సమస్యా పరిష్కారాన్ని సూచించమని కవిజాతుడ్ని వేడుకున్నాడు. అందుకాముని పుంగవుడు తేలిగ్గా నవ్వి, రాజా! తపోధనులైన మహర్షులకూ, పూజనీయులైన గోవులకూ సమాన గౌరవాధరాలు ఉంటాయి. ఒక గోవుకు సాటిగా మహర్షినీ, మహర్షికి సమంగా గోవును ఆర్యులు నిర్ధారించారు. అంతేగాని, అటు గోవుకు గానీ, ఇటు మహర్షులకు గానీ ఖరీదు కట్టడం ఆ పరమేశ్వరునికి కూడా సాధ్యం కాదు. అందువల్ల ఈ సమస్యకు పరిష్కార మార్గం ఒక్కటే తోస్తుంది. ఒక జాతి ఆవును చ్యవన మహర్షికి తగిన వెలగా నిర్ణ యించి జాలర్లకు దాన్ని అప్పగించి, మహర్షికి విముక్తిని కలిగించు అని చెప్పాడు. వెంటనే నహుషుడు ఆ మునిపుంగవుని ఉచితంగా సత్కరించి పంపి ఆ వెనుక అతని ఆదేశం ప్రకారం అలాగే ఒక జాతిగోవును రావింపజేసి జాలర్లకు అప్పగించాడు. నీకు భవిష్యత్తులో ఇంద్రపదవి లభించుగాక, అంటూ చ్యవనుడు ఆ నహుషుడ్ని ఆశీర్వదించి బయలుదేరబోయాడు. స్వామీ! మేము జాలర్లం. కిరాతులం, పామరులం, అజ్ఞానులం. మాకు ముక్తిమార్గాన్ని గోపూజా మహిమల్ని తెలిసిన మీకు ఈ గోవును దానం చేయదల చుకున్నాం. కాదనక గ్రహించండి. అంటూ జాలర్లు తమకు లభించిన ఆ మహర్షికి సాటియైన ఆ గోవును అతనికి అప్పగించారు. వారి గోదానాన్ని మనఃపూర్వకంగా స్వీకరించి వెళ్లిపోయాడు చ్యవన మహర్షి.

- ఉలాపు బాలకేశవులు



సెన్సార్ పూర్తి



కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం గాయత్రి మదన్ దర్శకత్వం వహించిన ఈసినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈసినిమా యుఫైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ప్రస్తుతం ఈసనిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. రెండు విభిన్న పాత్రల్లో మోహన్‌బాబు కన్పించనున్న ఈసినిమాలో మంచు విష్ణు మోహన్‌బాబు, యంగ్ ఏజ్‌లో ఉన్నప్పటి పాత్రలో కన్పించబోతున్నాడు.. శ్రియ విష్ణుకు జోడీగా నటించింది.. వీరిద్దరూ ఈసినిమాలో కన్పించేది కొద్దిసేపే అయినా వారి పాత్రలు సినిమాకు కీలకం కానున్నాయి.. తమన్ అందించిన పాటలు బాగున్నాయి.. ముఖ్యంగా ఒక నవ్వు ఒక నేను సాంగ్ ఆకటుటకుంది.. అనసూయ ప్రధానపాత్రలో కన్పించింది. డైమండ్ రత్న బాబు కథ, మాటలు అందించారు.

ఇపుడు సినిమాలెందుకు అన్నవారున్నారు



నేచురల్ స్టార్ నాని సమర్పణలో వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం అ.. కాజల్ అగర్వాల్, రెజీనా కసాంద్ర, ఈషారెంబ్బా శ్రీనివాస్ అవసరాల నిత్యామీనన్, మురళీశర్మ ప్రియదర్శి తదితరులు నటించారు. ప్రశాంత్ వర్మ దర్శకుడు.. ప్రశాంతి త్రిపిరేనేని నిర్మాత. ఈ సినిమా ఫిబ్రవరి 16న విడుదలవుతోంది.. బుధవారం మీడియాతో మాట్లాడారు. దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ ట్రైలర్ చూసిన వెంటనే సినిమా చూడాలనే ఆసక్తి ఏర్పడింది. అది కూడ ఒక రోజు ముందుగానే సినిమా హిట్ అవుతుందనే ఫీలింగ్ కల్గిందన్నారు.. ఎంఎం కీరవాణి మాట్లాడుతూ, వాల్ పోస్టర్ అనే బ్యానర్ పేరే నాకు నచ్చింది..ప్రశాంత్ అండ్ టీంకి నిర్మాతలు ప్రశాంతి నాని సహా ందరికీ ఆల్‌ది బెస్ట్ అన్నారు.. అనుష్క మాట్లాడుతూ, ఇందులో చేసిన 11 క్యారెక్టర్లు అన్నీ సినిమాపై ఆసక్తికి క్రియేట్ చేసిందన్నారు.సినిమా అందరికీ నచ్చుతందని అన్నారు.. నాని మాట్లాడుతూ, ఇదొక తిక్క సినిమా.. మన అందరిలో కాస్త తిక్క ఉంటుంది. ఆ తిక్కను శాటిస్పై చేసే సినిమా ఇది.. హీరోగా నాని సినిమా చేస్తున్నాడు కదా.. ఇపుడు సినిమాలెందుకు అన్నవారున్నారు. ప్రొడ్యూస్ చేయటం ఏదేని లాభసాటిగా ఉంటుందా అని కడ కొందరు అనుకున్నారేమో.. కానీ ఈసినిమాను ప్రొడ్యూస్ చేయటం వల్ల నాకు నిర్మాతలపై గౌరవం పెరిగిందన్నారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, నానిగారు ఫీల్డ్‌లోకి రాగానే సినిమా చాలా పెద్దదైందని అన్నారు. ఆయన ఇన్‌వాల్వ్ అయిపోతారని చాలా భయపెట్టారన్నారు.. కానీ ఆయన నా వర్క్‌లో ఇన్‌వాల్వ్ కాలేదని అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఫిబ్రవరి 16న 'ఆ' సినిమా విడుదల అవుతుందన్నారు. నిత్యా, ఈషా, కాజల్, రెజీనా ప్రియదర్శి, మురళీశర్మ అందరికీ ధన్యవాదాల ఉన్నారు.. కార్యక్రమంలో ఈషారెబ్బా,శ్రీనివాస్ అవసరాల, నిత్యామీనన్, రెజీనా, కాజల్ అగర్వాల్, మాట్లాడారు..

తాహెర్ సౌండ్ @40



తెలుగు చిత్ర పరిశ్రమకు తాహెర్ అవుట్‌డోర్ సేవలు అందిస్తున న్న తాహెర్ సంస్థ 40 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాలకు పలువురుచిత్ర పరిశ్రమ ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. తెలుగు పరిశ్రమకు తాహేర్ అందించిన సేవలను ప్రస్తుతించారు.. కార్యక్రమంలో నటుడు మోహన్‌బాబు, అక్కినేనినాగార్జున, మంత్రి కెటిఆర్, అసదుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు.

'రాజరథం' ఓ పాట



రాజరథం టీం మరో పాటను విడుదల చేసింది.. ఎఆర్ రెహమాన్ , హారిస్ జైరాజ్, మిక్కీ జె మేయెర్‌ల సారథ్యంలో పాడిన అభయ్ జోద్పుర్కర్ ఈ పాటకు స్వరాన్ని అందించారు. హీరో నిఖిల్ విడుదల చేసిన ఈపాట మాల్షేజ్ ఘాట్, మహా బలేశ్వర్ వంటి అద్భుతమైన ప్రదేశాల్లో చిత్రీకరించారు.. భూమి, ఆకాశం, సూర్యుడిని ఉద్దేశించినట్టుగా కన్పించినా అంతర్లీనంగా సినిమాలోమూడు పాత్రలు అభి, మేఘ, సూరజ్‌లకి అన్వయించుకునేలా ఉంటుంది.. ఈ పాటను దర్శకుడు అనూప్ భండారి స్వరపరచగా, రామజోగయ్యశాస్త్రి సాహిత్యాన్ని అందించారు.. ఈ పాట కోసం ప్రఖ్యాత నిపుణులు చెన్నై ఆరె స్ట్రా , సాక్ ్స రాజ, కొరియోగ్రాఫర బోస్కో సీజర్ వంటివారు పనిచేయటం విశేషం.. ఆర్య, రవిశంకర్ ప్రదానపాత్రల్లో టైటిల్ పాత్రలో కన్పించే రానా దగ్గుబాటితో రొమాంటిక్ కామెడీగా రూపొందించబడిన ఈ రాజరథం ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 16న విడుదలకు సిద్ధమవుతోంది.. అనూప్ భండారి దర్శకత్వంలో జాలి హిట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో అజయ్‌రెడ్డి, అంజు వల్లభనేని ,విషు దకప్పగారి, సతీష్‌శాస్త్రి నిర్మాతలుగా రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాజరథం చిత్రాన్ని రూపొందించారు.

'హౌరా బ్రిడ్జి'

శ్రీ వడ్డేపల్లి సత్యనారాయణ ఆశీస్సులతో ఇఎంవిఇ స్టూడియోస్ ప్రై.లి. బ్యానర్‌లో రాహుల్ రవీంద్రన్, చాందినీ చౌదరి , మనాలీ రాథోడ్ హీరో హీరోయిన్లుగా రేవన యాదు దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'హౌరా బ్రిడ్జి'.. శేఖర్ చంద్ర సంగీతం అందించిన ఈసినిమా పాటను హైదరాబాద్‌లో



విడుదల చేశారు.. ఎపి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, నారా రోహిత్, రాహు ల్ రవీంద్రన్, నిఖిల్, సాయికార్తీక్, శేఖర్ చంద్ర, ప్రతాని రామకృష్ణగౌడ్ చాందిని చౌదరి, జెఎస్‌రాజు, నవీన్ చంద్ర, రాజా రవీంద్ర, అశ్విన కుమార్ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. ఆడియో సిడిలను నారా రోహిత్ విడుదల చేసి మంత్రి ప్రత్తిపాటికి అందించారు.

మళ్లీ మణిరత్నంతో..

దక్షిణాది స్టార్ డైరెక్టర్లలో ఒకరైన సీనియర్ దర్శకుడు మణిరత్నం సినిమాల్లో ఒక్కసారైనా నటించాలని ఎంతోమంది హీరోయిన్లు ఆశపడుతుంటారు.. అలాంటిది అతిథిరావు హైదరికి రెండోసారి కూడ ఆయనతో పనిచేసే ఛాన్సు దక్కింది.. ఇది నిజంగా ఆమెకు పెద్ద వార్తనే చెప్పాలి.. ప్రస్తుతం మణిరత్నం ఒక భారీ మల్టీస్టారర్‌కు సిద్ధమవుతున్నారు ఇందులో శింబు విజయ్ సేతుపతి , అరవిందస్వామి, ఫహద్ ఫాజిల్, జో ్యతిక, ఐశ్వర్య రాజేష్, ప్రకాష్‌రాజ్, జయసుధ వంటి స్టార్లు నటిస్తున్నారు.. వీళ్లతోపాటు ఆదితిరావు హైదరిని కూడ ప్రాజెక్టులోకి తీసుకోనున్నారు మణిరత్నం.. రెహమాన్ సంగీతం, సంతోష్ శివన్ సినిమాటోగ్రఫీ చేయనున్న ఈసినిమాను లైకా ప్రొడక్షన్స్.. మద్రాస్ టాకీస్ సంయుక్తంగా నిర్మించనున్నాయి.

ప్రీరిలీజ్‌కు భారీ ఏర్పాట్లు

విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ తొలిప్రేమ చిత్రం యూనిట్ ప్రమోషన్ల వేగాన్ని పెంచింది.. ఈ ప్రమోషన్లలో భాగంగా ఈనెల 3న వతేదీన భారీస్థాయిలో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించాలని సన్నాహాలు చేస్తున్నారు.. అది కూడ భీమవరంలో కావటం విశేషం.. సుమారు 25 వేల మంది వరకు అభిమానులు, ప్రేక్షకులు హాజరుకానున్న ఈ వేడుకలో రకరకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. అయితే భారీ వేడుకకు అతిథులు ఎవరన్నది వెల్లడి కాలేదు.. నూతన దర్శకుడు వెంకీ అట్లూరి డైరెక్టు చేసిన ఈసినిమాలోని టీజర్, పాటలు విపరీతంగా ఆదరణను దక్కించుకున్నాయి.. ఫిబ్రవరి 10న రిలీజ్ కానున్న ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు..



ఎంఎస్‌ఎంఇ రంగానికి బడ్జెట్ మేలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కొత్త బడ్జెట్‌లో కార్పొరేట్ పన్ను తగ్గింపులో ఒక వర్గానికి ఆర్థికమంత్రి జైట్లీ మొగ్గు చూపించారు. వార్షిక టర్నోవర్ రూ.250 కోట్లు దాటకుండా ఉన్న సంస్థలకు 25శాతం మాత్రమే కార్పొరేట్‌పన్ను చెల్లిస్తే సరిపోతుంది. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ఈ పన్ను మినహాయింపును ప్రకటించారు. దీనివల్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అయితే మెగా కార్పొరేట్లను మాత్రం నిరాశపరిచారు. పన్నురేట్‌ను 25శాతానికి తగ్గిస్తామన్న అరుణ్‌జైట్లీ ఈ మినహాయింపు కేవలం ఎంఎస్‌ఎంఇ రంగానికి మాత్రమే పరిమితంచేసినట్లయింది. కార్పొరేట్ పనున్న కోత మొత్తం ఎంఎస్‌ఎంఇ రంగానికి ఉపకరిస్తుందని, మొత్తం 99శాతం కంపెనీలు మాత్రమే ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేస్తున్నాయని అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి సాలీనా రూ.7వేల కోట్లు భారం పడుతున్నదని అన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం ఆదాయపు పన్ను పరిమితులను చిన్నపరిశ్రమలకు రూ.50 కోట్ల టర్నోవర్ ఉన్నవాటికి 25శాతం తగ్గించారు. దీనివల్ల దేశంలోని 6.67 లక్షల చిన్న కంపెనీలు లబ్ధిపొందాయి. అంతేకాకుండా 96శాతం చిన్న కంపెనీలు పన్నుల రిటర్నులు దాఖలుచేస్తున్నాయి. ప్రభుత్వపరంగా రూ.7200 కోట్లు భారం పడుతున్నట్లు ఆనాడే జైట్లీ ప్రకటించారు. ప్రభుత్వం 2018-19 ఆర్థికసంవత్సరానికి ఇ-అసెస్‌మెంట్‌ను సైతం ప్రవేశపెట్టింది. పన్నులశాఖ,



పన్ను చెల్లింపుదారుల మధ్య మరింత సాన్నిహిత్యం పెంచేందుకు గాను ఈచర్యలు చేపట్టింది. సీనియర్ సిటిజన్లకు సైతం రాయితీలు ప్రకటించింది. ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీరాయితీ మినహాయింపు పరిమితిని రూ.50వేల వరకూ నిర్ణయించింది. అలాగే వైద్యఖర్చుల రీఇంబర్స్‌మెంట్, రవాణా భత్యాల పరిమితులు రూ.40 వేలకు పెంచింది. అయితే వ్యక్తిగత పన్నుశ్లాబ్‌లలో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. ప్రైస్‌వాటర్ కూపర్స్ కార్పొరేట్, అంతర్జాతీయ పన్నుల నిపుణులు అభిషేక్ గోయంకా మాట్లాడుతూ 250 కోట్లవరకూ ఉన్న కంపెనీలకు పన్నురాయితీ కల్పించడం కొంత కార్పొరేట్ రంగాన్ని నిరాశపరిచిందని అన్నారు.

పెట్రోలు, డీజిల్‌పై రు.2 సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన కొత్తబడ్జెట్‌లో మధ్యతరగతికి కొంత ఊరటనిచ్చారు. అందులోనూపెట్రోలు ఖర్చుల్లో మాత్రమే అని చెప్పాలి. పెట్రోలు, డీజిల్‌ధరలను లీటరుకు 2రూపాయలు తగ్గించాలని నిర్ణయించారు. ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రెండు రూపాయలు చొప్పున తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ముడిచమురుధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో భారీ ఎత్తున పెరుగుతున్న నేపథ్యంలో దేశంలో పెట్రోలుధరలు రూ.80కిసైతం పెరిగాయి. అంతేకాకుండా వివిధ నగరాల్లో ఆయారాష్ట్రాల స్థానిక పన్నులు కూడా చోటుచేసుకుంటున్నాయి. దీనివల్ల సామాన్య, మధ్యతరగతికి అంతులేని భారంగా పరిణమించింది. ఉపక్కజిఎస్‌టి పేరిట బాదుడు వేస్తున్న ప్రభుత్వం వాహనాల కొనుగోలుపై ఎస్‌జిఎస్‌టి, సిజిఎస్‌టిల పేరిట పన్నులు బాదేస్తోంది. ఈ దృష్ట్యా ఎదురవుతున్న నిరసనను ముందే పసిగట్టిన ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. అన్‌బ్రాండెడ్, బ్రాండెడ్ పెట్రోలుపై సుంకాన్ని రెండురూపాయలు తగ్గించింది. బ్రెంట్‌ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 13 డాలర్లు పెరిగాయి. దీనివల్ల లీటరుకు మూడురూపాయలు పెరిగాయి. బ్రెంట్ చమురు 68 డాలర్లుగా నడిచింది. జనవరిమధ్యస్తంలో 70డాలర్లకుసైతం నడిచింది. పెట్రోలుపై ఎక్సైజ్ సుంకం రూ.12, డీజిల్‌పై రూ.13.77లుగా అమలు చేస్తోంది. ఆర్థికలోటును కట్టడిచేసే నేపథ్యంలో



అరుణ్‌జైట్లీ జిడిపిలో ఆర్థికలోటును 3.3శాతానికి తెచ్చారు. దీనితో సామాన్య, మధ్యతరగతిపై అదనపు భారం పడుతుందని అంచనావేసినా బడ్జెట్‌లో ఎన్‌డిఎ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంది. ప్రత్యేకించి చమురుధరలపై సుంకాన్ని తగ్గించి కొంతమేర ఊరటనిచ్చారు. లేనిపక్షంలో పెట్రోలు లీటరుకు 100రూపాయలకుసైతం పెరిగే అవకాశాలు భవిష్యత్తులో ఉన్నట్లు ఆర్థికనిపుణులు చేసిన సూచనల్లో వాస్తవంలేకపోలేదు. అంతర్జాతీయ విపణిధరలకు అనుగుణంగా దేశంలోని చమురుమార్కెటింగ్ కంపెనీలుప్రతిరోజూ మార్కెట్ ధరలను నిర్ణయిస్తున్నాయి. వీటితోపాటు డాలర్‌రూపాయి మారకం విలువల తేడాలను కూడా పరిగణనలోనికి తీసుకుని పెట్రోలు, డీజిల్‌ధరలను నిర్ణయిస్తుండటం వాటికి అదనంగా వివిధ పన్నులు తోడవుతుండటంతో మార్కెట్‌లో పెట్రోలు, డీజిల్ ధరలు పెట్రోలు అయితే 80 రూపాయలు, డీజిల్ అయితే 68 రూపాయలకుపైబడి నడిచింది. దీనిపై సర్వత్రా విమర్శలు ఎదుర్కొనడంతో ఎన్‌డిఎ ప్రభుత్వం ఎట్టకేలకు కొంత ఉపశమన చర్యలుచేపట్టింది. ఎక్సైజ్‌సుంకం ప్రస్తుతం ఉన్న మొత్తంలో రెండు రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రతి లీటరుకు రెండురూపాయలుచొప్పున తగ్గుతుంది. అందువల్ల కొంతమేర రూ.80కి దిగువకు పెట్రోలు ధరలు వచ్చేఅవకాశంఉంది. అయినప్పటికీ జిఎస్‌టి పరిధిలోనికి పెట్రోలు, డీజిల్‌ధరలు తెస్తే వినియోగదారులకులాభం ఉంటుందని, బహుళపన్నుల విధానం వల్ల కొన్ని రాష్ట్రాల్లో లీటరుకు సుమారు 22 రూపాయలకుపైబడి పన్నులే విధిస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. అందువల్ల ముందుగా సామాన్య, మధ్యతరగతినుంచి నిరసనలు ఎదుర్కొనకుండా రూ.2 తగ్గింపును ప్రకటించిందని స్పష్టం అవుతోంది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జెట్‌ఎయిర్‌వేస్	768.40	1.96
ఏసియన్‌పెయింట్స్	1152.45	1.89
ప్రెస్టీజ్	328.25	1.64
క్రిసిల్	1974.10	1.53
ఐటిసి	275.35	1.51
ఎంఅండ్‌ఎం	797.35	4.44
ఎస్‌బ్యాంకు	359.15	1.33
టిసిఎస్	3150.00	1.23
అపోలోటైర్స్	262.25	2.94
గ్రాసిమ్	1187.00	2.57
బ్రిటానియా	4720.00	1.02

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

లూపిన్	863.35	-2.30
టైటాన్	831.30	-4.34
డిఎల్‌ఎఫ్	244.75	-2.81
ఒఎన్‌జిసి	195.10	-4.06
సన్‌ఫార్మా	556.25	-3.99
ఐసిఐసిఐబ్యాంకు	345.75	-2.04
ఐడియా	91.25	-2.04
డాక్టర్‌రెడ్డీస్	2156.95	-3.07
ఐఒబి	22.35	-1.54
అరబిందోఫార్మా	612.80	-2.65
గ్లెన్‌మార్క్	589.00	-2.70

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	74
డ్రెస్స్‌డ్	(Dressed)	96
విత్ స్కిన్	(with skin)	139
స్కిన్‌లెస్	(Skinless)	158

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (2 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	412	Vijayawada
గోదావరి	412	Godavari
విశాఖపట్నం	412	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	447	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	464	Kolkata
బెంగళూరు	408	Bangalore
నమక్కల్	390	Namakkal

బులియన్ ధరలు

	1 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30860	30690
22 క్యారెట్లు (10గ్రా)99.5	28980	28810
వెండి .999 (కేజీ)	42459	41977
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30830	30670
22 క్యారెట్లు (10గ్రా)99.5	28950	28790
వెండి .999 (కేజీ)	42452	41969
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30880	30700
22 క్యారెట్లు	28900	28820
వెండి బార్ (కేజీ)	42466	41985
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30840	30750
22 క్యారెట్లు (10గ్రా)	28960	28870
వెండి (కేజీ)	42470	41992
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30880	30700
22 క్యారెట్లు (10గ్రా)99.5	28900	28820
వెండి .999 (కేజీ)	42459	41911
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30880	30700
22 క్యారెట్లు	28900	28820
వెండి బార్ (కేజీ)	42459	41977

ఇన్వెస్టర్లపై సెక్యూరిటీ లావాదేవీల పన్ను

భారత్‌లో పెట్టుబడులు ఇక దూరమే!

ముంబై, ఫిబ్రవరి 1: భయపడ్డట్టుగానే ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ దీర్ఘకాలిక పెట్టుబడులపై బాంబు వేశారు. ఈక్విటీలలో దీర్ఘకాలిక పెట్టుబడులపైనా పన్ను విధించేందుకు ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. ఈక్విటీలలో దీర్ఘకాలిక పెట్టుబడులపై రూ.లక్షకు మించి ఆర్జించిన పక్షంలో 10శాతం ఆదాయపన్ను చెల్లించాల్సి ఉంటుందని బడ్జెట్‌లో జైట్లీ స్పష్టంచేశారు. ప్రస్తుతం సెక్యూరిటీల లావాదేవీల ద్వారా పన్ను (ఎస్‌టిసిజి) ఆదాయం రూ.9,000కోట్లు మాత్రమే లభిస్తున్నటుల వెల్లడించారు. దీంతో ఒక దశలో 450 పాయింట్లకు పైగా పతనమయ్యాయి. అయితే భారీగా కోలుకుని 200పాయింట్ల లాభాల్లోకి మళ్లినా, తీవ్ర ఒడిదుడుకులు కొనసాగుతున్నాయి. లక్షకుపైగా పెట్టుబడులపై 10శాతం ఎల్‌టిసిజి (దీర్ఘకాలిక మూలధన పన్ను)ను విధించనున్నట్లు ప్రకటించారు. 2013, జనవరి 31 నుంచి ఇది అమలు కానుంది. అంటే ఈక్విటీ మార్కెట్‌లో షేర్లను కొనుగోలు చేసిన సంవత్సరం తరువాత లక్ష రూపాయలకుపైన పెట్టుబడులపై 10శాతం పన్ను చెల్లించాల్సిందే. ఇది హేతుబద్ధంకాదని మార్కెట్ ఎనలిస్టులు



పేర్కొన్నారు. జాబితాలో ఉన్నషేర్లు, యూనిట్ల నుంచి మినహాయించిన మూలధన లాభాలు 2017-201సంవత్సరానికి అంచనా వేసిన రిటర్న్ ప్రకారం రూ.3,67,000కోట్లని తెలియజేశారు. ఎల్‌టిసిజి విధింపుపై ఇన్వెస్టర్లు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఇది ఈక్విటీ పెట్టుబడులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు. అయితే దీర్ఘకాలంగా మంచి ప్రయోజనాన్ని అందిస్తుందని మరికొంతమంది చెబుతున్నారు. తాజా నిర్ణయంతో ఆదాయం మార్పిడికి సంబంధించి భారీ అక్రమాలు తగ్గుముఖం పడతాయని మార్కెట్ విశ్లేషకుడు సందీప్ సబర్వాల్ తెలిపారు. ఈ భయంతో తక్షణమే ప్రాఫిట్ బుకింగ్‌కు ఇన్వెస్టర్లు దిగుతారని మరో విశ్లేషకుడు మనీష్ పాండా పేర్కొన్నారు. ఎస్‌టిటి అలాగే ఉంచడం దారుణమన్నారు. దీన్ని రిమూవ్ చేసి ఉండాల్సిందని ఐఐఎఫ్‌ఎల్ ఫౌండర్ నిర్మల్ జైన్ అభిప్రాయపడ్డారు. మరోవైపు అమెరికా తరహాలో భారీ పరిశ్రమలకు లభిస్తుందన్న ఊరట కాస్తా ఉసూరు మబనిపించింది. కార్పొరేట్ పన్నులపై ఎలాంటి మినహాయింపులు ఇవ్వకపోవడం గమనార్హం. స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను 15శాతంగానే కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.

కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్యబీమా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం ప్రాధాన్యత కనబరుస్తుందని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల కోసం రూ.1200కోట్లు కేటాయించారు. పేదలకు ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.5లక్షలు ఆరోగ్య బీమా కల్పిస్తామని, 10కోట్ల కుటుంబాలకు దీన్ని వర్తింపచేస్తామని బడ్జెట్ ప్రసంగంలో జైట్లీ చెప్పారు. ప్రపంచంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టే అతి పెద్ద ఆరోగ్య కార్యక్రమంగా ఈ పథకాన్ని ఆర్థికమంత్రి అభివర్ణించారు. ఆయుష్మాన్‌భవ సహా పలు ఆరోగ్య కార్యక్రమాలు, పథకాలను పరిపుష్టం చేస్తామని చెప్పారు. ఆరోగ్యరక్షణ పథకాలను పలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, కానీ కావాల్సిన స్థాయిలో ఆరోగ్య సంరక్షణ అందించాలని తాము కోరుకుంటున్నట్లు జైట్లీ చెప్పారు. అంతేకాకుండా 1.5లక్షల ఆరోగ్య సంరక్షణ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు కూడా చెప్పారు. ఇవి ప్రతి ఒక్క గృహదారుడికి దగ్గరగా ఉంటాయని, ఈ సెంటర్లు ప్రజలకు అవసమైన డ్రగ్స్‌ను, డయాగ్నోసిస్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు హెల్త్ కవర్ అందుబాటులో ఉండే పథకం కెనడా దేశంలో అవలంభమవుతోంది. ప్రస్తుతం మనదేశం కూడా ప్రజలకు మెడికల్ ఇన్సూరెన్స్ ఇచ్చేందుకు నిర్ణయించింది. మెడికల్ ఇన్సూరెన్స్‌తో పాటు కొత్తగా 24 మెడికల్



కాలేజీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రసు_త కాలేజీలను కూడా ఆధునీకరించనున్నట్లు తెలిపారు. దీంతో దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండేలా చూసుకోనున్నారు. దీంతో ప్రజల ఆరోగ్యంపై ఈసారి ప్రభుత్వం ఎక్కువగా దృష్టిసారించినట్లు జైట్లీ వెల్లడించారు.

ఉద్యోగులను నిరాశపరిచిన జైట్లీ

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితులు యధావిధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్‌పై ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న వేతన జీవులకు తీవ్ర నిరాశ ఎదురైంది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితులను ఎలాంటి మార్పులు చేయకుండా యధావిధిగా ఉంచారు. ప్రయాణ, వైద్య ఖర్చులకు మాత్రమే రూ.40వేల వరకు పన్ను రాయితీని ఇవ్వనేనట్లు తెలిపారు. ఇది కూడా వ్యక్తిగత వ్యాపారస్తుల కంటూ ఎకు ్కవగా చెల్లిస్తున్న వారికేననని చెప్పారు. సీనియర్ సిటిజన్లకు వైద్యఖర్చులకు అదనపు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో 2.5కోట్ల వేతన ఉద్యోగులకు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. రూ.250 కోట్ల రెవెన్యూ ఉన్న కంపెనీలకు కార్పొరేట్ పన్నుని 25శాతం తగ్గించారు. కాగా, వ్యక్తిగత పన్ను మినహాయింపుల పరిమితులను ఈ బడ్జెట్‌లో పెంచమబోతున్నారని, దీంతో తమకు ఎంతో మేలు చేకూరనుందని శాలరీ క్లాస్ ప్రజలు ఎక్కువగా ఆశించారు. కానీ పన్ను మినహాయింపుల పరిమితులజోలికి పోకుండా, వీటిని యధావిధిగా ఉంచడంపై జైట్లీ బడ్జెట్



పై వేతన జీవులు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఆదాయపు పన్ను పరిధిలోకి కొత్తగా 5 లక్షల మంది చేరినట్లు చెప్పారు. అదనంగా రూ.90వేల కోట్ల ఆదాయపన్ను వసూలైనట్లు తెలిపారు.

భారత్‌లో బిట్‌కాయిన్‌కు నో అనుమతి!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: క్రిప్టో కరెన్సీలపై బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం క్రిప్టో కరెన్సీల వినియోగాన్ని ఏమాత్రం అంగీకరించదని స్పష్టంచేశారు. వీటి వినియోగాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టనుందన్నారు. దీంతో బిట్‌కాయిన్ల వినియోగంపై నిషేధం పడినట్లయింది. డిజిటల్ పేమెంట్లకు మాత్రం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఉప యోగించుకుంటామని జైట్లీ చెప్పారు. ఈ వూహాజనిత కరెన్సీ గురించి జైట్లీ గతేడాది జరిగిన పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రస్తావించారు. భారత్‌లో క్రిప్టోకరెన్సీ చెల్లుబాటు అవుతుందని చెప్పేందుకు ఎలాంటి చట్టాలు లేవు. ఇందుకోసం ఆర్‌బిఐ ఏ కంపెనీలు లైసెన్సులు కల్పించలేదని చెప్పారు. తాజాగా బడ్జెట్ ప్రసంగంలో దీనిపై మరింత స్పష్టతనిచ్చారు. ఇటీవల కాలంలో దేశంలో బిట్‌కాయిన్ల ట్రేడింగ్ విపరీతంగా పెరిగిపోయింది. బిట్‌కాయిన్ల కొనుగోళ్లకు ప్రత్యేక ట్రేడర్లు తయారయ్యారు. వీటి కొనుగోళ్లు, అమ్మకాలపై చట్టబద్ధమైన నిబంధనలు ఏవీలేవు. బిట్‌కాయిన్లను కొనుగోలు చేసే రోజుల్లో కుబేరులైపోవచ్చు అనే భ్రమలను ఈ ట్రేడర్లు కల్పిస్తున్నారు. సాధారణంగా ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత పథకాలను ప్రచారం చేసేందుకు ఇటువంటి



వ్యవహారాలు చేస్తుంటారు. దాదాపు ఏడాది కాలంలో భారత్‌లో బిట్‌కాయిన్ల మార్కెట్లు 2,000రెట్లు పెరిగింది. ప్రజలు కూడా బాగానే సంపాదించారు. క్రిప్టో కరెన్సీ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలితే పెట్టుబడిదారులు విపరీతంగా నష్టపోయే ప్రమాదముంది. బిట్‌కాయిన్లను చీకటి మార్గాల్లో చెల్లింపులకు వాహకంగా చేసుకోవడం కూడా ప్రభుత్వాన్ని చికాకుపరుస్తోంది. కిడ్నాపులు, బెదిరింపులు, హవాలు ఇతర దందాలకు బిట్‌కాయిన్లే మూలంగా మారుతున్నాయి. బిట్‌కాయిన్లతో చేసే వ్యాపారాలపై చట్ట పర్యవేక్షణ లేకుండా పోతుంది. సేవారంగం వంటి వాటిల్లో బిట్‌కాయిన్లను వినియోగిస్తే ఇక ఆ లెక్కలు ఎవరికీ తెలియని పరిస్థితి. దీంతో ఆ మేరకు ప్రభుత్వం పన్ను నష్టపోవాల్సిందే. బిట్‌కాయిన్లలో పెట్టుబడి పెడితే ఎటువంటి పన్ను విధించాలనే విషయంపైనే స్పష్టత లేదు. కేపిటల్ గెయిన్స్‌గా పరిగణించాలో, ఆదాయ పన్ను విభాగంలో పరిశీలించాలో అధికారులకు తెలియని పరిస్థితి. జిఎస్‌టి విధింపుపైనా గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో బిట్‌కాయిన్ లాంటి క్రిప్టో కరెన్సీలను నిషేధించడమే మంచిదని కేంద్రం భావించింది. ఇప్పటికే ఐటిశాఖదాదాపు 5లక్షల బిట్ కాయిన్ కొనుగోలుదార్లను గుర్తించి నోటీలుసు జారీ చేసింది.

బడ్జెట్‌పై మార్కెట్ల పెదవి విరుపు

నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

ఎల్‌టిసిజిపై ఇన్వెస్టర్ల నిరసన

ముంబయి, ఫిబ్రవరి 1: కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించిన బడ్జెట్ ఇన్వెస్టర్లకు రుచించలేదు. దీర్ఘకాలిక మూలధన లబ్ధిపై పన్ను విధించేందుకు ప్రతిపాదించడంతో అటతు కార్పొరేట్, ఇటు దేశీయవిదేశీ ఇన్వెస్టర్లు సైతం కొనుగోళ్లు నిలిపివేసారు. సెన్సెక్స్ మధ్యాహ్ననికే 460 పాయింట్లు దిగజారింది. లక్ష రూపాయలకు మించిన మూలధన లబ్ధిపై పన్నులు విధిస్తామని అరుణ్ జైట్లీ ప్రకటించిన వెంటనే మార్కెట్లు కుప్పకూలాయి. అలాగే ఆర్థికలోటు కూడా జిడిపిలో 3.5శాతంగా ఉంటుందన్న ప్రకటన కూడా ఇన్వెస్టర్లను నిరాశపరిచింది. గతంలో జిడిపిలో ఆర్థికలోటు 3.2శాతంగా నిర్ణయించారు. 2018-19 ఆర్థికసంవత్సరానికి ఆర్థికలోటు 3.3శాతంగా నిర్ణయించారు. దీనితో మార్కెట్లు ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. అయితే దేశీయ ఇన్వెస్టర్లు మాత్రం కొనుగోళ్లు పెంచారు. ఇక బిఎస్‌ఇలో వివిధ విభాగసూచీల పరంగాచూస్తే వినియోగరంగ ఉత్పత్తుల సూచి, విద్యుత్, హెల్త్‌కేర్, చమురుగ్యాస్‌సూచీలు 1.73శాతం పడిపోయాయి. ఎన్‌ఎస్‌ఇ ఇఫ్టీ పిఎస్‌యు బ్యాంకు సూచి 1.98




శాతం దిగజారింది. కేపిటల్‌గూడ్స్ ఆటో రంగాల సూచీలు 1.40శాతం, 0.56శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కూడా ముందురోజు స్థాయిల నుంచి దిగజారాయి. వ్యవసాయరంగానికి కేటాయింపులుస్వల్పంగా పెరగడంతో వ్యవసాయ అనుబంధ రంగాల కంపెనీల షేర్లు కొంత ర్యాలీ తీసాయి. సెన్సెక్స్ 35,900 దిగువకు చేరితే నిఫ్టీ 11వేల పాయింట్లవద్ద స్థిరపడింది. పిఎస్‌యుబ్యాంకు, ఫార్మారంగ షేర్లు లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐలపరంగాచూస్తే షేర్లు మందగించాయి. అమెరికా మార్కెట్లు సైతం స్వల్పంగా పెరిగాయి. అమెరికా ఫెడ్ రిజర్వు తన ద్రవ్యోల్బణం పెరుగుతుందని అంచనావేసింది. దీనివల్ల వడ్డీరేట్లు పెంచేందుకు కొంత దోహదం చేస్తుందని అంచనా. ప్రస్తుతం ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను స్థిరంగానే కొనసాగించింది. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 73.74 పాయింట్లు పెరిగితే, ఎస్‌అండ్‌పి 500 1.47 పాయింట్లులాభపడింది. నాస్‌డాక్ కాంపోజిట్ సూచి 9పాయింట్లు లాభపడింది. దేశీయంగా చూస్తే ప్రభుత్వరంగ స్టాక్స్‌లో సిండికేట్‌బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, కెనరా బ్యాంకు, యూనియన్‌బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంకు, స్టేట్‌బ్యాంకు, పంజాబ్‌నేసనల్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకు, బ్యాంక్‌ఆఫ్ ఇండియాలు 2-5శాతం నష్టపోయాయి. బెంచ్ మార్క్ నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు సూచీ 2.3శాతం దిగజారింది. సెన్సెక్స్‌పరంగా చూస్తే ఎనిమిది స్టాక్స్ నష్టపోయాయి. సెన్సెక్స్‌లో 58 పాయింట్లు నష్టపోయింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, ఎంఅండ్‌ఎం, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్‌బ్యాంకు, టిసిఎస్, కోటక్ మహీంద్ర బ్యాంకులు కొంత నష్టాలను కుదించేందుకు తోడ్పడ్డాయి. సెన్సెక్స్‌కు 193 పాయింట్లు అదనంగా చేరేందుకు తోడ్పడ్డాయి. వెనుకబడిన భారీ సంస్థలపరంగాచూస్తే డా.రెడ్డీస్, సన్‌ఫార్మా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటాస్టీల్, భారతి ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, ఒఎన్‌జిసి, మారుతిసుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటివి 2.58 శాతం దిగజారాయి.

బడ్జెట్‌లో మళ్లీ ఎల్‌టిసిజి!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ షేర్లకు సంబంధించిన లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్‌ను మరో రూపంలో పట్టాలెక్కించారు. లిస్టెడ్ కంపెనీల్లో వాటాల విక్రాయానికి సంబంధించి రూ.లక్ష దాటిన లాభాలపై కేపిటల్ గెయిన్స్ కింద 10శాతం పన్ను విధించారు. 2018 జనవరి 31 వరకు వచ్చిన లాభాలపై మాత్రం పన్ను మినహాయింపునిచ్చారు. షార్ట్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ పన్ను రేటులో ఎటువంటి మారుప్రలు చేయలేదు. ప్రభుత్వం 2005లో లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్‌పై పన్నును తొలగించింది. కొత్త రూపంలో ప్రవేశపెట్టిన లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ అంశాన్ని జైట్లీ ఉదాహరణతో వివరించారు. ఇది స్టాక్ మార్కెట్‌కు సంబంధించినది కావడంతో జైట్లీ ఎటువంటి అపోహాలకు తావులేకుండా ఉదాహరణతో వివరించారు. 2018జనవరి 31కి ఆరునెలల ముందు ఒక షేరును రూ.100కు కొనుగోలు చేశారనుకుందాం. అయితే ఆ షేరు ధర జనవరి 31న గరిష్టంగావ రూ.120మార్కును చేరింది. అంటే అప్పటికి వచ్చిన లాభం రూ.20. ఈ మొత్తంపై ఎటువంటి కేపిటల్ గెయిన్స్‌లేదు. కానీ ఆ తరువాత ఆషేరుధర రూ.120నుంచి రూ.200 వెళ్లిందనుకుందాం. ఇప్పుడు వచ్చిన మొత్తం లాభం రూ.100. దీనిలో జనవరి 31 తరువాత వచ్చిన లాభం రూ.80పైనే కేపిటల్ గెయిన్స్ టాక్స్ వేస్తారు. అదీ షేరు కొన్న ఏడాది పూర్తయ్యాక అంటే జూలై 31 తరువాత విక్రయిస్తేనే ఇది వర్తిస్తుంది. డొల్ల కంపెనీల్లో, నకిలీ కంపెనీల్లో పెట్టుబడులను నిరోధించి పన్ను ఆదాయం పెంచేందుకు ఈచర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

టెలికాం రంగానికి రూ.10వేల కోట్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: టెలికాం రంగంలో మౌలికవనరులు అభివృద్ధిచేసేందుకు కేంద్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించారు. వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకింద టెలికాం రంగాన్ని వృద్ధిచేసేందుకు ఈ నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. జైట్లీ తన బడ్జెట్‌ప్రసంగంలో మాట్లాడుతూ భారత్ నెట్ ప్రభుత్వ ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేస్తామన్నారు. మొత్తం 2.5లక్షల గ్రామ పంచాయితీలకు నెట్‌సౌకర్యం 2019 మార్చినాటికి కల్పిస్తామని అన్నారు. హైస్పీడ్ ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్ మొదటిదశ భారత్ నెట్‌పథకం కింద లక్ష పంచాయితీలకు అందిస్తామని అన్నారు. దీనివల్ల పంచాయితీలకు



సైతం బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కలుగుతుందని అన్నారు. సుమారు 2.5 లక్షల పంచాయితీలకు గ్రామీణ ప్రజలకు బ్రాడ్‌బ్యాండ్‌నెట్ సౌకర్యం అందించేందుకు భారత్ నెట్‌పరంగా ప్రభుత్వం ఐదు లక్షల వైఫై హాట్‌స్పాట్స్ ఏర్పాటుచేస్తామని దీనివల్ల ఐదుకోట్ల మంది గ్రామీణ ప్రజలకు నెట్‌సౌకర్యం మొదటిదశలో అందుతుందన్నారు. 5జి టెక్నాలజీని సైతం అందుబాటులోనికి తెస్తున్నామని, దేశీయ 5జి కేంద్రాలను ఐఐటి మద్రాస్ సహకారంతో ఏర్పాటవుతాయని అన్నారు. మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, వంటి వాటికి ప్రభుత్వం 3073కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. డిజిటల్ ఇండియా పథకం కింద ఈనిధులు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఐఒటి, 3డిప్రింటింగ్ వంటి వాటిద్వారా డిజిటల్ ఇండియాను మరింత వృద్ధిచేస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా వంటివి కొంత కొత్త అధునాతన టెక్నాలజీలను వృద్ధిచేసి డిజిటల్ సమాజం ఆవిర్భావానికి నాంది పలుకుతుందన్నారు. నీతిఆయోగ్ ఇందుకు సంబంధించి ముందుకు మార్గనిర్దేశనం చేస్తుందని అన్నారు.

మొబైల్ కొనుగోళ్లు ఇక కాస్ట్‌లీనే..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: మొబైల్ ఫోన్లకు ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ షాకిచ్చారు. నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మొబైల్ ఫోన్లపై కస్టమ్స్ డ్యూటీని 15శాతం నుంచి 20శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. స్థానిక తయారీని ప్రోత్సహించడానికి అరుణ్‌జైట్లీ ఈ ప్రకటన చేశారు. 2017 డిసెంబరులోనే దిగుమతి చేసుకునే స్మార్ట్‌ఫోన్లపై 215 శాతం కస్టమ్స్‌డ్యూటీ చెల్లించాలంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిన సంగతి తెలిసిందే. మరోనెల వ్యవధిలోనే మరోసారి మొబైల్ ఫోన్లకు కేంద్రం షాకిచ్చింది. ఈ ప్రభావం ఎక్కువగా ఆపిల్ వంటి కంపెనీలపై ప్రభావం చూపనున్నట్లు టెక్ వర్గాలు చెప్పాయి. చైనా ఫోన్లపై మరింత ప్రభావం ఉంటుందన్నారు. గత నెలలోనే మొబైల్ ఫోన్లపై కస్టమ్ డ్యూటీతో పాటు టివిలు, మైక్రోవేల్ అవెన్లపై కూడా కస్టమ్స్ డ్యూటీని కేంద్రం 20శాతానికి పెంచింఆది. తద్వారా విదేశీ దిగుమతులు తగ్గి దేశీయ కంపెనీలకు ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. కస్టమ్స్ డ్యూటీ పెంపుతో



ఫోన్లను భారత్‌లో తయారుచేసే విధానాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం చూస్తున్నట్లు పరోక్ష పన్ను కన్సల్టెన్సీ ఈవై హెడ్ బిపిన్ సప్రా తెలిపారు. కొన్ని వాహనాల పరికరాలపై కూడా కస్టమ్స్ డ్యూటీని పెంచారు. ఆరెంజ్ జ్యూస్‌లు కూడా కూరగాయలు, పండ్ల జ్యూసుల ధరలు కూడా 50 శాతం పెరుగనున్నాయి. గోల్డ్, సిల్వర్‌లపై సాంఘిక సంక్షేమ సర్‌ఛార్జీని విధించారు. స్మార్ట్ వాచస్, ఫుట్‌వేర్ భాగాలపై కస్టమ్స్ డ్యూటీని పెంచారు.



రక్షణశాఖకు రూ. 2.95 లక్షల కోట్లు

జిడిపిలో 1.58 శాతం మాత్రమే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ప్రభుత్వం రక్షణశాఖకు బడ్జెట్‌లో 7.81శాతం నిధులు పెంచింది. మొత్తం స్థూల దేశీయోత్పత్తి(జిడిపి)లో 1.58శాతం మాత్రమే ఉంది. 1962నుంచి కూడా రక్షణరంగానికి తక్కువ కేటాయింపుల పెంపుదలే కనిపిస్తున్నట్లు రక్షణరంగ నిపుణులు చెపుతున్నారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో 2,95,511కోట్లు కేటాయించారు. గత ఏడాది బడ్జెట్‌లో 2,74,114 కోట్ల రూపాయలు కేటాయింపులకంటే స్వల్పంగాపెరిగింది. ఎక్కువగా మిలిటరీ ఆధునీకరణకు ప్రాధాన్యం ఇచ్చారు. పాకిస్తాన్,చైనా దేశాలమధ్య అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు వివాదాలపరిష్కారంలో రెండుదేశాల సరిహద్దుభద్రతకు ఎక్కువ ప్రాధాన్యతపెరిగింది. మిలిటరీ నిపుణుల అంచనాలప్రకారం మొత్తం జిడిపిలో 2.5శాతం రక్షణరంగానికి కేటాయింపులు ఉండాలని పాకిస్తాన్,చైనాలనుంచి ఎదురవుతున్న సమస్యలు, పొంచి ఉన్న ముప్పును ఎదుర్కొనాలంటే కేటాయింపులు పెరగాల్సిందేనన్న భావన వ్యక్తం అవుతోంది. అలాగే కొత్త ఆయుధ సంపత్తిని సమకూర్చుకోవడం, ఉన్నవాటిని ఆధునీకరణకోసం రూ.99,563.86 కోట్లు కేటాయించారు. ఇక రెవెన్యూ వ్యయం కింద అంటే నిర్వహణ వ్యయం, జీతాలు వంటివి 1,95,947.55కోట్లుగా ఉంది. రక్షణరంగ బడ్జెట్‌లో రక్షణరంగ వ్యక్తులకోసం కేటాయించిన 1,08,853 కోట్లు కేటాయింపుల్లో ప్రత్యేకించి చూపించారు.ఇక వార్షిక బడ్జెట్‌లలో ఆధునీకరణకు కేటాయింపులు తగ్గుతున్నాయి. కొత్తప్రాజెక్టులపై ఎక్కువ దృష్టిసారించాల్సిఉంది. 80శాతం నిధులు అంతకుముందు సంవత్సరాల్లో జరిగిన ఆయుధ డీల్స్‌కే వెళ్లిపోతున్నాయి. ఆర్మీ,నేవీ, ఇండియన్ ఎయిర్‌ఫోర్సులుమూడు కూడా సంక్లిష్టమైన నిర్వహణ వ్యయాలు చేయాల్సి ఉంటుంది. ఫైటర్లు, హెలికాప్టర్లు, జలాంతర్గాములు, హెలికాప్టర్లు, హోవిట్జర్లు, అత్యాధునిక ఆయుధాలను సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే బడ్జెట్‌లోముందు సరిహద్దుప్రాంతాలకు కనెక్టివిటీని పెంచుతున్నట్లు ప్రకటించారు. రోహతాంగ్ సొరంగం పూర్తి కావస్తోందని దీనివల్ల లడక్‌ప్రాంతానికి కనెక్టివిటీపెరుగుతుందన్నారు. జోజిలా పాస్‌సొరంగం కాంట్రాక్టును కూడా జారీచేస్తామని 14 కిలోమీటర్ల దూరం ప్రగతిపథంలో ఉందన్నారు. అలాగే అరుణాచల్‌ప్రదేశ్‌లో సేలాపాస్‌వద్ద కూడా మరో సొరంగంనిర్మిస్తున్నట్లు వెల్లడించారు.



రైల్వేల ఆధునీకరణకు రూ.1.48 కోట్లు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర సాధారణ బడ్జెట్‌తో రైల్వే బడ్జెట్ విలీనం జరగడంగతో రెండు బడ్జెట్‌లను ఒకేసారి కేంద్ర ఆర్థికశాఖ ప్రవేశపెడుతోంది. ఈ సారి కేంద్ర బడ్జెట్‌లో రైల్వేలకోసం రూ.1.48 లక్షలకోట్లు కేటాయించింది. వివిధ ప్రాజెక్టులు, రైలు మార్గాలు,కొత్త రైల్వేలైన్లు, స్టేషన్లలో మౌలిక సౌకార్యలకు వీటిని ఖర్చుచేస్తామని వీటిని మూల ధన వ్యయంగా కేటాయింపులు చేసామని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వెల్లడించారు. ఎక్కువ సొమ్ము సామర్థ్యంపెంపుకోసమే వినియోగిస్తామన్నారు. అంతేకాకుండా 18 వేల కిలోమీటర్ల రైల్వేలైన్లను డబ్లింగ్ చేస్తామని, గేజ్ మార్పిడి ఇప్పటికే అమలులో ఉందని, సామర్థ్యం పెంపు సమస్యలను పరిష్కరించేందుకు కేటాయింపులు పెంచామన్నారు. అలాగే రైల్వేట్రాక్36వేల కిలోమీటర్లమేర ఆధునీకరిస్తామని, మరో 4267 కాపలా లేని రైల్వే కాసింగ్‌లను రద్దుచేస్తామని వెల్లడించారు. బ్రాడ్‌గేజ్ రూట్లలో ఉన్న ఈ కాపలా లేని క్రాసింగ్‌లను వచ్చే రెండేళ్లలోనే మూసివేస్తామన్నారు.రైల్వే నెట్‌వర్క్‌లను సాధ్యమైనంతఎక్కువగా విద్యుదీకరణచేస్తామని తూర్పువైపు, పశ్చిమప్రాంతంవైపు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌ను ఏర్పాటుచేసి అభివృద్ధిచేస్తామని అన్నారు. రైల్వేట్రాక్‌పై మౌలికవనరులను అభివృద్ధి చేస్తామని వీటిపై ప్రత్యేకశ్రద్ధచూపుతున్నట్లు వెల్లడించారు. అలాగే వదోదరలో కొత్త రైల్వే శిక్షణాసంస్థ ఏర్పాటుద్వారా హైస్పీడ్ రైల్ నెట్‌వర్క్‌లకు అవసరమైన మానవవనరులను సమకూర్చుకుంటున్నట్లు వెల్లడించారు. 25వేలమంది ప్రయాణీకుల రద్దీ ఉన్న అన్ని రైల్వేస్టేషన్లలోను ఎస్కలేటర్లను ఏర్పాటుచేస్తామని, అన్ని స్టేషన్లలోను, అన్ని రైళ్లలోను వైఫై, సిసిటివి ఇతర ఆధునిక వసతులన్నింటినీ ఏర్పాటుచేస్తామని అన్నారు. 600 రైల్వే స్టేషన్లను పూర్తిగా పునః ఆధునీకరిస్తామని జైట్లీ వెల్లడించారు.

కేంద్ర బడ్జెట్‌పై టిఆర్ఎస్ ఎంపీల అసంతృప్తి!

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌పై టిఆర్ఎస్ ఎంపీలు అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే బడ్జెట్‌పై మరింత స్పష్టత రావాల్సి ఉందని, ఏ రాష్ట్రానికి ఏ ప్రాంతానికి ఎన్ని నిధులు కేటాయించారో జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్పష్టత లేదని వారు అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయం కావడంత ఆకర్షణీయమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారనీ, కానీ కొన్ని విషయాలను బడ్జెట్‌లో విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళుతామని, రాష్ట్రానికి తగిన నిధులు కేంద్రం కేటాయిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటులో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన అనంతరం టిఆర్ఎస్ ఎంపీలు జితేందర్‌రెడ్డి, కవిత,విశ్వేశ్వర్‌రెడ్డిలు మీడియాతో మాట్లాడారు. జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాల వారీగా కాకుండా మంత్రిత్వ శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు జరిపారన్నారు. గతేడాది నుంచి ఈకొత్త విధానాన్ని కేంద్రం అవలంభిస్తోందన్నారు. ఇంటింటికి మంచినీరు, రైతుల ఆదాయం రెట్టింపు, రైల్వే, మౌలిక వసతులకు బడ్జెట్‌లో పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రాల అవసరాలను బట్టి బడ్జెట్‌ను మంత్రిత్వ శాఖలు కేటాయించనున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి రావాల్సిన నిధులను సాధిస్తామన్నారు. సిఎం కేసిఆర్ లాగా బడ్జెట్‌ను కేంద్రంగానీ, ఏదేశంగానీ రూపొందించలేవన్నారు. అన్నివర్గాల ప్రజల కష్టాలను అసవరాలను, ప్రజల నాడిని పట్టుకొని సిఎం రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందిస్తున్నారని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ, ఫించన్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ప్రతివ్యక్తికి 6కిలోల బియ్యం, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఇలా ఎన్నో పథకాలను సిఎం కేసిఆర్ రూపొందించారన్నారు. కానీ కేంద్ర బడ్జెట్‌లో స్పష్టత లేదని జితేందర్‌రెడ్డి అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కాబట్టి ఆకర్షణీయమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతాంగానికి పెద్దపీత వేశారన్నారు. అయితే కొన్ని అంశాలను విస్మరించారన్నారు. పశుసంవర్థక శాఖకు కేవలం రూ.11 కోట్లు, హార్టికల్చర్‌కు రూ.2 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, కేంద్ర బడ్జెట్‌తో పోలిస్తే తెలంగాణ బడ్జెటే ముందుందన్నారు. గొర్రెల పెంపకానికే రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల కోట్లు కేటాయించిందనా న్నరు. బడ్జెట్‌లో లెక్కలుచెప్పారు కానీ, ఏరాష్ట్రంలో ఏది నెల కొల్పబోతున్నారు, ఏ కేటాయించబోతున్నారో చెప్పలేదన్నారు. దేశవ్యాప_ంగా తెలంగాణ నుంచే వచ్చే ట్యాక్స్‌లే ఎక్కువన్నారు. నిరుద్యోగులకు శిక్షణకు నిధులు కేటాయించడం, గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాలలు నెలకొల్పే ఆలోచనను స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎంపీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బడ్జెట్‌లో కనీస మద్దతు ధర పెంపు ప్రకటన లేకపోవడం బాధకరమన్నారు. ఈధరను 50% పెంచుతామని ఎన్నికల సమయంలో బిజెపి ఇచ్చిన హామీని ఆమె గుర్తు చేశారు. గతేడాది రబీ పంటలకు కేవలం 10% మాత్రమే ఎంఎస్‌పి పెంచి చేతులు దులుపుకున్నారని కవిత విమర్శించారు. 50 శాతంపైగా కనీస మద్దతు ధరలను పెంచి కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈబడ్జెట్ పేదల పక్షాన ఉండిఉంటే బాగుండేదన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఎంపీ కవిత మీడియాతో మాట్లాడారు. గ్రామీణప్రజల అభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. విద్య, ఆరోగ్యంపై దృష్టి పెట్టామని చెప్పినా పెద్దగా కేటాయింపులు లేవన్నారు. ప్రత్యేక, పరోక్ష పన్నుల విషయంలో మొదటి నుంచీ ప్రభుత్వ వైఖరి విచిత్రంగా ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి బడ్జెట్ ప్రసంగంలో లేకపోవడం బాధకరమన్నారు. పెద్దపెద్ద కంపెనీలను వదిలి..మధ్య చిన్నతరహా పరిశ్రమలపై ట్యాక్స్ వేయడం సరికాదన్నారు. ట్యాక్స్ వసూళ్లపై గతంలోనూ స్పందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఢిల్లీలో కూర్చొని గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ పథకం కూలీలకు అకౌంట్‌లో డబ్బులు వేస్తామనడం సరైందికాదన్నారు. ఈవిషయాన్ని అన్ని రాష్ట్రాలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. తెలంగాణకు రైల్వే లైన్లను ఊసులేదన్నారు. రాష్ట్రాలపై కేంద్ర పెత్తనం సరైంది కాదని కవిత అభిప్రాయపడ్డారు.

తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

లైన్ల ఆధునీకరణ, ఎస్కలేటర్ల ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్తబి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2018-19 బడ్జెట్‌కు తెలుగు రాష్ట్రాల్లో రైల్వేల అభివృద్ధికి నిదులు కేటాయించారు. రైల్వే ట్రాక్‌లో లెవల్ క్రాసింగ్‌లను తొలగించి రైల్వే ఓవర్ బ్రిడ్జల నిర్మాణానికి నిధులు ప్రకటించింది. కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ ఇప్పటి వరకు రూ.1080కోట్లు కేటాయించగా తాజా బడ్జెట్‌లలో రూ.430కోట్లు కేటాయించింది. అదే విధంగా శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే లైన్‌కు రూ.450కోట్లు అదేవిధంగా విజయవాడ- కాజీపేట మూడో లైన్‌కు సంబంధించి రూ.100 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా దువ్వాడ, రాజమహేంద్రవరం, ఒంగోలు, విజయవాడ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించాలని నిర్ణయించారు. రైల్వే స్టేషన్‌లలో ప్రయాణీకులు ఫ్లాట్‌ఫారమ్‌లకు వెళ్లేందుకు వంతెనలకు బదులుగా ఎస్కలేటర్ల నిర్మించాలని నిర్ణయించింది.

నల్గొండ- లింగం గుంట రైలుమార్గంలో 129కిమి మేర ఎలక్ట్రిఫికేషన్ చేయాలని, అదే విధంగా పెద్దపల్లి-లింగం పేట మార్గంలో 83కిమి మేర ఎలక్ట్రిఫికేషన్, అంతే కాకుండా దేవరపల్లి-పెనుగొండ మార్గంలో 49కిలోమీటర్ల డబ్లింగ్ పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

తెలుగు రాష్ట్రాల విద్యా సంస్థలు, కేంద్ర సంస్థలకు బడ్జెట్ కేటాయింపులు

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన 2018-19 బడ్జెట్‌కు సంబంధించి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాల విద్యాసంస్థ, కేంద్ర సంస్థలకు కేటాయింపులు చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, విద్యా సంస్థలకు నిర్వహణపైనే పెద్దగా దృష్టి పెట్టాయి తప్పితే నూతన కేటాయింపులు చేపకపోవడం గమనార్హం.

ఆంధ్రప్రదేశ్‌కు

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.1400 కోట్లు
విశాఖ పోర్టుకు రూ.108 కోట్లు
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి రూ.32 కోట్లు
కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రూ.10 కోట్లు
గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.10 కోట్లు
ఎన్ఐటికి రూ.54 కోట్లు
ఐఐటికి రూ.50 కోట్లు
ట్రిపుల్ ఐటికి రూ.30 కోట్లు
ఐఐఎంకు రూ.42 కోట్లు
డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌కు రూ.19.62 కోట్లు
పరిశ్రమలకు వడ్డీ రాయితీ కోసం రూ.50 కోట్లు కేటాయింపు

తెలంగాణకు

హైదరాబాద్ ఐఐటికి రూ.75 కోట్లు
గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.10 కోట్లు
సింగరేణికి రూ.2 వేల కోట్లు
పరిశ్రమలకు వడ్డీ రాయితీకోసం రూ.50 కోట్లు
నల్గొండ-లింగంగుంట రైలు మార్గంలో 129 కిమీమేర ఎలక్ట్రిఫికేషన్
పెద్దపల్లి-లింగంపేట మార్గంలో 83 కిమీమేర ఎలక్ట్రిఫికేషన్

బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్

లైన్ల ఆధునీకరణ, ఎస్కలేటర్ల ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2018-19 బడ్జెట్‌కు తెలుగు రాష్ట్రాల్లో రైల్వేల అభివృద్ధికి నిదులు కేటాయించారు. రైల్వే ట్రాక్‌లో లెవల్ క్రాసింగ్‌లను తొలగించి రైల్వే ఓవర్ బ్రిడ్జల నిర్మాణానికి నిధులు ప్రకటించింది. కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ ఇప్పటి వరకు రూ.1080కోట్లు కేటాయించగా తాజా బడ్జెట్‌లలో రూ.430కోట్లు కేటాయించింది. అదే విధంగా శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే లైన్‌కు రూ.450కోట్లు అదేవిధంగా విజయవాడ- కాజీపేట మూడో లైన్‌కు సంబంధించి రూ.100 కోట్లు కేటాయించారు. అంతేకాకుండా దువ్వాడ, రాజమహేంద్రవరం, ఒంగోలు, విజయవాడ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించాలని నిర్ణయించారు. రైల్వే స్టేషన్‌లలో ప్రయాణీకులు ఫ్లాట్‌ఫారమ్‌లకు వెళ్లేందుకు వంతెనలకు బదులుగా ఎస్కలేటర్ల నిర్మించాలని నిర్ణయించింది. నల్గొండ-లింగంగుంట రైలు మార్గంలో 129కిమి మేర ఎలక్ట్రిఫికేషన్ చేయాలని, అదే విధంగా పెద్దపల్లి-లింగంపేట మార్గంలో 83కిమి మేర ఎలక్ట్రిఫికేషన్, అంతే కాకుండా దేవరపల్లి-పెనుగొండ మార్గంలో 49కిలోమీటర్ల డబ్లింగ్ పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

చెన్నై ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో

కేంద్ర బడ్జెట్‌పై సమీక్ష



చెన్నైలో కేంద్ర ఆర్థిక బడ్జెట్‌పై జరిగిన సమావేశంలో పాల్గొన్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు షణ్ముగం, సభ్యులు మోహన్, బాలసుబ్రమణ్యం, ఆర్‌బిఐ రిజినల్ డైరెక్టర్ జరకతుల్లా తదితరులు

చెన్నై, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: చెన్నైలోని దక్షిణ భారత ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌పై కార్పొరేట్ సమీక్ష సమావేశం జరిగింది. కేంద్ర ఆర్థిక బడ్జెట్‌పై పలువురు తమ అభిప్రాయలను వ్యక్తం చేశారు. ఆర్‌బీఐ రిజీనల్ డైరెక్టర్ జరకతుల్లా మాట్లాడుతూ దేశంలోని పది కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున బీమా కల్పించడం గొప్ప విషయమని తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు షణ్ముగం మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వారికి న్యాయం చేకూర్చేలా బడ్జెట్‌లో సమతూకం పాటించారని, ముఖ్యంగా రైతులకు, పేదప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. సభ్యులు మోహన్, బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పేదలు, రైతులు, గిరిజనుల కోసం చేసిన కేటాయింపులు దేశాన్ని ప్రపంచ ఆర్థికశక్తిగా నిలబెట్టేందుకు ఉపకరిసు_ందని, విద్య, వైద్యం, వ్యవసాయానికి చేసిన కేటాయింపులు బాగున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో, ఆర్థిక రంగంలోమేధావులు, ఫిలించాంబర్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూ. లక్ష కోట్లతో రైజ్ విద్యా పథకం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1: కేంద్ర ఆర్థికమంత్రి ప్రవేశ పెట్టిన కొత్త బడ్జెట్‌లోఎక్కువగా విద్య,ఆరోగ్యం, వ్యవసాయరంగం, ఎంఎస్ఎంఇ రంగానికి ప్రాధాన్యం ఇచ్చారు. విద్యారంగపరంగా దేశవ్యాప్తంగా 13 లక్షలమంది శిక్షణలేని ఉపాధ్యాయులకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తామని అన్నారు. రైజ్ పథకం పేరిట 2022 నాటికి దేశంలో సంపూర్ణ అక్షరాస్యత పథకం కింద రూ లక్షకోట్లను ఏటా యిసు_న్నట్లు వెల్లడించారు. అలాగే పరిశోధన సంబంధిత మౌలికవనరులకోసం పెట్టుబడులనను సైతం పెంచుతామని అన్నారు. ఇక దేశంలోని కీలక ప్రీమియర్ విద్యాసంస్థలు, ఆరోగ్యసంస్థల్లో మౌలికవనరులు పెంచి వైద్యవిద్యాబోధన ప్రమాణాలు మరింత పెంచుతామన్నారు. విద్యారంగప రంగా భారత్‌ను సంపూర్ణ అక్షరాస్యతదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతోనే రైజ్ పథకాన్ని లక్షకోట్లతో ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. గత ఏఆది కంటే విద్యారంగానికి 3.84శాతం కేటాయింపులు పెంచామని చెప్పారు. మొత్తం బడ్జెట్ వ్యయంలో విద్యారంగానికి 3.48 శాతం మాత్రమే ఖర్చుచేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం హెల్త్, విద్యారంగసెస్‌ను ఈ బడ్జెట్‌లో నాలుగుశాతానికి పెంచింది. దీనివల్ల రూ.11వేల కోట్లు రాబడులు వస్తాయని అంచనావేసారు. ఇదొక సంక్లిష్టమైన వ్యవహారమని, ఈకార్పస్‌ను కూడా పటిష్టంగా వ్యయంచేసి విద్యారంగాన్ని మరింత సుసంపన్నంచేస్తామన్నారు.

కేంద్ర బడ్జెట్ ఎవరికి లాభం, ఎవరికి నష్టం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1: సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం అవుతున్న అధికారపక్షం బడ్జెట్ రూపకల్పనలో కూడా ఆచితూచి అడుగులువేసింది. అప్రమత్తంగా వ్యవహరిస్తూ తాము కోల్పోయిన ఓటుబ్యాంకులను పటిష్టంచేసుకునే ఎత్తుగడగా ఆయారంగాలకు ఎక్కువ కేటాయింపులుచేసింది. గ్రామీణప్రాంత ప్రజలకు, రైతులకు వరాలు కురిపించింది. ఉద్యోగాలు, ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి బడ్జెట్‌లోప్రాధాన్యంపెరిగింది. **వరాలు ఎవరికి..?:** బడ్జెట్‌లో వ్యవసాయదారులకే ఎక్కువ పెద్దపీటవేసారు. పంటలకు కనీసమద్దతుధర, వ్యవసాయమార్కెట్లపై పెట్టుబడులు, గ్రామీణప్రాంతాలకు ఎక్కువ నగదు, సోలార్‌పంపులద్వారా రైతులు ఉత్పత్తిచేసే సౌరవిద్యుత్‌ను రాష్ట్రాలు కొనుగోలు చేయడం వంటివిఉన్నాయి. అంతేకాకుండా రైతులకు రూ.11లక్షలకోట్లతో రుణపరపతి పథకం ఉంది. ఇక వ్యవసాయ ఆధారిత కంపెనీలు శక్తిపంప్స్, జైన్ ఇరిగేషన్, కెఎస్‌బి పంప్స్, కిర్లోస్కర్‌బ్రదర్స్, అవంతిఫీడ్స్, వాటర్‌బేస్, జెకెఅగ్రిజెనిటిక్స్,పిఎల్ ఇండస్ట్రీస్ వంటి వాటికి లబ్ధికలుగుతుంది. **వినియోగరంగ ఉత్పత్తుల కంపెనీలు ఎటు?:** ఇక వినియోగరంగ ఉత్పత్తులకంపెనీలపై పన్నులు సడలింపులు ఇచ్చింది. హిందూస్థాన్‌యూనిలీవర్, బ్రిటానియా, మారికో వంటి కంపెనీల్లో రోజువారి కూలీలకు ఉద్యోగాలు వస్తాయి. హీరోమోటోకార్ప్, ఎంఅండ్ఎం, ఎల్అండ్ఇ,జ్యూయెలర్లు, ఎయిర్‌పోర్టునిర్మాణసంస్థలకు సైతం కొంత లాభం చేకూరనున్నది. దేశవ్యాప్తంగా 56కుపైగా వినియోగంలో లేని ఎయిర్‌పోర్టుల ఆధునీకరణ. 900 కొత్త విమానాల కొనుగోలుతో 50 కోట్లమందికి ప్రయాణ సౌలభ్యం కల్పిస్తోంది. **ఇక పెరుగుతున్న ఎలక్ట్రానిక్ ఉత్పత్తులధరలు:** మొబైల్‌ఫోన్లపై బడ్జెట్‌లోకూడా కస్టమ్స్ సుంకం పెంచడంతో దిగ్గజ కంపెనీలు యాపిల్,శాంసంగ్‌లకు గట్టిషాక్ ఎదురైంది. ఆపిల్ ఇంక్‌కు, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తక్కువ రిటర్నులు పొందుతాయి. ఆర్థికరంగంలో ఈక్విటీ పెట్టుబడులపై ప్రభుత్వం ఎల్‌టిసిజి పన్ను విధింపునిర్ణయాన్ని ప్రకటించింది. దీనివల్ల ఆర్థికరంగ కంపెనీలు, బీమాకంపెనీలు, మ్యూచువల్‌ఫండ్ ఉత్పత్తుల కంపెనీల సెంటిమెంట్ దెబ్బతింటున్నది. ఇక ఆరోగ్యరంగానికి సంబంధించినప్లాన్లు లక్షమంది పేదభారతీయులకు లబ్దిచేకూరుతుంది. ఈ ప్లాన్లకోసం విధించే ఆరోగ్యం, విద్యాలెవీని మూడుశాతంనుంచి నాలుగుశాతానికి పెంచడంతోపాటు వీటిని అని ్న ఉత్పత్తులు సేవలకు సైతం పొడిగిస్తున్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలను విస్మరించారు: ఎఫ్టాప్సీ అధ్యక్షుడు శ్రీనివాస్

నాంపల్లి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ గురువారం ఉదయం పార్లమెంటులో 2018-19 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కేంద్ర ప్రభుత్వంపై పారిశ్రామిక వర్గాలు పెట్టుకున్న ఆశలు నెరవేర్చ లేని ఎలక్షన్ బడ్జెట్ రూపుదిద్దుకుందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పారిశ్రామిక, ఆర్థిక మరియు వాణిజ్య మండళుల సమాఖ్య ఎఫ్టాప్సీ అధ్యక్షుడు గౌరా శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో ఉభయ తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను విస్మరించారని భావించక తప్పదని, బడ్జెట్ కొంతవరకూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మేలు కలిగించేదిగా ఉన్నా, పారిశ్రామికవర్గాన్ని చాలా విస్మరించారనే చెప్పకతప్పదన్నారు. రానున్న ఎలక్షన్లను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయం, ఆహారోత్పత్తి సంస్థలు, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధిరంగాలకు ప్రోత్సాహాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిందని, తద్వారా సంక్షేమ పథకాలకు పెద్దయెత్తున వెచ్చించనున్నట్లు బడ్జెట్ తెలుపుతున్నదన్నారు. విద్యారంగంపై సెస్‌వేయడం, విద్యకోసం మరికొంత భారాన్ని




కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడుతున్న ఎఫ్టాప్సీ అధ్యక్షుడు శ్రీనివాస్

సామాన్యుడిపై మోపడం, 250 కోట్ల రూపాయల లోపు వార్షిక ఉత్పత్తి ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బడ్జెట్ మద్ధతిచ్చేదిగా కనబడుతోందని ఆయన పేర్కొన్నారు.

ఆర్గానిక్ వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

- గ్రామీణులకు సహాయంతో పాటు శిక్షణ
- గ్రామాలలో పరిశుభ్రతకు 16,713కోట్లు
- గంగా ప్రక్షాళనకు 187 ప్రాజెక్టులు
- 115 మోడల్ జిల్లాలుగా సర్వతోముఖాభివృద్ధి
- ఉపాధి కల్పన, నీటిపారుదల, వ్యవసాయాలే లక్ష్యాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: గురువారం కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతానికి ఊతం ఇచ్చే అనేక పథకాలను ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ గ్రామీణాభివృద్ధి ధ్యేయంగా కేంద్రం కీలక పథకాలను కార్యక్రమాలను ప్రవేశపెట్టబోతోంది. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య రక్షణే ప్రధాన ధ్యేయంగా ప్రతి గ్రామాన్నీ బహిరంగ మల విసర_్జన రహిత గ్రామంగా మార్చుతామని జైట్లీ ప్రకటించారు. గ్రామాలలో ఆర్గానిక్ వ్యవసాయానికి, సహజ సిద్ధమైన ఎరువుల తయారీకి అధిక ప్రాధాన్యతను ఇస్తూ.. గోబర గ్యాస్, నేచురల్ గ్యాస్ తయారీకి గ్రామీణులకు ఊతం ఇస్తారు. అవసవమైతే ఆర్గానిక్, గోబర్ ఎరువుట తయారీపై గ్రామీణ రైతులకు శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధ్యాన్యత ఇస్తూ..16,713కోట్లను కేటాయించారు. గంగా నదీతీరం వెంబడి పూర్తి ప్రక్షాళనకోసం 187 ప్రాజెక్టులను కేటాయించారు.తీరం వెంబడి 4465 ప్రాంతాలను బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతాలుగా ప్రకటించారు.



ఆరోగ్యం,విద్య,పౌష్టికాహారం వంటి రాంగాలలో అతిత్వరగా పూర్తి వృద్ధి సాధించేందుకు, మోడల్‌గా నిలిచేలా 115 జాల్లాలను ఎంపిక చేసి అభివృద్ధి చేస్తారు. ఆయా జిల్లాలలోని గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించేలా కేంద్రం రాష్ట్రాలతో కలసి పనిచేస్తుందని, తాగునీరు, సామాజిక అభివృద్ధి, ఉపాధి కల్పన, నీటి పారుదల, వ్యవసాయం, స్వచ్ఛభారత్ వంటి అంశాలలో గ్రామాలను ప్రపంచ స్థాయిలో ధీటుగా తయారు చేస్తామని జైట్లీ గ్రామీణ భారతంపై అమిత ప్రేమను ప్రకటించారు.

విద్యార్థి సస్పెన్షన్‌పై భగ్గుమన్న సెంట్రల్ యూనివర్సిటీ

అడ్మిన్ కార్యాలయం ముట్టడి - విసిని ఘెరావ్ చేసిన విద్యార్థులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరోసారి భగ్గుమంది. విద్యార్థి సస్పెన్షన్‌పై ఆగ్రహించిన విద్యార్థులు గురువారం ఆడ్మిన్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయాన్ని మూసివేసి ఆందోళనకు దిగారు. బయటకు వచ్చేందుకు యత్నించిన వైస్‌చాన్సిలర్‌ను ఘెరావ్ చేశారు. వెంటనే విద్యార్థి సస్పెన్షన్‌కు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో రాత్రి వరకు విద్యార్థులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. జైశ్రీరాం అన్నందుకు విద్యార్థి మీద ఓ ప్రొఫెసర్ రాజకీయ ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ప్రశ్నించినందుకు సస్పెన్షన్ విధించడం వర్సిటీ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని ధర్నా నిర్వహిస్తున్నారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఏబివిపి విద్యార్థి కలురాం పలసానియా వర్సిటీలోని ఎకనమిక్స్ ప్రొఫెసర్ లక్ష్మినారాయణను ఫెస్‌బుక్‌లో తీవ్ర పదజాలంతో దూషించడంతో గత నాలుగు నెలల క్రితం వివాదం చెలరేగింది. దీనిపై ప్రొఫెసర్ లక్ష్మినారాయణ యూనివర్సిటీ ప్రోక్టోరల్ బోర్డుకు పిర్యాదు చేయగా వైస్ చాన్సిలర్ విచారణకు ఆదేశించారు. ప్రోక్టోరల్ బోర్డు నిర్ణయం మేరకు ప్రొఫెసర్‌ను ఫేస్‌బుక్‌లో దూషించిన పలసానియా మీద వర్సిటీ ఒక సంవత్సరం సస్పెన్షన్ విధించడంతో పాటు 30వేల రూపాయల జరిమానా చెల్లించాలని ప్రకటించింది. విద్యార్థి సస్పెన్షన్‌పై గురువారం ప్రకటన వెలువడిన వెంటనే ఎబివిపి ఆధ్వర్యంలో మిగిలిన విద్యార్థులు ఆందళనకు దిగారు. తరగతులను బహిష్కరించిన విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి అడ్మిన్ కార్యాలయానికి చేరుకున్నారు. అడ్మిన్ కార్యాలయాన్ని ముట్టడించి, విసి అప్పారావును ఘెరావ్ చేశారు. వెంటనే విద్యార్థిపై విధించిన నిషేదాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు.



అడ్మిన్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థులు

'రాం రాం గురుజీ' అన్నందుకే...

కలురాం పల్సానియా రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన ఓబిసి యువకుడని, హెచ్‌సియులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీలో డాక్టోరల్ విద్యార్థి అని తెలిపారు. కాగా వారి ఆచారంలో జైశ్రీరాం, రాంరాం గురుజీ అని సంబోధించడం సాధారణమని విద్యార్థులు తెలిపారు. ప్రొఫెసర్ లక్ష్మినారాయణను సైతం పల్సానియా ఆదే విధంగా సంభోదించాడని, కానీ దీనిపై అభ్యంతరం తెలిసిన లక్ష్మినారాయణ కాషాయికరణ అంటూ అసభ్యంగా మాట్లాడాడన్నారు. దీనిపై సహనం కోల్పోయిన పల్సానియా ఫేస్‌బుక్ వేదికగా ప్రొఫెసర్‌ను అసభ్య పదజాతంతో దూషించాడని తెలిపారు. దీనిపై ప్రొఫెసర్ లక్ష్మినారాయణ అభ్యంతరం చెప్పడంతో వెంటనే క్షమాపణలు సైతం చెప్పాడని, వర్సిటీ యాజమాన్యం సదరు విద్యార్థిని సంవత్సర కాలం సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రొఫెసర్లను కొట్టిన విద్యార్థుల మీద ఎటువంటి శిక్షలు లేకపోగా, సహనం కోల్పోయి తిట్టినా..తిరిగి క్షమాపణలు చెప్పిన తరువాత సైతం కొంతమంది కక్షగట్టి విద్యార్థిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. పల్సానియా మీద సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

మాలల వ్యతిరేకి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: తెలంగాణలో మాదిగలతో సమానంగా మాలు కూడా ఉన్నారన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గ్రహించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ విషయంలో అఖిలపక్షాన్ని టీఆర్ఎస్ పార్టీ ఢిల్లీకి తీసుకెళ్ళానని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వర్గీకరణ చేపడతాం అని చెప్పడాన్ని మాల మహానాడు ఖండిస్తుందన్నారు. గురువారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణను నెత్తిన ఎత్తుకున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డిని టీపీసీపీ పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని వెనక్కి తీసుకొని యెడల కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాల ప్రజాప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు అందరూ మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేసి బయటకు రావాలని కోరారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం మాలల పట్ల తీవ్ర వివక్షత కొనసాగుతుందని మాలలు భావిస్తున్న సమయంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ మాలల పక్షాన నిలబడకుండా వర్గీకరణ అనడం విచారకరమన్నారు. వర్గీకరణకు మాల మహానాడు వ్యతిరేకమని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం, జాతీయ ఎస్సీ కమీషన్ వర్గీకరణను అవసరం లేదని చెప్పినా స్వార్ధ రాజకీయాల కోసం వర్గీకరణను సమర్ధించడం ఏంటని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పార్టీ వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తే మాల మహానాడు అడ్డగిస్తుందని స్పష్టం చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికలలో వర్గీకరణకు మద్దతిచ్చే అభ్యర్థులను మాలలంతా ఏకమై వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా.శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు బెజ్జం సాయి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రమేష్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షుడు ప్రమోద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

7నుంచి పంచకల్యాణి వేడుకలు : చారుకీర్తి భట్టారక స్వామీజీ

బెంగళూరు,ఫిబ్రవరి 1,(ప్రభాతవార్త): ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించి అహింసను ప్రబోధించిన భగవాన్ బాహుబలి మహామస్తకాభిషేక ఉత్సవాలకు నేటి నుంచి ధార్మికవిధివిధానాలు ప్రారంభంకానున్నాయి.ఈనెల 7వ తేదీ నుంచి వింధ్యగిరి కొండ దిగువన పంచకళ్యాణి ఉత్సవాలకు తెరతీయనున్నట్లు భగవాన్ బహుబలి శ్రావణబెళగొళ జైనపీఠం అధిపతి చారుకీర్తి భట్టారక స్వామి చెప్పారు.ఆయన గురువారం హాసన్‌జిల్లా చెన్నరాయపట్టణ తాలూకాలోని శ్రావణబెళగొళలో ఉత్సవ ఏర్పాట్లు తుది సమీక్షా సమావేశాన్ని నిర్వహించి విలేకరులతో మాట్లాడారు.బాహుబలి మహామస్తకాభిషేక ఉత్సవాల నిర్వహణ కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కెబినెట్‌లోని సీనియర్ మంత్రి ప్రజాపనులశాఖ మంత్రి డాక్టర్ హెచ్‌సి. మహాదేవప్పను కోఆర్డినేటర్‌గా నియమించారు. సదరు మంత్రి తొలిసారిగా ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు.సిద్ధరామయ్య హయాంలో కర్ణాటక అన్ని రంగాల చక్కగా అభివృద్ధి చెందుతుందని స్వామీజి చెప్పారు.ఈ ఉత్సవాల కోసం దేశ విదేశాల నుంచి 30లక్షల మంది భక్తులు శ్రావణబెళగొళకు తరలిరానున్నారు.వీరందరికి వసతి, భోజనాలను సమకూర్చేందుకు హాసన్ జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని స్వామీజి చెప్పారు.సీనియర్ మంత్రి డాక్టర్ మహదేవప్ప ఇటీవల శ్రావణబెళగొళలో జరిగిన అఖిలభారత కన్నడసాహిత్య మహాసభలను అద్భుతంగా నిర్వహించారు.ఆయన సారధ్యంలో జిల్లా యంత్రాంగం మహామస్తకాభిషేక ఉత్సవాలను భారీఎత్తున విజయవంతంగా నిర్వహించనుందని తెలిపారు. ప్రస్తుతం దేశానికి శాంతి పరమతసహనం చాలా అవసరమని చెప్పారు.భారతీయులు అన్నింటా అభివృద్ధి చెందాలంటే సమాజంలో శాంతి నెలకొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఉత్సవాల కోసం సకలం సిద్దమైంది. శ్రావణ బెళగొళలో నిత్యం 26వేలమందికి అన్నదానం చేస్తున్నామని స్వామీజి చెప్పారు.ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం నిత్యం 5లక్షల లీటర్ల శుద్ద త్రాగు నీటిని అందుబాటులో ఉంచుతున్నాము. భక్తులు యాత్రీకుల కోసం 9 ఉపనగరాలను నిర్మించాము. 525 ఎకరాల్లో వీటిని ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో మంత్రి డాక్టర్ హెచ్‌సి. మహదేవప్ప మాట్లాడుతూ కర్ణాటక చరిత్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన భగవాన్ బహుబలి మహామస్తకాభిషేకం ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 290 కోట్ల రూపాయలను విడుదల చేసింది.శ్రావణబెళగొళకు అనుసంధానం చేసే అన్ని రహదారులను ఉన్నతీకరించి భక్తుల రాకపోకలకు సిద్ధం చేశామన్నారు. కేవలం 8వేల జనాభా కలిగిన శ్రావణబెళగొళ బాహుబలి మహామస్తకాభిషేకాలకు 30లక్షల మందికి అతిధి సత్కారం చేయనుంది.దేశంలో మత శక్తులు పెచ్చుమీరుతున్న ఈ తరుణంలో కర్ణాటక నుంచి భగవాన్ బాహుబలి శాంతి సందేశం, రాజనీతి అనుభవాలు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహామస్తకాభిషేకం ఉత్సవాలకు జిల్లాలోని అధికార యంత్రాగం రేయింబవళ్ల శ్రమించి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. శ్రావణబెళగొళలో వింధ్యగిరి సానువుల్లో ప్రాకృత, పాళీ భాషాల అధ్యయన విశ్వవిద్యాలయాన్ని తెరి చేందుకు సిద్ధరామయ్య ప్రభుత్వం 29కోట్లను మంజూరు చేసిందన్నారు.దేశవిదేశాల నుంచి పాళీ భాషను అధ్యయనం చేసేందుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరానున్నారని చెప్పారు.అన్ని రహదారులను ఉన్నతీకరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. బాహుబలి మహామస్తకాభిషేకం ఈనెల 17న జరగనుంది.ఆరోజు వింధ్యగిరి కొండపైన 5వేలమంది ప్రముఖులు ఆసీనులై కుంభాభిషేకాలను తిలకించేలా అతిపెద్ద వేదికను నిర్మించినట్లు చెప్పారు. ఉత్సవాల్లో ఎలాంటి పొరపాట్లు రాకుండా చూసేందుకు వలంటీర్లను సిద్ధం చేశామన్నారు.ఉత్సవాల్లో ముఖ్యమంత్రి సిద్దరామయ్య మంత్రివర్గసహచరులు ప్రముఖులు 600మంది జైనమునులు వేలాది మంది తపస్వీనిలు పాల్గొంటారని చెప్పారు.అనంతరం మంత్రి అక్కడ సిద్దమైన యాత్రీనగరాన్ని,తపోనగరాన్ని పరిశీలించారు.కార్యక్రమంలో శ్రావణ బెళగొళ శాసనసభ్యుడు సిఎన్.బాలకృష్ణ,మాజీ మంత్రి గండసి శివరాం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు అన్యాయం: శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు మరోసారి అన్యాయం జరిగిందని,గురువారం ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లి సమర్పించిన 32పేజీల బడ్జెట్ ప్రసంగంలో బిసి అనే పదాన్నికూడా ఉపయోగించకపోవడం చాలా అన్యాయమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక బిసి సామాజిక వర్గానికి చెందని మోదీ ప్రధాని అవ్వగానే ఎన్నోఏళ్లుగా నిరాశతో ఉన్న బీసీల్లో ఆశలు చిగురించాయని, ప్రభుత్వం ఏర్పడ్డాక సమస్యల్లో మార్పు రాలేదన్నారు. ఇప్పటివరకు నాలుగు సార్లు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టినా బీసీలకు మాత్రం మొండిచెయ్యి చూపించారన్నారు. ఇదిదేశంలోని అరవైకోట్ల మంది బిసిలను మరోసారి మోసం చేయడమే అవుతుందన్నారు.

ఎస్సీ, ఎస్టీ బడ్జెట్ పెంచి బిసిల బడ్జెట్ మాత్రం ఊసెత్తకపోవడం దురదృష్టకరమని వాఖ్యానించారు. ఇప్పటికైనా పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు బిసి లకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసేవిధంగా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని, బిజెపి బిసినేతలు కూడా పార్లమెంట్‌లో తమ నిరసనవ్యక్తం చేసి బిసిలవైపు నిలబడాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే బిజెపి ప్రభుత్వానికి పడుతుందని శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు.

ప్రైవేట్ లెక్చరర్ల కనీస వేతనాల అమలుకు కృషి

-రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

-నీటిపారుదల శాఖ మంత్రి టి.హారీష్‌రావు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి టి.హారీష్‌రావు అన్నారు. బుధవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టిఎల్ఎఫ్) దశాబ్ది ఉత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హారీష్‌రావు మాట్లాడుతూ తమ ప్రయోజనాలను పక్కనబెట్టి తెలంగాణ ప్రజల కోరికమేరకు టిఎల్ఎఫ్ లెక్చరర్లు ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ పునర్నిర్మాణంలో కూడా లెక్చరర్లు తమవంతు బాధ్యత వహించాలని, లెక్చరర్లకు అండగా ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ ఇప్పటికే కాంట్రాక్ట్ లెక్చరర్స్, ఎయిడెడ్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల అభివృద్ధికి రూ.250కోట్లు కేటాయించడం జరిగిందని, నూతన భవానాలతో పాటు జూనియర్ కళాశాల లెక్చరర్ల సమస్యలను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది మంది లెక్చరర్స్‌లకు కనీసవేతనం అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. 500పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే రాష్ట్రంలో ఇంగ్లీష్ మాధ్యమంలో 500 గురుకుల విద్యాలయాలను కూడా నెలకొల్పబోతున్నామన్నారు. గత ప్రభుత్వాలు సమస్యలను తాత్కాలికంగా పరిష్కరించి చేతులు దులుపుకున్నారని, కానీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రం సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా టిఎల్ఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాదరావు, తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాశ్, తెలంగాణ ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు కారం రవీందర్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు పి.మురళీమనోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ ప్రధాన కార్యదర్శి యు.సిద్దేశ్వర్, యాదయ్య, రాజ్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టి.హారీష్‌రావు, చిత్రంలో దేవీప్రసాద్, ప్రకాశ్, ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి తదితరులు

రూ.2కోట్ల విలువైన ఇరిగేషన్ భూమిని కాపాడండి

సిఎంకు లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నర్సింహారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తనల్గొండ జిల్లా మేముపల్లి మండలం మొలకపట్నం గ్రామంలో జైకిషాన్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఎల్ 18, ఎల్ 19 ఉన్న భూమిని కాపాడాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డిలు సిఎంకు లేఖ రాసారు. జైకిషాన్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఎల్ 18, ఎల్ 19 అమలులో భాగంగా ఆ గ్రామంలోని తమ్మడబోయిన సోమయ్య వారి కుటుంబసభ్యులు సర్వేనెంబర్.102/4లో 2 ఎకరాలు సాదా దస్తావేజులు ద్వారా 43 సంవత్సరాల క్రితం అమ్మారు. ఆ దస్తావేజులు ఎడిబి ఎస్‌బిహెచ్ మిర్యాలగూడ తనఖా పెట్టి దానిపై లిఫ్ట్‌స్కీం ద్వారా రుణం తీసుకున్నారు. దానిలో పెద్ద గోదాము నిర్మాణం చేసి 40 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు గోదాములు రైతులు ఎరువులు, పంటలు నిల్వకు వాడుకుంటున్నారు. ఈ లిఫ్ట్ కింద 3 వేల ఎకరాలకుపైగా సేద్యం అందుతుంది. పహానిలో తమ్మడబోయిన సోమయ్య తండ్రి యాలాద్రిపై 102/ల సర్వేనెంబర్‌లో ఎ.5.38 తప్పుడుగా న మోదు అవుతుందని దృష్టిలో ఉచుకుని సదరు సోమయ్యకు భూమి లేకున్నా డాక్యుమెంట్ నెంబర్ .7434/2017 ద్వారా తమ్మ డబోయినా అర్జున్‌కు రిజిస్ట్రేషన్ చేసి దానిని తహ శీల్దార్ కార్యాలయంలో మ్యూటేషన్‌కు దరఖాస్తు చేసు కున్నారు. భూమి లేకున్నా లిఫ్ట్ గోదాము భూముని అన్యాక్రాంతానికి ప్రయత్నం చేస్తున్నాడని, వా స్తవంగా ఆ సర్వేనెంబర్‌లో రెండు ఎకరాలు పోను మిగితా కాల్వులు, బాటల కిందపోయిందని దానిని పహాణీలో మార్పు చేయలేదని, దీన్ని ఆసరాగా చేసుకుని భూమిని కాజేయాలని చూస్తున్నాడంటూ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే అక్రమంగా రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని, జైకిషాన్ లిఫ్ట్ భూముని కాపాడేందుకు ఆదేశాలు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు

హామీల ఊసేది సిపిఐ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న హామీలను బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడం బాధకరమని, తెలంగాణాలో ఒక్కసాగునీటి ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా కల్పించడబడేలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకటరెడ్డి అన్నారు. ప్రత్యేకంగా రైల్వే కోచ్‌లకు కేటాయింపులేదని, బడ్జెట్ మేడిపండులా ఉందన్నారు. గత బడ్జెట్‌లో ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు ఉపసంహారణ లక్ష్యంగా రూ.72వేల కోట్లు పెట్టుకుంటే, రూ.లక్ష కోట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఎంత వేగంగా ప్రైవేటీకరణ వైపు పరుగులు తీస్తుందో అర్థమవుతుందన్నారు. ఈ యేడాది రూ.80వేల కోట్ల పెట్టుబడులు ఉపసంహారించుకోవాలని చూస్తుందన్నారు. వ్యవసాయ రుణాలకు రూ.11లక్షల కోట్లు కేటాయించినట్లు ప్రకటించారని, గత సంవత్సరం 10లక్షల కోట్లు కేటాయించిందన్నారు. వైద్య రంగంలో మూడు పార్లమెంటు నియోజవర్గాలకు ఒక మెడికల్ కళాశాలను మంజూరీ చేస్తామన్నారు. గత నాలుగు సంవత్సరాలలో ఎందుకు గుర్తురాలేదన్నారు. రూ.5లక్షల ఆరోగ్యభీమా ఎన్నికల తాయిలం లాంటిదేనన్నారు. అచ్చే వస్తాయని వస్తాయని మురిపించిన ఏమీ చేయలేకపోవడం వల్లే పేదల్లో ప్రభుత్వంపై పెరిగిన ఆగ్రహాన్ని మరల్చేందుకు ఈ పథకం అన్నారు. కార్పోరేట్ పన్ను తగ్గించినా, మద్య తరగతి, ఉద్యోగులకు ఊరట నిచ్చే విధంగా వ్యక్తిగత ఆదాయం పన్ను స్లాబులో మార్పు తీసుకురాలేదన్నారు.

కేటాయింపులు బాగున్నాయి : బీహార్‌సిఎం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1:విద్య,వైద్యం,వ్యవసాయానికి కేటాయింపులు బాగున్నాయి. జాతీయ ఆరోగ్య బీమా పథకం వల్ల పదికోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతున్నది. ఈ పథకాన్ని అభినందిస్తున్నాం.బీమా నిరుపేదలకు దీమా: నితిన్ గడ్కరీ దేశంలోని పదికోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా కల్పించడం గొప్ప విషయమని ఇదొక చారిత్రాత్మక బడ్జెట్ అని భావిస్తున్నా. భారత్ ప్రపంచ ఆర్థికశక్తిగా పెంచే బడ్జెట్-రాజ్ నాథ్‌సింగ్ కేంద్ర మంత్రి జైట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశాన్ని ప్రపంచ ఆర్థికశక్తిగా నిలబెట్టే బడ్జెట్. పేదలు, రైతులు గిరిజనులకోసం అనేక కేటాయింపులు చేసారు. మరింతగా సంస్కరణలు తెస్తారు.

అన్ని వర్గాలకు సమన్యాయం: పియూష్‌గోయల్

సమాజంలోని అన్నివర్గాలకు న్యాయం చేకూర్చేలా బడ్జెట్ సమతూకం పాటించారు. రైతులు,పేదల ఆరోగ్యానికి పెద్దపీటవేసారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకున్నారని ప్రదాని మోడీ, ఆర్థికమంత్రి జైట్లీని అభినందిస్తున్నా.

లోక్‌సభ ఎన్నికలకోసమే బడ్జెట్-శివసేన

ఈ బడ్జెట్‌లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్రంప్రవేశపెట్టింది.జిఎస్‌టి నోట్లరద్దు, గుజరాత్ ఫలితాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ముందుకువెళ్లింది.

బడుగుల ఆకాంక్షలు నెరవేర్చేబడ్జెట్: అమిత్‌షా

రైతులు,పేదప్రజలు,మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు తీర్చేబడ్జెట్. అన్నివర్గాలప్రజలు అభివృద్ధికి దోహదపడుతుంది. దేశంలోని 40శాతం ప్రజలకు పదికోట్ల కుటుంబాలకు ఉపయోగపడే ఆరోగ్యబీమా ప్రపంచంలోనే తొలిసారిగా వస్తోంది.

కార్పోరేట్లకు అనుకూల బడ్జెట్: మాయావతి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు వ్యతిరేకంగాను, కార్పొరేట్లకు అనుకూలంగా ఉంది. లోక్‌సభ ఎన్నికలకు ముందుమోడీ చెప్పిన అచ్చేదిన్ ఏమయింది. ఎన్‌డిఎ హయాంలోపేదలు మరింత పేదలుగా మారారు. నిరుద్యోగిత మరింతపెరిగింది. ధనికులు,పేదలమధ్యఅగాథం ఏర్పడింది.

బడ్జెట్ ఎగుమతులకుసంబంధించిన చర్యలులేవు: మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం

బడ్జెట్‌లో ఎగుమతులకు సంబంధించి ఎలాంటి చర్యలు లేవు. దిగుమతులకు సంబంధించి కస్టమ్స్‌సుంకాన్ని పెంచారు. దావోస్‌లో ప్రధాని ప్రసంగాన్ని కొన్నిరోజుల్లోనే విస్మరించారు. సగటు పున్నఎల్లింపుదారుడికి ఊరటకలిగించలేదు.

గద్దర్‌తో విహెచ్ భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తపోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగడం లేదని, అన్ని వర్గాలకు న్యాయం జరిగేందుకు మళ్లీ గజ్జెకట్టి ఉద్యమించాలని మాజీ ఎంపి వి.హనుమంతరావు ప్రజాగాయకుడు గద్దర్‌ను కోరారు.

గురువారం విహెచ్ ఆల్వాల్‌లోని గద్దర్ నివాసిని వెళ్లి భేటీ అయ్యారు. నీళ్లు, నిధులు నియామకాలు, ఆత్మగౌరవం కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందని, 60ఏళ్ల పాటు ప్రజలు పోరాడి తెలంగాణ సాధిస్తే నలుగురు కుటుంబ సభ్యుల చేతిలో బంధిగా మారిందని విహెచ్ గద్దర్ వద్ద ప్రస్తావించారు. దళితులు, గిరిజనులపై దాడులు పెరిగి అణచివేత కొనసాగుతోందని, తిరబడిన ప్రజలు, నేతలపై కేసులు పెట్టి ఆకారణంగా జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. నేరెళ్లలో దళితులపై దాడులు, ఖమ్మంలో గిరిజన రైతులకు బేడీలు వేయడం, కోదండరామ్ ఇంటి తలుపులు పగులకొట్టి అరెస్టు చేశారని, మందకృష్ణ ఇంట్లో దీక్ష చేపట్టకుండా అడ్డుకుని అరెస్టు చేసి జైలుకు పంపారని ఆవేదన వెలిబుచ్చారు. ఇలాంటి అణచివేతలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన పరిస్థితి ఆసన్నమైందని దొరల రాజ్యంను తలపిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనకు చెరమగీతం పాడే విధంగా మళ్లీ గజ్జె కట్టి సామాజిక తెలంగాణ కోసం పోరాడాలని గద్దర్‌ను కోరినట్లు విహెచ్ వెల్లడించారు. తన అభ్యర్థనపై గద్దర్ సానుకూలంగా స్పందించారని సామాజిక తెలంగాణ కోసం ప్రజల పక్షాన ఉద్యమించడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు విహెచ్ వివరించారు.

తెలుగు రాష్ట్రాలకు నామమాత్రపు కేటాయింపులు

-ఆంధ్రాకు 400కోట్లు, తెలంగాణాకు 85కోట్లు

-విద్యా సంస్థలకే కేటాయింపులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1,ప్రభాతవార్తకేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు నామాత్రపు నిధులను కేటాయించారు.

ఎక్కువగా విద్యా రంగానికే నిధులు కేటాయించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు సుమారు 400కోట్లు పైగా కేటాయించగా తెంగాణాకు వంద కోట్లు కూడా కేటాయించ లేదు. నిధుల కేటాయింపులో తెలంగాణాకు అన్యాయం జరిగిందని విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రవిభజన తర్వాత ఆంధ్రాకు కంటితుడుపుగా నాధులు. వివరాలు ఇలా ఉన్నాయి.



తెలంగాణాకు కేటాయింపులు

హైదరాబాదు ఐఐటికి 75కోట్లు కేటాయించగా గిరిజన విశ్వవిద్యాలయానకి 10కోట్లు కేటాయించారు.

ఆంధ్రప్రదేశ్‌కు కేటాయింపులు

విశాఖపట్నం పోర్టుకు 108కోట్లు, పెట్రోలియం ఇన్‌స్టిట్యూట్‌కు 32కోట్లు,కేంద్రీయ విశ్వ విద్యాలయానికి 10కోట్లు,గిరిజన విశ్వ విద్యాలయానికి 10కోట్లు, ఎన్‌ఐటికి 54కోట్లు, ఐఐటికి 50కోట్లు, త్రిపుల్ ఐటికి 30కోట్లు, ఐఐఎంకు 42కోట్లు, ఐఐఎస్‌ఆర్‌కు 49కోట్లు,డిజైనింగ్ కార్పోరేషన్‌కు 19.62కోట్ల నిధులను కేటాయించారు.

ప్రకటించిన పథకాలకు కేటాయింపులేలేవు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1: కేంద్ర ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రకటించిన పథకాలకు నిధుల కేటాయింపులు లేవని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ విమర్శించారు. వ్యవసాయరంగం 12శాతం వృద్ధి చెందితే తప్ప మోడీప్రకటించిన వ్యవసాయ రాబడులు రెట్టింపు కాలేవని పేర్కొన్నారు. రైతులు, ఉపాధికల్పన, విద్య, ఆరోగ్యంకేటాయింపులపై పార్లమెంటులో ప్రత్యేక చర్చ నిర్వహించాలని కోరారు. ఆర్థికమంత్రి ప్రకటించిన పథకాలవల్ల ఎలాంటి హామీ లభించదని అన్నారు. 2022నాటికి రైతుల రాబడులు రెట్టింపుచేస్తామన్న హామీ నెరవేరేందుకు అనుకూలంగా ప్రత్యేకత లేదని, వ్యవసాయరంగ వృద్ధి 12శాతం లేని పక్షంలో హామీ అమలుసాధ్యంకాదన్నారు.

ఇది కేవలం కల్లబొల్లి హామీమా ంరతమేనన్నారు. గతంలో ఆర్థికలోటును తగ్గిస్తామని ప్రకటించారని, ప్రస్తుత బడ్జెట్‌ను చూస్తే ఆర్థికలోటు పెరుగుతూ వస్తోందని అన్నారు.

అమిత్‌షాతో తెలుగు రాష్ట్రాల బిజెపి నేతల సమావేశం

అసెంబ్లీ సీట్ల పెంపుపై చర్చ


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్ షాతో తెలుగు రాష్ట్రాల బిజెపి ముఖ్య నేతలు బండారు దత్తాత్రేయ, మురళీధర్‌రావు, లక్ష్మణ్, కంభంపాటి హరిబాబులు గురువారం న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. గురువారం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంటులో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు మొండి చేయి చూపారని ప్రతిపక్ష నాయకులతో పాటు మిత్రపక్ష నేతలు కూడా ఆరోపిస్తున్నారు. ఈనేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బిజెపి ముఖ్య నేతలు బిజెపి చీఫ్ అమిత్ షాతో భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల్లో తాజా రాజకీయ పరిస్థితులు, అసెంబ్లీ సీట్ల పెంపు..ఏపిలో రైల్వే జోన్, తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తదితర అంశాలను చర్చించారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు వ్యూహాత్మకంగానే నిధులు కట్ చేసారా!

ఆంధ్ర,తెలంగాణాలను కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకోవాలనుకుంటోందా?

అసంతృప్తితో ముఖ్యమంత్రిచంద్రబాబు,అయినా వేచిచూద్దామంటూ సర్దుబాటు

నందిగామ,ఫిబ్రవరి1,ప్రభాతవార్త: కేంద్రబడ్జెట్ ఉహాలకు రెక్కలు మొలిపించేరీతిలో ఉన్నా,తెలుగు రాష్ట్రాల కలలు తుంచేసింది. బడ్జెట్ ఆంధ్ర, తెలంగాణాలకు కేటాయింపులు అరకొర విదిలింపుగా సాగాయి.ఉభయ రాష్ట్రాలకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టాలను అనుసరించి గతంలో చేసిన ఏ వాగ్దానం ఊసులేవి బడ్జెట్‌లో లేవు.ఈ ఆర్ధిక ప్రణాళికలో ఎపి రాష్ట్రం ఎన్నో ఆశలు పెట్టుకున్న భారీ సాగునీటి పథకాలకు ఎక్కడ నిధుల కేటాయింపు జరుగలేదు. ముచ్చటకయినా పోలవరం ప్రస్తావన రాలేదు. అమరావతి రాజధాని నిర్మాణానికి నిధుల మంజూరు, విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు,అనేక భారీ ప్రాజెక్టులు,ఐటి సంస్థలు,విద్యాసంస్థల ఏర్పాటు అంశాల గురించి మచ్చుకయినా బడ్జెట్ లో ఎక్కడా జాడ కన్పించనివ్వలేదు.విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా కేంద్ర బడ్జెట్‌ను వివరిస్తూ పార్ల మెంటులో చేసిన ప్రసంగంలో దాదాపు ఆంధ్రా, తెలంగాణాల ప్రస్తావనరాలేదు.రైల్వే జోన్‌ను విశాఖకు కేటాయిస్తామని గత నాలుగేళ్ళుగా చెప్పుకొస్తున్న కేంద్రం దాదాపుగా వచ్చే ఏడాది ఎన్నికల దృష్ట్యా ఆ మాటను నేరవేరుస్తుందని తెలుగు ప్రజలు ఆశించారు.అందుకు భిన్నంగా బడ్జెట్‌లో తెలుగురాష్ట్రాల ప్రస్తావన రాలేదు. విశాఖ రైల్వేకు రూ.107కోట్లు, హైదారాబాద్ ఐఐటికి రూ.75కోట్లు కేటాయించిన అరుణ్ జెట్లీ బెంగుళూరు మెట్రోకు రూ.17వేల కోట్లు, ముంబయి సబర్బన్ రైల్వేకు రూ.17వేల కోట్లు కేటాయించి ఒక రకంగా ఆంధ్రా ఎంపీలను పార్ల మెంటులో పలచన చేసారు.విజయవాడ మెట్రో ఊసులేదు.నర్సాపురం,కోటిపల్లి రైల్వేలైను ,విజ యవాడ నుంచి రైలులైనుల విస్తరణకు రూ.900కోట్లు నిధుల కేటాయింపు,ఆయా స్టేషనుల్లో ప్లాటుఫారాల నిర్మాణం,రైల్వేస్టేషన్ల ఆధునీకరణ, విద్యా, వైద్య సంస్థలకు కొద్ది పాటి నిధుల కేటాయింపు తప్పించి ప్రణాళికలో రాష్ట్రానికి సంబంధించి అంతా పెదవి విరుపు చర్యలే.ఈ



కేంద్రమంత్రి అరుణ్‌జెట్లీ,ఇన్‌సెట్ ఎపి,తెలంగాణా ప్రభుత్వలోగోలు

నిధుల కేటాయింపు పూర్తిస్థాయిలో విడుదల అయ్యే విషయంలో అనేక అనుమానాలున్నాయి.అయితే పార్లమెంటు ఈ విషయంలో అటు టీఆర్ఎస్,ఇటు తెలుగుదేశం ఎంపీలు అసహనం వ్యక్తం చేసినా, జెట్లీ ఆర్ధిక ప్రణాళిక వెల్లడిపై అసాధారణ రీతిలో స్పందించిందిలేదు.

బడ్జెట్ ప్రకటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలు,పార్టీకి చెందిన కేంద్రమంత్రులతో వీడియో ద్వారా సమావేశమయ్యారు.అందరి అసహనాన్ని తెలుసుకున్నారు.అయితే మిత్ర ధర్మాన్ని అనుసరించి వేచి చేద్దామంటూ వారికి సర్దిచెప్పారు.నిజానికి గత నాలుగేళ్ళ రైల్వేల నిధుల కేటాయింపు విషయంలోగాని, భారీ సాగునీటి ప్రాజెక్ట్ విష యంలో కేంద్ర ఆర్ధిక ప్రణాళిక వెల్లడి సందర్భంలో జెట్లీ దాదాపు మెతుకుల విదిలింపు వైఖరిని అనుసరించారు.గతంలో ఆర్ధిక ప్రణాళిక పోలవరానికి రూ.100కోట్లు మాత్రమే కేటాయించి తన భాగస్వామ్య పక్షంగా వున్న ఆంధ్రాలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని అవమానపరిచారనే విమర్శలు ఎదుర్కొన్నారు.ఆ తరువాత మరో రూపంలో కేంద్రం పోలవరానికి నిధులు కేటాయించినా అవి ప్రాజెక్ట్ శరవేగంగా పూర్తికావటానికి ఏ మాత్రం అక్కరకు రాని స్దితిలో ఉన్నాయి. ఇదంతా గమనిస్తుంటే తెలుగు రాష్ట్రాలు తమ అస్దిత్వాన్ని చాటుకునే రీతిలో వివిద దేశాలు. అంతర్జాతీయ సంస్దల సహకారంతో రాష్ట్రాల అభ్యున్నతికి తీసుకుంటున్న చర్యలు, ప్రణాళిక విషయంలో కేంద్రం సానుకూల రీతి వ్యవ హరించటం లేదనే విషయం స్పష్టమ వుతుంది. దేశంలోని 29 రాష్ట్రాల్లో 19 రాష్ట్రాల్లో అధికారంలో వున్న భారతీయజనతాపార్టీ ఎపిలో తన భాగస్వామ్య పక్షం తెలుగుదేశంతో కలిసి అధికారంలో వుంది.తెలంగాణాలో అధికారంలో టీఆర్ఎస్ ప్రభుత్వం బిజెపితో పొత్తు కలిగి లేకున్నా,అనేక అంశాల్లో కేంద్రాన్ని ప్రత్యక్ష ంగా బల పరుస్తుంది. అయినప్పటికి కేంద్రం ఈ ఉభయ రాష్ట్రాల అభ్యున్నతితో తనకు సంబంధం లేదన్నట్లు వ్యవహారిస్తుంది.దీని వెనుక కేంద్రం వ్యూహాత్మక ఎత్తుగడ ఉందనే అభిప్రాయాన్ని విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.వాస్తవానికి ఉభయ రాష్ట్రాల్లో అభివృద్ది దిగువ స్ధాయి నుంచి ఏలా జరుగుతుందనే విషయంలో స్పష్టత లేకున్నా,విదేశీ దౌత్య వ్యవహారాలు,పెట్టుబడుల రాబడి,ఐటి,డిజిటల్ రంగాల్లో ప్రగది దిశలో అడుగులు వేస్తున్నాయి.బిజెపి పాలిత రా ష్ట్రాలో గుజరాత్ తప్పించి ఇతర రాష్ట్రాల్లో ఈ రెండు రాష్ట్రాలతో పోలిస్తే సాంకేతిక రంగాల్లో జరుగుతున్న అభివృద్ది తక్కువనే భావన ప్రజల్లో ఉంది.అంటే ఈ రెండు రాష్ట్రాల్లో అధికారంలో వున్న ప్రభుత్వాలు కేంద్రం సహకారం లేకున్నా ముందుకు సాగుతున్నాయనే భావన వ్యక్తమగుతుంది.ఈ అభిప్రాయానికి చెక్ పెట్టే క్రమంలో కేంద్రం టిడిపి,టీఆర్ఎస్ ప్రభుత్వాలను ఇరుకున పెడు తుందనే వాదన బలీయంగా ప్రచారంలో ఉంది.రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు,చంద్రశేఖర్‌లు బీహార్ ముఖ్యమంత్రి మాదిరిగా తమ చెప్పుచేతల్లోకి రావాలనే వైఖరిని కేంద్రం ప్రదర్శిస్తుందంటున్నారు.

అందుకే తె లంగా ణా,ఆంధ్ర ప్రభుత్వాలు రూ.30వేల కోట్లుకుపైగా వేర్వేరు తమతమ రాష్ట్రాల అభివృద్దికి ఆర్ధిక ప్రణా ళికలో నిధులు కేటాయింపు ప్రతిపాదనలను పంప ినప్పటికి ప్రయోజనంలేని పరిస్థితి.ఈ రెండు రాష్ట్ర ప్రభుత్వాల దూకుడుకు కళ్ళెం వేయటంతో పాటు,ప్రజల్లో కేంద్రం సహకారం లేనిదే రాష్ట్రాలు అభివృద్ది చెందవనే అభిప్రాయాన్ని బలీయంగా తీసుకుని వెళ్ళాలని కేంద్రం ప్రయత్నిస్తుందనే వాస్తవం స్పష్టంగా కన్పిస్తుంది.ఈ విషయంలో జెట్లీ తెరపై కన్పిస్తున్నా,ఆట ఆడిస్తుంది ప్రధాని నరేంద్రమోడీనే అని ఆర్ధిక నిపుణులు అంటున్నారు.తెలుగురాష్ట్రాల ప్రజలను నిరాశకు గురి చేసిన అరుణ్‌జెట్లీ ఆర్ధిక ప్రణాళిక కేటా యింపులకు సంబంధించి దేశవ్యాప్తంగా ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేసారు. గ్రామీణ, వ్యవ సాయా భివృద్దికి నేరుగా పెద్దపీట వేసిన ఆయన అనేక ప్రయోజితంశాల్లో సామాన్య మధ్య తరగతి ప్రజలపై పరోక్ష భారం వేసారు.ప్రత్యేకించి జాతీయ ఆరోగ్య సంరక్షణ పథకం వంటి పథకాలను ప్రవేశపెట్టిన కేంద్రం ఆరోగ్యసెస్‌ను నాలుగు శాతంకు పెంచటం వెనుక వైద్యాన్ని మరింత ఖరీదు చేసారనే విమర్శ ఉంది.

గత బడ్జెట్‌లో కాన్సర్ మందులు ధరలు తగ్గించినట్లు తగ్గించి జిఎస్టీ,ఇతర మార్గాల్లో వాటిని ఖరీదు చేసారు.

వచ్చే వానాకాలం నాటికి కాళేశ్వరం జలాలు

ఇరిగేషన్ శాఖ మంత్రి హారీష్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్తకరువు పీడిత యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చే వానాకాలం నాటికి కాళేశ్వరం జలాలు అందుతాయని ఇరిగేషన్ శాఖ మంత్రి హారీష్‌రావు ప్రకటించారు. ఇందుకు గానూ గంధమల్ల, బస్వాపూర్ రిజ ర్వాయర్‌ల నిర్మాణ పనులను వేగవంతం చే యాలని అధి కారులను ఆదేశించారు. గురువారం జలసౌధలో యాదాద్రి జిల్లాలో చేపట్టిన కాళేశ్వరం ప్యాకేజీ 15,16 పనులను మంత్రి సమీక్షించారు. గంధమల్ల రిజర్వాయర్ పూర్తికాకపోయినా డిస్ట్రిబూటరీ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. మూడు డిస్ట్రిబ్యూటరీ పనులను పూర్తిచేసే వాటి ద్వారా 100 చెరువులు నింపి యాదాద్రి జిల్లాలోని గంధమల్ల ప్రాంతంలో కనీసం 21వేల ఎకరాలకు సాగునీటి ఇవ్వవచ్చునని తెలిపారు. ఇంకా ప్రయత్నిస్తే దాదాపు 40వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ డిస్ట్రిబ్యూటరీ పనుల కోసం భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలన్నారు. వారం, పది రోజుల్లో భూసేకరణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. వచ్చే మూడు నెలల్లో డిస్ట్రిబ్యూటరీల పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. స్ట్రక్చర్ల నిర్మాణాలు పూర్తిచేయాలని ఆదేవించారు. గంధమల్ల రిజర్వాయర్ పనులకంటే డిస్ట్రిబ్యూటరీల పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఇరిగేషన్ అధికారులను హారీష్‌రావు కోరారు. గంధమల్ల చుట్టుపక్కల ఎన్ని గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి, ఎంత ఆయకట్టుకు సాగు నీటిని అందించవచ్చునో ఇరిగేషన్ సిబ్బంది వెంటనే వివరాలు ఇవ్వాలన్నారు. మల్లన్నసాగర్ నుంచి గంధమల్ల వరకు 35 కిలోమీటర్ల పొడవునా కాలువ తవ్వకం జరగవలసి ఉందన్నారు. ఈప్రధాన కాలువ పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఇందులో 20కిలోమీటర్లు సిద్దిపేట జిల్లా పరిధిలో ఉండగా, మరో 15 కిలోమీటరుల యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నాయి, మల్లన్నసాగర్, గంధమల్ల మధ్య త్వరలో తాను పర్యటిస్తానని హారీష్‌రావు తెలిపారు. కాలువ కట్ట పనుల పురోగతిని పరిశీలిస్తానని ఆయన తెలిపారు. కెనాల్ వెంట క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని చెప్పారు. బస్వాపూర్ దగ్గర ప్యాకేజీ 16లో ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీల పనుల వేగవంతం చేయాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గొంగడి సునీతరెడ్డి, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, ఇరిగేషన్ ఈఎన్‌సి మురళీధరరావు, కాళేశ్వరం సిఈ హరిరాంలు పాల్గొన్నారు.



గురువారం సాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూన్న మంత్రి లోకేష్

టెక్నాలజీ వినియోగంలో రాష్ట్రం నంబర్‌వన్

ప్రజల సంతోష సూచికపై దృష్టిపెట్టాం

కెపిఎమ్జి సిలికాన్ వ్యాలీ సమావేశంలో మంత్రి నారా లోకేష్

అమరావతి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్‌వన్‌గా నిలిచామని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.అమెరికాలోని సాన్‌ఫ్రాన్సిస్కోలో కెపిఎమ్జి సిలికాన్ వ్యాలీ ఎగ్జిక్యూటివ్స్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని వివిధ సంస్థల ప్రతినిధులను ఆహ్వానించారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో నీటికొరతలేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీని వలన ప్రపంచంలోనే అతిపెద్ద కార్ల కంపెనీల్లో ఒకటైన కియో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీని పెద్దఎత్తున వినియోగిస్తున్నామని తెలిపారు. రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామని, ప్రజల సంతోష సూచికపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఐఓటి, బిగ్‌డేటా, అనలిటిక్స్ ద్వారా వివిధ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పత్తి పంట వేస్తే నష్టం వస్తుంది అని తెలిసి ముందుగానే రైతులను పత్తిపంట వెయ్యకుండా ఆపగలిగామ న్నారు. దీని వలన రైతులకు నష్టం

నాలుగేళ్ళలోప్రభుత్వం ఒరగబెట్టిందేమీలేదు : రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1:గడచిన నాలుగేళ్లలో ప్రభుత్వం కేవల ఫ్యాన్సీ పథకాలతోనే కాలం గడిపిందని, వీటివల్ల దేశ యువతకుఎ లాంటి ఉపాధి కల్పించలేకపోయింది. కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ ధ్వజమెత్తారు. కేవలం వాగ్దానాలుమాత్రమే గడచిన నాలుగేళ్ళ చేసిందని, ఇంకా కేవలం ఎన్‌డిఎకు ఒక ఏడాది మాత్రమేమిగిలి ఉందన్నారు. నాలుగేళ్ళ గడిచిపోయాయి. ఇక రైతులకు గిట్టుబాటుధరలపై ఇచ్చిన హామీ ఇప్పటికీ మిగిలి ఉంది. కేవలం ఫ్యాన్సీ పథకాలతోనే ప్రజలను మభ్యపెడుతోంది. ఎలాంటి మ్యాచింగ్ బడ్జెట్‌లు లేవు. యువతకు ఎలాంటి ఉద్యోగాలులేవు.

ఇక ఏడాదికాలంలో హామీలు నిలబెట్టుకుటుందా?కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే రాజకీయ సన్యాసంవంద సీట్లు రాకపోతే కెసిఆర్ కుటుంబం సన్యాసం తీసుకుంటుందా

పైరవీలతోనే వేరుశెనగ కాయల కొనుగోలు

- పక్షం రోజులుగా గోడౌన్ వద్దే పడిగాపులు.. సంచుల కొరతతో నిరీక్షణ
- మౌలిక వసతుల లేమితో ఇబ్బందులు పడుతున్న వైనం

దృష్టిసారించని జిల్లా అధికారులు

రాప్తాడు, జనవరి 27 ప్రభాతవార్తకరువు జిల్లా అనంతపురం రైతులకు వేరుశెనగ పంట ప్రధానాధారం. రాష్ట్రంలోనే అత్యధికంగా సాగుచేసే వర్షాధార పంట.. వర్షం వచ్చి పంట పండితే అమ్ముకునేందుకు నానా కష్టాలు.. వర్షం రాకపోతే కరువులతో అప్పుల ఊబిలోకి కూరుకుపోతారు. ఏదేమైనా అనంత రైతులకు అష్టకష్టాలు తప్పడం లేదు. పంట పెట్టుబడికి అప్పోసప్పో చేసి ఖరీఫ్‌లో వర్షం వచ్చిన వెంటనే సాగు చేసుకుంటారు. దుక్కి దున్నడం నుంచి పంట నూర్పిడి చేసి ఇంటికి తరలించే వరకు ఒకటే కష్టాలు. విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీల ఖర్చులు అన్నీ తడిసి మోపిడై.. అరుగాలం కష్టపడితే అమ్ము కునేందుకు అష్టకష్టాలు. ప్రభుత్వం ఈ ఏడాది తూకాల్లో మోసాన్ని అరికట్టడానికి, దళారుల చేతిలో మోసపోకుండా మద్దతు ధర క్వింటాలు రూ.4450లతో ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 14 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలకు రైతులు రెవెన్యూ ధృవీకరణ పత్రాలతో వేరుశెనగ కాయలు తీసుకురావాల్సి ఉంటుంది. రాప్తాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి పక్షం రోజుల కిందట వేరుశెనగ కాయలు తెచ్చినా సీనియార్టీ ప్రకారం టోకెన్ల పంపిణీ ప్రక్రియలో అన్యాయం జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. రాప్తాడులో శుక్రవారం వరకు మొత్తం 620 టోకెన్లు ఇవ్వంగా ఇప్పటి వరకు 20,286.35 క్వింటాళ్ల కాయలను తూకాలు వేసి కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన కాయల బస్తాలతో గోడౌన్ నిండిపోవడంతోపాటు ఖాళీ సంచులు సైతం ప్రభుత్వం నుంచి రాలేదని తెలుస్తోంది. దీంతో దూరప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో తెచ్చిన కాయలు గోడౌన్ వద్దే లాట్‌గా నిల్వ చేసుకొని సంచుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన వాటిలో 13557.6 క్వింటాళ్ల కాయలను ఇతర ప్రాంతాల్లోని గౌడౌన్లకు తరలించారు. ఇదిలా ఉండగా రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు



గోడౌన్ వద్దకు వాహనాల్లో తీసుకొస్తున్న వేరుశెనగ కాయలు

చేసిన వ్యాపారులు, మిల్లర్లు గౌడౌన్ నిర్వహకులతో కుమ్మక్కై తూకాలు వేస్తూ తమను నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోతున్నారు.

పైరవీలకు పెద్దపీట: ఫోన్ల ద్వారానే లాబీయింగ్.. అష్టకష్టాలు పడి వాహనాలను బాడుగకు తీసుకొని వేరుశెనగ కాయలను గోడౌన్‌కు తీసుకొచ్చినా కనీసం 10 రోజులకు పైగా నిరీక్షించాల్సి వస్తోందని రైతులు అవేదన వ్యక్తంచేస్తున్నారు. మరోపక్క అధికార పార్టీ నాయకులు, పలుకుబడి ఉన్న నేతలు ఫోన్లలో పైరవీలు చేస్తూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతుల కాయలు సైతం వెనువెంటనే కొనుగోలు చేస్తూ స్థానిక రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని అగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో, అనంతపురం రూరల్ మండలంలోని ఉన్న ఓ గ్రామానికి సరాసరి త్రాసు , ఖాళీ బస్తాలు తీసుకెళ్లి తూకాలు వేసేసి లారీ కాయలకు బిల్లులు వేసి అటునుంచే లారీని తరలించేశారని రైతులే చెప్తున్నారు. ఇలా అయితే ఇక తమ వేరుశెనగ కాయలు తూకాలు వేసి అము ్మకునేందుకు ఇంకెన్ని రోజులు నిరీక్షించాల్సి వస్తుందోనని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శింగనమల, కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి, రామగిరి, అత్మకూరు, నార్పల, బత్తల పల్లి మండలాల నాయకులు ఒత్తిడులు వస్తున్నాయని తామేం చేయగలమని గోడౌన్ నిర్వహకులు చెప్పకనే చెబుతున్నారు. ఎవరినీ కాదన లేకపోతున్నామని చెప్తున్నారు. మరోపక్క పది రోజుల నుంచి గౌడౌన్ వద్దకు కాయలు తీసుకొచ్చామని టోకెన్లు ఇవ్వగా తూకాలు వేసే వరకు లాట్‌లుగా వేసుకొని రాత్రింబవళ్లు కాపలాగా ఉండాల్సి వస్తోందని, కనీసం విశ్రాంతి తీసుకోవడానికి స్థలం లేకపోవడం దారుణమని రైతులు అరోపిస్తున్నారు. అదేవిధంగా మూడు పూటలా భోజనానికే రూ.200ఖర్చు అవుతోందని అవేదనను వెళ్లగక్కుతున్నారు.

వారం రోజుల నుంచి గోడౌన్ వద్దే పడిగాపులు కాస్తున్నా..

నరసింహులు, రామనేపల్లి, రైతు

తాను పండించిన వేరుశెనగ కాయలను తీసుకొచ్చి వారం రోజులవుతోంది. ఇక్కడికొస్తే సంచుల కొరత ఉందని.. ఖాళీలు సంచులు వచ్చే వరకు అగాల్సిందేనని అధికారులు నిర్వహకులు చెప్తున్నారు. ఇక్కడ కనీస మౌలిక సదుపాయాలు కూడా కరువయ్యాయి. అర్నెళ్లపాటు కష్టపడినా అమ్ముకునేందుకు నానాపాట్లు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఖాళీ సంచులు అందుబాటులో ఉంచి తమ బాధలు తీర్చాలి.

బి.నారప్ప, బత్తలపల్లి రైతు

తమ గ్రామం బత్తలపల్లి. వేరుశెనగ కాయలు ఎక్కడైనా అమ్ముకోవచ్చని వచ్చా. గోడౌన్ వద్దకు 19వ తేదీ 153 బస్తాలను బాడుగ వాహనంలో తీసుకొచ్చాను. తీరా టోకెన్ కోసం వరుసలో నిలబడితే ఇప్పటికే 620 దాటినాయి. తన కాయలను ఎప్పుడు కొంటారో.. అర్థం కావడం లేదు. మరోపక్క ఖాళీ సంచులు లేవంటున్నారు. పైనోళ్లు సంచులు పంపితే మేము తొందరగా తూకాలు వేసి బిల్లులు తీసుకుపోతాము.

రైతులు పడుతున్న ఇబ్బందులతోపాటు ఫోన్లలో లాబీయింగ్ చేస్తూ రాత్రికి రాత్రే బయట నుంచి కాయలను తూకాలు వేసి తరలిస్తున్నారని బుక్కచెర్ల బుక్కచెర్ల సొసైటీ సీఈఓ నారాయణను ప్రశ్నిస్తే అలాంటిదేమీ లేదని.. రైతులకు టోకన్ల ప్రకారమే తూకాలు వేస్తున్నామన్నారు. ఇప్పటివరకు అయిల్‌ఫెడ్ నుంచి 57961 ఖాళీ సంచులు వచ్చాయి. 38736 బ్యాగుల్లో వేరుశెనగ కాయలను తూకాలు వేశాము. ఇంక 19225 ఖాళీ సంచులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే రైతులకు ఇచ్చిన టోకెన్లకు సైతం తక్కువ వస్తాయి. రైతులు చూస్తే తమపై అగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మరో వారం రోజులపాటు రైతులు గోడౌన్ వద్దకు కాయలు తీసుకురావద్దని సూచించారు.

చెమటోడ్చినా కన్పించని ఫలితం

మరుగుదొడ్ల నిర్మాణంలో సిఎం జిల్లా 8వ స్థానం

చిత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ముఖ్యమంత్రి సొంత జిల్లా చిత్తూరు రాష్ట్ర స్థాయిలో ఎనిమిదవ స్థానంలో నిలిచింది. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి జిల్లాను ప్రథమ స్థానం నిలపడానికి కలెక్టర్ ప్రద్యుమ్న గత ఆరు నెలలుగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. రాష్ట్ర స్థాయిలో పశ్చిమగోదావరి జిల్లా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు 98 శాతం పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. కృష్ణా జిల్లా రెండవ స్థానం, నెల్లూరు జిల్లా మూడవ స్థానం, ప్రకాశం జిల్లా నాల్గవస్థానం, తూర్పు గోదావరి జిల్లా ఐదవ స్థానం, గుంటూరు జిల్లా ఆరువ స్థానం, కర్నూలు జిల్లా ఏడవ స్థానంలో నిలిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లా చిత్తూరు రాష్ట్ర స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఎనిమిదవ స్థానంలో నిలిచింది. అలాగే విశాఖపట్నం, విజయనగరం, కడప, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాలో చిత్తూరు జిల్లా కంటే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో వెనుకబడి వున్నాయి. చిత్తూరు జిల్లాలో 3.48 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను అధికారులు మంజూరు చేశారు. ఇందులో ఇప్పటి వరకు 1.61 లక్షల మరుగుదొడ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తి చేయగలిగారు. మిగిలిన మరుగుదొడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో వున్నాయి. చిత్తూరు జిల్లా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో వెనుకబడి వుండటంతో జిల్లాను అగ్రస్థానంలోకి తీసుకెళ్ళాలని నిర్ణయించిన కలెక్టర్ ప్రద్యుమ్న గత ఆరు నెలలుగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై దృష్టి సారించారు. ప్రభుత్వ ఇతర సంక్షేమ పథకాలను ప్రక్కన పెట్టి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై పూర్తి దృష్టి కేంద్రీకరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లు, సమీక్షా సమావేశాలు నిర్వహించి ఒత్తిడి పెంచడంతో క్షేత్ర స్థాయిలో కొన్ని మండలాల్లో అధికారులు తప్పుడు లెక్కలు చెప్పడం ప్రారంభించారు. పై స్థాయి నుండి క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి పెరగడంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో అక్రమాలు జరిగాయి. ఇప్పటికే కలెక్టర్ ప్రద్యుమ్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో అ క్రమాలు జరిగాయని తేలడంతో పాకాల ఎంపిడిఓపై సస్పెన్షన్ వేటు వేశారు. గత ఆరు నెలలుగా నియోజకవర్గ స్థాయి స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులు, తహసిల్దార్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు, ఉపాధి సిబ్బంది పూర్తి స్థాయి దృష్టి సారించినా కలెక్టర్ నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోలేదు. జిల్లాలోని కొన్ని మండలాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు బాగా జరుగుతుండగా కొన్ని మండలాల్లో ఏ మాత్రం నిర్మాణాలు జరుగడం లేదు. జిల్లా స్థాయి అధికారుల సైతం బాగా జరుగుతున్న మండలాల్లో మరిన్ని పనులు చేయాలని క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందిపై ఒత్తిడి పెంచుతున్నారు. అయితే అదే సమయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడ్డ మండలాలపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ద చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో కలెక్టర్ ప్రదు ్యమ్న మార్చి నెలాఖరు నాటికి జిల్లాను ఓపెన్ డెఫకేషన్ ఫ్రీ జిల్లాగా డిక్లేర్ చేయాలని పట్టుదలతో ముందుకు సాగుతున్నాయి. జిల్లాను ఓడిఎఫ్ జిల్లాగా తీర్చిదిద్దడానికి ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. అయితే గత ఆరు నెలలుగా జిల్లా అధికార యంత్రాంగం, జిల్లాలో ఇప్పటి వరకు 46 శాతం నిర్మాణాలు మాత్రమే పూర్తి చేశారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు

అమరావతి, ఫిబ్రవరి1 ప్రభాతవార్త: అందరికీ ఆరోగ్యం అనేదే ప్రభుత్వం విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. వైద్య రంగంలో సంస్కరణలు చేపట్టి సామాన్య, మధ్యతరగతివారికి మెరుగైన వైద్యం అందిస్తున్న రాష్ట్రం దేశంలో మనదేనని ఆయన అన్నారు. గురువారం ఉదయం ఉండవల్లి నివాసం సమీ పంలోని సమావేశ మందిరం నుంచి టెలి అఫ్తమాలజీ సేవలను ముఖ్యమంత్రి ప్రారంభిం చారు. రాష్ట్రవ్యాప్తంగా 115ముఖ్యమంత్రి ఐ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు. నేషనల్ క్యాలిటీ అస్యూరెన్స్ స్టాండర్ట్స్ సాధించిన విజయనగరం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, ఒంగోలు ఆసుపత్రులకు ధృవీకరణ పత్రాలను అందించారు. మాతృ మరణాలు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సేవలకు కొనసాగింపుగా తల్లి సంరక్షణ పేరుతో ఒక మొబైల్ అప్లికేషన్‌ను ముఖ్యమంత్రి ఆరభించారు. పీపీపీ విధానంలో ముఖ్యమంత్రి ఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. కాంపిటీషన్ బిడ్‌లో ఎంపికైన అపోల్ ఆస్పత్రి వీటి నిర్వహణ చేపడుతుంది. 13జిల్లాలలో 115కేంద్రాలు తొలుత ఏర్పాటు కానున్నాయి. వీటి ద్వారా 100 శాతం ఆన్‌లైన్ సేవలను అందిస్తారు. రోగి వేలిముద్ర ఆధారంగా ఈ ప్రక్రియ జరుగుతోంది. రోగికి ఆ వివరాలు అవసరమైనప్పుడు తిరిగి అందిస్తారు. గ్లకోమా తరహా కంటి పరీక్షలన్నీ ఉచితంగా అందిస్తారు. కళ్లజోళ్లు ఉచితంగా సరఫరా చేస్తారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి, తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట ఆసుపత్రుల వైద్యులతో ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వీడియోకాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు. 2020నాటికి రాష్ట్రంలో ఉన్న అందత్వం శాతాన్ని 0.3కి తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఆరోగ్య పరిరక్షణలో సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది బాధ పడుతున్నారని, వారి సంపాదనలో అత్యధిక భాగం ఆసుపత్రులు, మందులకే ఖర్చు చేస్తు న్నారని అన్నారు. ఈ దుస్థితికి గమనించి అధికా రంలోకి రాగానే వైద్య రంగంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి వినూత్న కార్యక్రమా లను అమలుచేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రూ.2.5లక్షల విలువైన వైద్యసేవలను అందిస్తున్నాం. రూ.14వందలకే మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నాం. ఆరోగ్య రక్ష తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్,మహాప్రస్థానం వంటి అనేక కార్యక్రమాలు సమర్ధంగా అమలుచేస్తు న్నామని ముఖ్య మంత్రి చెప్పారు.దారిద్ర్యరేఖ దిగువన ఉన్నావారు నెలకు రూ.100కడితే ఆరోగ్యరక్ష కింద రూ.2లక్షల వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో తగిన అవగాహన లేక ఆరోగ్య



గురువారం అమరావతిలో సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

సమస్యలు తెచ్చుకుంటున్నవారి కోసం 28కేటగిరిలలో 365రోజులు వైద్యసేవలు అందించ డానికి ఏర్పాట్లు చేశామన్నారు. 30సంవత్సరాలు పైబడిన మహిళలకు మాస్టర్ హెల్త్ కార్డులు అందించి కేన్సర్, కంటిచూపు సమస్యలపై వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. దీనికోసం 1200మంది ఎఎన్ఎమ్‌లకు అవసరమైన శిక్షణ ఇప్పించామని చెప్పారు. చంద్రన్న చికిత్స ద్వారా 1200గ్రామాలలో సమర్ధంగా చికిత్సలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరమే లేకుండా ఏరియా, జిల్లా, వైద్య విశ్వవిద్యాలయాల ఆసుపత్రులలో సూపర్‌స్పెషాలిటీ సేవలను అందిస్తున్నామని గుర్తుచేశారు. ప్రభుత్వాసుపత్రు లను కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా అభివృద్ధి చేశామనితెలిపారు. టెలీరేడియాలజీలో భాగంగా స్కానింగ్‌లు, ఎక్స్‌రేటు ఉచితంగా అందిస్తున్నామన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్థులకోసం 18డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రూ.2500 పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. స్వస్థ్య వాహిని కింద 12వేల మంది వైద్య విద్యార్థులు గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు

ఉద్విగ్న భరిత క్షణాల మధ్య గద్దెను చేరిన సమ్మక్క

మేడారం నుండి అచ్యుత రఘునాథ్ లక్ష్మీనారాయణ

మధుర క్షణాల ఘట్టం రానే వచ్చింది. అద్భుత ఉద్విగ్న ఘట్టానికి తెరలేచింది. అశేష భక్తజనుల కొంగుబంగారం.. ఆదివాసీల ఇలవేల్పు.. ఆత్మవిశ్వాసానికి, సాహసానికి ప్రతిరూపమై ప్రాణత్యాగం చేసిన మేడారం సమ్మక్క గురువారం గద్దెపై కొలువుదీరింది. కుంకుమ భరిణ ప్రతి రూపంలో పోరుబిడ్డను గద్దెపైకి తీసుకువచ్చారు. ఆ మహామ తల్లి పోరుబిడ్డ సమ్మక్క రాకకోసం వేయి కళ్లతో ఎదురుచూసిన అశేష భక్త జనం ఆ తల్లిని చూడగానే ఒక్కసారిగా భక్తి పారవశ్యంతో తన్మయత్వం చెందారు. భక్తకోటి పరవశించి పులకరించింది. సారలమ్మను బుధవారం గద్దెపైకి ప్రతిష్ఠించడంతో మహాజాతర తొలిఘట్టానికి అంకు రార్పణ జరగగా.. గురువారం సమ్మక్క తల్లిని భక్తుల దర్శనార్థం మేడారం గద్దెపైకి తీసు కురావడంతో జాతర ప్రధానఘట్టం ఆవిష్కృతమైంది.

అధికార లాంఛనాలతో సమ్మక్క తల్లికి ఘన స్వాగతం

చిలకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని అధికార లాంఛనాలతో గద్దెపైకి తీసుకువచ్చారు. సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే ప్రక్రియ గురువారం సాయంత్రం ఆరంభమై రాత్రి వరకూ కొనసాగింది.



గురువారం జాతరను పరిశీలిస్తున్న తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

గురువారం సాయంత్రం 6-15 గంటలకు చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లి కుంకుమ భరిణ రూపంలో బయలు దేరింది.

భారీ భద్రతా ఏర్పాట్ల నడుమ కొలువు దీరిన పోరుబిడ్డ...

కాగా, సమ్మక్కను తీసుకువచ్చే క్రమంలో పోలీసు అధికారులు ఎన్నడూ లేని విధంగా భారీ భద్రతా చర్యలు చేపట్టారు. వందలాది మంది పోలీసు బలగాలను రక్షణగా ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది అనుభవం కలిగిన పోలీసులను నియమించారు. పూజారులు ఆ తల్లిని గద్దెలపై ప్రతిష్ఠించడంతో ఈ మహాజాతర ప్రధానఘట్టం సాక్షాత్కరించింది. కాగా, సమ్మక్క తల్లి గురువారం రాత్రి గద్దెపైకి ఏతెంచగానే అశేష భక్తజనం గద్దెల

జోరుగా మొక్కుల చెల్లింపులు

మేడారానికి ఛత్తీస్‌గఢ్ సిఎం రాక

గద్దెలపైకి భక్తుల కొబ్బరికాయలు విసిరివేతతో తృటిలో తప్పిన ప్రమాదం

సారలమ్మను దర్శించుకోకుండానే వెనుదిరిగిన వైనం

వద్ద తల్లీబిడ్డలకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. తల్లులను తీసుకురావడంలో ఓ అద్వితీయమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని గిరిజన పూజారులు చెబుతున్నారు. ఆదివాసీ గిరిజన సంస్కృతి ఆచార వ్యవహారాలకు అద్దంపట్టే మేడారం మహాజాతర అతి వైభవంగా సాగుతోంది. కాగా, మేడారంలో జాతర ఉత్సవాల ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాల కల్పన వంటి ఏర్పాట్లను ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపి సీతారాంనాయక్‌లు గత మూడు రోజులుగా మకాం వేసి జాతరలో పర్యటిస్తూ.. భక్తులను కలిసి ఏర్పాట్లపై తెలుసుకుంటూ పర్యవేక్షిస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్ సిఎం రమణ్‌సింగ్ దర్శనం నేపథ్యంలో తోపులాట...

కాగా, సమ్మక్క - సారలమ్మ జాతర నేపథ్యంలో తల్లుల దర్శనార్థం ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్ గురువారం మేడారానికి విచ్చేశారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో విచ్చేసిన ఆయనకు తెలంగాణ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి సీఎం రమణ్‌సింగ్ మొదట సమ్మక్క గద్దె వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపిన ఆయన నిలువెత్తు బంగారం సమర్పించుకున్నారు. అయితే సీఎం తల్లుల దర్శనార్థం విచ్చేసిన సమయంలో గద్దెల వద్ద క్యూలైన్లలో భక్తుల రద్దీ ఉండడంతో కొందరు భక్తులు కొబ్బరి కాయలు విసిరివేయగా తృటిలో ఆయనకు ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన సీఎం వ్యక్తిగత భద్రతా సిబ్బంది పక్కకు తీసుకువెళ్లారు. దీంతో ఆయన సారలమ్మను దర్శించుకోకుండానే వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ సీఎం వెంట ఆ రాష్ట్ర విద్యాశాఖమంత్రి కేదారి కశ్యప్, అటవీశాఖ మంత్రి మహేశ్ గగ్డే, ఆయన ఓఎస్‌డి ఓపి గుప్త, తదితరులు ఉన్నారు.

- సీఎం సిఎం డౌన్ డౌన్ అంటూ బిజెపి శ్రేణుల నినాదాలు...

సమ్మక్క -సారలమ్మ తల్లుల దర్శనార్థం మేడారం విచ్చేసిన ఛత్తీస్‌గఢ్ సీఎం రమణ్‌సింగ్ భద్రతా కారణాలు, తోపులాట దృష్ట్యా సారలమ్మను దర్శించుకోకుండానే వెనుదిరిగిన నేపథ్యంలో బిజెపి శ్రేణులకు ఆగ్రహం తెప్పించింది. ఛత్తీస్‌గఢ్ సీఎం వచ్చిన నేపథ్యంలో సరైన భద్రత కల్పిచడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమయ్యారని బిజెపి నేతలు ఆరోపిస్తూ ఆగ్రహించి గద్దెల వద్ద వాగ్వివాదానికి దిగడంతో కొద్ది సేపు తోపులాట జరిగింది.' సీఎం కేసీఆర్ డౌన్ డౌన్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

నేడు వనదేవతలకు మొక్కుల సమర్పణ...

కాగా, నేడు శుక్రవారం తల్లులకు మొక్కులు సమర్పిస్తారు. వివిధ ప్రాంతాల నుండి వనదేవతల దర్శనార్థం విచ్చేసిన అశేష భక్తజనులు.. గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క - సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు. జంపన్న వాగులో అభ్యంగస్నానమాచరించిన అనంతరం అమ్మలను దర్శించుకుంటారు.

ఎర్ర దొంగలు దొరికారు

మల్లెంకొండ అడవుల్లో ఆరుగురు స్మగ్లర్ల అరెస్ట్

రూ.3కోట్ల విలువైన 138 దుంగలు స్వాధీనం

క్రైం ఓఎస్డీ విఠలేశ్వర్ వెల్లడి

నెల్లూరుక్రైం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: ఎర్రచందనం స్మగ్లర్ల ముఠా గుట్టును పోలీసులు రట్టుచేశారు. స్మగ్లింగ్ రంగంలో అతి పెద్ద ముఠాగా పేరొందిన స్మగ్లర్లను చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకున్నారు. స్మగ్లర్లు పోలీసులపై తిరగబడే ప్రయత్నం చేసినప్పటికీ పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురు అంతర్‌రాష్ట్ర తమిళనాడుకు చెందిన స్మగ్లర్లను అరెస్ట్‌చేశారు. వారి వద్ద నుండి రూ.3కోట్లు విలువచేసే 138 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే స్మగ్లర్ల వద్ద ఒక స్కార్పియో, ఇన్నోవా, మోటార్‌సైకిల్‌తోపాటు 20 సెల్‌ఫోన్లు, 5వేల 600 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఉమేష్‌చంద్రకాన్ఫెరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో క్రైం ఓఎస్డీ విఠలేశ్వర్ వివరాలను వెల్లడించారు. అనంతసాగరం మండలం మల్లెంకొండ అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు, అటవీశాఖ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించామన్నారు. వెలుగొండ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను చెన్నైకు తరలిస్తున్నారన్నారు. చెన్నై నుండి కంటైనర్ల ద్వారా విదేశాలకు దుంగలు ఎగుమతి అవుతున్నాయన్నారు. స్మగ్లర్లను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పుడు వారు వాహనంతో ఢీకొట్టే ప్రయత్నంతోపాటు కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడ్డారన్నారు. పట్టుబడిన వారితో సంబంధాలున్న స్మగ్లర్ల కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలను ముమ్మరం చేశామన్నారు. తమిళనాడుకు చెందిన రవేక్ కులాంతైరాజ్ అలియాస్ రాజు, తమీమ్ అన్సారీ అలియాస్ తమీమ్ భాయ్ అలియాస్ శంకర్, సయ్యద్ అబ్దాహీర్ అలియాస్ ఆబు దాహిర్, సయ్యద్ ఇబ్రహీం అలియాస్ ఖాశిం, ఎఆర్ ఇక్బాల్, నాగూర్ గనిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఓఎస్డీ తెలిపారు.

ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలించే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని క్రైం ఓఎస్డీ విఠలేశ్వర్ హెచ్చరించారు. వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్మగ్లర్ల ఆస్తులను కూడా సీజ్ చేస్తామన్నారు. జిల్లాలో గత ఏడాది 34 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు నమోదుచేయడంతోపాటు 549 మంది స్మగ్లర్లను అరెస్ట్‌చేసి రూ.16కోట్లు విలువచేసే దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 10 కేసులు నమోదుచేసి 40 మందిని అరెస్ట్‌చేశామన్నారు. 4.7 టన్నుల దుంగలను సీజ్‌చేశామన్నారు. స్మగ్లర్లకు సంబంధించిన సమాచారాన్ని 9390777727 నెంబర్‌కు తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



దొంగిలించిన ఎర్ర చందనాన్ని పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్ పోలీసులు, అటవీశాఖ అధికారులు

తిరుమలలో తగ్గిన భక్తులు

తిరుమల,ఫిబ్రవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో భక్తులు తగ్గుముఖం పట్టారు. గురువారం ఉదయం నుంచి భక్తుల సంఖ్యఓమోస్తరుగా వున్నారు. గురువారం సాయంత్రానికి వైకుంఠం-2లో 6కంపార్టుమెంట్లు భక్తులు వుండి సర్వదర్శనానికి 4గంటలు సమయం పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 40,791వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపుల్లో 2.83 కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.



తలనీలాల విక్రయంద్వారా రూ.25.33కోట్ల ఆదాయం

తిరుమల,ఫిబ్రవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించిన తలనీలాల ఈ వేలంలో టిటిడికి 25.33కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు పర్యవేక్షణలో గురువారం నిర్వహించిన నిర్వహించిన ఈ వేలంలో మొదటి, రెండు,మూడు.నాలుగు,ఐదు,తెల్లవెంట్రుకలు తలనీలాల రకాల ఈ వేలంలో మొత్తం 50,400కిలోల తలనీలాలు వేలం జరిగాయి.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలి

కేంద్ర ఎన్నికల ఐటీ డైరెక్టర్ వివిఎస్ శుక్లా

ప్రభాతవార్త - ప్రతినిధి, పెద్దపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని, కేంద్ర ఎన్నికల ఐటీ డైరెక్టర్ వీఎస్ శుక్లా అన్నారు. ఈ.ఆర్.ఓ నెట్ పై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన గురువారం ఎన్నికల కమీషన్ న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అయిన దేవసేన జిల్లాలోని జేసీ చాంబర్ నుండి పాల్గొన్నారు. ఎన్నికల ఐటీ డైరెక్టర్ వీఎస్ శుక్లా మాట్లాడుతూ దేశంలో 18సంllలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, ఓటర్ నమోదు కార్యక్రమం పాదర్శకంగా చేపట్టాలని, నకిలీ ఓట్లను ఒకే వ్యక్తికి రెండుచోట్ల ఓటు ఉండడం వంటి సమస్యలను జాతీయ ఎన్నికల కమీషన్ ఈ.ఆర్.ఓ నెట్‌లో తయారు చేసి పాదర్శకంగా ఓటరు నమోదు కార్యక్రమం జరుపుతుందని తెలిపారు. 18 నుండి 21సంllల వయస్సు గల అభ్యర్థులకు ఓటరుగా



గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తున్న కేంద్ర ఎన్నికల ఐటీ డైరెక్టర్ వీఎస్ శుక్లా

నమోదు చేసుకుంటే వారి వద్ద నుండి వయస్సు ధృవీకరణ పత్రంతో నమోదు చేసుకోవాలని, 22సంllల పైబడిన వారి నుండి డిక్లేరేషన్ తీసుకోవాలని, వారి వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఈ.ఆర్.ఓ నెట్‌లో భద్రపరచాలని తెలిపారు. ఎక్కువ మంది ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే విధంగా ఉంటే ఈ.ఆర్.ఓ నెట్‌లో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫారం-6 కొత్త ఓటరు నమోదుకు లేదా ఓటరు ప్రాంతం బదిలీకి ఫారం -6ఎ విదేశీ ఓటర్ల కోసం నమోదు చేయడానికి ఉందని దానిలో పాస్‌పోర్ట్ నెంబర్ వ్యాలిడిటీ జాగ్రత్తగాగమనించాలని,ఫారం-7ఎన్నికల గుర్తింపు కార్డులో ఉన్న అభ్యంతరాలను తెలియజేయడానికి ఫారం-8 వ్యక్తిగత సమాచారం సరిచేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ.ఆర్.ఓ నెట్‌లో ముఖ్య ఎన్నికల అధికారి, డాటా ఎంట్రీ ఆపరేటర్లు వారి భాధ్యతలు నిర్ధేశించే విధంగా ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్తుల వివరాలు మొత్తం ఈ.ఆర్.ఓ నెట్‌లో అప్‌లోడ్ చేయాలని, దీనికి డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎంతో మంది అవసరం అవుతారో, ఎన్ని లాగిన్ ఐడీలు క్రియేట్ చేయాలో జిల్లాల వారీగా జిల్లా ఎన్నికల అధికారి సమాచారాన్ని సేకరించి నివేధించాలని, ప్రస్తుతం ఓటరు లిస్టులో ఎంత మంది మృతి చెందారో లిస్టు తయారు చేసి వారి పేర్లను తొలగించాలని తెలిపారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ.ఆర్.ఓ నెట్ ఎలా ఉపయోగించాలో ఈ నెట్‌లో పోలింగ్ స్టేషన్‌ల వివరాలు కూడా భద్రపరచాలని, జీఐఎస్ ద్వారా పోలింగ్ స్టేషన్, ఏఎంఎఫ్ మ్యాపింగ్, తదితర ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి ఓటర్లకు అవసరమైన పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయవచ్చునని, జిల్లాలోని ఎన్నికల అధికారులు అవసరమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి ఆర్డీవో పి.అశోక్‌కుమార్, తహసీల్దార్, అనుపమరావు, రామగుండం తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పల్గొన్నారు.

కులవివక్ష, అంటరానితనం నిర్మూలించడానికి ఎస్.సి., ఎస్‌టి. కమిషన్ విశేష కృషి

రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి. కమిషన్ ఛైర్మన్ కారెం శివాజి

ప్రభాతవార్త, ఒంగోలు: రాష్ట్రంలో కులవివక్ష, అంటరానితనం నిర్మూలించడానికి ఎస్.సి, ఎస్‌టి. కమీషన్ విశేష కృషి చేస్తున్నదని రాష్ట్ర ఎస్.సి, ఎస్‌టి. కమిషన్ ఛైర్మన్ కారెం శివాజి పేర్కొన్నారు. గురువారం ఉదయం నగరంలోని ఎన్.ఎస్.పి. అతిధిగృహంలో ఎస్.సి, ఎస్.టి. అసోసియేషనన్లు వివిధ దళిత గిరిజన సంఘాలు, అలాగే వ్యక్తిగతమైన అర్జీలను కమిషన్ స్వీకరించింది. పాత్రికేయ సమావేశంలో ఎస్.సి, ఎస్.టి. కమీషన్ ఛైర్మన్ కారెం శివాజీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు పూర్తి అయినప్పటికి ఎస్.సి, ఎస్.టిల ఆర్థిక పరిస్థితులు, వారి తరరాతలు మారలేదన్నారు. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ సమర్థంవంతంగా అమలు అయ్యేలా చూస్తామన్నారు. కమీషన్ జిల్లాలలో గల మండలాలు, గ్రామాలలో పర్యటించి ఎస్.సి, ఎస్.టి.ల జీవన విధానం మెరుగుపరిచేలా చూస్తామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ఎస్.సి, ఎస్.టి.లకు అందేలా చూస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి. ఎస్.టిలకు అందించే సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా కమిషన్ చర్యలు చేపడుతున్నదని, బినామిలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్వాంతంత్ర్యం అనంతరం ఎస్.సి. ఎస్.టిల అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు వేలాది ఎకరాలు పంపిణీ చేసినదని, చాలా భూములు అన్యాక్రాంతం అయినవని భూమి ఎవరి స్వాధీనంలో వుందో విచారణ చేపట్టి తక్షణమే నివేదిక అందించాలని రెవిన్యూ, పోలీస్ వారికి తెలియజేయడమైనదని ఆయన తెలిపారు. నివేదిక అందిన వెంటనే నిజమైన లబ్ధిదారులకు భూమి స్వాధీనం చేసే ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కమీషన్ ఛైర్మన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి., ఎస్‌టిల మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు సబ్‌ప్లాన్‌లో ఎస్.సి.లకు రూ.9వేల 3 వందల కోట్లు, ఎస్.టిలకు రూ.3 వేల 770 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఎస్.సి. ఎస్.టి. బ్యాక్ లాగ్ ఖాళీలు భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్.ఎస్.ఎఫ్.డి.సి పథకం ద్వారా ఇన్నోవా కార్లు ఇచ్చి దళితులను కారు యజమానులుగా తయారు చేస్తున్నా మన్నారు. హత్యలు, అత్యాచారాల కేసులకు సంబంధించిన బాధితులకు ఉద్యోగం, పరిహారం అందివ్వాలని ప్రభుత్వ నిబంధనలు వున్నాయని వాటిని తప్పనిసరిగా పాటించాలని ఆయన అధికా రులను సూచించారు. దళితులపై దాడులు జరుగుతున్నాయని వ్యవస్థలో సమీకృత మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎస్.సి, ఎస్‌టి కమీషన్ ఓ.ఎస్.డి. రిటైర్డ్ ఐ.ఏ.ఏస్ అధికారి ఆర్.సుబ్బారావు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కమీషన్ సభ్యులు కె.నరహరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్.సి. ఎస్.టిల అభివృద్ధి కోసం అలాగే వారిపై దాడులు జరిగిన సందర్భంలో ఆదుకోవడానికి కమీషన్ కృషి చేస్తున్నదన్నారు.

అవినీతిలో మునిగి తేలుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

మోడీ వద్ద 14 నెలలుగా సిఎంకు ఇంటర్వ్యూ దొరకలేదు

అనంతబహిరంగసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామక్రిష్ణ

అనంతపురం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో అవినీతితో నిండిపోయిన లంచగొండి రాజ్యం పాలన సాగిస్తోందని, మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతిలో మునిగి తెలుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామ క్రిష్ణ ఆరోపించారు. అనంతపురం జిల్లా మహాసభలప్రారంభం అయ్యాయి. మునిసిపల్ కార్యాలయం ఎదురుగా గురువారం నిర్వహించిన బహిరంగసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. సీపీఐ జిల్లా కార్యదర్శి డి. జగదీష్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి కె. రామక్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం అదే పనిలో మునిగి తెలుతున్నారన్నారు. నీతిమాలిన రాజకీయాలు రాష్ట్రంలో కొనసాగుతున్నాయన్నారు. చట్టసభల్లో అత్యధిక శాతం మంది కోటేశ్వరులే ప్రాతినిత్యం వహిస్తున్నారన్నారు. సామాన్యుడు ఎన్నికల్లో నిలబడాలంటే భయపడే పరిస్థితి ఉందనా న్నరు. అందుకే ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అది కేవలం వామపక్షాల వల్లనే సాధ్యమవుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చి వేశారని ఆయన మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అలన్యాయం జరిగిందని, దీనిపై అందరం ఐక్యంగా పోరాడాల్సిన ఆవశ్యరక్త ఉందన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న ఏ ఒక్క అంశంలోనూ రాష్ట్రానికి న్యాయం జరగలేదన్నారు. తెలుగుదేశం ఎంపిలు రాజీనామా చేస్తామంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయని వారు వారి అధ్యక్ష చంద్రబాబు ఆదేశాల కోసం ఎదరు చూస్తున్నట్లు తెలిసిందన్నారు. అయితే ఏ ఒక్క ఎంపి కూడా రాజీనామా చేయాలిన పనిలేదని, అందరూ కలిసి మోడీ వద్దకు వెళితే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు విభజన కోసం టిఆర్ఎస్ ఎంపిలు పార్లమెంటులో చేసిన పోరాటాన్ని గుర్తుకు తెచ్చుకుని బుద్ధి తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు. చిట్టచివరి బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏ మాత్రం న్యాయం జరుగకపోగా ప్రధాన మంత్రి మోడీకి రాష్ట్రం అంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతోందన్నారు. 14 నెలల అయినా ముఖ్యమంత్రి ఇంటర్వ్యూ దొరకలేదని ప్రధానమంత్రి మోడీ చంద్రబాబుకు ఎంత విలువ ఇస్తున్నారో దీని ద్వారానే తెలిసిపోతోందన్నారు. అందుకే రాష్ట్రం అంటే చులకనగా చూస్తున్న ప్రధానమంత్రి మోడీపై కేంద్రంపై పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు ఐక్యమై పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి మోడీ హయాంలో మోసగాళ్లు దర్జాగా తిరుగుతున్నారని, తొమ్మిదివేల కోట్లు తిన్న విజయ్ మాల్యా దర్జాగా లండన్‌లో తిరుగుతున్నా పట్టించుకునే పాపాన పోలేదన్నారు. జిల్లాలో గాలి జనార్దన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఎక్కడా లేని విధంగా మైనింగ్ మాఫియాలో రూ. 25వేల కోట్లకు దర్జాగా దోచుకున్నాడన్నారు. అవినీతి పరులు ప్రభుత్వంలో రాజ్యమేలుతున్నారన్నారు. ఎన్‌డిఎ హయాంలో మతాలు, కులాల మధ్య తగవులు పెట్టి చోద్యం చూస్తున్నారన్నారు. వీరి హయాంలో మేథావులు, కళాకారులు, జర్నలిస్టులు, రచయితలు ఎంతో మంది హత్య కావించబడ్డారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వాటి గురించి ప్రశ్నించే వారిపై దాడుల చేస్తున్నారన్నారు. వీటన్నింటిపై ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నిం చారు. విభజన సమయంలో రూ. 97 వేల కోట్ల అప్పు ఉంటే ఈ నాలుగు సంవత్సరాల్లో అది రెండు లక్షలా 26వేల కోట్లకు చేరుకుందన్నారు. ఇలా అప్పుల కోసం విపరీతంగా పర్యటనలు చేస్తూ ఉన్నారన్నారు.



గురువారం రాయదుర్గంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కాలవ

ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణానికి శ్రీకారం

మంత్రి కాలవ

రాయదుర్గం ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: విద్య, ఆరోగ్యం కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఈ రెండు శాఖలో అత్యంత ప్రధానమైంది ఆరోగ్యం శాఖ అని సమాచార పౌరసంబందాలు, గ్రామీణ గృహనిర్మాణ శాఖా మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో గురువారం జెడ్పి ఛైర్మెన్ పూల నాగరాజు, ఆసుపత్రి కమిటీ ఛైర్మెన్ డి.ఈ. రామాంజనేయులుతో కలిసి ముఖ్యమంత్రి ఇ-కంటి పరీక్షలు కేంద్రం ప్రారంభించారు. అనంతరం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణం కోసం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఖర్చులకు వెనకాడ కుండా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ రోజు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 115 కేంద్రాల్లో ముఖ్యమంత్రి ఇ-కంటి పరీక్షల కేంద్రాలు ప్రా రంభించడు కోవడం జరిగిందని నిష్ణాతులైన వైద్యుల సలహాలు, సూచనలు సామాన్య ప్రజలకు అం దుతాయన్నారు. అత్యంత మారుమూలన ఉన్న రాయదుర్గం ఆసుపత్రిలో అన్ని సమస్యలున్న వ్యక్తి పరీక్షలు చేయించుకుంటే చెన్నై నగరంలోని అమూల్య ఆసుపత్రి ఉన్న నిష్ణాతులైన వైదులు రికార్డులు పరిశీలించి సలహాలు, సూచనలు మహత్తరమైన, బృహత్తరమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని మంత్రి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న సామాన్యమైన ప్రజలకు ఎంతో మేలు కలిగే ముఖ్యమంత్రి ఇ-కంటి పరీక్ష కేంద్రం ప్రారంభం సభపరిణామం మంచిఫలితాలు సాధిసుందని మంతి చెప్పారు. సిబ్బంది కొరతలేకుండా సిబ్బందిని నియమించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతామని మంత్రి సమావేశంలో చెప్పారు.

కేంద్ర బడ్జెట్‌లో రైల్వే షరా మామూలే...!

పెంచని ఆదాయ పరిమితి. వేతన జీవుల నిరాశ

జిల్లా ఆశలపై నీళ్లుచల్లిన ఆర్థికమంత్రి

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌లో అందరూ ఊహించిన విధంగానే జరిగింది. కేవలం నడుస్తున్న ప్రాజెక్టులకు మాత్రమే కొంతమేర నిధులు మంజూరైనట్లు సమాచారం. కేంద్ర అర్థికమంత్రి అరుణ్‌జైట్లీ గురువారం ఎన్‌డీఏ ప్రభుత్వ అఖరి పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీంతో సహజంగా రైల్వే వినియోగదారులు, కేంద్ర ప్రభుత్వ సిబ్బంది బడ్జెట్ తమకు అనుకూలంగా ఉంటుందని పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి. ఏడో వేతన సంఘ సిఫార్సుల అమల్లో భాగంగా పెరిగిన వేతనాలకు అనుగుణంగా అదాయ పరిమితిని ప్రస్తుతమున్న రూ.2.5లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంచుతారన్న ప్రభుత్వ సిబ్బంది ఆశలు నీరుగార్చారు. అదాయ పరిమితి పెంచకుండానే పరోక్షంగా స్లాబుల పేరిట తన మాయజాలం చూపించారు. దీంతో ప్రభుత్వ సిబ్బంది తీవ్ర అసంతృప్తితో వ్యక్తంచేస్తున్నారు. 1924-2016 వరకు ప్రతిఏటా రైల్వే మంత్రి రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టేవారు. రైల్వేలో నిధుల సమీకరణ, నిర్వహణ, వ్యయం, జీతభత్యాలు, పెన్షన్లు, ఇతరతా నిర్వహణా వ్యయాలు కలుపుకొని మొత్తమ్మీద రైల్వేశాఖ తన నిర్వహణను నిర్వహించుకుంటూ, కేంద్ర ప్రభుత్వానికి వేలాది కోట్ల రూపాయలను డివిడెండు రూపంలో చెల్లించేది. అయితే 2016 సెప్టెంబరులో జరిగిన కేబినెట్‌లో రైల్వే బడ్జెట్‌ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టకుండా కేంద్ర అర్థికశాఖలోనే విలీనం చేసి అర్థికశాఖ ఇతర శాఖల వలే రైల్వే శాఖ మంత్రిత్వశాఖకు సైతం నిధులు గ్రాంటు కేటాయించే సంప్రదాయాన్ని ప్రవేశపెట్టింది. దీంతో 2017-18 వార్షిక బడ్జెట్ ద్వారా కేంద్ర అర్థికశాఖ రైల్వేశాఖకు రూ. 1.31లక్షల కోట్ల రూపాయలను కేటాయించారు. ప్రస్తుత బడ్జెట్‌లో కేంద్ర అర్థికశాఖ రూ. 1.48లక్షల కోట్లు నిధులను 2018-19 సంవత్సరానికి కేటాయించింది. ఇందులో భాగంగా రైల్వే భద్రతకు ప్రధాన పీట వేస్తూ వస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. దీంతో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో రైల్వే భద్రతకు సంబంధించి కాపలాలేని లెవల్ క్రాసింగ్ గేట్లను సెప్టెంబరు నాటికి పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. విద్యుద్దీకరణ విషయానికొస్తే వచ్చే అర్థిక సంవత్సరంలో డోన్-పాణ్యం, గుంతకల్లు- బళ్లారిల మధ్య విద్యుద్దీకరణ పూర్తిచేసే విషయమై అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. డివిజన్ పరిధిలో మరో 52ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం నడుస్తున్న ప్రాజెక్టులు సంబంధించి కడప-బెంగళూరు, మునీరాబాద్-మహబూబ్‌నగర్, నడికుడి-శ్రీకాళహస్తి, ఓబులవారిపల్లి-కృష్ణపట్నం నూతన రైలుమార్గాలతోపాటు గుంతకల్లు-కల్లూరు, గుత్తి-ధర్మవరంల మధ్య డబ్లింగ్, విద్యుద్దీకరణకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం. రైల్వే స్టేషన్లలో ప్రయాణీకులు సౌకర్యార్థం 600స్టేషన్లలెఓ ఎస్కలేటర్లను ఏర్పాటుచేయనున్నారు. ఇందులో గుంతకల్లు రైల్వే డివిజన్‌లో అనంతపురం, గుంతకల్లు, గుత్తి, ధర్మవరం, తాడిపత్రి, డోన్, అదోని, మంత్రాలయం, కడప, రాజంపేట, ఎర్రగుంట్ల, చిత్తూరు, రేణిగుంట, మదనపల్లి, రాయచూరు,యాద్గిర్, స్టేషన్లతోపాటు వరల్డ్ క్లాస్ స్టేషన్‌ను తిరుపతి స్టేషన్‌ను అధునీకరించడంతోపాటు ఎస్కలేటర్లను ఏర్పాటు చేయనున్నారు.

18,400 ఏళ్ల నాటి రామసేతు నిర్మాణం

18,400 సంవత్సరాల క్రితమే ఈ రామసేతు నిర్మాణం జరిగిందని తమ అధ్యయనంలో తేలినట్టు చెప్పారు. 35 కి. మీ పొడవుగల ఈ వంతెన సముద్ర నీటి లోపల తేలియాడే ఇసుక రాతి గట్టు. తమిళనాడుకు చెందిన పంబన్ దీవికి శ్రీలంకకు చెందిన మన్నార్ దీవికి మధ్య ఇది ఉంది.

రాముడు వానర సేన సహాయంతో సముద్రం పై వారధి నిర్మించి లంకలోని రావణాసురుని సంహరించడానికి ఆ వారధిపైనే దండ యాత్రకు బయలు దేరాడని రామాయణం చెబుతోంది. ఈ వారధిని రామ సేతు అని కొందరు ఆడంబ్రిడ్జి అని కొందరు పిలుస్తుంటారు. గత కొన్నేళ్లుగా చారిత్రక వివాదాస్పదంగా ఉన్న రామసేతు నిర్మాణం ఎప్పుడు జరిగిందో తెలుసు కోడానికి అనేక పరిశోధనలు జరుగుతున్నాయి.ఇప్పుడు అన్నా యూనివర్శిటి, మద్రాస్ యూనివర్శిటి పరిశోధనలు 18,400 సంవత్సరాల క్రితమే ఈ రామసేతు నిర్మాణం జరిగిందని తమ అధ్యయనంలో తేలినట్టు చెప్పారు. 35 కి. మీ పొడవుగల ఈ వంతెన సముద్ర నీటి లోపల తేలియాడే ఇసుక రాతి గట్టు. తమిళనాడుకు చెందిన పంబన్ దీవికి శ్రీలంకకు చెందిన మన్నార్ దీవికి మధ్య ఇది ఉంది. సముద్రం నీటిలో మునిగి ఉన్న ఈ సేతువు 100 మీటర్ల వెడల్పు 10 మీటర్ల లోతులో ఉంది. రామేశ్వరం దగ్గర సముద్రంలో చొచ్చుకుని ఉన్న మన్నార్ అగాధంలో ఉపరితలంపై డ్రిల్లింగ్ చేసి కొన్ని శాంపిల్స్‌ను సేకరించి పరిశోధనలు సాగించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి) ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐ ఎన్ సి డి ఐ ఎన్) ఈ పరిశోధనకు నిధులు అందించారు. మన్నార్ అగాధం పూర్వాపరాలు తెలుసుకోడానికి ఈ పరిశోధనలు చేపట్టారు. 2004 లో సునామీ వచ్చినా ఈ మన్నార్ అగాధానికి ఎలాంటి విఘాతం జరగలేదు.రామేశ్వరం దీవులకు సమీపాన విశాలమైన లోతైన ఏటవాలు ప్రదేశాన్ని సముద్రంలో పరిశోధకులు గుర్తించారు. అక్కడ భూమి ఎత్తుగా ఉండి నిటారుగా కొంత భాగం ఉండడాన్ని గమనించారు.ఈ మేరకు వారధి ఏటవాలు ప్రదేశం నుంచి ఒక శాంపిల్‌తో పాటు మరో రెండు శాంపిల్స్ మూడు చోట్ల సేకరించ గలిగారు. ఏటవాలు ప్రదేశం వద్ద నీటి లోతు దాదాపు 260 మీటర్ల వరకు ఉంది. వారధి లోపల 1.3 మీటర్ల లోతున శాంపిల్ తీసుకున్నారు. ఈ శాంపిల్స్ అన్నీ 2015 డిసెంబర్ 12న సేకరించారు. వీటిలో సూక్ష్మ శిలాజాలు ఏవేవి ఉన్నాయో పరిశీలించారు ఈ శిలాజాల బట్టి వయస్సు నిర్ధారించడమవుతుంది. అయితే 75 సెం. మీ లోతు వరకు ఎలాంటి శిలాజాలు లభించక పోయినా మరింత లోతుకు వెళ్లేసరికి శిలాజాలు విశేషంగా లభించాయి.ఈ మడ్డి పదార్థంలో 10 గ్రాములకు 300 నుంచి 350 వరకు సూక్ష్మశిలాజం అల్లుకుని





ఉందని అన్నా యూనివర్శిటి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ మేనేజ్ మెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసులు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకులు అయనే. నత్తగుల్ల ఆకారంలో శిలాజాలు తూర్పు తీరంలో లభించడం అరుదే అయినా వీటి కాలాన్ని నిర్ణయించడానికి శాస్త్రవేత్తలు విశేషంగా పరిశోధనలు సాగిస్తున్నారు. ఈ శిలాజాలు వాతావరణ శీతోష్ణస్థితి మార్పులకు విశేషంగా ప్రభావిత మవుతుంటాయి.

సముద్రంలో రావణ కాలంనాటి ప్రాసాదాలు

శ్రీలంకకు దక్షిణ దిశగా హిందూమహాసముద్ర గర్భంలో కిరిండి సమీపాన అతి ప్రాచీన రెండు ప్రాసాదాలు బయటపడ్డాయి. ఇవి దాదాపు 3500 ఏళ్ల క్రితం రావణ బ్రహ్మపాలనా కాలం నాటివని పురావస్తు కట్టడాల పరిశోధకులు వెల్లడించారు. ఇవి ఆనాటి రావణుని కాలానివే అని దృఢంగా విశ్వసిస్తున్నామని శ్రీలంక పర్యాటక మంత్రిత్వశాఖ పరిధిలోని క్రైస్తవ మత వ్యవహారాల విభాగం డైరెక్టర్ ఇంద్రజిత్‌దె శిల్వా స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ప్రాథమిక నివేదిక మాత్రమే ప్రభుత్వానికి చేరింది. తుది నివేదిక కోసం నిరీక్షిస్తున్నట్టు చెప్పారు. కుడ రావణ కొట్వా మహా రావణ రీఫ్ అనే చిన్న ద్వీపాలపై నిర్మిం చిన రెండు లైట్ హౌస్‌ల మధ్యనున్న కిరిండి సమీపాన ఈ ప్రాచీన కట్టడాలు బయల్పడ్డాయి. పురావస్తు శాస్త్ర పరిశోధకులు వీటిని పరిశీలించడానికి ఇంకా మరికొంత కాలం పడుతుంది. తుది నివేదిక రావడమే కాక ఆ ప్రాంతానికి వెళ్లడం కూడా చాలా కష్టమే. ప్రభుత్వం ఎప్పుడైతే వీటిని రావణబ్రహ్మ రాజ్యంలోనివని పూర్తిగా విశ్వ సిస్తుందో అప్పుడే వీటి ఫొటోలు, వీడియోలు విడుదల అవుతా యని ఇంద్రజిత్ వివరించారు. జలక్రీడలకు, సాహసకృత్యాలకు సాగర్ పర్యాటకానికి శ్రీలంక గమ్యస్థానంగా భవిష్యత్తులో వివిధ దేశాలను ఆకర్షించడానికి ఈ ప్రాచీన కట్టడాలు దోహదం చేస్తాయి. ప్రస్తుతం శ్రీలంక తీర సముద్ర జలాలు తిమింగలాలు, డాల్ఫిన్ వంటి భారీ మత్స్య సంతతికి ఆటపట్టుగా పర్యాటకులను ఆకట్టు కొంటున్నాయి. బ్రిటిష్‌కాలంలో కుడ రావణ కొట్వా(రావణాసురుని కోట) మహా రావణా రీఫ్ (రావణాసురునిరాజ ప్రాసాదం) అనే ద్వీపాలలో లైట్‌హౌస్‌లు నిర్మించారు. కానీ ఆ ద్వీపాలలో రాజ ప్రాసాదాలు లేదా కోటలు ఏవీ ఆనాటి చిహ్నాలు లేవు. ఇప్పుడు ఆ ద్వీపాల సమీపంలోనే రాజభవనాల అవశేషాలు బయటపడ్డాయి. కాబట్టి అక్కడే రావణ బ్రహ్మనివాసం ఉంటూ పరిపాలన సాగించారన్న నమ్మకం కలుగుతోందని ఇంద్రజిత్ వివరించారు.

యాలా జాతీయ పార్కుకు 14 కిలోమీటర్ల దూరంలో కుడా రావణ లైస్‌హౌస్ ఏర్పాటయింది. 1878 లో దీన్ని అభివృద్ధి చేశా రు. మహా రావణా లైట్ హౌస్ కూడా బ్రిటిష్ కాలంలోనే నిర్మాణ మైంది. 2004లో సునామీ జలప్రళయం ముంచుకొచ్చినా ఈ రెండు లైట్‌హౌస్‌లు గట్టిగానే నిలబడగలిగాయి. కొద్దిగా వీటికి నష్టం జరిగినా బ్రిటన్ లైట్‌హౌస్ అథారిటీస్ సహకారంతో వీటికి మరమ్మతులుచేయగలిగారు.ఇదిలావుండగా ప్రాచీనకాలంలో యుద్ధా లలో ఆయుధంగా వినియోగించే 'మహాగద ఆయుధం' మసిబారిన గోడల కట్టడాల చిత్రాలు సోషల్ మీడియాలో ఎక్కువగా ప్రచారం అవుతున్నాయి. ఇవన్నీ రామాయణ కాలం నాటివని చర్చ జరుగు తోంది. అయితే ఈ చిత్రాలన్నీ బూటకపు చిత్రాలని వీటి ని రామాయణ కాలం నాటివన్న ప్రచారం నమ్మరాదని వివరిస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. అటువంటి భారీ గద ఆయుధం కానీ, గుహ లేదా రావణ బ్రహ్మ ప్రాసాదం కానీ రావణాసురుని నిర్బంధంలో సీతాదేవి ఉన్నప్పుడు జాడ తెలుసుకోడానికి వచ్చిన హనుమంతుడు దగ్ధం చేసిన కట్టడాల ఆనవాళ్లు కానీ కావని ప్రభుత్వం వివరించింది. సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న ఈ చిత్రాలు రోమ్‌లోని కొలీజియమ్‌కు చెందినవని ప్రభుత్వం పేర్కొంది. ఎవరో ఆ కొలీజియం చిత్రాలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసి ప్రచారం చేస్తున్నారని విశ్లేషించింది. అలాగే సోషల్ మీడియా లో కుంభకర్ణుని భారీ అస్థిపంజరంగా రావణ బ్రహ్మ గదగా, అశో కవనం దగ్ధమైన దృశ్యాలు, ఇతర సాక్ష్యాలు అంటూ వచ్చే ప్రచార దృశ్యాలను నమ్మరాదని ప్రభుత్వం సూచించింది. శ్రీలంక ప్రభు త్వం 56 స్థలాలను ఇతర ఆనవాళ్లను ఆనాటి రావణకాలం నాటివిగా గుర్తించింది. వాటిలో 25 స్థలాలు మాత్రమే రావణునికి సంబంధించినవిగా గుర్తించింది.

-వార్త రీసెర్చ్ డెస్క్

హాస్టళ్లలో వసతులు కల్పించరా? :కృష్ణయ్య

వసతి గృహాలకు పక్కాభవనాలు కావాలి

బిసి విద్యార్థులను మరువొద్దన్న కృష్ణయ్య

విద్యానగర్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బిసి విద్యార్థుల కోసం తెలంగాణలో కొత్తగా 900 రెసిడెన్షియల్ పాఠశాలలు, 200 వసతి గృహాలనుఏర్పాటు చేయాలన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్, వసతిగృహాల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 3వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బిసి విద్యార్థుల భారీ బహిరంగసభ జరుగనుంది. ఈ సభకు సంబంధించిన ప్రచార పోస్టర్లు, కరపత్రాలను గురువారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో ఆర్.కృష్ణయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యమాలు చేసి మెస్‌చార్జీలు పెంచుకుని సన్నబియ్యాన్ని సాధించినప్పటికి హాస్టళ్ల తీరుమాత్రం మారలేదన్నారు. అద్దె భవనాల్లో ఉన్న హాస్టళ్లలో కనీస వసతులు లేవని ఒక్క గదిలో 20 మంది వరకు విద్యార్థులు ఉడాల్సి వస్తుందన్నారు. హాస్టళ్లు కిక్కిరిసినందున కొత్తగా రెండు వందల మంది గృహాలను ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రెసిడెన్షియల్ పాఠశాలలను పెంచాలన్నారు. అద్దె భవనాల్లో ఉన్న హాస్టళ్ల కోసం పక్కా భవనాలను నిర్మించాలని, విద్యార్థులు చదువులు సాఫీగా సాగేలా సరైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టళ్లలో వర్కర్లను పెంచాలన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతోపాటు పక్కా భవనాల నిర్మాణానికి నిధులు ఇచ్చేంత వరకు పోరాటం ఆగదని కృష్ణయ్య స్పష్టంచేశారు. ర్యాగ అరుణ్, గుజ్జ కృష్ణ, అంజి, గుజ్జ రమేష్, రామలింగం, కోట్ల శ్రీనివాస్, సతీస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు విద్యార్థి గర్జన

తెలంగాణ బిసి విద్యార్థి గర్జన 3వ తేదీ శనివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరగనుంది. స్పీకర్ మధుసూదనాచారి, ఆర్థికమంత్రి ఈటెల రాజేందర్, బండారుదత్తాత్రేయ, ఎల్‌రమణ తోపాటు వివిధపార్టీల ప్రతినిధులు ఈసభకు హాజరుకానున్నారు. విద్యార్థుల కష్టాలను పాలకులకు వివరించేందుకు నిర్వహిస్తున్న బహిరంగ సభకు బిసి విద్యార్థులు భారీగా తరలిరావాలని ఆర్.కృష్ణయ్య సూచించారు.



రాజస్థాన్ ఉప ఎన్నికలలో విజయోత్సవం చేసుకుంటున్న కాంగ్రెస్ కార్యకర్తలు

రాజస్థాన్,పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్,టియంసి గెలుపు

-అల్వార్, అజ్మీర్ లోక్‌సభ సీట్లు కాంగ్రెస్ కైవసం

-మందల్‌ఘర్ అసెంబ్లీ సీటులోనూ గెలిచిన కాంగ్రెస్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ విజయ ఢంకా మోగించాయి. రాజస్థాన్‌లో మందల్‌ఘర్ అసెంబ్లీ నియోజకవర్గం, అల్వార్, అజ్మీర్ లోక్‌సభ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు గురువారం చేపట్టారు. మొదటినుండీ కాగ్రెస్ తన సమీప బిజెపి అభ ్యర్థులపై ఆధికా ్యన్ని ప్రదర్శించింది. అయితే చివరి వరకు ఇరు పార్టీలు ఆధిక్యంలో పోటా పోటీ ప్రదర్శన చేసాయి. చివరికి కాంగ్రెస్ మూడు నియోజక వర్గాలలోనూ గెలుపును సాధించింది. అల్వార్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కరణ్ సింగ్ 1,96,494 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అజ్మీర్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘుశర్మ 84,414 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాజస్థాన్‌లో మొత్త 42మంది అభ్యర్థులు పోటీ చేసారు. ఇటీవల సిట్టింగ్ ఎంఎల్‌ఏలు సంగవర్‌లాల్-బిజెపి(అజ్మీర్), మహా చంద్‌నాథ్ యోగీ-బిజెపి(అల్వార్), కీర్తీ కుమారి-బిజెపి(మందల్‌ఘర్)లు మరణించటంతో ఆయా స్థానాలలో ఉప ఎన్నికలు అనివార్యమైంది. పశ్చిబెంగాల్‌లో నౌపారా(అసెంబ్లీ), ఉల్లూబెరియా (లోక్‌సభ) నియోజకవర్గాలలో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులు తమ సమీప బిజెపి అభ్యర్థులపై గెలుపొందారు. సిపిఐ(యం) మూడవస్థానంలో నిలవటం విశేషం.

సింగరేణి సిరులు అవినీతి అధికారుల పాలు

సంక్షోభం దిశగా సింగరేణి పయనం

మణుగూరు,ఫిబ్రవరి,1 ప్రభాతవార్త:తెలంగాణకు తలమానికంగా నిలుస్తున్న సింగరేణి సిరులు అవినీతి అధికారుల పాలవుతున్నాయి. 60 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యంతో ఏటా వెయ్యి కోట్ల లాభాన్ని అర్జిస్తున్న సింగరేణి సంస్థ తిరోగమనం దిశగా ప్రయాణం చేస్తున్నట్లుగా సంస్థలో జరుగుతున్న పరిణామాలు సూచిస్తున్నాయి. 2015-16 ఆర్థిక సంవత్సరంలో 60 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సింగరేణి సంస్థ ఆ ఏడు ప్రకటించిన లాభాలు వెయ్యి కోట్లు. 2016-17లో సింగరేణి సంస్థ మరో అడుగు ముందుకేసి 61 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినప్పటికీ సంస్థలో ఒక్కసారిగా పెరిగిన ఖర్చులతో లాభం అమాంతం రూ.396 కోట్లకు పడిపోయింది. ఈ ఆర్థిక సంవత్సరం 2017-18లో కూడా సింగరేణి సంస్థ వార్షిక ఉత్పత్తి లక్ష్యం 62 మిలియన్ టన్నులు కాగా లాభాలు సుమారు రూ. 1400 కోట్లకు ఉండవచ్చునని భావిస్తున్నారు. కానీ ఈ మధ్య కాలంలో కొందరు అవినీతి అధికారులు యంత్రాల కొనుగోళ్లు, కాలం చెల్లిన యంత్రాలకు మరమ్మత్తుల పేరుతో చేస్తున్న దుబార ఖర్చు లాభాల ప్రకటనపై పెనుప్రభావం చూపనున్నాయని కార్మికులు భావిస్తున్నారు. 1990వ దశకంలో సింగరేణి సంస్థ మూసివేత దిశగా ప్రయాణం చేయగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సంస్థను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రత్యేక మారిటోరియం ప్రకటింపజేసి సంస్థను ఆదుకుంది. తరువాత జరిగిన పరిణామాల్లో అంతర్గత ప్రక్షాళన మొదలై సంస్థలో నిఘా పెరగడంతోపాటు నిరంతరం పర్యవేక్షణతో పని తీరు మెరుగుపరిచి, నష్ట నివారణా చర్యలకు శ్రీకారం చుట్టిన సింగరేణి సంస్థ లాభాలను చవి చూసింది. ఒకానొక దశలో ఒక్క మణుగూరు ఏరియా ఉత్పత్తి ద్వారానే రోజుకు రూ.1 కోటి రూపాయల లాభాన్ని అర్జించిన సింగరేణి సంస్థ నేడు అధికారుల నిర్లక్ష్యపు పని తీరు, ధన దాహం మూలంగా నష్టాలను చవి చూస్తోంది. వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు ప్రతి ఏటా పెరుగుతుండగా పెరిగిన ఉత్పత్తికి అనుగుణంగా లాభాలు పెరగాల్సిన చోట పెరిగిన ఖర్చుల పేరిట రూ.100ల కోట్ల వ్యత్యాసంతో దిగజారిన లాభాలను సంస్థ ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవినీతి అధికారులు కాసుల కక్కుర్తి కోసం కమీషన్లకు ఆశపడి చేస్తున్న వృథా ఖర్చులు సంస్థ మనుగడను డోలాయమానంలో పడవేస్తున్నాయి. ఇందుకు ఉదాహారణగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో ఓసి -2 గనిలో జరిగిన ఓ దుబార ఖర్చును ప్రత్యక్ష ఉదాహారణగా పేర్కొనవచ్చు. 1989లో మణుగూరు ఏరియా అధికారులు రూ.29కోట్ల వ్యయంతో కొనుగోళ్లు చేసిన అతి భారీ యంత్రం శ్రీకృష్ణు తన సుదీర్ఘ పని కాలంలో అలసి విశ్రాంత స్థితికి చేరుకుంది. 10 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం కలిగిన ఈ భారీ యంత్రం గడిచిన 27 ఏళ్లలో సంస్థ అర్జించిన లాభాలో తనవంతు బాధ్యతను కీలకంగానే పోషించిందని చెప్పాలి.

పిఅండ్‌హెచ్ కంపెనీకి చెందిన ఈ భారీ యంత్రం మణుగూరు ఓసి -2 గనిలో ఓవర్ బర్డన్ వెలికి తీయడానికి వినియోగించేవారు. 400 టన్నుల బరువు కలిగిన ఈ భారీ యంత్రాన్ని గనిలో పని ప్రదేశంలోకి చేర్చాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలు ఒనర్చాల్సి ఉంటుంది. పూర్తిగా విద్యుత్ ఆధారిత ఈ రోప్ శావెల్ సాంకేతిక పరంగా అనేక ప్రత్యేకతలు కలిగిన యంత్రమనే చెప్పాలి. ఇటువంటి యంత్రాలు మణుగూరు ఓసి-2లో గత ఆర్థిక సంవత్సరం వరకు ఐదు యంత్రాలు మణుగూరు ఏరియా ఉత్పత్తిలో కీలక భూమిక పోషించాయి. గడిచిన రెండు సంవత్సరాలుగా కాలం చెల్లి నిరంతరం బ్రేక్ డౌన్లకు గురవుతున్న శ్రీకృష్ణు కాలం చెల్లిన యంత్రంగా సింగరేణి సంస్థ ప్రకటించాల్సి ఉంది.



కాలం చెల్లిన కృషణ యంత్రం

కాని అవినీతి అధికారులు ఈ కాలం చెల్లిన యంత్రాన్ని తమ ఆదాయ వనరుల పెంపుకోసం విరివిగా వాడుకున్నారు. ఈ యంత్రం పూర్తి స్థాయిలో పని చేయాలంటే ప్రొఫెల్లర్ మోటర్ కీలకం. అటువంటి మోటర్ మరమ్మత్తులకు కూడా అవకాశం లేని స్థితికి చేరుకున్నప్పటికీ యంత్రాన్ని మరమ్మత్తులు చేసి వినియోగించవచ్చునంటూ ఈఅండ్‌ఎం శాఖ ఉన్నతాధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా యాజమాన్యం సదరు యంత్రం మరమ్మత్తుల కోసం సంసిద్ధతను వ్యక్తం చేసింది. దీనిని ఆసరాగా చేసుకుని ఏకంగా రూ.4కోట్ల మరమ్మత్తుల అంచనాతో ప్రయివేటు భాగస్వామ్యానికి మరమ్మత్తులను అప్పగించారు. ఈ సందర్భంగా ఆరు నెలల క్రితం శ్రీకృష్ణు గని ప్రదేశం నుంచి అనేక కష్టాలను ఓర్చి ఎస్అండ్‌డి సెక్షన్‌కు తరలించారు. నెల రోజుల పాటు అన్ని మరమ్మత్తులు చేసినట్లుగా పని చేశారో..? నటించారో..? తెలియదుకాని మరమ్మత్తులు పూర్తయ్యాయని ప్రకటించి రూ.4కోట్లను విడుదల చేయించేసుకున్నారు. అనంతరం యంత్రాన్ని గనిలోకి తరలించిన అధికారులు గడిచిన ఆరు నెలల కాలంలో యంత్రంతో ఒక్క బకెట్ మట్టి నివెలికి తీయలేకపోయారు. శావెల్ యంత్రంలో ప్రధాన భాగమైన ప్రొపెల్లర్ మోటర్ పని తీరును మరమ్మత్తు సందర్భంగా పరిశీలన చేయకుండా యంత్రం పని తీరు మెరుగుపడిందంటూ ఇఅండ్‌ఎం అధికారులు ఎలా నిర్ధారించారో అర్థంకాక అపరేటర్లు విధి నిర్వహణ సందర్భంగా తలలు పట్టుకున్నారు.

గోవిందుని కొలువులో ఎందరో ఏసుప్రభువులు!

-టిటిడి కొలువు.. చర్చిల్లో ప్రార్థనలు

-అన్యమతం ముసుగులో వందలమంది ఉద్యోగులు!?

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమలఫిబ్రవరి,1 ప్రభా తవార్త :నుదుటున బొట్టు పెట్టుకోరుప్రసాదం స్వీకరించరు కొబ్బరికా య కొట్టరు...అయినా శ్రీవారి నిలయంలో ఉద్యో గులు. ఇంకా కొందరు నుదుటున బొట్టు పెట్టినా ..స్వామి వారి ప్రసాదం స్వీకరించి నా.... కొబ్బరికాయకొట్టినా ఆచరించేది మాత్రం అన్య మతం. వీరంతా దేవుడు వున్నాడా?లేడనే ప్రచారం చేస్తున్నారని టిటిడి వర్గాలు చెబుతున్నాయి. ఇదీ సాక్షాత్తు దేవదేవుడు కలియుగప్రత్యక్షదైవం తిరుమలతిరు పతిదేవస్థానంలో వందలసంఖ్యలో వున్న ఉద్యోగుల వ్యవహారం.ఇంకా కొందరు హిందువులుగా వున్నా ఆచరించేదిమాత్రం అన్యమ తాన్నే అనే వాదనలు బలంగా టిటిడిలో వినిపిస్తున్నాయి. పవిత్రమైన హిందువులు మాత్రమే ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ ధార్మిక సంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంలో ఉద్యోగులుగా అర్హులు.అయితే ఏకంగా అన్యమతస్థులు గోవిందు ని కొలువుచేస్తూ ఏసు ప్రభువును కొలుస్తున్న ఉద్యోగులు టిటిడిలో భారీగానే వున్నారనే విమ ర్శలు వ్యక్తమవుతున్నాయి. చేసేది గోవిందుని కొలు వు చర్చిల్లో ప్రార్థనలు ఈ ఉద్యోగుల దినచర్యగా చెబుతున్నారు. పుణ్యక్షేత్రం తిరుమల,తిరుపతిలో ఉద్యోగుల ముసుగులో అన్యమతం వీరి దైనందిన కార్యక్రమంగా మారిందని తెలుస్తోంది. పది,ఇరవై మంది కాదు...ఏకంగా 400మంది వరకు ఉద్యోగు లు అన్యమతస్థులేనని టిటిడి వర్గాల్లో చర్చజరుగు తోంది. వీరందరిపై టిటిడి విజిలెన్స్అధికారులు వ్యక్తిగతంగా విచారణ చేస్తే ఎవరు అన్యమత స్థులో ...ఎవరు హిందూ మతాన్ని గౌరవిస్తున్నారో తెలు స్తుందని బాహాటంగా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. "ఓం నమో వేంకటేశాయా"అంటూ ఉచ్చరించాల్సిన ఉద్యోగులు అందుకు భిన్నంగా కొందరు ఏసుప్రభు వును ఆరాధిస్తుండటం ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. ఓ డిప్యూటీ ఇవో స్థాయి అధికారిణి ఏకంగా టిటిడి కొలువుచేస్తూ చర్చికి టిటిడి వాహనంలో వెళ్ళడం పెద్దదుమారాన్నే రేపింది. అనాదిగా అన్యమ తస్థులైన ఉద్యోగులు టిటిడిలో వివిధ విభాగాల్లో హోదాల్లో పనిచేస్తున్నా వెలుగులోకి రాకపోవడం విశేషం.

రాజధానిలో యధేచ్ఛగా మట్టి తవ్వకాలు



ఆత్మకూరు చెరువు భూముల్లో భూగర్బజలాలు బయటకు వచ్చేలా తవ్వకాలు

మంగళగిరి, (గుంటూరుజిల్లా),,ఫిబ్రవరి,1 ప్రభాతవార్త : రాజ ధాని ప్రాంతంలో చెరువు భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.చెరువు భూములను కాపాడాల్సిన అధికారులే చోద్యం చూస్తు..పరోక్షంగా అక్రమార్కుల దోపిడికి తమ వంతు సాయం అందిస్తు వస్తున్నా రు.అక్రమార్కులు చేతుల్లో చిక్కిన ఆయా గ్రామాల చెరువు భూములు అక్రమ క్వారీంగ్ చేస్తు..ప్రకృతి సహజ సంపదలైన మట్టిని, ఇసుకను కొల్లగొట్టి భారీగా సోమ్ము చేసుకుంటున్నారు.రాజధాని ప్రతిపాదిత ప్రాంతాలకు చెందిన చెరువు భూముల పై కన్ను వేసిన కొందరు రాజకీ పార్టీలకు చెందిన నేతల అండదండలతో ఆత్మకూరు మట్టిని గ్రావెల్ రూపంలో దోచుకుంటూ..ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ప్రభుత్వం అవసరాలకు మంగళగిరి మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామా చెరువు మట్టిని వినియోగించుకోవాలని ప్రభుత్వం నుంచి తమకు అనుమతులు ఉన్నాయాని, .ఆత్మకూరు గ్రామం నుంచి మట్టిని సగ టున రోజుకు 400 లారీలకు పైగా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు అంటు న్నారు.సీనరేజ్ పేరుతోను ఒక్క లారీ వద్ద నుంచి రూ.5000 చోప్పున వసుళ్ళు చేస్తున్నారు.ఈ వి ధంగా రాజధాని ప్రాంతలోని పలు గ్రామాల్లో చెరువు భూములు, ప్రభుత్వం భూములు, దేవాలయాలకు చెందిన భూములు అక్రమార్కుల మట్టి దాహంతో.

దోపిడికి చెరువు భూములు అన్యాక్రాంతా నికి గురైతున్నాయి.ఆత్మకూరు గ్రామంలోని చెరువు భూములల్లో జరుగుతున్న తవ్వకాలకు 15 మీటర్ల మేరకు భారీ గుంటలు, లోయాలుగా మారిపోతున్నాయి.గ్రామాల్లో భూగ ర్బజలాలు నిల్వఉంచేం దుకుగాను ప్రధాన వనరు గా చెప్పుకునే గ్రామా చెరువు భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా రేయిం బవళ్ళు ఇక్కడి మట్టి తరలిస్తూ కోట్ల రూపాయాలు కోల్లగోడుతున్న ఇక్కడి అధికారులు పట్టించుకునే పరిస్థితులు ఇక్కడ లేవనే చెప్పాలి.విజయవాడ. .చిలకలూరిపేట జాతీయ రహదారి రోడ్లు విస్తరణ పనులకు ఆత్మ కూరు మట్టిని, రోడ్ల విస్తరణ పనులు నిర్వహిస్తున్న ఐజేఎం సంస్థకు మట్టిని తరలించు కునే విధంగా మొదటి సారి అనుమతులు వచ్చాయి.ఆత్మకూరు చెరువు భూముల్లో మట్టి తవ్వకాల కు గ్రామస్తులు అభ్యంతరం చెప్పాడం..ఆపై పంచాయితీ పాలక వర్గం చర్చలు జరిగి..చివరకు మూడేళ్ల వరకు మట్టి తవ్వకాలు నిర్వహించడం జరిగింది.జాతీయ రహదారి విస్తరణ పనులు కూడా పుర్తి చేశారు.2014 లో రాజకీయ పార్టీల నాయకుల అండదండలతో మరో సారి 70 ఎకరాల్లో మట్టిని తవ్వకునేందుకు పంచాయితీ పాలకుల సమ్మతంతో ఆత్మకూరులో మట్టి తవ్వకాలకు పంచాయితీ తీర్మా నం చేయించుకున్నారు.మైనింగ్ శాఖ మొదట 3 మీటర్లకు, తరువాత 6మీటర్ల మట్టి తవ్వుకునేందుకు మైనింగ్ శాఖకు దరఖాస్తు చేసుకున్నారని, మైనింగ్ శాఖ ఇందుకు ప్రత్యక అనుమతులు ఇవ్వడం జరిగిందన్న ప్రచారం ఉంది.

కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు ఇంత అన్యాయమా?:ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:పార్లమెంటులో గురువారం ప్రవేశపెట్టిన 24 లక్షల కోట్లకు పైగా ఉన్న కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు ఈసారి మొండి చేయి చూపి అన్యాయం చేశారని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు,ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య తీవ్రంగా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశంలో బిసిలంటే ఓట్లు వేయడానికే పుట్టినట్లు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆయన మండిపడారు. ఇప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఐదు సార్లు కలిసి బడ్జెట్ కేటాయింపుల్లో బిసిలకు నామ మాత్రంగా కేటాయింపులు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకరావడం జరిగిందన్నారు. బిసిలకు రుణాలు, కుల వృత్తుల ఆధునీకరణకు, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు, ఫీజుల రీయంబర్స్ మెంట్‌కు, హాస్టళ్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్కీములకు 60 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కూడా కోరామని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి బిసిలకు బడ్జెట్ కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారనీ కానీ..ఆర్థిక శాఖ మంత్రి అధికారులు ఉద్దేశ్యపూర్వకంగానే బిసిలకు అన్యాయం చేస్తున్నారనీ ఆర్.కృష్ణయ్య ఘుటుగా విమర్శించారు. ఐఐటి, ఐఐఎం లాంటి కోర్సులకు బిసి విద్యార్థులకు ఫీజులు కట్టలేక చదువు మానుకుంటున్నారనీ, బిసిలకు ఇచ్చేది బిక్షకాదని, రాజ్యాంగ బద్ధమైన హక్కు అని పేర్కొన్నారు.

బిసిలు పన్నులు కడితేనే కేంద్ర బడ్జెట్ తయారవుతుందన్నారు. కానీ బడ్జెట్‌ల వాటా ఏది? అని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక వైఖరి మార్చుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.

బడ్జెట్‌లో ఎపికి మొండిచేయి

కేంద్ర బడ్జెట్‌పై సుజన వ్యాఖ్యలో కన్పిస్తున్న కటీఫ్

రాజీనామాకు సిద్ధపడ్డ ఎంపిలు

తొందరపడవద్దన్న ఏపి సిఎం చంద్రబాబు

వి.ఎ.నారాయణ / అమరావతి

కేంద్రం గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రాష్ట్రానికి పెద్దగా కేటాయింపులు లేకపోవడంపై మిత్రపక్షమైన టిడిపి పొత్తునావా చిత్తేనా అనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. కేంద్రమంత్రి, టిడిపి రాజ్యసభ సభ్యుడు బడ్జెట్ కేటాయిం పులో కేంద్రంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఆయన వ్యాఖ్యలతో కటీఫ్‌నే ప్రతి ఒక్కరినోట విన్పిస్తోంది. టిడిపి ఎంపీలు నేరుగా సీఎంకు ఫోన్‌చేసి ఇక మిగిలింది తమ రాజీనామాలేనని, కనీసం ప్రత్యేకహోదాలేదు, ప్యాకేజీ ఇవ్వరు, విభజనచట్టం హామీలునెరవేర్చరు కొంతకాలంగా కేంద్రం వ్యవహరిస్తున్న తీరు బాగాలేదని ఎంపిలు, సీఎంతో అసహనంతో మాట్లాడినట్లు వినికిడి. ముఖ్యమంత్రి కూడా కేంద్రం తీరు బాగాలేదని తొందరపడి రాజీనామాలు చేయ వద్దని సూచించినట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీ పార్లమెంట్, రాజ్యసభ ఎంపిలు చాలాకాలంగా ప్రత్యేకహోదాపై రాజీనామా చేస్తామని ప్రక టిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం బడ్జెట్‌లో మొండి చేయి చూపారని వారంతా మూకుమ్మడిగా కేంద్రం తీరుపైఘాటుగా విమర్శిం చారు. దీన్నిబట్టి చూస్తే వారి మాటల్లో రాజీనామా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజల్లో, సానుభూతి సంపాదించవచ్చనే యోచనలో ఉన్నారు. ఆపార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన రెడ్డితో వారు సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిసింది. శుక్రవారంలోపు వైఎస్సార్సీ ఎంపీల యోచన కొలిక్కిరానున్నది. ఇక టిడిపి ఎంపీల విషయంలో చిత్తూరు ఎంపీ డాక్టర్ శివప్రసాద్ పార్లమెంట్‌లో మౌనవ్రతంతో మూగసైగలతో నిరసన వ్యక్తంచేశారు. అలాగే అనంతపురం ఎంపీ జెసీ దివాకర్‌రెడ్డిని విలేకర్లు సంప్రదించగా బడ్జెట్‌లేదు వంకాయలేదు అంటూ విశాఖ రైల్వేజోన్‌పై ప్రస్తావించగా తాడిపత్రిలో విమాన జోన్ ఏర్పాటుచేసి విమానాలని నడుపుతారా అని వ్యంగ్యంగా కేంద్రంపై ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి బాబు ఒప్పుకుంటే కేంద్రంతో "ఢీ" కొనడానికి సిద్ధమేనని సంచలనాత్మకంగా వ్యాఖ్యలు చేశారు. టిడిపి ఎంపీలు రామ్మోహన్, అవంతి శ్రీనివాస్ ప్రత్యేకప్యాకేజీ ప్రకటించి నాలుగేళ్లు అయినా నిధులవిడుదల్లో తీవ్రజాప్యం చేస్తూ బడ్జెట్ కేటాయింపులు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని కేంద్రంపై పెదవి విరిచారు. మిత్రధర్మం అంటే ఇదేనా పొమ్మనలేక పొగపెడు తున్నట్లు కేంద్రం ఉందని వారి తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో రాష్ట్రంలో సిఎం చంద్రబాబు అమరావతిలో అందుబాటులో ఉన్న ప్లానింగ్ బోర్డు చైర్మన్ కుటుంబరావు, మంత్రులు యనమల రామకృష్ణుడు, సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, సీనియర్ అధికారులతో సమావేశమై బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తు ప్రధాని, ఆర్థికమంత్రులతో సంప్రదించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. అంతకు మునుపు రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి మీడియా ప్రతినిధులతో ప్రసంగిస్తూ బడ్జెట్‌పై పెద్దగా పెదవి విరచలేదు. కేంద్రమంత్రులు, ఎంపీలు ఢిల్లీ నుంచి కేంద్రంపై విమర్శలతో రామకృష్ణుడు బడ్జెట్ కేటాయింపు లపై ఇంకాక్లారిటీ రాలేదని, కేటాయింపుల తర్వాత జిఓలు వచ్చినతర్వాతఆలోచిద్దామంటూ తొలుతమాట్లాడిన మాటలను సరిచేసుకున్నారు.



ఊసేలేని పెండింగ్ ప్రాజెక్టులు, విభజన హామీలు: మంత్రి సుజనా

వచ్చే ఎన్నికలకు ఇదే చివరి బడ్జెట్ సమావేశమని ఈ బడ్జెట్‌లో పెండింగ్ ప్రాజెక్టులు కాని, విభజన హామీలు అమలే జరగలేదని టిడిపి ఎంపీ కేంద్ర మంత్రి వై.సుజనా చౌదరి కేంద్రంపై విమర్శలు చేశారు. ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఈ బడ్జెట్‌లో వాటికి కేటాయింపులు ఊసేలేదని నాలుగేళ్ళుగా కాలయాపన చేస్తూ వచ్చారని ఆయన విమర్శిం చారు. ప్రస్తుతం బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రం ఏవిధంగా అభివృద్ధి చెందుతుందని విభజన చట్టంలోని అంశాలపై ఒకటి, రెండింటికే అరకొర నిధులు తప్ప ఈ బడ్జెట్‌పై తీవ్ర నిరాశతప్ప రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని ఆయన పెదవి విరిచారు. ఈనెల 4న రాష్ట్రంలోఎంపిలు, కేంద్రం లోని ఇరువురు మంత్రులు సిఎం చంద్రబాబుతో సమావేశం అవుతారని అనంతరం ముఖ్యమంత్రి బాబు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీతో సంప్రదిస్తారని ఆయన మీడియా ప్రతినిధులతో అన్నారు. ఇక బిజెపి ఎంపీ సాక్షాత్ రాష్ట్రఅధ్యక్షులు కె.హరి బాబు ఈ బడ్జెట్ కేటాయింపులు ఆశాజనకమని, విభజన హామీలు చాలావరకు అమలు చేశారని పేర్కొన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్‌పార్టీ నేతలు నాడు రాష్ట్రాన్నిముక్కలు చేయగా నేడు బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో తీవ్ర కోతలు విధించి రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటుందని మేధావుల నుంచి ఆరోపణల పర్వం కొనసాగు తోంది. మొత్తంమీద రాష్ట్రానికి కేంద్రం ఈ బడ్జెట్‌లో కేటాయింపులపై మిత్రవైరంతో ఇరుపార్టీలు తమ బంధాన్ని తెంచుకొనున్నారు.

బడ్జెట్‌లో సంస్కరణలు, అభివృద్ధికి పెద్దపీట..!: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: గతమూడు బడ్జెట్‌లతో పాటు ఈసారి బడ్జెట్ కూడా సంస్కరణలు, అభివృద్ధికి పెద్దపీట వేసేలా ఉందని..ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి, పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చినట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ తెలిపారు. ప్రత్యక్ష పన్నుల ప్రయోజనం పేదలకు అందేలా ఈబడ్జెట్ ఉందని, నగదు బదిలీ పథకం ద్వారా మధ్యలో దళారుల పాత్ర పూర్తిగా తగ్గిపోయి, నేరుగా లబ్దిదారులకే ప్రయోజనం కలగనుందని ఆయన చెప్పారు. ఢిల్లీలో గురువారం లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ రైతులకు మద్దతుధర, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, రోడ్ల అనుసంధానం తదితర అంశాలను ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. రైతులకు కిసాన్‌క్రెడిట్ కార్డులు, ఉజ్వల యోజన పథకం కింద 8 కోట్ల మహిళలకు ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నట్లు పేర్కొనడం నిజంగా సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు. 10 కోట్ల నిరుపేద కుటుంబాలకు 5 లక్షల ఆరోగ్య బీమా చారిత్రాత్మక నిర్ణయమని, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అన్నివర్గాల వారిని మెప్పించేలా ఈబడ్జెట్ రూపకల్పన చేశారని లక్ష్మణ్ కితాబిచ్చారు. రాష్ట్రానికి కేంద్రం భారీగానే నిధులు ఇస్తుందని, రాష్ట్రం సకాలంలో వాటిని వినియోగించకపోవడం వల్ల అదనపు నిధులు రావడం లేదన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా వ్యవసాయానికి, మౌలిక సదుపాయాల కోసం ప్రాధ్యానత ఇవ్వడం శుభసూచకమన్నారు. ఇది ముమ్మాటికి సామాన్యుల బడ్జెట్ అని, మధ్య తరగతికి సాంత్వన చేకూర్చేలా, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేలా ఈబడ్జెట్ ఉండటం ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. సామాన్యుల జీవన ప్రమాణాలు పెంచాలన్న లక్ష్యంతో ఈ బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందని, అరుణ్‌జైట్లీ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ప్రజలంతా స్వాగతిస్తున్నారని లక్ష్మణ్ న్యూఢిల్లీలో తెలిపారు.

పెట్రోల్, డీజిల్ ధరలపై బడ్జెట్‌లో ఉపశమనమిస్తే సామాన్యులకు మేలు జరిగేది

పేదలు నిత్యావసర వస్తువుల కొనుగోలులో ఇబ్బందులు పడుతున్నారు

మోడీ, అరుణ్‌జైట్లీ తెలంగాణకిచ్చిన హామీలు నేరవేర్చాలి

సిఎం కేసిఆర్ సింగరేణి ఎన్నికల హామీలను 5 లోపు అమలు చేయకపోతే..72 గంటల నిరాహారదీక్ష: టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ



గురువారం హైదరాబాద్‌లో గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ, తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: పెట్రోల్, డిజిల్ ధరలపై బడ్జెట్‌లో కేంద్రం ఉపశమనమిచ్చే నిర్ణయం తీసుకుంటే సామాన్యులకు మేలు జరిగేదని..పేదలు, నిరుపేదలు నిత్యావసరాల కొనుగోలులో ఇబ్బందులు పడుతున్నారనీ టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ పేర్కొన్నారు. ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తెలంగాణ రాష్ట్రానికిచ్చిన హామీలను అమలు చేసేలా ఆలోచన చేయాలని ఆయన కోరారు. అయితే కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్యా, వైద్య రంగాలకు ప్రాధన్యనిచ్చారని దీన్ని స్వాగతిస్తున్నామని రమణ తెలిపారు. దేశంలో మెజారిటీ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారనీ, వీరికి ఉపశమనం కలిగే విధంగా బడ్జెట్‌లో ఉండిఉంటే ఇంకా బాగుండేదన్నారు. రాష్ట్రప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన వాటి విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో, తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. దీనివల్ల రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయించిన నిధులు సక్రమంగా ఖరు చ్చేసి తద్వారా సత్ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నామని రమణ వెల్లడించారు. గురువారం ఎన్టీఆర్‌భవన్‌లో టిడిపి కార్మిక విభాగం సింగరేణి కాలరీస్ లేబర్ యూని యన్ వేసిన వాల్‌పోస్టర్, కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ సింగరేణి ఎన్నికల సందర్భంగా 'దసరాకు ఓట్లు-దీపావళి'కి ఉద్యోగాలు' అని సిఎం కేసిఆర్ అనేక వాగ్దానాలు చేసి, కార్మికులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని విమర్శించారు. ఈహామీలను ఈనెల 5 లోపు అమలు చేయకపోతే టిఎన్‌టియూసి 5 నుంచి 72 గంటల నిరవధిక నిరాహారదీక్షను చేపడుతుందని రమణ ప్రకటించారు. రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్రు శోభారాణి మాట్లాడుతూ కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు కేటాయింపు చేయడంలో అధికార టిఆర్ఎస్ ఎంపీలు విఫలమయ్యారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయహోదా తీసుకొస్తామని..అది ఏమైందో తెలియడం లేదన్నారు. టిఎస్‌టియూసి అధ్యక్షుడు బిఎన్ రెడ్డి మాట్లాడుతూ కోల్ ఇండియాలో స్వతంత్ర్యంగా ఎన్నికలు జరుగుతాయని..సింగరేణి ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఎప్పుడు లేనివిధంగా ఎన్నికల కోడ్ విరుద్ధంగా సిఎం కేసిఆర్ ప్రెస్‌మీట్ పెట్టి మరీ కార్మికులకు హామీలిచ్చారని, ఇంతవరకు వాటి అమలును పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్, ప్రధాన కార్యదర్శి జి. బుచ్చిలింగం, రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరి దుర్గా ప్రసాద్, బిసి సెల్ అధ్యక్షుడు కూన వెంకటేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



గురువారం హైదరాబాద్‌లో పిసిసి చీఫ్ ఉత్తమ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మందకృష్ణమాదిగ

కుంతియా, ఉత్తమ్‌లతో మందకృష్ణ భేటీ

ఎస్సీ వర్గీకరణ బిల్లుపై అధిష్టానంపై ఒత్తిడి తేవాలని వినతి

సహకరించిన వారితోనే కలిసి నడుస్తాం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న బిజెపి పదిహేను వందల రోజులు గడిచిపోయాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యహారాల ఇంచార్జీ రామచంద్ర కుంతియా, టిపిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ సమావేశాల్లో ఎసీ స్ర వర్గీకరణ బిల్లు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టుబట్టాలని కోరారు. రాజ్యసభలో గులాం నబీ ఆజాద్, లోక్‌సభలో మల్లికార్జున్ ఖర్గే అధికార ఎన్డీఎ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేత లేఖ రాయించేలా ఒత్తిడి తేవాలని కోరినట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 5 నుంచి 9 తేదీల వరకు మాత్రమే సమయం ఉందన్నారు. ఇప్పటికే అన్ని పార్టీలు అంగికరించాయని, అసెంబ్లీ తీర్మాణం చేసి పంపించిన పార్టీలు, ఎస్సీ వర్గీకరణ అంగీకరించిన పార్టీలు సహకరించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన పార్టీతో తాము కలిసి నడుస్తామని ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ ఎవరికీ అమ్ముడు పోదని, వర్గీకరణే తమ ప్రధాన ధ్యేయమని మందకృష్ణ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కుంతియా, ఉత్తమ్‌తో కలిసి వివరించగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ మంత్రి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఫీజు

ఫీజు కట్టలేదని పరీక్షకు అనుమతించని పాఠశాల యాజమాన్యం

అవమానంతో 9వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య



సాయిదీప్తి (ఫైల్)

హైదరాబాద్ (మల్కాజిగిరి), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: పాఠశాల యాజమాన్యం అందరి విద్యార్థుల ముందు అవమానించడం, యూనిటేస్ట్ రాయన్వికపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తీవ్ర కళకలం రేపింది. మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ కొమురయ్య, విద్యార్థిని తల్లిదండ్రుల కథనం ప్రకారం వివరాల ఇలా ఉన్నాయి. మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని జెఎల్ఎస్ నగర్‌లో నివాసం ఉండే బాలక్రిష్ణ పేంటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కూతురు బిటెక్ చదువుతుండగా, చిన్న కూతురు సాయి దీప్తి హన్‌మాన్‌పేట్‌లోని జ్యోతి హై సూ కల్‌లో 9వ తరగతి చదువుతుంది. గురువారం తెల్లవారి యూనిటేస్ట్ పరీక్షలు జరుగుతున్నాయి. పాఠశాల యాజమాన్య, ప్రిన్సిపాల్ సాయిదీప్తి ఫీజు చెల్లించలేదని అందరి విద్యార్థుల ముందు అవమానపర్చే విధంగా మాట్లాడి పరీక్ష రాయనివ్వలేదు. దీంతో సాయిదీప్తి 11 గంటల సమీపంలో ఇంటికి వెళ్లింది. సాయి దీప్తి అక్క కూడా కాలేజీ లేకపోవడంతో ఇంట్లోనే ఉంది. సాయిదీప్తిని పాఠశాల నుండి ఎందుకు వచ్చావని అడుగడంతో పరీక్ష రాయనివ్వలేదని, ఫీజు కట్ట లేదని అవమానపర్చారని బోరున విలపించింది. దీంతో సాయిదీప్తి సోదరి బ్యాంక్‌కు వెళ్లి కొన్ని డబ్బులు తీసుకువస్తానని, దాంతో ఆ డబ్బులతో ఫీజు కాడుదామని చెప్పి సోదరి సాయిదీప్తికి నచ్చజెప్పి బ్యాంక్‌కు వెళ్లింది. 3 గంటలకు బ్యాంక్ నుండి తిరిగి వచ్చే సరికి సాయిదీప్తి ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే బోరున విలపిస్తుండగా చుట్టు ప్రక్కల వారు వచ్చి సాయిదీప్తిని ఆసుపత్రికి తరలించాలని చూశారు. తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

ఫీజు చెల్లించలేదని అవమానించడంతోనే తమ కూతురు ఆత్మహత్య : పాఠశాల యాజమాన్యం అందరి విద్యార్థుల ముందు ఫీజు కట్టలేదని అవమానపర్చినందుకే తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని, ఫీజు కడుదామని చెప్పిన పాఠశాల యాజమాన్యం కనికరించకపోవడంతో తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలు సాయిదీప్తి తల్లిదండ్రులు బాలక్రిష్ణ, సునీతలు బోరున విలపిస్తున్నారు. కూలినాలీ చేసుకొని తమ కూతుర్లను చదివి పిస్తున్నామని, తమ కూతురు చదువు, క్రీడల్లో కూడా మొదటి స్థానంలో ఉందన్నారు. ఫీజు చెల్లించలేదని పరీక్షలు రాయనివ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై తమ కూతురు చినిపోయిందన్నారు.

పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఫీజు చెల్లించలేదని అందరి ముందు అవమానపర్చి పరీక్షలు రాయనివ్వకపోవడంతో తమ కూతురు మృతికి కారకులైన పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, పలు రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. మల్కాజిగిరి పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డిజిటల్ ఇండియాలో తెలంగాణకు ఏడో స్థానం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా డిజిటల్ టెక్నాలజీపై నిర్వహించిన సర్వేలో తెలంగాణాకు ఏడో స్థానం దక్కింది. దేశ వ్యాప_ంగా 36 రాష్ట్రాలలో నిర్వహించిన సర్వేలో తెలంగాణాకు ఏడో స్థానం దక్కింది. జెమ్ ఆఫ్ డిజిటల్ తెలంగాణ, ఈ ట్రెజరీ, తదితర అంశాలలో తెలంగాణ ముందజలో ఉంది.

కాగా ఈ అవార్డును ట్రెజరీ డైరక్టర్ కెఎస్ఆర్‌సి మూర్తి అవార్డును అందుకున్నారు.

వేరుశనగ కొనుగోలుకు కేంద్రం అంగీకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: తెలంగాణాలో వేరు శనగ కొనుగోలుకు కేంద్రం అంగీకరించింది. ఈ మేరకు గురువారం కేంద్రం తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసింది. రాష్ట్రంలో రైతులు 1.28లక్షల హెక్టార్ల లో వేరుశనగ వేశారని, 2.40లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, వేరుశనగ కొనుగోలుకు సహకరించాలని కేంద్రానికి మార్కెటింగ్ శాఖ మంత్రి హరీష్‌రావు జనవరి 9వ తేదినలేఖరాసారు. తెలంగాణలో పండిన 96000 మెట్రిక్ టన్నుల మేరకు వేరుశనగను సేకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రైజ్ సపోర్టు స్కీం కింద నాఫెడ్, అయిల్‌ఫెడ్ సంస్థల ద్వారా వేరుశనగ కొనుగోలు చేయనుంది. కాగా కేంద్ర ప్రకటనపై మంత్రి హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. వేరుశనగ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలనిమంత్రి అధికారులను ఆదేశించారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం..46,505 మంది హాజరు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు గురువారం ప్రారంభమైనాయి. ఈ పరీక్షల కోసం రాష్ట్రంలో 547 సెంటర్లను ఏర్పాటు చేయగా..మొదటి రోజు 46,505 మంది విద్యార్థులు హాజైనట్లు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి డా.అశోక్ వెల్లడించారు. డిఇసి కన్వీనర్, మెంబర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, హైపవర్ కమిటీల సభ్యులు, అబ్జర్వర్ల పర్యవేక్షణలో బోర్డు ఈపరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా..ప్రశాంతంగా జరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ఆశలను వమ్ము చేసిన కేంద్ర బడ్జెట్

కేంద్ర బడ్జెట్‌పై అటవీ శాఖ మంత్రి జోగురామన్న

హైదరాబాద్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: రాష్ట్ర ఆశలను కేంద్ర బడ్జెట్ వమ్ము చేసిందని బిసి సంక్షేమం, అటవీశాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో పారదర్శకత లోపించిన్నారు. కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి ఒరిగింది ఏమీలేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న పలు కార్యక్రమాలకు కేంద్రం సహాయం అందించించి ఏమీలేదని, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు నిధుల ఊసు లేదన్నారు. తెలంగాణ వచేచ నిధుల ఆశలపై కేంద్ర బడ్జెట్ నీళ్లు చల్లిందన్నారు.

తొలి వన్డేలో భారత్ విజయ భేరి

డర్బన్: డర్బన్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో ఆతిథ్య దక్షిణాఫ్రికా జట్టు భారత్‌కు కఠిన సవాల్ విసిరింది. కెప్టెన్ డుప్లెసిస్ శతకం బాదడంతో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. టెస్టు సిరీస్‌లో మెరుగ్గా రాణించి మంచి ఊపు మీదున్న టీమిండియా బౌలర్లు ఒక ఎండ్‌లో వరుసగా వికెట్లు తీసినా...క్రీజులో చివరి ఓవర్ వరకు ఒంటరి పోరాటం చేసిన డుప్లెసిస్ కెరీర్‌లో 9వ శతకం సాధించి జట్టుని ఆదుకున్నాడు. ఒకానొక దశలో 134/5తో కష్టాల్లో పడ్డ ఆ జట్టును సారథి డుప్లెసిస్ (112 బంతుల్లో 11ఫోర్లు, రెండు సిక్సర్లతో 120 పరుగులు)ఆదుకున్నాడు. ఇన్నింగ్స్ భారాన్ని తన భుజస్కంధాలపై మోశాడు. అద్భుత శతకం సాధించి కోహ్లీసేన ముందు 270 పరుగుల లక్ష్యం నిలిపారు. మ్యాచ్‌లో మణికట్టు స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్(3/34), యజువేంద్ర చాహల్ (2/45)చెలరేగారు.

దక్షిణాఫ్రికా టాప్, మిడిలార్డర్‌ను కుదేలు చేశారు. పరుగుల వేగాన్ని నియంత్రించారు. 270 పరుగుల విజయలక్ష్యంతో తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన టీమిండియా చివరి వార్తలు అందేసరికి 12 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 66 పరుగులు చేసింది.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ సాగిందిలా....

టాస్ గెలిచి బ్యాటింగ్ ఆరంభించిన దక్షిణాఫ్రికా నిలకడగా ఆడింది. ఓపెనర్ హాసీమ్ ఆమ్లా (17బంతుల్లో ఒక ఫోర్‌తో 16 పరుగులు)ను


విరాట్

బుమ్రా జట్టు స్కోరు 30 వద్ద ఔట్ చేశాడు. ఆదిలోనే ఆమ్లాను పెవిలియన్‌కు పంపడంతో భారత శిబిరలో ఉత్సాహం నింపాడు. అయితే మరో ఓపెనర్ డికాక్ (49బంతుల్లో 4ఫోర్లతో 34 పరుగులు) డుప్లెసిస్ (120)తో కలిసి స్కోరు వేగం పెంచాడు. రెండో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం అందించాడు. నిలకడగా ఆడుతున్న అతడిని జట్టు స్కోరు 83 వద్ద చాహల్ ఎల్‌బిగా పెవిలియన్‌కు పంపాడు. అయితే రీప్లేలో అది నాటౌట్‌గా తేలింది. ఈ క్రమంలో వరుసగా మార్క్రమ్ (9), డుమిని (12), డేవిడ్ మిల్లర్ (7)ను మణికట్టు ద్వయం కుల్‌దీప్, చాహల్ వరుసగా ఔట్ చేయడంతో ఆ జట్టు కష్టాల్లో పడింది. ఈ లోపు డుప్లెసిస్ అర్థశతకం చేశాడు. జట్టు తక్కువ

సెంచరితో మెరిసిన కోహ్లీ

డికాక్ శ్రమ వృధా

పరుగులకే విలువైన వికెట్లు కోల్పోయినా దక్షిణాఫ్రికా సారథి డుప్లెసిస్ వెనక్కి తగ్గలేదు. అతడికి ఆల్‌రౌండర్ క్రిస్ మోరిస్ (43బంతుల్లో 4ఫోర్లు, ఒక సిక్సర్‌తో 27 పరుగులు), అండిలే పెహ్లుక్‌వాయో (33బంతుల్లో ఒక ఫోర్, ఒక సిక్సర్‌తో 27 నాటౌట్) అండగా నిలిచాడు. ముఖ్యంగా మోరిస్ చక్కగా షాట్లు ఆడాడు. డుప్లెసిస్‌తో కలిసి స్పిన్నర్ల బౌలింగ్‌లో నిలకడగా ఆడాడు. 35 ఓవర్ల తర్వాత పేసర్లు రంగంలోకి దిగగానే భీకరమైన షాట్లు ఆడాడు. మరోవైపు డుప్లెసిస్ వేగం పెంచాడు. వీరిద్దరూ 6వ వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి స్కోరును 200 దాటించారు. ఈ క్రమంలో భారీ షాట్ ఆడబోయిన మోరిస్‌ను కుల్‌దీపే ఔట్ చేశాడు. అప్పుడు జట్టు స్కోరు 208. మోరిస్ పెవిలియన్‌కు చేరినా


కుల్దీప్

పెహ్లుక్‌వాయోతో కలిసి డుప్లెసిస్ నిలకడగా ఆడాడు. శతకం సాధించాడు. ఆ తర్వాత చెలరేగి ఆడి వరుసగా బౌండరీలు, సిక్సర్లు బాదేశాడు. దీంతో స్కోరు 250 దాటేసింది. అయితే దారాళంగా పరుగులిచ్చి భువినే జట్టు స్కోరు 264 వద్ద డుప్లెసిస్‌ను ఔట్ చేశాడు. పెహ్లుక్‌వాయో రాణించడంతో దక్షిణాఫ్రికా 269 పరుగులు చేసింది. భువి 10ఓవర్లు వేసి71 పరుగులు ఇచ్చాడు.భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ మూడు, చాహల్ రెండు వికెట్లు తీయగా, భువ నేశ్వర్ కుమార్; జస్‌ప్రీత్ బుమ్రా చెరో వికెట్ పడగొట్టారు. ఆతర్వాత 270 పరుగుల విజ యలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మెదటి నుంచే దిటుగా అడడం ప్రరంభించి దక్షిణాఫ్రికా బౌలర్ల లపై విరుచుకుపడ్డారు. ఒపనింగ్‌కు దిగిన రోహిత్ శర్మ 20 పరుగులకే ఔట్ కాగా దావన్ 35 పరుగులకు రౌన్ ఔట్ అయ్యాడు ఈ క్రమంలో క్రిజులో ఉన్న విరాట్ తదైన అటశైలితో ప్రత్యర్థి జట్టుకు ఎలాంటి ఆవకాశం ఇవ్వకుండా జగ్రత్తపడుతు చేలరేగి అడి 119 బంతుల్లో 112 రన్స్ చేసి భారత్‌కు చిరస్మరనియ విజయాన్ని అందిచాడు. కోహ్లీకి రహనే చక్కటి సహాయం అందించి 86 బంతుల్లో 79 రన్స్ చేసి విజయంలో కిలక పాత్ర వహించాడు. విరుఇద్దరు చివర్లో ఔట్ అయిన అప్పటికే భారత్ విజయ ముంగిట నిలిచిపోయింది. 45.3 ఒవర్లలో 270 కి నాలుగు వికెట్ల ను కోల్పోయి భారత్ అలవోకగా విజయం సాధించింది.

ప్రపంచకప్‌కు కోర్ ప్లేయర్లు రెడి..!



న్యూఢిల్లీ: కోహ్లీ నేతృత్వంలోని టీమిండియా ప్రస్తుతం దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. మూడు టెస్టుల సిరీస్‌ను 1-2తో చేజార్చుకున్న కోహ్లీసేన ఆరువన్డేల సిరీస్‌కు సిద్ధమైంది. ఈసిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి వన్డే గురువారం జరగడానికి ముందు మీడియాలో కెప్టెన్ విరాట్ కోహ్లీ మాట్లాడారు. వచ్చే ఏడాది ఇంగ్లాండ్‌లో జరిగే ఐసిసి ప్రపంచకప్‌కు కోర్ ప్లేయర్లను ఇప్పటికే గుర్తించామని, ఒకే ఒక్క స్థానం మాత్రమే మిగిలి ఉందని చెప్పాడు. సఫారీ గడ్డపై జరగనున్న ఆరు వన్డేల సిరీస్‌తో ప్రపంచకప్‌కు భారత్ సన్నాహాలు ప్రారంభించిందని తెలిపాడు. ప్రపంచకప్‌కు కోర్ ప్లేయర్లను గుర్తించాం. అయివే ఒక్క స్థానాన్ని మాత్రం ఎవరు భర్తీ చేస్తారో తెలియాల్సి ఉంది. ఈ విషయంపై జట్టు మేనేజ్‌మెంట్ త్వరలోనే నిర్ణయం తీసుకుంటుంది. కోర్ ప్లేయర్లు మాత్రం ఇప్పటికే సత్తా చాటుతున్నారు. ఏ స్టేజీలోనైనా మార్పులు జరగవచ్చు. ఏది ఏమైనప్పటికీ కోర్ ప్లేయర్లను ఇప్పటికే గుర్తించామని కోహ్లీ తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో నాలుగో స్థానం ఓ మంచి ఆటగాడి కోసం ఎదురు చూస్తున్నట్లు కోహ్లీ చెప్పాడు. మిడిల్ ఆర్డర్ (క్రమబద్దీకరించాల్సిన అవసరం ఉంది). లోయర్ మిడిల్ ఆర్డర్‌ను ఇప్పటికే క్రమబద్ధీకరించాం. లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ ఆర్డర్‌లో పాండ్యా, జాదవ్,ధోనిలతో ఇప్పటికే పరీక్షించామని కోహ్లీ తెలిపాడు.గత కొన్ని గేమ్‌ల నుంచి నంబర్ 4 స్థానంలో అనేక ప్రయోగాలు చేశాం. జట్టులో ఈ ఒక్క స్థానాన్ని పిటిష్టం చేయాల్సి ఉంది. మిగతా జట్టంతా సమతూకంగా ఉందని కోహ్లీ చెప్పుకొచ్చాడు. వన్డే జట్టులో కెఎల్ రాహుల్ తిరిగి చోటు దక్కించుకుంటాడా..? అన్న ప్రశ్నకుగాను కోహ్లీ తనదైన శైలిలో స్పందించాడు. ఏదైనా సాధ్యమే. కెఎల్ రాహుల్ క్వాలిటీ ప్లేయర్. వన్డే క్రికెట్ ఆడి చాలా రోజులైంది. టెస్టు క్రికెట్ లేదా టీ20 క్రికెట్‌లో రాణించినట్లుగా వన్డేల్లో అతడు అద్భుత ప్రదర్శన చేయలేకపోతున్నాడు. అయితే రాబోయే రోజుల్లో ఏదైనా జరగొచ్చని విరాట్ కోహ్లీ అన్నాడు. 2019లో ఇంగ్లాండ్ వేదికగా మే 30 నుంచి జూలై 15 వరకు ప్రపంచకప జరగనుంది.

ఐపిఎల్‌లోనూ యోయో తప్పనిసరి

న్యూఢిల్లీ: భారత జట్టులో స్థానం సంపాదించాలంటే సదరు ఆటగాడు ముందుగా యోయో తప్పనిసరిగా పాసవ్వాలి. తాజాగా ఇదే పద్ధతిని ఐపిఎల్‌లోనూ రానున్నట్లు సమాచారం. ఐతే ఈ పరీక్షను అన్ని ఫ్రాంచైజీలు తమ ఆటగాళ్లకు నిర్వహించడం లేదు. ఒక్క రాజస్థాన్ రాయల్స్ మాత్రమే తమ జట్టులోని ఆటగాళ్లకు యోయో తప్పనిసరి చేయాలని యోచిస్తోందట. యోయోలో పాసయ్యేందుకు రాజస్థాన్‌కుఎంపికైన పలువురు భారత ఆటగాళ్లు సాధనలో నిమగ్నమయ్యారట. అంతర్జాతీయ మ్యాచుల్లో రాణించాలంటే ఆటగాళ్ల ఫిట్‌నెస్ కోసం యో యో నిర్వహించడంలో తప్పులేదని...ఐపిఎల్ లాంటి టోర్నీకి ఇది సరైన నిర్ణయం కాదని క్రీడా వర్గాలు తెలిపాయి. మరి రాజస్థాన్ యోయో తప ్పనిసరి చేస్తుందో లేదంటే ఆ నిర్ణయాన్ని విరమించుకుంటుందో చూడాలి మరి. ఈ ఏడాది 11వ ఐపిఎల్ సీజన్ ఏప్రిల్ 7న ముంబయిలో ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే.

ఖేలో ఇండియాకు రూ.520 కోట్లు

న్యూఢిల్లీ: ఎన్‌డిఏ ప్రభుత్వం గురువారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. గత నాలుగేళ్లుగా ఆర్థిక సంస్కరణలు, ఆదాయపు పన్ను తగ్గింపులు, మధ్య తరగతికి రాయితీల చుట్టూ తిరిగిన బడ్జెట్ ఈసారి మాత్రం పేదవాడి బడ్జెట్‌గా నిలిచింది. ముఖ్యంగా అన్ని రంగాలకు న్యాయం చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2018-19 సంవత్సరానికి ప్రవేశపెట్టిన క్రీడలకు పెద్దపీట వేశారు. ముఖ్యంగా క్రీడల్లో భారత దేశాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్ర క్రీడల మంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రాజెక్టు ఖేలో ఇండియా. ఈ బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు జైట్లీ రూ.520.09 కోట్లన కేటాయించారు. గతేడాది కేటాయించిన రూ.170కోట్లకు ఇది అదనం. మొత్తంగా 2018-19 బడ్జెట్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత లభించింది. ఈ బడ్జెట్‌లో యూత్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు మొత్తం రూ.2196.35కోట్లు కేటాయించారు. గతేడాది ఈ మొత్తం రూ.1938 కోట్లుగా ఉంది. ఈ బడ్జెట్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్)కు తక్కువ మొత్తంలో నిధులు కేటాయించారు. గతేడాది శాయ్‌కు రూ.429.56కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్‌లో ఆ మొత్తం రూ.66కోట్లకు కుదించారు. ఈ ఏడాది కామన్వెల్త్ గేమ్స్, ఆసియా గేమ్స్ జరగనున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే, క్రీడాకారులకు ఇచ్చే రివార్డులపై కూడా ఈబడ్జెట్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా క్రీడాకులకు ఇచ్చే నేషనల్ వెల్ఫేర్ ఫండ్‌ను రూ.334.31 కోట్ల నుంచి రూ.374 కోట్లకు పెంచింది. ఈ నిర్ణయంతో నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్ ఎంతో లబ్ధి పొందనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్స్ రూ.341కోటు పొందనున్నాయి. తాజా బడ్జెట్‌లో జమ్మూ కాశ్మీర్‌లో క్రీడల మెరుగుదల కోసం కేటాయించే ఫండ్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కాస్త జాగ్రత్తగానే వ్యవహారించింది. గతేడాది బడ్జెట్‌లో రూ.70కోట్లు కేటాయించగా 2018-19 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆ మొత్తాన్ని రూ.50కోట్లకు తగ్గించింది.

మరో వివాదంలో సల్మాన్‌భట్

కరాచి: పాకిస్థాన్ క్రికెట్ మాజీ కెప్టెన్ సల్మాన్ బట్ మరోసారి ఇబ్బందికర పరిస్థితుల్లో చిక్కు కున్నాడు. గతంలో స్పాట్ ఫిక్సింగ్‌లో పట్టుబడి ఐదేళ్ల నిషేధం ఎదుర్కొన్న ఈ క్రికెటర్ తాజాగా యూఏఈలో జరిగిన ఓ వివాదాస్పద మ్యాచ్‌లో ఆడటంతో చిక్కుల్లోపడ్డాడు. దుబాయ్ వేదికగా ఇటీవల ముగిసిన అజ్మన్ ఆల్‌స్టార్స్ టీ20 లీగ్‌లోని ఓ మ్యాచ్‌పై అనుమానాలు తలెత్తడంతో ఐసిసి విచారణ జరుపుతోంది. దీనిపై బట్ స్పందిస్తూ అది ఓ ఔత్సాహిక స్థాయి టోర్నీ అనే విషయం అక్కడికి వెళ్లాకే నాకు తెలిసింది. స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం అనంతరం నేను సాధ్యమైనంతవరకు వివాదాల నుంచి దూరంగా ఉంటున్నానని అతను స్పష్టం చేశాడు.



బంగ్లాకి దీటుగా బదులిచ్చిన లంక


ధనుంజయ

చిట్టగాంగ్: సొంతగడ్డపై భారీ స్కోరుతో సత్తాచాటిన బంగ్లాదేశ్‌కి ప్రత్యర్థి శ్రీలంక కూడా దీటుగా బదులిచ్చింది. చిట్టగాంగ్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో రెండో రోజైన గురువారం బంగ్లాదేశ్ జట్టు 513 పరుగులకి ఆలౌటవగా...శ్రీలంక ఆటముగిసే సమయానికి 187/1తో నిలిచింది. ప్రస్తుతం క్రీజులో ధనుంజయ డిసిల్వా (127బంతుల్లో 15ఫోర్లతో 104 బ్యాటింగ్), కుశాల్ మెండిస్ (152 బంతుల్లో 7ఫోర్లు, ఒక సిక్సర్‌తో 83 బ్యాటింగ్) ఉన్నారు. ఓవర్‌నైట్ 374/4తో గురువారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్ జట్టుకి ఆదిలోనే షాక్ తగిలింది. ఓవర్‌నైట్ వ్యక్తిగత స్కోరుకి ఒక పరుగు మాత్రమే జతచేసి మొమినుల్ హాక్ (214 బంతుల్లో 16ఫోర్లు, ఒక సిక్సర్‌తో 176 పరుగులు) ఔటయ్యాడు. అయితే...మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ మహ్మదుల్లా 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ని ప్రారంభించి చివరికి 134 బంతుల్లో 7ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో అజేయంగా 83 పరుగులు చేశాడు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మహ్మదుల్లా నిలకడగా ఆడుతూ జట్టుకి భారీ స్కోరు అందించాడు. శ్రీలంక బౌలర్లలో రంగనా హెరాత్, లక్మల్ చెరో మూడు వికెట్లు తీయగా...సండకన్, పెరీరా తలో వికెట్ తీశారు.

క్రీడలతోనే శారీరక,మానసిక ప్రశాంతత

టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాల్లో జెఇఒ శ్రీనివాసరాజు


టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడోత్సవాలు-2018 ని ప్రారంభిస్తున్న జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు

తిరుపతి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించడానికి, మానసిక ప్రశాంత తకు భక్తులకు విశేష రీతిలో సేవలందిం చడానికి క్రీఢలు దోహదపడతాయని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు అన్నారు.భక్తుల సేవలో సేవాభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రతిరోజూ తమకు వీలైనపుడు కొంత సమయం ఏదో ఒకక్రీఢను సాధన చేయాలని పేర్కొన్నారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనంలోని ఫరేడ్‌మైదానంలో ఉద్యోగుల వార్షిక క్రీఢోత్సవాలు-2018 ఘనంగా ప్రారంభయ య్యాయి. గురువారం ఉద యం ఈ క్రీఢోత్సవాలను తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ముఖ్యఅతి థిగా విచ్చేసి జ్యోతివెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రసిద్ధ హిందూ దార్మికసంస్థ టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి అంకితభావంతో సంస్థ కట్టుబడివుందని,ఇందుకోసం అన్ని చర్యలు చేపడతామని శ్రీనివాసరాజు ఉద్ఘాటించారు. క్రీఢాస్ఫూర్తితో విధులను నిర్వహించాలని జెఇవో సూచించారు. టిటిడిలో 1977లో క్రీఢోత్సవాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ టిటిడి సివిఎస్‌వో ఆకేరవికృష్ణ , డిప్యూటీ ఇవో స్నేహలత ప్రసంగించారు అంతకుముందు జాతీయజెండాను తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు, సివిఎస్‌వో ఆకేరవికృష్ణ ఆవిష్కరించారు. శాంతికపోతాలను, బెల్లూన్లను ఎగురవేశారు. ముందుగా పలువిభాగాల ఉద్యోగుల కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అన్నివిభాగాల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

రియల్ మాడ్రిడ్ జట్టులో మెస్సీని పక్కన పెట్టనున్న నెయమార్?

నైమర్ బార్సిలోనా జట్టులో చేరిన కొన్నేళ్లకే ఖరీదైన ఆటగాడిగా ఎదిగాడు. పారిస్ సెయింట్ జర్మైన్ క్లబ్ ఇతన్ని 200 మిలియన్ పౌండ్లకు (వెయ్యి కోట్ల రూపాయలు) సొంతం చేసుకుంది. 25ఏళ్ల వయసున్న నైమర్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. 26 గేమ్‌లలో ఆడిన ఇతను 24 సార్లు స్కోరు చేసి రికార్డును నెలకొల్పాడు.దీంతో మెస్సీ తన మాజీ జట్టు ఆటగాళ్లలో జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంతటి తీవ్రమైన పోటీని తట్టుకుని నిలవాలంటే ఇంకా కష్టపడాల్సి ఉంది.క్రిస్టియన్ రొనాల్డో కంటి పక్క భాగంలో గాయం కావడంతో కొద్ది రోజులుగా విశ్రాంతి తీసుకున్నాడు. అయితే ప్రస్తుతం నైమర్‌కు స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ మెస్సీ ఒక్కడే ఉన్నాడు.


నెయమార్

అండర్ 19 ప్రపంచకప్‌లో పాక్‌కి మూడో స్థానం



న్యూఢిల్లీ: న్యూడిలాండ్‌లో జరుగుతున్న అండర్ 19 ప్రపంచకప్‌ని పాకిస్తాన్ పేలవంగా ముగిం చింది. మూడో స్థానం కోసం పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఒక బంతి కూడా పడకుండానే రద్దయ్యింది. దీంతో ఆఫ్గనిస్తాన్ కంటే మెరుగైన రన్‌రేట్‌తో ఉన్న పాక్ మూడో స్థానంలో నిలిచింది. టోర్నీ మొదటి మ్యాచ్‌లోనే ఆఫ్గాన్ చేతిలో ఓడిన పాకిస్తా న్...ఇటీవల భారత్‌తో జరిగిన రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో 203 పరుగుల భారీ తేడాతో చిత్తయిన విషయం తెలిసిందే. టోర్నీ తొలి మ్యాచ్‌లో ఓడినా...తర్వాత శ్రీలంక, ఐర్లాండ్‌పై గెఇచిన పాక్...పుంజుకున్నట్లే కనిపించింది. కానీ...శుభమన్ గిల్ సెంచరీ....భారత బౌలర్ల జోరుతో ఆ జట్టు పేలవరీతిలో సెమీఫైనల్లో కుప్పకూలిపోయింది. మరోవైపు మొదట్లో వరుస విజయాలు అందుకున్న ఆఫ్గాన్...తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.

అక్వాసాగుతో కొల్లేరులో పక్షులకు భద్రత అహారం శూన్యం

మండవల్లి, కృష్ణా,పిభ్రవరి,1ప్రభాతవార్త: ప్రపంచ పటంలో చోటుచేసుకున్న కృష్ణాజిల్లా కొల్లేరు ప్రాంతానికి పర్యాటక రంగంగా తీర్చిదిద్ది పెద్దఎత్తున ఫెలికాన్ పక్షుల పండగను జరుపుటకు కలెక్టర్ బి లక్ష్మికాంతంతోపాటు ప్రజాప్రతినిధులు పక్షుల ప్రేమికులు పెద్దఎత్తున కార్యక్రమాలను చేపడుతుండగా మరోవైపు కొల్లేరు నందు పక్షులకు అహారం,భధ్రత కరువు అయ్యే పరిస్ధితులు ఏర్పడనున్నాయి. కొల్లేరు ప్రాంతమందు అనాధికార అక్వాసాగు లేదంటూ సంభంధిత అధికారులు తెలుపుతుండగా కొల్లేరు ప్రాంతంల్లో తెరవెనుక రాజికీయాలు కారణంగా పెద్దఎత్తున చేపలు,రొయ్యలసాగు కొనసాగుతుంది.అభయారణ్య ప్రాంతమందు ఎటువంటి చేపలు,రొయ్యలు సాగు నిర్వహించకుండా కంటికి రెప్పలా కాపాడవలసిన ఫారెస్టు సిబ్బంది సైతం రెండుచేతులా అక్రమసంపాదనతో అధికారులు చేపట్టిన శ్రమను నీరుగార్చి మరలా కొల్లేరును యధాస్దితికి చేర్చుతున్నారు.రొయ్యలసాగు ద్వారా కొల్లేరు నందు వున్న కొద్దినీటి మట్టం కాలుష్యానికి గురై పశువులకు,పక్షులకు ప్రాణాంతకం ఏర్పడినట్లు పలువురు పక్షుల ప్రేమికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.బయట ప్రాంతం నుండి బయట ప్రాంతపు చేపలచెరువులు రొయ్యలసాగు ద్వారా కొల్లేరుకు చేరుతున్న రసాయానాలతో కూడిన కలుషిత నీటి మట్టంతోపాటు కొల్లేరులో చేపట్టిన అక్వాసాగు కూడా పక్షులకు ప్రమాదకరమైనట్లు పలువురు తెలుపుతున్నారు. కొల్లేరులు పెద్దఎత్తున చేపలు,రొయ్యలసాగు జరుగుతున్నా ఫారెస్టు అధికారులు మొఖం చాటేసి సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు అరోపిస్తున్నారు.ఒకవైపు పక్షులకు అహారంగా వున్న చేపలను అడుగుపట్టుబడుల పేరుతో అమ్మకాలు చేస్తుండగా మరోవైపు చేపలసాగుతో పక్షులకు అహారం లేకుండా చేస్తున్నారని దూరపు ప్రాంతాల నుండి వచ్చిన పక్షులు అక్రమసాగులో వున్న చేపలచెరువులపై వాలిన వలలతోను విషపు ఎర్రలతోను పక్షులను సంహరిస్తున్నారని ఈ పరిస్దితులు కారణంగా వివిధ దేశాల నుండి వచ్చే పక్షుజాతులు తగ్గిపోయినట్లు పలువురు తెలుపుతున్నారు.

ఆటగాళ్లతో క్రీడా సంఘాల చెలగాటం

'వార్త' క్రీడాప్రతినిధి- తిరుపతి

క్రీడా సంఘాల్లో కీచులాట సృతిమించడంతో ఆటగాళ్ల పాలిట శాపంగా మారుతోంది. పలు క్రీడాసంఘాలు విభేదాలతో రోడ్డుకెక్కి విమర్శల పాలవు తున్నాయి. తాజాగా రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ఇందుకు అద్దం పడుతోంది.రాష్ట్రం విడిపోవంతో క్రీడా సంఘాల్లో చీలికలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఏ సంఘాన్ని పరికించినా అంతర్గత విభేదాలు భగ్గు మంటున్నాయి.రాష్ట్ర విభన నేపథ్యంలో ఒలింపిక్ సంఘం మొదలుకుని మొన్నటి ఫుట్‌బాల్ సంఘం వరకు చీలకలు నిత్యకృత్యమయ్యాయి. ఈనేపథ్యంలో క్రీడాసంఘాల కుమ్ములాటల్లో ఆటగాళ్లు సమిధలవుతున్నారు. ఎటు పాలుపోక సతమతమై నిరాశకు గురవుతున్నారు. క్రీడా సంఘాలపై అజమాయిషీ లేకపోవడంతో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారయ్యాయి. చివరికి రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ కూడా చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది.పైగా గురువారం నుంచి శాప్ స్వయం ప్రతిపత్తికి ప్రభుత్వం చెల్లుచీటి పెట్టింది. ఫుట్‌బాల్ పంచాయితీ రాష్ట్ర క్రీడల మంత్రిత వ్శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం దాకా వెళ్లింది.కలిసి పనిచేయాని ఆయన చేసిన సూచన ఏమాత్రం ప్రభావం చూపలేక పోయింది. దీంతో ఆయన కూడా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిని ఎదుర్కొన్నారు. తాజా పరిస్థితులు ఒక్క సారి పరిశీలిస్తే రాష్ట్ర క్రీడా సంఘాల్లో అంతర్గత విభేదాలు కోకొల్లలు వెలుగు చూస్తున్నాయి.

దశాబ్దాలుగా అవాంతరాలే

దశాబ్దాల తరబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌బాల్ సంఘం అడుగడుగునా అవాంతరాలను ఎదుర్కొంది. రెండు దశాబ్దాల పాటు జాతీయ పోటీల్లో రాష్ట్ర జట్ల ప్రాతినిధ్యం లేకపోవడంతో క్రీడాకారులు తీవ్రంగా నష్టపోయారు. ఆటపై ఆసక్తి ఉన్నప్పటికీ ప్రతికూల అంశాలు ఎదురు కావడంతో ఇతర క్రీడల వైపు కొంత మంది దృష్టి సారిస్తే, మరి కొంత మంది పొరుగు రాష్ట్రాలకు తరలి వెళ్లారు.కోర్టుల చుట్టు తిరగలేక ఉమ్మడి రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శిగా వ్యవహరించిన నాగరాజ పదవినుంచి తప్పుకున్నారు. అధ్యక్షుడిగా టిజి వెంకటేష్ కొన్నేళ్ల పాటు పోరాటం సాగించి అలసి పోయారు. విభేదాలు తారా స్థాయికి చేరుకోవడంతో విసిగి వేశారి పోయారు. ఈనేపథ్యంలో రాష్ట్రం విడిపోవడంతో కాస్తా ఊరట లభించిందనుకున్నారు. ఇక్కడ మళ్లీ అవే సంఘటనలు పునరావృతం కావడంతో ఫుట్‌బాల్ సంఘం విమర్శల పాలైంది.అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణ ఒక వర్గానికి, కార్యదర్శి మలిరెడ్డి శ్రీనివాసులు ఇంకో వర్గానికి నేతృత్వం వహించి పోటాపోటీగా టోర్నీలు నిర్వహించడంతో క్రీడాకారులు నిశ్చేష్టులయ్యారు. ఎక్కడ పాల్గొనాలో అంతు పట్టక కొంతమంది తటస్తంగా వుండి పోయారు. దీంతో ఫుట్‌బాల్ క్రీడాకారుల భవిషత్ ప్రశ్నార్థకంగా మారుతోంది.

ఒలింపిక్ సంఘంలో సత్తబ్దత

ఇదిలావుండగా క్రీడా సంఘాలకు తలమానికంగా నిలవాల్సిన రాష్ట్ర ఒలింపిక్ సంఘంలో మూడేళ్లుగా స్తబ్దత నెలకుంది. రెండుగా చీలిపోయిన ఆ సంఘం కోర్టుల చుట్టుతిరుగుతోంది. దీంతో వివిధ క్రీడా సంఘాల్లో నెలకున్న అంతర్గత విభేదాలు పరాకాష్టకు చేరి రెండు ముక్కలయ్యాయి.రెండు దశాబ్దాల నుంచి ఈ పరంపర కొనసాగుతున్నా చోద్యం చూస్తున్నారు. రాష్ట్ర హాకీ సంఘంలో ఒక వెలుగు వెలిగి అక్కడ విభేదించి మహిళా హాకీ సంఘానికి పురుడు పోసి చివరకు అక్కడి నుంచి ప్రసన్నకుమార్‌రెడ్డి నిష్క్రమించాడు. ఆ తరువాత స్కేటింగ్, స్విమ్మింగ్ అంటు కొన్నేళ్ల కాలం వెళ్లదీసిన ఆయన ప్రస్తుతం లాన్‌టెన్నిస్ గూటికి చేరాడు.కబడ్డీనే ప్రాణంగా తన ఉద్యోగాన్ని పణంగా పెట్టిన ఆ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి కెపి రావు రాజకీయాలు తట్టుకోలేక వేరు కుంపటి పెట్టాల్సి వచ్చింది. దీంతో తొలి సారిగా దేశంలో బీచ్ కబడ్డీకి బీజం పడిదింది.

కాల క్రమేణ అది కూడా పురుషుల సమాఖ్యలో విలీనమై పోయింది.ఇవి మచ్చుకు మాత్రమే కాని ఇలాంటి సంఘటనలు ఇతర సంఘాల్లో సైతం వున్నాయి. లాన్‌టెన్నిస్ సంఘంలో కీలక పదవిలో వుండి అక్కడ పొసగక పోవడంతో ఎస్.దుర్గా కుమార్ ప్రత్యామ్నాయంగా రాష్ట్ర టెన్నిస్ సర్క్యూట్ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

పైరవీకారులదే పై చేయి

కాగా, పదవుల కోసం కొందరు, పైరవీల కోసం మరికొందరు సంఘాల్లో ఆదిపత్యం చెలాయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మరి కొందరైతే కేవలం స్వలాభం కోసం సంఘాలను ఏర్పాటు చేసి ఆటగాళ్ల భవిషత్‌ను తుంగలో తొక్కేస్తూ విమర్శలెదు ర్కొంటున్నారు.ప్రభుత్వం క్రీడా సంఘాలకు కేటాయిస్తున్న నిధులను ఆపేస్తే దారికి వచ్చే అవకాశాలు ఎక్కువగా వున్నాయని శాప్ అధికారులు పేర్కొంటున్నారు. నిర్దిష్టమైన నిబంధనలను ప్రవేశపెట్టి కాలపరిమితిని విధిస్తే గాడిలో పడతాయని అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యమంత్రి ఉదాసీన వైఖరి కూడా వీరికి కలిసొస్తోందని మరో అధికారి వెల్లడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.